శ్రీరస్తు.

# హరివంశము.

ఎఱ్ఱాప్రగడ ప్రణీతము.

క్రొత్త కూర్పు.

చెన్నపురి :

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము

*All Rights Reserved.*

1926

294.5924
University of Hyderabad
LIBRARY
Acc. No. 29026
Dated 4-9-87
Hyderabad - 500 134.

# కవి జీవితము.

" భారతకావ్యహార మొకభాగము నన్నయభట్టు గూర్చె ము
క్తారమణీయవాక్యములఁ దక్కినభాగము సోమయాజి సొం
పార నొనర్చె రెంటిఁగలయన్ శివదాసుఁడు మధ్యనాయక
శ్రీ రచియించె శారద ధరింపఁ గవిత్రయకీర్తిమించఁగన్."

(రాధామాధవుని తారకబ్రహ్మరాజము)

ప్రకృతహరివంశము రెండుభాగములను రచించిన మహాకవి యెఱ్ఱాప్రగడ. ఇతఁడు శ్రీవత్సగోత్రుఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. శివభక్తుఁడు. సూరనార్యునకుఁ బోతమాంబలకును గుమారుఁడు. ఈకవికి శంభుదాసుఁడనియుఁ బ్రబంధపరమేశ్వరుఁడనియు బిరుదనామము లున్నటుల నృసింహపురాణమునందు ఈక్రిందివిధముగాఁ జెప్పికొనినాఁడు.

ఉ. ఉన్నతసంస్కృతాదిచతురోక్తిపదంబులఁ గావ్యకర్తవై
యెన్నికమైఁ బ్రబంధపరమేశ్వరుఁ డనంగ నరణ్యపర్వశే
షోన్నయ మాంధ్రభాష సుజనోత్సవ మొప్పఁగ నిర్వహించితౌ
నన్నయభట్ట తిక్కకవినాథుల కెక్కినభక్తిఁ బెంపునన్.

క. గిరిశపదభక్తిరసత, త్పరభావము కలిమి శంభుదాసుం డనఁగాఁ
బరగిన గోవిందగుణా, దరసంభృతసౌమనస్యధన్యుఁడ నెందున్.

ఈబిరుదములలో శంభుదాసబిరుద మీశ్వరభక్తుఁడని తెలుపును. ప్రబంధపరమేశ్వరబిరుదము భారతభాగము పూర్తిచేసి రాజసంస్థానముల నందుఁ గాలమున నేసంస్థానమున నొందెనో తెలియరాదు. శ్రీనాథకవిగూడఁ గాశీఖండములో ఎఱ్ఱాప్రగడను బ్రశంసించుతఱి "సీ. పరిఢవింతుఁ బ్రబంధపరమేశ్వరుని శేవసూక్తివైచిత్రినొక్కొక్కమాటు" అని చెప్పెను. జక్కనకవియుఁ దన విక్రమార్కచరిత్రమునందు "ఈత్రయిఁ దాఁ బ్రబంధపరమేశ్వరుఁడై రచియించె శబ్దవైచిత్రి." అని యెఱ్ఱనను బ్రశంసించెను సమీపకాలపుఁగవులు ధారాళముగా వ్యవహరించిన బిరుదనామమగు ప్రబంధపరమేశ్వరాంకము విద్వజ్జనదత్తమని విశ్వసింపవచ్చును.

ఎఱ్ఱాప్రగడ పితామహుఁడు వేఁగినాటిలోని కర్మావర్తియందుండెను. తరువాత పాకనాటిసీమలోని గుడ్లూరు కవితండ్రులు చేరియుందురు. కవి రెడ్డిసంస్థానములయం దాస్థానకవిగాఁ గాలక్షేపముఁజేసి వార్ధకమునఁ జెదలువాడలో నివ

సించియుండును. ఈకవిభారతములోని యారణ్యపర్వశేషము (నాలుగవ ఆశ్వాసములోని 143-వ పద్యము మొదలుకొని) నృసింహపురాణము, రామాయణము, హరివంశము అను గ్రంథములు రచించెను. ఇందు రామాయణ మిపుడు లభించుట లేదు. ఈయుత్తమగ్రంథ మంతరించుట భాషాసేవకుల దురదృష్టముననే. ఎఱ్ఱాప్రగడ రామాయణము రచించితినని హరివంశములో నీక్రిందిపద్యమున వ్రాసికొన్నాఁడు.

"నాతమ్ముండు ఘనుండు మల్లరథినీనాథుండు నిన్నాత్మత
శ్రీతోడన్ సముపేతుఁ జేసి యెలమిం జేపట్టి మా కిచ్చుటం
జేతోమోద మెలర్ప రామకథ మున్ జెప్పించి యత్యుత్తమ
ఖ్యాతిం బొందితి నింకనుం దనియ నేఁ గావ్యామృతాస్వాదనన్."

ఎఱ్ఱాప్రగడ రామాయణములోని యీక్రింది రెండుపద్యములు మాత్రము లక్షణగ్రంథములందుఁ గనుపట్టుచున్నవి. ఆపద్యములపోకడఁ జూచిన భారతశైలి కంటె భిన్నముగఁ దెలుఁగుఁగారుపులతో హరివంశమునకుఁ దీటుగా రామాయణము రచించెనని తోఁచును.

"మ. చెఱకుందోఁటలఁ బెంచి శాలిమయసుక్షేత్రస్థలుల్పెంచి య
క్కఱలేకుండఁగఁ బూగనాగలతికాకాంతారముల్ ప్రోచి యే
డ్తెఱ నంతం గుముదోత్పలాళివనవాటీకోటిఁ బాటించి పె
ద్దెఱువుల్ హాల్చెఁ బురంబు నల్దెసలఁ బ్రస్ఫీతాంబుపూర్ణస్థితిన్.
ఉ. కోఱలు నుగ్గునుగ్గయిన క్రూరఫణీంద్రుగతిన్ దరంగముల్
మాఱిన భూరివారిధిక్రమంబున రాహుకరాళవక్త్రముల్
దూఱిన తీవ్రభానుక్రియ దుర్బలసైన్యతఁ బ్రక్కిలినతన్
గీఱి పరాభవాధిగతిఁ గీడ్పడి భూపతి నెమ్మనంబునన్."

భాస్కరరామాయణమునకుఁ జాలకపోవుటచే నెఱ్ఱాప్రగడరామాయణ మంతరించెనని కొందఱందురు. అది యాలోచన లేనిమాట. కాన యది విమర్శనీయముగాదు. వేమభూపతి కత్యుత్తమఖ్యాతి నాపాదించి చేతోమోదసంధాయకమైన రామాయణమును బఠించుభాగ్య మాంధ్రుల కేనాఁటికేని పరిశోధకుల కృషిచే లభించుఁగాత.

ఎఱ్ఱాప్రగడ వంశములోనివాఁడగు చెదలువాడమల్లయ విప్రనారాయణ చరిత్రమును రచించుచు నందుఁ గృత్యాదిలో ఎఱ్ఱాప్రగడ నీవిధముగాఁ బ్రశంసించియున్నాఁడు.

గీ. సుకవిసంస్తుత్యు శంభుదాసుని నుతింప, నేర్తునే యైన నేను వర్ణింతు నతని
చిన్నిమనుమడఁ గావునఁ జిఱుతవాండ్ర, కొదలుపల్కులు ముద్దుసేయుందురు గాదె.

సీ. ప్రతిభతో నారణ్యపర్వశేషముఁ జెప్పెఁ గవులకుఁ జెవులపండువులు గాఁగ
వల్మీకభవు వచోవైఖరి రామాయణంబు నాంధ్రప్రబంధముగఁ జేసె
నారసింహునిపురాణ మొనర్చె హరి మెచ్చి నన్నెన్నఁడు జూచినాఁడ వనఁగఁ
బ్రౌఢిమై హరివంశభాగముల్ రెండును రచియించె సభలందుఁ బ్రాజ్ఞు లెన్న

ఆ-వె. దురితహరుఁ బ్రబంధపరమేశ్వరుని జెద, ల్వాడనిలయు నాదువంశకర్త
ధన్యమూర్తి శంభుదాసు నెఱ్ఱాప్రగ, డను నుతింప బ్రహ్మకును దరంబె.

ఈపద్యములవలన నెఱ్ఱాప్రగడ భారతరచనాకాలమున గుడ్లూరివాసియై యావలఁ జెదలువాడలో వృత్తులార్జించి యట నివాసము స్థిరపఱచికొనెననియు రామాయణము సంస్కృతమునకు సరియగు నాంధ్రీకరణమనియు నితనియింటి పేరు తరువాతికాలమునఁ జెదలువాడవారని యేర్పడిన దనియుఁ దెలిసికొనవచ్చును.

ఎఱ్ఱాప్రగడ తాను శివభక్తుఁడనని చెప్పుకొన్నను శివకేశవులయందు సమానభక్తిగలవాఁడు. ఈయంశమున కితఁడు వ్రాసిన గ్రంథములన్నియు విష్ణుమహిమాభివర్ణములగుటయు నరసింహాపురాణములో "గోవిందగుణానందసంభృతసౌమనస్యుఁడ" నని చెప్పుకొనుటయుఁ దార్కాణలు కాఁగలవు. నృసింహాపురాణములోని "అప్రతిమాద్భుతోభయకవిత్వప్రౌఢి శబ్దార్థ యోగాజ్ఞా సిద్ధఘనుండు మజ్జనకుఁ డుద్యత్కీర్తి శ్రీసూర్యుఁడు" అను పద్యభాగమువలన సూర్యసుకవిమిత్రసంభవ, శ్రీసూర్యసుకవిపుత్ర యను గద్యభాగము వలనను ఎఱ్ఱాప్రగడ తండ్రియుఁ గవీశ్వరుఁడని తెలియుచున్నది. చెదలువాడమల్లయ సూర్యకవిని బేర్కొనకపోవుటచేతను లక్షణగ్రంథములందేని సూర్యకవిగ్రంథనామములు వినరాకపోవుటచేతను నతనిగ్రంథములు అంతరించెనని తలంపనగును. ఎఱ్ఱాప్రగడ తనగ్రంథములందు నన్నయభట్టారకుని, తిక్కనసోమయాజిని మాత్రము కవిస్తుతిలోఁ బ్రశంసించెను. తనకంటెఁ బూర్వులగుకవులఁ బ్రశంసింపమిచే నీతఁడు భారతకవియుగమునందె ప్రమాణబుద్ధిగలవాఁడనుట కితని హరివంశములోని "నన్నయభట్టతిక్కకవినాథులుచూపిన త్రోవపావనం"బను వాక్యము దృష్టాంతము కాఁగలదు.

ఎఱ్ఱాప్రగడ హరివంశమును అద్దంకి రాజధానిగఁ జేసికొని ఆంధ్రదేశమును బరిపాలించిన ప్రోలయవేమారెడ్డి కంకితముగావించెను. అంతకుముందు రామాయణముకూడ నీరెడ్డినృపునకె యంకితమొనరించెను. తొలుత ఎఱ్ఱాప్రగడ భారతశేషము పూర్తిచేసి నృసింహాపురాణము ముగించి వేమారెడ్డి సోదరుఁడగు మల్లారెడ్డినాశ్రయించి తదాశ్రయబలమున వేమభూపాలుని మన్ననలకుఁ బాత్రుఁ

డయ్యెను. వేమారెడ్డి తనతండ్రియగు ప్రోలయతోఁబాటు దాను గాకతీయ సామ్రాజ్యమున సేనానాయకుఁడుగా నుండి తద్రాజ్యపతనానంతరమున స్వతంత్రుఁడై క్రీ.శ.౧౩౨౫-వ ప్రాంతమున స్వతంత్ర రాజ్యమును స్థాపించి ౧౩౪౯ వఱకు ఏకథాటిగఁ గృష్ణా గోదావరీ మధ్యభాగము నంతయుఁ బరిపాలించెను. తరువాత నితనికుమారుఁడు అనపోతారెడ్డి క్రీ.శ. ౧౩౫౦ మొదలు ౧౩౬౧వఱకు రాజ్యము పాలించెను. ఎఱ్ఱాప్రగడ తనహరివంశమునందు వేమభూపుని అనపోతారెడ్డిని మాత్రమే చెప్పెనుగాని సుప్రసిద్ధుఁడును జిరకాలము రాజ్యమేలినవాఁడు నగు అనవేమారెడ్డిపేరైనఁ జెప్పలేదు. దీనిచే నెఱ్ఱాప్రగడ తనజీవితము కొంతకాలము స్వతంత్రముగను దరువాత మల్లారెడ్డి యాస్థానమునను గడిపి మధ్యకాలమున వేమారెడ్డి ప్రాపుబడసి యతనిపుత్రుఁడగు, అనపోతని స్వతంత్రపదవియందుఁగూడ సత్కృతులఁబడసెనని విశ్వసింపవచ్చును. వెన్నెలకంటి సూరన్నయను కవియు వేమారెడ్డికాలమునం దగ్రహారములనొంది యావల నతనిపుత్రుఁడగు అనపోతా రెడ్డికాలమునఁగూడ నుండి ప్రబంధము లంకితముగావించినటుల విష్ణుపురాణము నందుఁ జెప్పఁబడెను. ఎఱ్ఱాప్రగడయు వెన్నెలకంటిసూర్యునికి సమకాలికుఁడై యుండెను.

వేమభూపాలుఁడు అద్దంకిరాజధానిగఁ జేసికొని వినుకొండ, కొండవీడు, ధరణికోట, కొండపల్లి లోనగుదుర్గములను జేతిక్రిందనుంచికొని వర్ణాశ్రమధర్మము లకు అంతరాయములు రాకుండఁ గాపాడెను. యవనుల దౌర్జన్యములచే నంతరించిన దేవబ్రాహ్మణవృత్తులను బెక్కింటి నుద్ధరించినటుల శాసనములందుఁగలదు. శ్రీశైలమునకు అహోబలపర్వతమున కీయన మెట్లు గట్టించెను. ఎఱ్ఱాప్రగడ అహోబలక్షేత్రమాహాత్మ్యము వ్రాసి వేమభూపాలుని పరిచయభాగ్యము చూరగొనఁ గలిగెను. వేమభూపాలుని యాస్థానమునందు మహాదేవకవియు నెఱ్ఱాప్రగడయు వెన్నెలకంటి సూర్యకవియు సుప్రసిద్ధులైయుండిరి. ఇంక నెందఱుండిరో నిశ్చితము కాదు. ఇందు వెన్నెలకంటి సూర్యుఁ డాస్థానకవియనుటకు విష్ణుపురాణకృత్యాదియు మహాదేవకవియాస్థానకవి యనుట కీక్రిందిశ్లోకము తార్కాణకాఁగలదు.

శ్లో. యః కర్ణాటవసుంధరాధిపమహాస్థానే సువర్ణాయితో
యో నిత్యన్నికషాయితో నృపగృహే వేమాఖ్యపృథ్వీశితుః,
శ్రీమల్లోల్లటభట్టశిష్య ఇతి యో లోల్లాఖ్యయా శ్రూయతే
శ్రీశేషాన్వయశేఖర స్సహి మహాదేవో విపశ్చిన్మహాన్.

హరివంశరచనమునాఁటికి వేమభూపాలుఁడు సంగ్రామరంగముల విజయ మునార్జించుచు పాలపొంగువలె విజృంభించివచ్చు యవనసేనాపటలముల నాగుచు స్వతంత్రరాజ్యమునకు దృఢములగు బురుజులనిర్మించుచుంట స్వీయముగా నెఱ్ఱా

ప్రగడ చూచుచుంటచేఁ గాఁబోలు యుద్ధఘట్టములలో నరాతులవిజృంభణముల మనోహరముగా వర్ణింపఁగలిగెను. ఎఱ్ఱాప్రగడ వేమభూపాలుని యాస్థానమున నుండి గ్రంథరచనము గావించు కాలమున వేమభూపతిపుత్త్రుఁడగు అనపోతారెడ్డి యువరాజపదవియందున్నటుల నీక్రిందిపద్యమువలన గ్రహింపవచ్చును.

క. వితతయువరాజవిభవో, న్నతపోతయసైన్యనాథ నయమార్గసమీ
హితసంతతసేనావిల, సితపుత్త్రశ్రీసమృద్ధశివగుణసిద్ధా. (హరివంశము)

వేమభూపాలుని ధర్మసభాస్థలమునను దత్పుత్త్రునియువరాజపరిపాలనమునను బాలుగొనుచు ఎఱ్ఱాప్రగడమహాకవి క్రీ. శ. ౧౩౩౦ మొదలుకొని ౧౩౬౦ లోఁగ గ్రంథకర్తృదశలో నుండెనని నిశ్చయింపవచ్చును. ఎఱ్ఱాప్రగడతాత ఎఱపోతసూరి. ఇతనితాత భీమనమంత్రి. ఈభీమనమంత్రి వెలనాటిచోడునివలన సత్కారములొందెనని నృసింహపురాణములోఁ జెప్పఁబడెను. వెలనాటిచోడుఁడు ౧౧౫౬ మొదలు ౧౧౬౩ వఱకు చందవోలు రాజధానిచేసికొని రాజ్యమేలెను. ఆకాలమున భీమనమంత్రియుండెను. భీమనమంత్రి కాలవతరమువాఁడగు నెఱ్ఱాప్రగడ క్రీ. శ ౧౩౩౦-౧౩౬౦. నాఁటికి గ్రంథకర్తృదశలోనుండుననుట పొసఁగియేయున్నది. కాలనిర్ణయచర్చ నింతతోనాపి కావ్యరచనవిశేషములను కవిప్రతిభావిశేషములను దెలిసికొనుటకుఁ బ్రయత్నించుదము.

ఎఱ్ఱాప్రగడ మిగులఁ బ్రసిద్ధుఁడగుటకు నన్నయభట్టారకుఁడు విడచినదియుఁ దిక్కనసోమయాజి పూరింపదొరకొననిదియు నగు నరణ్యపర్వము పూర్తిచేయుటవలన, ప్రత్యేకగ్రంథరచనమునఁగూడ ఎఱ్ఱాప్రగడ యసమానుఁడె. ఎఱ్ఱాప్రగడకవిత సూక్తివైచిత్రిచే నలరారి వాఙ్మయాలంకారముగానున్నను, అనితరసాధ్యయశఃప్రాప్తికి ముఖ్యహేతువు భారతరచనమునఁ బాలుగొనుటయె. ఇతఁడు భారతభాగమును వ్రాసినది జగద్విదితము. ఈవిషయమున భిన్నాభిప్రాయములు లేరుగాని యీమధ్య నొకచిత్రమగువ్యాసము భారతిలోఁ బ్రచురింపఁబడెను. అందు నన్నయభట్టారకుఁడు మూఁడుపర్వములు వ్రాసిన భారతములో అరణ్యపర్వభాగము క్రిమిదష్టమగుటచే నష్టినష్టభాగముల నెఱ్ఱన సవరించెనని నిర్ధారణచేయఁబడెను. ఇందులకుఁ బ్రమాణముగ తిక్కనసోమయాజి వ్రాసిన "ఆదిదొడంగి మూఁడుకృతు లాంధ్రకవిత్వవిశారదుండు విద్యాదయితుండొనర్చె మహితాత్ముఁడు నన్నయభట్టు" అనుపద్యభాగము "భారతసంహితస్సును ద్రిపర్వము లెవ్వఁడొనర్చె" అనుమారనపద్యపాదమును గ్రహించిరి. ఈవాదము ప్రమాదభూయిష్ఠమైనది. ఎఱ్ఱాప్రగడ తాను భారతభాగమును బూర్తిచేసి తన అరణ్యపర్వాంతమున స్వయముగా నీక్రిందివిధముగా వ్రాసికొనినాఁడు. మహాకవిపై నసత్యదోష మారోపించుటవలనఁ బ్రయోజన మించుకేనియు లేదు.

సీ. భవ్యచరిత్రుఁ డాపస్తంబసూత్రుండు శ్రీవత్సగోత్రుండు శివపదాబ్జ
సంతతధ్యానసంసక్తచిత్తుఁడు సూరనార్యునకును బోతమాంబికకును
నందనుం డిలఁ బాకనాటిలో నీలకంఠేశ్వరస్థానమై యొసక మెసఁగు
గుడ్లూరు నెలవుగ గుణగరిష్ఠత నొప్పు ధన్యుఁడు ధర్మైకతత్పరాత్ముఁ
తే.గీ. డెఱ్ఱనార్యుండు సర్వలోకైకవిదితుఁ, డైననన్నయభట్టమహాకవీంద్ర
సరససారస్వతాంశప్రశస్తిఁ దన్నుఁ, జెందుటయు సాధుజనహర్షసిద్ధిఁ గోరి.

క. ధీరవిచారుఁడు తత్కవి, తారీతియుఁ గొంతదోఁపఁ దద్రచనయకా
నారణ్యపర్వశేషము, పూరించెఁ గవీంద్రకర్ణపుటపేయముగాన్.

ఇట్లు ఎఱ్ఱాప్రగడ భారతభాగము పూర్తిచేసితినని చెప్పుకొన్న ద్రవిడదేశమున లభించు తాళపత్రప్రతులలో నీపద్యములే లేవని విమర్శకులు చెప్పిరి. ద్రవిడదేశమున లభించు నరణ్యపర్వశేషప్రతులు ఎఱ్ఱనలేఖని కవకాశమునీయనివా? యనునంశముమాత్రము నిర్ధారణము చేయలేదు. ద్రవిడదేశలిఖిత భారతప్రతులలో నీపద్యములున్నటులఁ బ్రాచ్యలిఖితపుస్తకాలయములోని ప్రతులు బరిశీలించి తెలిసికొంటిమి. నన్నయభట్టారకుఁడు సీసములందు గీతములందు యతియో ప్రాసయో నియతిగఁ బాటించువాఁడనియు, నెఱ్ఱాప్రగడ యీనియతి తనయితరగ్రంథములందుఁ బాటింపమిచే భారతారణ్యపర్వశేషము గూడ నన్నయభట్టారకునిదె యని విమర్శకులనిరి. దీనికాధారముగ నృసింహపురాణములోని "అరణ్యపర్వశేషో న్నయ మాంధ్రభాషసుజనోత్సవ మొప్పఁగ నిర్వహించితో" అనుపద్యపాదముఁ జూపి ఉన్నయమన నున్నదానిబాగు చేయుట యనుసర్థము చెప్పిరి. భారతములోని యరణ్యపర్వమునందు శైలిభేదము కనఁబడుచున్నది. నన్నయభారతములో ఆదిపర్వమున 11 మధ్యాక్కరలు, సభాపర్వమున 2 మధ్యాక్కరలు, అరణ్యపర్వమున 22 మధ్యాక్కరలు కలవు. మొత్తము 35 మధ్యాక్కరలు నన్నయభాగమునందును, ఎఱ్ఱాప్రగడభాగమున నొకమధ్యాక్కరగలదు. నన్నయభట్టు అక్కరలలో నాలుగవగణమున యతియుంటయు, నెఱ్ఱాప్రగడఅక్కరలో మూఁడింటయతియుంటయు భిన్నత్వమునకు సాధనము. ఇంతియకాక ఎఱ్ఱాప్రగడ నన్నయభట్టారకుని భాషానియమములు ప్రయోగవైచిత్రి గమనించి భారతారణ్యశేషరచనమునకుఁ బూనుకొనెను. కావుననే "నన్నయభట్టమహాకవీంద్రు సరససారస్వతాంశప్రశస్తి దన్నుఁ జెందుటయు, తత్కవితారీతియుఁ గొంతదోఁప తద్రచనయకా నారణ్యపర్వశేషము పూరించె" నని వ్రాసికొనియుండెను. నన్నయభట్టారకుఁడు వ్రాసిన సీసములు ఏడువిధములు. ఇవి లక్షణగ్రంథకర్తలు లోకము గమనించినయంశమె. ఈనియతి తిక్కనాదులు పాటింపలేదు. పోతరాజు భాగవతమునఁ బాటించెను. కాన నన్నయసీసపద్య గీతపద్యనియమము లోకమెఱింగినదె! అప్పకవి అప్పకవీయములో సీసపద్యభేదముల నిటులఁ జెప్పినాఁడు.

సీ. యతియైనఁ బ్రాసంబునంబైన రెంటితోఁ జెప్పిరేనియు సమసీసమగును
నియమముల్ దీనిపై నిలిపిన సీసంబు లాఱుతెఱంగులై యతిశయిల్లు
ఎనిమిదంఘ్రులఁ బ్రాస మెక్కింప వళ్లకై సర్వతఃప్రాససీసంబనంగ
బ్రాస మాఱంఘ్రులఁ బడిలంబు గావింప నక్కలిప్రాససీసాఖ్యమనఁగ
నాది నేర్పడినిల్పి రావడేపదమెల్లఁ జేయ నయ్యది వడిసీసమనఁగ
పదఖండములయందుఁ బ్రత్యేకయతులుగా స్థిర నవకలివడిసీసమనఁగఁ
గుదురుగా నుత్సాహ తుదయందు గీతంబుఁ జెప్పిన విషమాఖ్యసీసమనఁగఁ
గడవెల్ల గురువులే కల్పించి రెడ్డాన సరవి సర్వలఘుసీసంబనంగ
తే.గీ. సప్తవిధములివియ శబ్దశాసనుండు, పంచమామ్నాయపఙ్క్తులఁ బల్కెఁగాని
కడమకవు లాఱుసీసముల్ విడిచిపెట్టి, చెలఁగి సమసీసపద్యమే చెప్పినారు.

(చతుర్థాశ్వాసము, 335. ప)

ఇటుల సుప్రసిద్ధములై కొన్ని వందలసంవత్సరముల కావలనున్న అప్పకవినాటికె వ్యాప్తముగానున్న సీసపద్యనియమముల ఎఱ్ఱన పాటించెను. ఈనియతి పాటించి నంతమాత్రమున ఎఱ్ఱనభారతభాగము రచింపలేదనుట సాహసము. వ్రాఁతపుస్తకములలో ఆరణ్యపర్వమునందలి నాలుగవయాశ్వాసములోని 143 వ పద్యము మొదలుకొని "యిటనుండియెఱ్ఱాప్రగడకవిత్వము" అని పెక్కింటియందు వ్రాయఁబడియున్నది. అప్పకవియు నిందుల కనుకూలముగా "స్ఫురదరుణాంశురాగరుచి" అను పద్యమునుండి యెఱ్ఱాప్రగడకవితమొదలని వ్రాసెను. చూడుఁడు.

"ఎఱ్ఱాప్రగడ తనకును అరణ్యపర్వశేషము మొదలిపద్యమునకును అక్షరచక్రము చూచుకొన్నందునకుఁ దెలివిడి.

తెనుఁగున శబ్దాది యకారములేదు గనుక నెఱ్ఱాప్రగడనామాద్యక్షరమచ్చుగనుక ఎకార మది మొదలుకొని వ్రాయఁగాఁ బద్యాదివర్ణము "స్ఫురదరుణాంశు" అన్నాఁడు. (ద్వితీయా. ప 304)

ఇటులఁ గవులందఱు ఎఱ్ఱాప్రగడ నాలుగవయాశ్వాసములోని "స్ఫురదరుణాంశు" అనుపద్యము మొదలుకొని భారతభాగము రచించెననియు వాకొనిరి. ఎఱ్ఱాప్రగడకు ఱువదిసంవత్సరముకీవలగల జక్కన భారతశేషము ఎఱ్ఱాప్రగడచెప్పెననెను. ఉన్నయశబ్దమున కుద్ధరించుట యనునర్థమునైతము గలదు. నన్నయభట్టారకుని భారతారణ్యపర్వము నాలుగవయాశ్వాసముతో నాపఁబడకపోయినచో నావల మూఁడువందలసంవత్సరములకు ఆంధ్రదేశమునందున్న నన్నయభట్టారకుని భారతప్రతులు ఆరణ్యపర్వమునందలి నాలుగవయాశ్వాసము 143 పద్యమునుండియే జీర్ణముగావలసిన ప్రసక్తియుండదుగాన ఎఱ్ఱాప్రగడ భారతభాగరచయితగాఁడనుట యాంధ్రవాఙ్మయము నగౌరవించుటయు మీఁదుమిక్కిలి యెఱ్ఱాప్రగడకుఁ గళంక మాపాదించుటయు నని మామనవి.

భారతములోనియెఱ్ఱాప్రగడపద్యములకు నాతనియితరగ్రంథములలోనిపద్యములకుఁ బోలిక కలదు. ముఖ్యముగా ఎఱ్ఱాప్రగడ భారతశేషము పూరించుటలో నన్నయ్యను ననుకరించెను. అదియే ధారాశుద్ధి. అదియె సమాసాడంబరము. అదియ కూర్పుబిగ్గితనము. కాని రసనిష్యందమున నించుక నన్నయ యెఱ్ఱనకుఁ జై చేయియని రామకథ సావిత్రికథ సవిమర్శముగాఁ బఠించినఁ దోఁచును. "తద్రచనయకా" అని చెప్పినమాట దైవికముగఁ బడినదని విమర్శకుఁడని యెఱ్ఱాప్రగడను భారతరంగము నుండి తొలంగింపనెంచుట సాహసము. నన్నయభట్టారకుఁ డాపినచోట శరదృతు వర్ణనము ఎఱ్ఱనదానితోఁ గలిపిన శరదృతువర్ణనము ఆంధ్రవాఙ్మయాలంకారము లగు రత్నభూషణము లనఁదగియున్నవి. ఈక్రింది యెఱ్ఱనభారతపద్యము నృసింహ పురాణపద్యమునకుఁగల పోల్కి చూచినచో నెఱ్ఱాప్రగడ భారతరచయిత యను టలో సుధీలోకము సంశయింపదని మాతలంపు.

చ. స్ఫురదరుణాంశురాగరుచి బొంపిరివోయి నిరస్తనీరదా
వరణములై దళత్కమలవైభవజృంభణ ముల్లసిల్ల ను
ద్ధురతరహంససారసమధువ్రతనిస్వనముల్ సెలంగఁగాఁ
గరము వెలింగె వాసరముఖంబులు శారదవేళఁజూడఁగన్. (భారతము)

చ. ఉరుతరకల్పపన్నగఫణోజ్జ్వలరత్నసహస్రదీప్తమై
బరఁగఁ గరంబు పొల్పెసఁగెఁ బద్మదళాక్షునిమేను నూతన
స్ఫురదరుణాంశురాగరుచిసూరెలఁ బర్వఁగ నుల్లసిల్లుసుం
దరమహనీయనీలవసుధాధరశృంగముపోల్పఁ బట్టఁగన్. (నృసింహ)

ఇటులె మఱికొన్ని పోలికలు గలవు. వానికిఁ బ్రత్యేకించి తావొసంగనుంటచే నిటదిఙ్మాత్ర ముదాహరించితిమి. ఎఱ్ఱాప్రగడ భారతము రచించినక్రొత్తలోనే నృసింహపురాణము ముగించెను ఇందుచే భారతభాగమువలె నృసింహపురాణముగూడ సమాసబంధురముగఁ గొండొకతఱి నన్నయార్యునిరచనల ననుకరించుచు మధురపద గుంఫనములతో నలరుచున్నది. సవిమర్శముగ నృసింహపురాణముఁ దిలకింతుమేని ప్రబంధపరమేశ్వరబిరుదము బడసెననితోఁచునుగాని నృసింహపురాణము రచించిన నాటికె యీబిరుద మితనికున్నటులఁ దెలియుటచే భారతరచనమునఁ బ్రాప్తించిన దని తోఁచెడిని.

## హరివంశము.

ఎఱ్ఱాప్రగడకవితలో సూక్తివైచిత్రి మెండు. ఇది పూర్వకవులు చెప్పిన మాట. ఇతనిగ్రంథములలో రామాయణము పఠించుభాగ్య మింతవఱకు మనకు లభింపలేదు. హరివంశ మీకవిగ్రంథములలో నగ్రగణ్యము. ఈకవికిది తుదిగ్రంథము. అరణ్యపర్వశేషముతో భారతపూర్తిచేయుటతోఁ బ్రబంధపరమేశ్వరుని

భారముతీరలేదు. సంగ్రహముగాఁ జెప్పివిడిచిన రామాయణమును బ్రత్యేకగ్రంథముగ రచింపవలసివచ్చినది. ఆరచనమున "అత్యుత్తమఖ్యాతి" కృతిపతియగు వేమభూపతికి లభించినది. ఈయుత్తమగ్రంథము విస్మృతమగుట శోచనీయము. ఇఁకఁ బ్రకృతమగు హరివంశమునుగూర్చి విచారింతము. అష్టాదశపర్వసంభృతమగు భారతమునకు హరివంశము శేషము. అదిలేనిది భారతము పూర్తికానట్టులె. నన్నయ భట్టారకుఁడు విడిచిపెట్టిన భాగము పూర్తిచేయుటకు నాతనిశైలి ననుకరించిన యెఱ్ఱాప్రగడ తిక్కనసోమయాజి విడిచిపెట్టిన భారతశేషమగు హరివంశమును బూర్తిచేయుటకుఁ బూర్తిగాఁ దిక్కనశైలి ననుకరించెను. హరివంశము భారతశేషమని యెఱ్ఱాప్రగడ యిట్లు చెప్పినాఁడు.

"సీ. బంధురాష్టాదశపర్వనిర్వహణసంభావితం బగు మహాభారతంబు
హరివంశపరిపూర్ణమగునట్లుగాఁ గ్రమవ్యాఖ్యాన మొనరించి తనకు నీవు."

నాచనసోముఁడును దనహరివంశోత్తరభాగము తిక్కనసోమయాజిభారతమునకు శేషమని చెప్పికొనినాఁడు. హరివంశ ముత్తమగ్రంథము. ఇందు శ్రీకృష్ణ జీవితము విపులముగాఁ జర్చింపఁబడినది. కొలఁదిగ రతిక్రీడాదికములున్నను హరివంశములోని కృష్ణుఁడు లీలామానుషవిగ్రహుఁడు. ప్రపంచాతీతుఁడు. రాజకీయ వేత్త. లోకోద్ధారకుఁడు. శ్రీకృష్ణజీవితామృతము గ్రోలదలఁచినవారు హరివంశ సముద్రము మథింపకతప్పదు. బంకించంద్రాది వంగపండితులువ్రాసిన శ్రీకృష్ణజీవితమునకు లజపతిరాయివ్రాసిన శ్రీకృష్ణచరిత్రమునకు హరివంశమే తారకమైనది. ఎఱ్ఱన హరివంశమునఁ గథాంశమునకె ప్రాముఖ్యమిచ్చి వర్ణనాంశముల నౌచితిఁ బట్టియించుక మెఱుంగువెట్టి విడచెను. కథోద్రేకము చల్లారునటులవర్ణనాంశములఁ బెట్టి భావావేగమ్మునాపుట తిక్కనసోమయాజికివలె నీతనికి నిష్టముగాదు. కావుననే థారాప్రధానముగా భారతప్రధానముగ నౌచితిని బాటించి యెఱ్ఱాప్రగడ తనలోకోత్తరకల్పనాశక్తి హరివంశరచనమున వెల్లివిరియించినాఁడు.

ఎఱ్ఱాప్రగడ హరివంశరచనమున ఉత్తరహరివంశకర్తయగు నాచనసోమనాథు ననుకరించె ననువాద మొకండు గలదు. ఆవాదమును బలపఱుచుటకు బుక్కరాయలవలన సోముఁడు క్రీ.శ. ౧౩౪౪లో నగ్రహారభాగము బడసెననియు నంతకు మున్నెపుడో బాల్యమున ఉత్తరహరివంశమును రచించెననియు నిశ్చయించిరి. ఈ ప్రయత్నమంతయు నెఱ్ఱాప్రగడపైఁ జౌర్యదోష మారోపించుటకే. హరిహరరాయలసోదరుఁడగు బుక్కరాయలు నాచనసోమునకు దానమొనరించినటులఁగల శాసనములు రెండు ప్రకటింపఁబడినవి. అందొకదానికాలము రసభూనక్షనేందు యు అని చెప్పఁబడెను. అనఁగా శా. శ ౧౨౧౬ క్రీ. శ ౧౨౯౪ రెండవదానికాలము రసాభ్రనయనేందు అని చెప్పఁబడెను. అనఁగా శా. శ ౧౨౦౬ క్రీ. శ ౧౨౮౪

అగును. ఈ రెంటిలో నేదియు బుక్కరాయని కాలము కాదు. బుక్కరాయలు క్రీ.శ. ౧౩౫౫ మొదలు ౧౩౭౭ వఱకు రాజ్యమేలెను. అంతకుమున్ను తనియన్నయగు హరిహరరాయలు. తరువాత నితనిపుత్త్రుఁడగు రెండవసంగమ హరిహరరాయలు పాలించుటచేఁ బైనుదాహృతకాలము చరిత్రసిద్ధాంతమె. అందుచే ఎఱ్ఱాప్రగడకు నాచనసోముఁ డావలనున్న వాఁడుగాని ముందున్న వాఁడు కాఁజాలఁడు. ఇట్టియెడ నెఱ్ఱాప్రగడ నాచనసోముని ననుకరించెననుట యెంతధర్మమో సహృదయు లూహింతురుగాత.

నాచనసోముఁడు వ్రాసినవి హరివంశము ఒకయుత్తరభాగము మాత్రమే. అందు ముఖ్యములగు కథాఘట్టములు నరకాసురవధ, ఉషాపరిణయము, ఊర్వశిని కామించుట లోనగుకథలు మూలము నతిక్రమించి విపులీకరింపఁబడినవి. ముఖ్యములగు కథాంశములు పెక్కులు వదలఁబడినవి. ఉషాపరిణయకథ ఎఱ్ఱనది మూలమునకుఁ జేరువగును, సోమునిది భిన్నముగ నున్నది. సోమున తెలిగించిన హంసడిభకోపాఖ్యానము ఎఱ్ఱన తెలిగింపనేలేదు. సోముఁడు మూలములోని నలుబదిరెండధ్యాయములను రెండవయాశ్వాసమునకు ముందుఁ జేర్పవలసిన కథాభాగముల వదలినాఁడు. ఎఱ్ఱన వానిని దెలిగించినాఁడు. సోముఁడు అనిరుద్ధుని స్వప్నకథయు విడిచెను. ఎఱ్ఱన చాలవఱకు మూలానుసారముగఁ బోయెను. నాచనసోముఁడు. అనిరుద్ధపాత్రమును స్వతంత్రముగఁ జిత్రించి మిగులదుష్టము అనౌచిత్యము సందర్భదూరముగా మూలవ్యతిరిక్తముగా వర్ణించినాఁడు. ఎఱ్ఱాప్రగడ యౌచిత్యముపాటించి మూలమును వదలక రసపోషణముగావించి తిక్కనభారతపఠనమున జనించిన విజ్ఞానమును సార్థకము గావించికొనినాఁడు. నాచనసోముని ఉత్తరహరివంశముకంటె మూఁడింతలో నాలుగింతలో ఎఱ్ఱాప్రగడ ఉత్తరహరివంశము గొప్పది. శైలిలో నీయిరువురికిఁ బోలికయేలేదు. ఎఱ్ఱనది యలఁతితెలుఁగుఁ బలుకులతో నిండారి కూర్పుబింకములలోఁ దిక్కనననుకరించును. సోమునిది పదాడంబరము, వర్ణనాతిశయములతో నిండారి కఠినశైలిలో నలరారును. ఆంధ్రీకరణములో నిరువురకుఁ బోలికయేలేదు. ఈస్థితిలో నెఱ్ఱాప్రగడ సోము ననుకరించెననుట ప్రమాదము. ఇంకను సోముఁడే ఎఱ్ఱాప్రగడరచనమున కభిముఖుఁడుగాక ఉత్తరహరివంశరచనమునకు దొరకొనెనేమో యనుట విశ్వాసపాత్రము.

ఎఱ్ఱాప్రగడ వ్రాసిన నృసింహపురాణములోని ప్రహ్లాదచరిత్రము. పోతనసప్తమస్కంధములోని ప్రహ్లాదచరిత్రము బోల్కి లేకున్నను రసాతిశయమునఁ బోతనదె మేలుచేయిగనున్నది. ఇటులె సత్యాసంగ్రామము, రుక్మిణీపరిణయము, కాళియమర్దనము, కృష్ణలీలలు, వామనావతారములోనగు కథాంశములు పోతనభాగవతమునందును ఎఱ్ఱాప్రగడ హరివంశమునందును సమముగాఁగలవు. ఉభయగ్రంథ

భాగములఁ బోల్చుట ధర్మముకాదు. కథాంశముబోసిక విషయసంగ్రహమొనరించి
క్లిష్టముగా మూలగ్రంథమును నిరర్గళధారతో సహజమగువర్ణనములతోఁ దిక్క-
నను లక్ష్యమునందుంచికొని చెప్పనెంచినవాఁ డెఱ్ఱాప్రగడ. మూలములోని రసవత్త
రభాగములు పెంచి నీరసకథాంశమువదలి పద్దెములకనువగుపోకడల సంతరించికొని
రసానుకూలమగుశైలి పదాడంబరము భావముల వెదకికొని రసికలోకమునాకర్షించు
ప్రబంధనియమములతోఁ గథాంశములను నాచనసోముననుకరించుచుఁ దెలుపు
వాఁడు పోతరాజు. ఒకరిది పురాణశైలి. మఱియొకఱిది ప్రబంధశైలి. అందుచే నుభ
యులకుఁబోల్కి చెప్పనయితిగాదు. అటులె యభిరుచులఁ బట్టిచూడ నాచన
సోముని తెన్ను వేఱు ఎఱ్ఱాప్రగడ తెన్ను వేఱు. రసపోషణమున శైలిపాటవమున
సోముఁడు మిన్న. కూర్పుబింకమున ఔచితీనిర్వహణమున కల్పనాచాకచక్యమున
శంభుదాసుఁడు మిన్న. కాన నెటగుణముల కట నానందింపవలసినదె!

ఆంధ్రకవులందఱికంటె నాచనసోముని మిన్నగాఁదలఁచిన యాధునికవిద్వాం
సులు పలువురుగలరు. అట్టివారిలో బహుజనపల్లి సీతారామాచార్యులుగారు వీరే
శలింగము పంతులుగారు చిన్నయసూరిగారు సుప్రసిద్ధులు. వాఙ్మయమున నాచన
సోమునికంటె నున్నతపదవి నొందఁదగినవాఁ డెఱ్ఱాప్రగడయెయని యుభయగ్రం
థములను విమర్శించుచు రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారొక విపులవ్యాసము వ్రాసి
యున్నారు. వేలూరిశివరామశాస్త్రి శతావధానిగారు సోముఁడను విమర్శగ్రంథ
మున నాచనసోమనాథుని శృంగార రసపోషణమునుగూర్చి యిటుల వ్రాసి
యున్నారు.

"ఉత్తరహరివంశమునందు ముఖ్యముగా మూఁడుచోట్ల శృంగారరసము
కానవచ్చుచున్నది. మఱికొన్నిచోటులఁ గడుకొలఁదిగానున్నది. శ్రీకృష్ణ రుక్మిణీ
ఘట్టము, ఊర్వశీనరకాసురఘట్టము, ఉషానిరుద్ధఘట్టము, ఈమూఁడును ముఖ్య
ములు. నరకునితో యుద్ధము చేయునపుడు సత్యభామను వర్ణించుచోటను కడు
కొలఁదిగా శృంగారముకలదు. ముఖ్యములైన యీమూఁడుచోటులును ఉత్తమ
మధ్యమాధమములుగా నున్నవి. (సోముఁడు 48 పుట.)

ఎఱ్ఱాప్రగడహరివంశము నాచనసోముని రచనమునకంటె నీరసముగానుండు
నను వాదమును సమకాలికవిద్వాంసులు పలువురు విమర్శించి సారములేదని
తేల్చిరి. నాచనసోముఁడు మహావిద్వాంసుఁడు. సర్వజ్ఞుఁ డనుటలో సందియములేదు
గాని ఎఱ్ఱాప్రగడనుమాత్రము అతిక్రమింపలేకపోయె ననుట సత్యము. నాచన
సోముని రచనలకంటె ఎఱ్ఱాప్రగడరచనములే ప్రశస్తతరములని వ్రాసినవారి
భావము లెఱుంగుదుమేని హరివంశముయొక్క ప్రశస్తియు ఎఱ్ఱాప్రగడప్రాగ
ల్భ్యము సుబోధకమగునని యట్టియభిప్రాయముల నిట నుదాహరించుచున్నారము.

"చిన్నయసూరి, వీరేశలింగము పంతులుగారు, సీతారామాచార్యులు మన నాచనసోముని కవిత్రయము వారికంటె నుత్కృష్టునిగాఁ జెప్పుట యతిశయోక్తి యని తలంచెద. ఎఱ్ఱాప్రగడ హరివంశముతో నేవిధముగాఁ బోలనేరని యుత్తరహరివంశమును రచించిన సోమనాథుని కట్టియున్నతపదవి నొసఁగ నామనస్సొగ్గలుపదు...

...ఈవిషయమై నాయభిప్రాయంబున బ్ర-శ్రీ, వేదము వేంకటరాయశాస్త్రిగారును, బ్ర-శ్రీ, రాయదుర్గము నరసయ్యశాస్త్రిగారును నేకీభవించిరి. కీర్తిశేషులైన శతఘంటము రంగయ్యశాస్త్రులవారి యాశయంబు నిదియ.

నాగపూడి కుప్పుస్వామయ్యగారి వ్యాసము. ఆంధ్ర. సా. ప. సం. 6-7.

"ప్రకృతివర్ణనమున నితఁడు (నన్నయ్య) ఎఱ్ఱనయు నగ్రగణ్యులు...ఎఱ్ఱన యొక్క ప్రకృతివర్ణనాప్రభావము దెలియవలయునన్న హరివంశమును జిత్తగింపుఁడు. అన్నిరీతులశైలులును గాంభీర్యమయములు. వీరినాయికలు సంభాషణలు గరువము గలయవి. శృంగారముగూడ గౌరవభాగముతో సమన్వితము. గౌరవబుద్ధిలేని మోహము తుచ్ఛమును క్షణికమును. అట్టి దిందుమృగ్యము......గాంభీర్యము ప్రధానగుణమని యెంచుటకు ఎఱ్ఱాప్రగడవంటి మహనీయుఁ డాధారము.

కట్టమంచి రామలింగారెడ్డిగారి యధ్యక్షోపన్యాసము.
రాజరాజనరేంద్ర పట్టాభిషేకసంచిక.

నృసింహపురాణమును నుత్తరహరివంశమును జూడఁగా నితని (ఎఱ్ఱాప్రగడ) తెనుఁగురచనలు దిక్కనవానితోఁ దులతూఁగుననియుఁ గొన్నిపట్టులఁ దిక్కనరచనలకంటె నొకటిరెండువన్నె లెక్కుడుగానున్నవనియుఁ జెప్పనగును......ఇతని హరివంశము మిక్కిలి రసవంతమై నాతికఠినమైయుండును......భాషకుఁగల నైజగుణములు వెలయించి చెలువుగూర్చు కవనమే యిక్కవిది......తిక్కన పదగుంఫనలమృదుత్వమును ఉభయభాషాలక్షణప్రమాణశేముషీవైదుష్యంబును బాకసౌకుమార్యశయ్యాచారుత్వ సంవిధానప్రౌఢియు లలితసరళాతిసరళధారాస్వైరవిహారంబును రసభావోచిత పదసందర్భరచనాప్రాగల్భ్యంబును నీమహాకవియందును గలదు. అతనికవనంబునందుంబోలెఁ జప్పిడి సందుగొందులును అనుప్రాసక్లేశంబులును అనవరతంబులగు ద్రుతప్వత్వంబులును అప్రసిద్ధార్థములగు పదములును యమకబంధాదిక్లిష్టరచనలును నిందు నంతగాఁ గలుగవు.

తం. తేవప్పెరుమాళ్లయ్యగారి భారతకవులను వ్యాసము.

విమర్శకావతంసులగు నీముువ్వురి యభిప్రాయములు హరివంశప్రతిష్ఠ దెలుపుట కివి చాలునని యీవిషయము విరమించెదము.

ఎఱ్ఱాప్రగడ సంస్కృతహరివంశమును దెలిగించుటలోఁ దిక్కనసోమయాజి భారతాంధ్రీకరణము ననుకరించెను. మూలములోని కథాంశములను విడువక సాధ్యమగునంతవఱకు విషయముల సంగ్రహించి తిక్కనసోమయాజివలె గ్రంథ విస్మృతి నొనర్పక మాతృకను దెలిగించుటలో నీతఁడు నేర్పరి. ఇంచుమించుగ నీతని హరివంశాంధ్రీకరణము భారతాంధ్రీకరణమునకు సమముగా నున్నది. కవి స్వతంత్రముగా వర్ణనాంశముల వ్రాసినచోటులగల పద్యములు చవులూరించుచు సారస్వతమాధుర్యమునకుఁగల పరమావధి వెల్లడించుచున్న వనుటలో సాహసము లేదు. ఇతని కల్పనాప్రాశస్త్యము దెలియుటకై నొకటిరెండు పద్యము లుదాహరించెదము.

సీ. కలలోన నొండొరుగలసినయప్పటి యానందపూర్ణధన్యత్వములును
బెరసి యొండొరులపైఁ బ్రేముడిసలిపిన సంతాపబహుళదశాంతరములు
నెమ్మి నొండొరులకు నెచ్చెలికతమున నబ్బిన నసమభాగ్యాతిశయముఁ
గ్రియల నొండొరులకు గీల్కొన నొదవిన యౌవనోచితకళావ్యాప్తివిధముఁ
తే-గీ. జెన్నుమిగుల నొండొరులకుఁ జెప్పికొనుచు, నద్భుతంబులు భయములు నాదరములు
కౌతుకంబులు పొదలాడఁగాఁ బ్రియుండుఁ, బ్రియయుఁ గ్రోలిరి నూతనప్రేమరసము.

ఉషయు ననిరుద్ధుఁ డనుభవించినది తుచ్ఛమగునింద్రియలోలత్వముచే జనించిన కామోన్మాదము నాపువిషయసుఖముగాదు. అద్భుతకౌతుకభయముల కాకరమగు ప్రేమరసమట. ప్రేమరసతత్త్వము నిరూపించుటలోఁ బ్రబంధపరమేశ్వరుఁ డద్వితీయుఁడు.

సీ. కనకకుంభంబుల గర్వంబు చులకగాఁ గల్పించు వలిచన్నుఁగవల ప్రేఁగు
నిండారుచందురు నెరసుతక్కువపడఁ దిలకించు ముద్దుమోముల బెడంగు
వలరాచతూపులవలను మొక్కలువోవ వ్రాలుఁగ్రేఁగన్నుల వాఁడిమియును
బాలపల్లవములలీలలు పొలిపోవ మించారుకెంగేలిమేలిమియును
తే-గీ. మనము సొక్కింపఁజాల నింపెనయుఁబోటి, పదుపు పొదువంగఁ గ్రీడైకపరతనొంది
యుండెఱుంగక భోగించుచుండె గీత, వాద్యనృత్యమధూత్సవవ్యాప్తిరతుల.

ఇందు ఉష చెలిమికత్తెలచక్కందన మభివర్ణితము. వయసు నిండారినవారలయ్యుఁ జెలిమికత్తియలు క్రీడైకపరాయణలు. కాననే ఉష శీలము ప్రశస్తతరము. ఉష చెలిమికత్తెల కామకర్మములకుఁ బాత్రములుగ నెన్నఁడు భావింపలేదు. కలలోఁ బరపురుషుఁ డుపభోగించినను ఉష మోహమున లోనుగాక "ఏనింకను గన్నియ నని మేనం బ్రాణములు దాల్ప మెయికొనియున్నట్టిన నిహపరములును గలవే'' యని స్వప్నానంతరము తలంచుట నాయికాపోషణమునకుఁ బరమావధి. ఇట్టి ఘట్టములందు సముచితవర్ణనములందు నెఱ్ఱసది పెట్టినపేరు. ఎంత విమర్శించి

నను దనివితీఱని యీతనికవిత రసజ్ఞులముందుఁ బెట్టుటకంటె విమర్శకుఁ డేమియుఁ జేయఁజాలఁడు.

ఇట్టి లోకోత్తరగ్రంథరాజమును కరాలపాటి రంగయ్యగారు సంస్కరించి కలానిధిముద్రాక్షరశాలలో క్రీ. శ. ౧౮౬౦ లో ముద్రించిరి. మూలములోనిపాఠములను బెక్కింటిని వారు స్వయముగా మార్చి కొంతచేర్చి గ్రంథమును తారుమారుజేసిరి. సవరణలలోఁ గొన్నిచోటుల నన్వయదోషములు యతిప్రాసదోషములు గలవు. 1901 లో ఎద్దనపూడి సంజీవయ్యగారు పూర్వప్రతినాధారపఱచికొని తిరుగ ముద్రించిరి. అది పూర్వముద్రణమునకుఁ బ్రత్యంతరముగాన దోషములేమియుఁ దొలంగింపఁబడలేదు. ప్రాచీనసారస్వతస్వరూపనిరూపణమున నెక్కువగృషిచేయు బ్రహ్మశ్రీ, మ-రా-రా-శ్రీ, గిడుగు రామమూర్తిపంతులువారు తాళపత్రగ్రంథసహాయమున ముద్రితప్రతిసంస్కరించి కవ్యభిప్రాయానుసారముగఁ బాఠముల సిద్ధపఱచిరి. వారు భాషయొక్క పరివర్తనము గోరువారుగాన లేఖకప్రమాదములు గూడఁ బాఠములలోఁ జేర్చిరి. ముద్రితప్రతిలోని దోషముల ననువుగ సంస్కరించి మంచిపాఠములఁ జూపిరి. కొన్నియెడల వారొసంగిన పాఠములుగూడ దుష్టములు గనున్నవి. కొన్ని పాఠములందు యతులుపోయినవి. అట్టియెడఁ బూర్వప్రతిని నూతనపాఠముదీసికొని మూలభావముగమనించి పాఠములసవరించితిమి. శ్రీరామమూర్తి పంతులువారొనర్చిన యనల్పకృషిని లక్ష్యమునందుంచుకొని హరివంశమును పూర్వముద్రణములన్నింటికంటెఁ జక్కఁబఱచితిమి. ఇంకను గొన్నిస్ఖాలిత్యములు లేకపోలేదు. ప్రత్యంతరసహాయముతోఁగాని పరిష్కరింపఁగూడదని విధిలేక యటులె వదలితిమి. దృష్టాంతముకొఱకుఁ బూర్వముద్రణపాఠములు సంస్కరింపఁబడిన పాఠముల నిటనుదాహరించిన యీముద్రణపుఁ బ్రశస్తి తేటపడగలదు.

సీ-గీ. తనువు వెలుకఁబారెఁ దగిలెఁ గోర్కులు కౌను, పొదలె వళులు విరిసె నొదవె ఖేద
మనుపమానగర్భజనితమై శ్రమపరి, ణాహ మలరె వికచనలినముఖికి.

(పూర్వపాఠము-పూర్వభా. అ ౫. ప. 113)

సీ-గీ. తనువు వెలరువారెఁ దగిలి కోర్కులు కౌను, వొదలె వళులు విరిసె నొదవెఁ జెమట
లినసమానగర్భజనితశ్రమసమీర, ణమ్ము లమరె వికచనలినముఖికి.

(సంస్కరింపఁబడినపాఠము)

మ. అరవిందోదరుఁ జూచి నావగపు నీవాత్మీయదోర్వీర్యబం
ధురతంజేసి తొలంగఁ ద్రోచితి భవత్పుత్రత్వమార్యత్వముల్
పరికీర్ణంబయి యేకవాక్యనని చెప్పన్ లేని నీతోడ నె
వ్వరు త్రైలోక్యహితార్థజన్మవిధిభవ్యం బయ్యె నీ కెట్టెయిన్.

(పూర్వపాఠము-ఉత్తరభా. అ. ౮.)

మ. అరవిందోదరుఁ జూచి నావగపు నీవాత్మీయదోర్వీర్యబం
ధురతంజేసి తొలంగఁజేసితి భవత్పుత్రత్వమత్యర్థముల్
బరికీర్త్యంబయి యొక్క నాఁడు నెనసింపన్ లేరు నీతోడ నె
వ్వరు త్రైలోక్యహితాత్మజన్మవిధిభవ్యం బయ్యె నీ కెమ్మెయిన్.

(సంస్కరింపఁబడిన పాఠము)

ఇటులె దక్కినపాఠములను బూర్వముద్రణముతోఁ బోల్చిచూచిన ద్యోతకముగాఁగలవు. తెనుగులమీఁది సాంస్కృతికపరుషములకు సరళాదేశము, ఏటికనుచోనర్ధబిందువు. పరఁగ బిందురహితము. కాన, అల్లన, అంత లోనగుపదములు కళలు. ప్రేరణమున ముపర్ణలోపము. లోనగు ప్రాచీనరూపము లీముద్రణమున నీయఁబడినవి. వెలకఁబాఱు అనురూపము నవీనమగుటవలనను, "నిలుపుగతిదీపకళికలు వెలరువాఱె" యని కుమారసంభవమునన న్నెచోడుఁడు, "వెలరువాఱుదీపకళికలల్లార్చుచు" అని విరాటపర్వమునఁ దిక్కనయుఁ జెప్పియుంటచే వెలరువాఱుఅనుపాఠమె గ్రహించితిమి. చిన్నిపూవను నొకయలంకారవిశేష మాకాలమునకలదు కాఁబోలు. పూర్వలేఖకులు దానిని జీనిపూవుగామార్చిరి. "అలకలఁజిన్నిపువ్వలికియలికి" యని నన్నెచోడుఁడు, "చిన్నిపూవులతోడఁజెలిమిచేయ" యని తిక్కన, "నున్నుంగురులఁజిన్నిపువ్వులచేతను" అని శ్రీనాథుఁడు చెప్పుటచేఁ జిన్నిపువ్వనుపాఠము దీసికొంటిమి. ఇటులె ప్రాచీనభాషాస్వరూపమునుగుర్తించి పదప్రయోగములు శ్రీరామమూర్తిగారి పాఠములఁబట్టి సవరించితిమి. ఇందు సవరింపఁబడిన ప్రాచీనపదములు వ్యాకరణనియమములు నన్నయ్యనాఁటివై యెఱ్ఱనాఁటివాడుకలోనివికావేమోయని సంశయించుచున్నారము.

హరివంశ, ఉత్తరహరివంశ, భాగవతములనుండి సమానకథాంశములను బరిశోధించి పద్యరచనమునకూడ నెఱ్ఱన పైచేయి యనితెలుపుట ప్రకృతమైనను పీఠికయిప్పటికె విస్తృతమగుటచే వదలితిమి. ఎఱ్ఱాప్రగడ ఆంధ్రవాఙ్మయమున కొనర్చిన మహత్తరసేవను దెలిసికొనుట కీహరివంశ మొక్కటెచాలును. ఈయుత్తమగ్రంథము బూర్వతరపాఠములసహాయమునఁ జక్కఁగముద్రించి ఆంధ్రసోదరులకుఁ బఠనయోగ్యమొనరించి వ్యయప్రయాసములకుజంకక ఆంధ్రభాషాసేవయె ముఖ్యధర్మముగా భావించుశ్రీబ్రహ్మశ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారియెడ నాంధ్రలోకము కృతజ్ఞత జూపునేని స్వధర్మము నిర్వహించినటు లగునని తలంచుచున్నారము.

ఇట్లుభాషాసేవకులు
శేషాద్రిరమణకవులు,
శతావధానులు

నందిగామ
1-5-26

# విషయసూచిక.

## పూర్వభాగము - ప్రథమాశ్వాసము


| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| కథాప్రారంభము | ... | 6 |
| సంక్షేపరూపంబగు నాదిసృష్టిప్రకారము | ... | 7 |
| ఇంద్రుఁడు వజ్రాయుధముచేత దితిగర్భంబు ఛేదించినప్రకారము | ... | 10 |
| పృథుచక్రవర్తి భూమిని గోవుగాఁ జేసి వస్తువులు గొన్నప్రకారము | ... | 12 |
| వేనుశరీరమథనంబునఁ బృథుఁ డుద్భవించినప్రకారము | ... | 13 |
| పృథుచక్రవర్తికి భూదేవికి నైన సంవాద ప్రకారము | ... | 15 |
| వైశంపాయనుఁడు జనమేజయునకు మన్వంతరముల నెఱింగించుట | ... | 18 |
| వైశంపాయనుఁడు జనమేజయునకు ననాగతమన్వంతరములఁ జెప్పుట | ... | 19 |
| ఛాయాదేవియందు సౌవర్ణశనైశ్చరతపతులు పుట్టినప్రకారము | ... | 21 |


## ద్వితీయాశ్వాసము.


| | | |
|---|---|---|
| రైవతుఁడు రేవతిని బలరామున కిచ్చినప్రకారము | ... | 26 |
| కువలయాశ్వుండు దుంధుండను రాక్షసునిం జంపినప్రకారము | ... | 28 |
| సత్యవ్రతుండనురాజు వసిష్ఠవచనంబునఁ ద్రిశంకుండైనప్రకారము | ... | 30 |
| సగరపుత్రులు కపిలుని కోపాగ్నిచేత భస్మీభూతులగుట | ... | 32 |
| జనమేజయునకు వైశంపాయనుఁడు పితృదేవతల తెఱఁగెఱిఁగించుట | ... | 34 |
| సనత్కుమారుఁడు మార్కండేయునకుఁ జెప్పిన పితృదేవతాప్రభావము | ... | 36 |
| పితృగణంబులలో మూర్తిసహితుల మూర్తిరహితుల వివరించుట | ... | 38 |
| పితృదేవతాసమారాధన ఫలవిశేషప్రకారము | ... | 40 |
| భీష్ముఁడు ధర్మరాజునకుఁ గౌశికపుత్రుల చరిత్రంబు జెప్పినప్రకారము | ... | 43 |
| భీష్ముఁ డుగ్రాయుధుండను రాజుం జంపినప్రకారము | ... | ,, |
| కౌశికపుత్రులు గురువంచనంబున హీనజన్ములై పుట్టినప్రకారము | ... | 46 |
| బ్రహ్మదత్తుఁడు దేవీసహితంబుగాఁ బరమసిద్ధి వడయుట | ... | 50 |


## తృతీయాశ్వాసము.


| | | |
|---|---|---|
| చంద్రుఁడు బృహస్పతిభార్యయగు తారం గొనినప్రకారము | ... | 53 |
| రజియనురాజుచరిత్రంబు సంక్షేపంబుగా నెఱింగించుట | ... | 55 |

| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| యయాతిమహారాజుచరిత్రంబు సంక్షేపంబుగాఁ జెప్పుట | ... | 56 |
| యయాతిమహారాజు పఠించిన సుభాషితంబులు | ... | 58 |
| జహ్నునకు గంగాదేవి కూఁతురైనవృత్తాంతము | ... | 61 |
| దుర్వసు వంశక్రమంబు సంక్షేపంబుగాఁ జెప్పుట | ... | 63 |
| యదువంశక్రమంబు సంక్షేపరూపంబునం జెప్పుట | ... | 64 |
| జ్యామదుండనురాజు వనంబున నున్న కన్నియం గొనివచ్చుట | ... | 65 |
| అంధకవంశక్రమంబు సంక్షేపంబుగాఁ జెప్పుట | ... | 68 |
| సత్రాజిత్తు సూర్యునారాధించి శ్యమంతకమణి సంపాదించుట | ... | 70 |
| శ్రీకృష్ణుఁడు జాంబవతిం బరిగ్రహించి నిజపురంబునకు వచ్చుట | ... | 73 |
| శతధన్వుఁడు సత్రాజిత్తుం జంపి శ్యమంతకమణి నపహరించుట | ... | ,, |
| శతధన్వుఁడు కృష్ణునకు వెఱచి తురగారూఢుండై పాఱిపోవుట | ... | 74 |
| అక్రూరుఁడు విడిచిపోవుటవలన ద్వారకయం దుత్పాతంబులు పుట్టుట | ... | 75 |
| శ్రీకృష్ణుఁ డక్రూరునిచేత నున్న శ్యమంతకరత్నంబు బయలుపఱుచుట | ... | 76 |


## చతుర్థాశ్వాసము.


| | | |
|---|---|---|
| వరాహావతారంబు సంక్షేపరూపంబుగాఁ జెప్పుట | ... | 81 |
| విష్ణుదేవుఁడు నృసింహావతారంబున హిరణ్యకశిపుం జంపుట | ... | 83 |
| వామనావతారంబు సంక్షేపరూపంబుగాఁ జెప్పుట | ... | 84 |
| పరశురామావతారంబు సంక్షేపరూపంబుగాఁ జెప్పుట | ... | 85 |
| శ్రీరామావతారక్రమంబు సంక్షేపరూపంబునం జెప్పుట | ... | ,, |
| దేవదానవులకు జరిగిన తారకామయంబను యుద్ధప్రకారము | ... | 87 |
| దేవతలు రాక్షసులమీఁద యుద్ధసన్నద్ధులై వెడలుట | ... | 88 |
| మయుఁడు మొదలగురాక్షసులు దేవతలమీఁద యుద్ధసన్నద్ధులై వెడలుట | ... | 89 |
| త్రివిక్రమదేవుండు గరుడవాహనారూఢుండై దేవతలకు సహాయం బగుట | ... | 90 |
| ఔర్వుండను మునివలన నౌర్వానలంబు సంభవించినప్రకారము | ... | 92 |
| ఇంద్రాదిదేవతలతోడఁ గాలనేమియను రాక్షసుఁడు యుద్ధము చేయుట | ... | 94 |
| కాలనేమి విష్ణుదేవునిమీఁదికి యుద్ధసన్నద్ధుఁడైపోవుట | ... | 97 |
| విష్ణుదేవుండు చక్రాయుధముచేతఁ గాలనేమిం జంపుట | ... | 99 |
| నారాయణుండు యోగనిద్రాపరాయణుండై యుండుట | ... | 101 |


## పంచమాశ్వాసము.


| | | |
|---|---|---|
| ప్రజాభారపీడితయైన భూదేవి తన మనఃక్లేశంబు విష్ణున కెఱింగించుట | ... | 105 |
| బ్రహ్మనిదేశంబున సముద్రుండు శంతనుండై పుట్టినప్రకారము | ... | 107 |

| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| నారదుండు విష్ణునితోఁ గాలనేమి కంసుండై పుట్టినతెఱం గెఱింగించుట | ... | 108 |
| బ్రహ్మదేవుఁడు విష్ణునితోఁ గశ్యపుండు వసుదేవుండై జనియించినతెఱంగు సెప్పుట | ... | 110 |
| నారదుఁడు కంసునితో విష్ణుమూర్తి కృష్ణుండయి పుట్టఁగలవిధం బెఱింగించుట | ... | 111 |
| విష్ణుఁడు యోగమాయను యశోదకుఁ గూఁతురైపుట్ట నియమించుట | ... | 113 |
| రోహిణీదేవి గర్భంబుననుండి బలరాముం డవతారంబు నొందుట | ... | 114 |
| దేవకీదేవిగర్భంబుననుండి శ్రీకృష్ణుం డవతరించుట | ... | 115 |
| కంసుండు యశోదకుఁ గూఁతురై పుట్టిన యోగమాయం జంపఁబూనుట | ... | 116 |
| నందుఁడు మధురాపురంబుననుండి వసుదేవునాజ్ఞచే వ్రేపల్లెకు వచ్చుట | ... | 118 |
| శ్రీకృష్ణుఁడు పూతనప్రాణంబులు స్తనదుగ్ధంబులతోడం గొనిచంపుట | ... | 120 |
| శ్రీకృష్ణుఁడు కటాశరుని సంహరించుట | ... | 122 |
| శ్రీకృష్ణమూర్తి బాలక్రీడాభివర్ణనము | ... | 124 |
| గోపికలు యశోదతోడ శ్రీకృష్ణుని దుష్టచేష్టితంబులఁ జెప్పికొనుట. | ... | 126 |
| యశోదాదేవి శ్రీకృష్ణు నులూఖలబద్ధునిఁ జేయుట | ... | 129 |


## షష్ఠాశ్వాసము.


| | | |
|---|---|---|
| నారదుఁడు నందగోపుని బృందావనంబునకుఁ బోఁ బనుచుట | ... | 132 |
| గ్రీష్మకాలాభివర్ణనము | ... | 134 |
| గోపాలకులు రోగశాంతికై శివపూజావ్రతంబు సలుపుట | ... | 137 |
| శంఖకర్ణుండను భూతంబు గోపాలకులకుఁ గలిగిన రోగంబులకుఁ గారణం బెఱింగించుట. | | 138 |
| శ్రీకృష్ణుఁడు విషమయంబగు కపిత్థవృక్షము నున్మూలించుట | ... | 140 |
| శ్రీకృష్ణుఁడు గోపాలురతో యమునయందు జలక్రీడసలుపుట | ... | 142 |
| కాలనేమిపుత్రు లేడ్వురు కుంభకునింట వృషభంబులై పుట్టుట | ... | 145 |
| శ్రీకృష్ణుఁడు నందాదులతోడ మిథిలాపురంబుననున్న కుంభకునింటికిఁ బోవుట | ... | 146 |
| శ్రీకృష్ణుఁడు రాక్షసాంశసంభూతంబులగు సప్తవృషభంబులఁ జంపుట | ... | 148 |
| శ్రీకృష్ణుండు వామదేవభరద్వాజు లనుమునులఁగని సంభాషించుట | ... | 151 |
| వామదేవభరద్వాజులు శ్రీకృష్ణునెఱింగి స్తుతించుట | ... | 152 |


## సప్తమాశ్వాసము.


| | | |
|---|---|---|
| శ్రీకృష్ణుఁడు యమునానదియందుఁ గాళియుఁ డుండెడు మడువు చూచుట | ... | 155 |
| కాళియుండు శ్రీకృష్ణునిం గఱచి చుట్టుకొనుట | ... | 157 |
| కాళియునిచేతఁ జుట్టఁబడిన శ్రీకృష్ణునిఁ జూచి యశోద శోకించుట | ... | 159 |
| శ్రీకృష్ణుఁడు కాళియుని యమునాప్రవాహంబు వెడలనడచుట | ... | 161 |
| బలరాముఁడు గర్దభవేషధారియగు ధేనుకుండను రాక్షసుం జంపుట | ... | 163 |
| బలరామదేవుండు ప్రలంబుండను రాక్షసుం బరిమార్చుట | ... | 166 |

| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| నందగోపాదు లింద్రోత్సవంబు సేయ నుపక్రమించుట | ... | 168 |
| గోపాలకులు కృష్ణోపదేశంబున నింద్రోత్సవంబుమాని పర్వతోత్సవంబుఁ జేయుట | ... | 169 |
| ఇంద్రుఁడు మేఘములరావించి వ్రేపల్లెమీఁద వర్షింప నియోగించుట | ... | 172 |
| శ్రీకృష్ణుఁడు గోరక్షణార్థంబు గోవర్ధనపర్వతంబు నెత్తుట | ... | 174 |
| ఇంద్రుఁడు శ్రీకృష్ణునిసన్నిధికివచ్చి బహువిధంబుల స్తుతించుట | ... | 176 |
| ఇంద్రుఁడు శ్రీకృష్ణుని గోపతిత్వమున కభిషిక్తునిఁ జేయుట | ... | 178 |
| గోపవృధులు శ్రీకృష్ణునిమహాప్రభావం బభివర్ణించి యతని నరయుట | ... | 180 |

అష్టమాశ్వాసము.

| | | |
|---|---|---|
| శ్రీకృష్ణుఁడు గోపకాంతల రతిక్రీడల నత్యంతానురాగవతులఁ జేయుట | ... | 184 |
| శ్రీకృష్ణుఁడు వృషభరూపధరుండగు నరిష్టుండనురాక్షసునిఁ జంపుట | ... | 185 |
| కంసుఁడు వసుదేవాదులతో శ్రీకృష్ణునిచరితంబు చెప్పి యాక్షేపించుట | ... | 187 |
| కంసుఁడు శ్రీకృష్ణునిఁ దోడ్తేర నక్రూరుని నియోగించుట | ... | 190 |
| కేశియనురాక్షసుఁ డశ్వరూపధరుండై శ్రీకృష్ణునకుఁ గీడుసేయఁ బూనుట | ... | 193 |
| శ్రీకృష్ణుఁడు కేశి మార్కొని పోరి మృతింబొందించుట | ... | 194 |
| కేశినాశంబునం బ్రీతుండై నారదుండు శ్రీకృష్ణుని నభివర్ణించుట | ... | 195 |
| అక్రూరుండు వ్రేపల్లెకువచ్చి శ్రీకృష్ణుని దర్శించుట | ... | 198 |
| అక్రూరుఁడు శ్రీకృష్ణునితో దేవకీవసుదేవుల పరితాపంబు చెప్పుట | ... | 199 |
| అక్రూరుండు శ్రీకృష్ణబలరాముల మధురకుఁ దోడ్కొనిపోవుట | ... | 202 |
| శ్రీకృష్ణుం డక్రూరునకు యమునాజలంబులలోఁ దనమహానుభావంబుఁ జూపుట | ... | 208 |

నవమాశ్వాసము.

| | | |
|---|---|---|
| శ్రీకృష్ణుఁడు కుబ్జ యను కంసదాసి ననుగ్రహించి సురూపంజేయుట | ... | 208 |
| శ్రీకృష్ణుఁడు కంసునాయుధాగారంబు చేరి కంసశరాసనధ్వంసంబు చేయుట | ... | 210 |
| కంసుం డేకాంతంబున మహామాత్యునితోఁ దనజన్మప్రకారంబు చెప్పుట | ... | 212 |
| కంసుండు సపరివారుండై రంగస్థలంబుననుండి రామకృష్ణుల రావించుట | ... | 214 |
| శ్రీకృష్ణుఁడు కువలయాపీడంబను నేనుంగును బీనుంగుఁజేయుట | ... | 216 |
| శ్రీకృష్ణుఁడు చాణూరుండను మల్లునితోఁ బోరి వానిం జంపుట | ... | 219 |
| శ్రీకృష్ణుఁడు కంసునిఁ బుడమిం బడవైచి విగతప్రాణునిఁ జేయుట | ... | 221 |
| కంసభార్యలు మృతుండయిన పెనిమిటిం జేర్కొని విలాపంబు సేయుట | ... | 228 |
| ఉగ్రసేనుఁడు కంసునకు నగ్నిసంస్కారంబు సేయుటకుఁ గృష్ణునను జ్ఞ నొందుట | ... | 225 |
| శ్రీకృష్ణబలరాములు సాందీపునియొద్ద సకల విద్యాభ్యాసంబు సేయుట | ... | 227 |
| శ్రీకృష్ణుఁడు సాందీపునికి మృతపుత్రుని గురుదక్షిణగాఁ దెచ్చియిచ్చుట | ... | [illegible] |

## ఉత్తరభాగము - ప్రథమాశ్వాసము.


| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| జరాసంధుఁడు మధురపై దండెత్తివచ్చి కృష్ణునొద్దకు దూతలఁబంచుట | ... | 231 |
| రామదామోదరులు మధురాపురంబు విడిచి జరాసంధుఁడు వెనుకొనఁదొలంగిపోవుట. | | 234 |
| శ్రీకృష్ణబలరాములు పరశురామునిం గని తమరాక యెఱింగించుట | ... | 235 |
| శ్రీకృష్ణబలరాములు పరశురామసహితంబుగా గోమంతంబుఁ జేరుట | ... | 237 |
| జరాసంధుఁడు సైన్యంబులతోడఁ గృష్ణబలరాములెక్కిన పర్వతంబుచుట్టి విడియుట | ... | 240 |
| జరాసంధుఁడు రామదామోదరులెక్కిన పర్వతంబును గాల్చుట | ... | 242 |
| శ్రీకృష్ణబలరాములు గోమంతమునుండి సైన్యమధ్యంబునకు లంఘించుట | ... | 243 |
| జరాసంధుఁడు బలదేవ వాసుదేవులతోడ యుద్ధంబుచేయుట | ... | 246 |
| జరాసంధుఁడు సకలరాజ్యసమేతంబుగఁ బరాజితుఁడైపోవుట | ... | 248 |


## ద్వితీయాశ్వాసము.


| | | |
|---|---|---|
| జరాసంధుఁడు రెండవసారి మధురమీఁద దండెత్తివచ్చుట | ... | 255 |
| జరాసంధుఁ డుగ్రసేను నెదుర్కొని రూక్షాక్షరంబుగా నాక్షేపించుట | ... | 256 |
| రుక్మి శ్రీకృష్ణునితోడం దలపడి యుద్ధంబుచేసి పరాజితుండైపోవుట | ... | 259 |
| బలరామ జరాసంధుల గదాయుద్ధ విజృంభణము | ... | 261 |
| జరాసంధుండు పరాజయంబునొంది మరలి నిజపురంబునకుం జనుట | ... | 263 |
| బలరామదేవుండు కాళిందీభేదనంబుసేయుట | ... | 265 |
| బలరాముఁడు వ్రేపల్లెనుండి మధురాపురంబునకు వచ్చుట | ... | 266 |
| వైశంపాయనుఁడు జనమేజయునకుఁ గాలయవనునిజననప్రకారం బెఱింగించుట | ... | 268 |
| కాలయవనుండు ముచికుందుని రోషానలంబున భస్మీభూతుండగుట | ... | 271 |
| శ్రీకృష్ణుఁడు విశ్వకర్మనురాపంచి ద్వారవతియను పురంబు నిర్మింపంబనుచుట | ... | 273 |
| శ్రీకృష్ణుఁడు వాయుదేవునిచేత సుధర్మయను దేవసభ ద్వారకకుఁ దెప్పించుట | ... | 275 |


## తృతీయాశ్వాసము.


| | | |
|---|---|---|
| నారదుఁడు శ్రీకృష్ణునొద్దకువచ్చి రుక్మిణీపరిణయోద్యమంబు తెలియం గెఱింగించుట | ... | 280 |
| నారదుఁడు శ్రీకృష్ణుని రుక్మిణీదేవిం బరిగ్రహించి కొనితేర నియోగించుట | ... | 282 |
| శ్రీకృష్ణుఁడు రుక్మిణీపరిణయార్థంబుగాఁ గుండినపురంబునకు నరుగుట | ... | 284 |
| పురంబువెలుపల గౌరీదేవిని సేవించివచ్చురుక్మిణీదేవిని శ్రీకృష్ణుండు గొనిపోవుట | ... | 286 |
| శ్రీకృష్ణుఁడు రుక్మిణీదేవిం గొనిపోవునెడ జరాసంధాదు లెదిరి పోరుట | ... | 288 |
| బలరాముండు సంరంభ విజృంభితుండై వంగాదిసైన్యంబులఁ దునుమాడుట | ... | 291 |
| రుక్మిణీసహోదరుండగు రుక్మియనువాఁడు శ్రీకృష్ణునితో యుద్ధంబుచేయుట | ... | 293 |
| శ్రీకృష్ణుఁడు రుక్మిమూర్ఛితుంజేసి రుక్మిణింగొని ద్వారకకువచ్చుట | ... | 294 |

| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| రుక్మిణీకల్యాణమహోత్సవప్రకారము | ... | 296 |
| ప్రద్యుమ్నుండు శంబరాసురుంజంపి దేవీసమేతముగా ద్వారావతికి వచ్చుట | ... | 299 |
| ప్రద్యుమ్నుండు రుక్మికూఁతురగు శుభాంగిని స్వయంవరంబున వరించి వివాహంబగుట. | | 301 |
| రుక్మి బలరామునితో జూదమాడ నారంభించుట | ... | 303 |
| జూదంబున నన్ృతంబాడిన రుక్మినిం గళింగుని బలరాముఁడు దునుమాడుట | ... | 304 |


## చతుర్థాశ్వాసము.


| | | |
|---|---|---|
| హయగ్రీవ నిశుంభ మురాసురులతో వరుణ యమ కుబేరులు పోరి పాఱిపోవుట | ... | 307 |
| నరకుఁడు దేవలోకం బాక్రమించి యదితికుండలంబు లపహరించి యచ్చరలఁ జెఱఁగొనుట. | | 309 |
| వసిష్ఠాదిమహర్షులు ద్వారకకు వచ్చుట | ... | 312 |
| వసిష్ఠాదిమహర్షులు శ్రీకృష్ణునితో నరకాసురుని దుశ్చేష్టలు చెప్పుట | ... | 314 |
| ఇంద్రుఁడు ద్వారకానగరంబునకువచ్చి కృష్ణునిఁ జూచుట | ... | 317 |
| ఇంద్రుఁడు శ్రీకృష్ణుని నరకాసురవధకుఁ బ్రేరేపించుట | ... | 318 |
| శ్రీకృష్ణునిచేత మురాసురుండు మొదలైన మహారాక్షసవీరులు చంపఁబడుట | ... | 320 |
| సత్యభామ నరకాసురునితో యుద్ధంబు చేయుట | ... | 323 |
| శ్రీకృష్ణుఁడు సుదర్శనచక్రంబుచేత నరకాసురుని ఖండించుట | ... | 325 |
| శ్రీకృష్ణుఁడు పదియాఱువేల నూర్గురు సురకన్యకలం బరిగ్రహించుట | ... | 327 |
| శ్రీకృష్ణుఁడు సత్యభామాప్రేరితుఁడై పారిజాతంబు గొనితెచ్చుట | ... | 329 |
| శ్రీకృష్ణుఁడు పారిజాతంబుతో నిజపురంబునకు వచ్చుట | ... | 331 |
| నారదమహాముని శ్రీకృష్ణునిప్రభావము యాదవుల కెఱిఁగించుట | ... | 334 |
| శ్రీకృష్ణుఁడు పారిజాతకుసుమసమర్పణంబున సత్యభామాదులకుఁ బ్రియంబు సేయుట. | | 336 |


## పంచమాశ్వాసము.


| | | |
|---|---|---|
| దుర్యోధనాదిరాజులు శ్రీకృష్ణుని దర్శించుట | ... | 338 |
| నారదుండు శ్రీకృష్ణునిప్రభావంబు రాజులకెల్లం దెలియఁజేయుట | ... | 340 |
| అర్జునుఁడు ధర్మరాజునకు శ్రీకృష్ణునిప్రభావంబు చెప్పుట | ... | 342 |
| అర్జునుఁడు బ్రాహ్మణకుమారుని రక్షింపఁబోవుట | ... | 344 |
| శ్రీకృష్ణుఁడు బ్రాహ్మణునకు మృతపుత్రదానంబుచేసి పంపుట | ... | 347 |
| రుక్మిణీదేవి శ్రీకృష్ణునితోఁ దనకుఁగల సంతానాపేక్ష యెఱింగించుట | ... | 349 |
| శ్రీకృష్ణుఁడు బలభద్రాదులకుఁ దనకైలాసయాత్ర దెలియఁజేయుట | ... | 350 |
| శ్రీకృష్ణుఁడు కైలాసంబునకుఁ బుత్రార్థియైపోవుట | ... | 352 |
| శ్రీకృష్ణుఁడు బదరీవనంబున సమాధియోగంబున నుండుట | ... | 355 |
| ఘంటాకర్ణుఁడు శ్రీకృష్ణునింగని సంభాషించుట | ... | 356 |
| ఘంటాకర్ణుఁడు శ్రీకృష్ణునుద్దేశించి నిజనియమం బనుష్ఠించుట | ... | 358 |
| ఘంటాకర్ణుఁడు శ్రీకృష్ణమూర్తిం బొడగని స్తుతించుట | ... | 360 |
| ఘంటాకర్ణుఁడు పిశాచదేహంబు వదలి పుణ్యలోకంబునకుం బోవుట | ... | [illegible] |

విషయము. | పుటసంఖ్య.

## షష్ఠాశ్వాసము.


శ్రీకృష్ణుఁడు కైలాసంబుగనుఁగొని తదీయవైభవంబు నభివర్ణించుట ... 365
ఇంద్రాదిదేవతలు శ్రీకృష్ణుని దర్శించుటకుఁ గైలాసపర్వతంబునకు వచ్చుట ... 367
శివుఁడు సపరివారుండై శ్రీకృష్ణునిఁ గానవచ్చుట ... 370
శ్రీకృష్ణుఁడు శివునిమాహాత్మ్యం బభివర్ణించి స్తుతియించుట ... ,,
శివుఁడు శ్రీకృష్ణునిమాహాత్మ్యము నభివర్ణించి స్తుతిచేయుట ... 373
పౌండ్రవాసుదేవుఁడు ద్వారకమీఁద దండెత్త నుద్యోగించుట ... 376
పౌండ్రవాసుదేవుఁడు నారదునితో శ్రీకృష్ణుమీఁది వైరంబు చెప్పుట ... 377
పౌండ్రవాసుదేవుఁడు ద్వారకానగరంబుపై దండెత్తివచ్చి యుద్ధము చేయుట ... 379
సాత్యకి పౌండ్రవాసుదేవుని నెదిర్చి యాక్షేపించి యుద్ధంబు చేయుట ... 381
ఏకలవ్యుఁడు బలరామునితోఁ దలపడి ఘోరయుద్ధంబు సేయుట ... 384
శ్రీకృష్ణుఁడు కైలాసంబుననుండి మరలి ద్వారకానగరంబునకు వచ్చుట ... 385
శ్రీకృష్ణుఁడు గరుడవాహనారూఢుండై పౌండ్రవాసుదేవునిఁ జంపఁబోవుట ... 387
శ్రీకృష్ణుఁడు సుదర్శనచక్రంబుచేఁ గాశిరాజ సుతప్రేషితయగు కృత్యం దునుముట ... 390


## సప్తమాశ్వాసము.


శివుఁడు బాణాసురునికిఁ గోరినవరంబు లిచ్చి యాదరించుట ... 395
బాణుఁడు కుంభాండునితోఁ దనకు శివునివలనఁ గలిగిన వరదానక్రమంబు చెప్పుట ... 396
కుంభాండుండు బాణునితో మహోత్పాతంబులు పుట్టుట చెప్పి పరితపించుట ... 399
పార్వతీదేవి యుషాకన్యకు నభిమతవరం బొసంగి యాదరించుట ... 401
ఉషాకన్య దనస్వప్నమందు ననిరుద్ధసమాగమంబు గనుట ... 404
చిత్రరేఖ యుషాకన్య కన్నుకలకుఁ గారణం బూహించి యుషాకన్య నూరార్చుట ... 405
చిత్రరేఖ దేవదానవప్రముఖులనెల్లఁ జిత్రపటంబున లిఖించి తెచ్చి యుషాకన్యకుఁ జూపుట. 407
చిత్రరేఖ యుషాకన్యకు ననిరుద్ధుని కులశీలవయోబలాదు లెఱిఁగించుట ... 410
చిత్రరేఖ యనిరుద్ధుమందిరంబు సొచ్చి యతనిం గొనివచ్చుట ... 412
చిత్రరేఖ యనిరుద్ధునిఁ దోడ్కొనివచ్చి యుషాకన్యకతోఁ గూర్చుట ... 414
అనిరుద్ధుఁడు బాణప్రేరితులై తన్నుఁ బట్టవచ్చిన రాక్షసకింకరులఁ బొలియింపుట ... 416
బాణాసురుఁడు సర్వసైన్యసమేతుండై యనిరుద్ధునమీఁద యుద్ధంబునకు వచ్చుట ... 418
బాణాసురుఁడు అనిరుద్ధుని నాగపాశబద్ధునిఁజేసి పడఁద్రోయుట ... 419
కాళికాదేవి ప్రత్యక్షంబై యనిరుద్ధుని బంధనంబు దునిమి యాశ్వాసించుట ... 422


## అష్టమాశ్వాసము.


శ్రీకృష్ణబలరామప్రభృతు లనిరుద్ధునిపోకకుఁ గారణంబూహించుట ... 425
నారదమహాముని శ్రీకృష్ణునికి ననిరుద్ధుని వృత్తాంతంబంతయు నెఱింగించిపోవుట ... 427
గరుత్మంతుఁడు శ్రీకృష్ణుని ననేకవిధంబుల స్తుతిచేయుట ... 429
శ్రీకృష్ణుఁడు బలరామప్రద్యుమ్నులతోఁగూడి బాణుని జయింపఁబోవుట. ... 430
శ్రీకృష్ణబలరామప్రద్యుమ్నులు బాణసైన్యంబులం బొలియించుట ... 432
ఉగ్రజ్వరంబు శ్రీకృష్ణునితో యుద్ధంబుచేసి పరాజయంబు నొందుట ... 434
శివుఁడు శ్రీకృష్ణునితో యుద్ధంబుసేయక తొలంగిపోవుట ... 439

| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| కుమారస్వామి శ్రీకృష్ణ బలరామ ప్రద్యుమ్నులతో యుద్ధంబుచేసి పరాజయంబునొందుట. | | 440 |
| బాణాసురుఁడు శ్రీకృష్ణునితో యుద్ధంబుచేసి పరాజయంబునొందుట | ... | 442 |
| పార్వతీదేవి శ్రీకృష్ణునిఁ బ్రార్థించి బాణాసురుని చావుదప్పించుట | ... | 445 |
| శివుఁడు బాణాసురునకు నభిమతవరంబులిచ్చి ప్రమథపదం బొసంగుట | ... | 447 |
| శ్రీకృష్ణుఁడు బాణునిగోధనంబుకొఱకు వరుణునితో యుద్ధంబుచేయఁబోవుట | ... | 449 |
| వరుణుఁడు శ్రీకృష్ణునితో యుద్ధంబుచేసి పరాజితుండై స్తుతించుట | ... | 451 |
| శ్రీకృష్ణుఁ డింద్రాదిదేవతలతో ద్వారకాపురంబునకు వచ్చుట | ... | 453 |
| **నవమాశ్వాసము.** | | |
| శ్రీవేదవ్యాసమునీంద్రుండు జనమేజయునకు ననాగతంబుచెప్పుట | ... | 460 |
| శ్రీవేదవ్యాసమునీంద్రుండు జనమేజయునకుఁ గలియుగధర్మంబు లెఱింగించుట | ... | 462 |
| జనమేజయమహారాజు అశ్వమేధయాగంబు చేయ నుద్యోగించుట | ... | 465 |
| జనమేజయునకు విశ్వావసుండను గంధర్వుండు హితోపదేశంబుచేయుట | ... | ,, |
| జనమేజయునకు వైశంపాయనుఁడు మార్కండేయచరిత్రంబు చెప్పుట | ... | 468 |
| నారాయణుండు మార్కండేయునకు నాత్మప్రభావం బెఱింగించుట | ... | 470 |
| మధుకైటభులను దనుజులు నారాయణునిచే నిహతులయిన వృత్తాంతము | ... | 472 |
| నారాయణుఁడు వరాహరూపంబునఁ బాతాళగతయైన భూమి నుద్ధరించుట | ... | 474 |
| హిరణ్యాక్షప్రముఖరాక్షసు లింద్రాదిదేవతలతో యుద్ధంబుచేయుట | ... | 476 |
| నారాయణుఁడు హిరణ్యాక్షునిఁ బొలియించి సురలరక్షించిన వృత్తాంతము | ... | 478 |
| నారాయణుఁడు దేవతాప్రార్థితుండై నరసింహరూపంబున నావిర్భవించుట | ... | 480 |
| విప్రచిత్తిప్రభృతిదానవులు హిరణ్యకశిపుతోడంగూడి నరసింహదేవునితోఁ బోరుట | ... | 482 |
| హిరణ్యకశిపుని సంహరించిన నరసింహదేవుని దేవతలందఱు నభినందించుట | ... | 484 |
| **దశమాశ్వాసము.** | | |
| పులోమహయగ్రీవప్రముఖదనుజముఖ్యులు యుద్ధంబునకు వెడలుట | ... | 488 |
| ఇంద్రుఁడు సకలదేవతలతోడ బలితోడి యుద్ధమునకు వెడలుట | ... | 490 |
| దేవదానవులకు ద్వంద్వయుద్ధంబు సుప్రసిద్ధంబుగా జరగుట | ... | 492 |
| పులోముండు వాయుదేవునితో యుద్ధంబుసేయుట | ... | 494 |
| శరభశలభులను దైత్యులు సూర్యచంద్రులతో మహాయుద్ధంబు చేయుట | ... | 496 |
| విరోచనుండు విష్వక్సేనప్రముఖదేవతలతో మార్కొని ఘోరయుద్ధంబు చేయుట | ... | 498 |
| ప్రహ్లాదుండు సకలసైన్యసమేతుండై యమునితో మహాయుద్ధంబుచేయుట | ... | 500 |
| అనుహ్లాదుండు కుబేరుం దలపడి సంగ్రామంబు భీమంబుగాఁ జేయుట | ... | 502 |
| అగ్నిదేవుండు సంరంభవిజృంభితుండై దైత్యసైన్యంబులనెల్ల దైన్యంబునొందించుట | ... | 505 |
| ఇంద్రబలీంద్రులకు ద్వంద్వయుద్ధంబు సుప్రసిద్ధంబుగా జరగుట | ... | 506 |
| ఇంద్రుండు స్వారాజ్యహీనుండై యదితికడకుం జని నిజపరాజయం బెఱింగించుట | ... | 509 |
| నారాయణుఁడు దితిగర్భంబున వామనుండయి జనియించెడు కథ | ... | 511 |
| ఇంద్రాదిదేవతలు వామనుని బలిని నిర్జించి స్వారాజ్యంబుగొనం బ్రార్థించుట. | ... | 513 |
| వామనుఁడు బలికడకుఁబోయి మూఁడడుగులభూమి యాచించుట | ... | 514 |
| వామనుఁడు బలిని సబాంధవంబుగాఁ బాతాళంబునకుఁ బోవంబనుచుట | ... | 517 |

శ్రీ ర స్తు.

శ్రీహయగ్రీవాయనమః.

# శ్రీమహాభారతములోఁ జేరిన హరివంశము

## పూర్వభాగము - ప్రథమాశ్వాసము.



కిం బ్రేమపదంబు భూమికి నతిస్నిగ్ధుండు దుగ్ధాబ్ధిక
న్యాకేళీరతుఁ డాదివేధకు గృహం బై యొప్పునాభిస్థలీ
లీకంబుం గలవేల్పు లోకములఁ బాలింపం బ్రభుం డుత్తమ
శ్లోకుం డన్నమవేమభూవిభున కిచ్చున్ సుస్థిరైశ్వర్యముల్ 1

శా. శర్వాణీస్తనచక్రవాకములు వక్షస్స్ఫారకాసారమున్
గర్వం బింపెసలారఁగాఁ దఱిసి వేడ్కన్ లప్ప రోమాంచమున్
సర్వాంగీణముగా ధరించి[1]కొని యిచ్చున్ బేర్చు శంభుండు స
ర్వోర్వీరక్షణదక్షు వేమనృపు [2]నత్యూర్జస్వలుం జేయుతన్. 2

ఉ. తమ్మికిఁ జూలు లోకములతాత తపస్వులయొజ్జ యోగివ
ర్గమ్ముల కాద్యుఁ డాగమపరంపరకుం బ్రభవంబు ధర్మభా
గమ్ముల కర్త భారతికి గాదిలి మువ్వురతోల్తపేరు ని
త్యమ్ముగ నాయువీవుతఁ గుణాఢ్యుఁడు ప్రోలయవేమశౌరికిన్. 3

మ. కమలాక్షుస్మరఘస్మరాబ్జభవులున్ గైవారు లంభోధిపూ
రములున్ బుక్కిలిపాను గోత్రగిరివర్గంబున్ గనత్కాండుకా
ఘము సంక్రీడనవేళ నేవిభున కాభవ్యుండు ప్రత్యూహసం
తమసాదిత్యుఁ డిభాననుం డొసఁగు భద్రంబుం గృతిస్వామికిన్. 4

మ. వరవస్తుప్రతిపత్తిధుర్య మగునైశ్వర్యంబు పంచాశద
క్షరసంసిద్ధసమస్తశబ్దరచనాసంవ్యాప్తి సుద్దీప్తమై
పరఁగం గల్పలతా[3]సమృద్ధి యగుచుం బ్రజ్ఞావిశేషాఢ్యులన్
గరుణం బ్రోచుసవిత్రి వాణిఁ ద్రిజగత్కల్యాణిఁ బ్రార్థించెదన్. 5

1 లలితేచ్ఛన్. 2 నత్యూర్జ. 3 సుదర్శ.

శా. సందీప్తార్కసమప్రకాశు జలదశ్యామాంగుఁ గ్లప్తాఖిల
చ్ఛందోబృందవిభాగుఁ బావనయశస్స్యందోహు నస్వాదిత
స్కంధిప్రాంచితభారతాగమకథాసద్భావు లోకత్రయా
[1]నందప్రాప్తికరుం బరాశరసుతున్ సర్వజ్ఞుఁ గీర్తించెదన్. 6

మ. చతురోద్యన్మతి వాతపోతకమహాసాంయాత్రికుండై తగన్
జతురామ్నాయపయోధుల న్మెలఁగి భాస్వద్రత్నముల్ రామస
న్నుతిరూపంబుగఁ గూర్చి విశ్వజగముల్ భూషించె నేధన్యుఁ డా
వ్రతిముఖ్యుండు ప్రసన్నుఁ డయ్యెడుఁ గృపన్ వాల్మీకి మాకెప్పుడున్. 7

ఉ. ఉన్నతగోత్రసంభవము నూర్జితసత్త్వము భద్రజాతిసం
పన్నము నుద్ధతార్యపరిభావమదోత్కటము న్నరేంద్రపూ
జోన్నయనోచితంబు నయి జొప్పడునన్నయభట్టకుంజరం
బెన్ననిరంకుశోక్తిగతి నెందును గ్రాలుటఁ బ్రస్తుతించెదన్. 8

మ. తనకావించినసృష్టి తక్కొరులచేతం గాదునా నాముఖం
బునఁ దాఁబల్కినపల్కు లాగమములై పొల్పొందు నా వాణి భ
ర్తను నీతం డొకరుండ నాఁ జనుమహత్త్వప్రాప్తిన్ గవిబ్రహ్మనా
వినుతింతున్ గవితిక్కయజ్వ నఖిలోర్వీదేవతాభ్యర్చితున్. 9

ఉ. కామవిలో[2]భకస్పృహల గర్వపరంపర పొందువాసి హృ
త్తామరసస్థితుం డగుసదాశివుఁ గాంచి తదేకచింత చిం
తామణియై తలిర్పఁ దుదిదాఁకినయున్నతిఁ గన్న శంకర
స్వామి గురుండు మాతలఁపు సర్వముఁ దానయి యుండుఁగావుతన్. 10

వ. అని యిట్లు పూజ్యపూజాతత్పరుండ నై ననాకు నభీష్టార్థదాత యై యవదాతచ
రితంబున నఖిలజనరంజనం బొనర్పుటం జేసి రాజశబ్దంబునకు భాజనం బగుచుఁ
దేజోవిలాసైకనిత్యుండు పల్లవాదిత్యుం డనియును నుదాత్తపౌరుషోద్ధతుండు
జగనొబ్బగండం డనియును సంగతానేకనరపాలపరిపాలనశీలుం డంగరతూ
పాలుం డనియును సకలకళాధికృత విస్మృమరకేళీవిధేయుండు కేళాధిరాయం
డనియును నసుభూతాద్భుతసమరవిజయుండును సంగ్రామధనంజయుం డని
యును దుశ్శీలశత్రువిదారణప్రతిజ్ఞాపూరణోద్దాముండు భుజబలభీముం డని
యును నసాధ్యసాధకవీరవ్రతనిర్వహణపరాయణుండు వీరనారాయణుం డని
యును దురవగాహరిపువ్యూహవ్యపోహనాభీలుండు గుజ్జరిదళవిభాళుండనియు
నాశ్రితరక్షణవ్యవసితదయాలోలుండు జగద్రక్షపాలుం డనియును జతుర్విధ
దుర్గదారణవిహారోదారుండు చంచుమలచూఱకారుం డనియును బ్రతిభటవే
దండఖండనప్రచండుండు మండలీకరగండం డనియును బహుప్రకారంబుల వీర

1 నందనస్థుండ. 2 కల్పితవికల్ప.

వ్యవహారంబులవలన నిశ్శంకంబులై బిరుదాంకంబులు ప్రవర్తిల్ల విలసిల్లు వేమ
జనేశ్వరుండు. 11

క. సకలకవివర్ణనీయుఁడు, సకలనృపతిపూజ్యుఁ డతనిసంపద్వైభవం
బకలంక మనాతంకము, సకలజగన్మంగళప్రసంగము పేర్మిన్. 12

సీ. కేయూరకంకణా[1]ంకితపరాక్రమవితరణములు [2]బాహుభూషణత నొంద
ననుకూలగృహిణిచాడ్పున నృపశ్రీ యొద్దఁ గదలక సకలసౌఖ్యముల నొసఁగ
నమృతసేవనము చందము [3]సమస్తసుధర్మతాత్పర్య మధికమోదంబుఁ బెనుపఁ
గరతలామలకవిఖ్యాతి నాతతనీతిగరిమంబు నిజవివేకమున వెలయ

తే. జాహ్నవీప్రవాహముభంగిఁ జరితముఖిల, భువనపావనపరిపూర్తిఁ బొలుపుమిగులఁ
బరఁగు వేమక్షమానాథుపాటినృపులు, గలరె యెవ్వారు ధారుణీతలమునందు. 13

ఉ. వాలి మదోద్ధతారిజయవాంఛ నుదగ్రభుజుండు వేమభూ
పాలుఁ డనంతసైన్యభయబంధురలీలఁ గణంగి యెద్దెసన్
గ్రాలఁగఁ దీవ్రఘోటఖురఖండన మొందనిచోటు లేదు వా
చాల[4]విలోలవీచిశతసంకులసాగర వేష్టితక్షితిన్. 14

శా. కాంతారంబులు దూఱి శైలములు ప్రాఁకన్ బాఱి యంభోధితో
యాంతర్భాగముల దాఁటి యున్నఁడు [5]విపత్యబ్ధిం జెడం గాన క
త్యంతక్లేశము నొందు చుండుదురు వేమాధీశుధాటిం బరి
భ్రాంతిత్యక్తకళత్రపుత్రసుహృదాప్తశ్రీకులై శాత్రవుల్. 15

మ. గజతాఘోటకహాటకప్రముఖముల్ గప్పంబు లొప్పించుచున్
విజితారాతులు మ్రగ్గ దిక్కుల హిమానీకాశ[6]సీకాశలై
నిజకీర్తుల్ నిగుడంగ లక్ష్మి కతులోన్మేషంబు పోషించె న
క్కజమై వేమనరేంద్రుఁ పేర్మి జగదాకల్పంబు గా కల్పమే. 16

క. ఘనుఁడు పరాక్రమసంభృత, ధనకోటికి ఫలము పాత్రదానమ యనియెం
దును బహుపురాణముఖముల, వినుచుండుటఁ జేసి యధికవిశ్వాసమునన్. 17

వ. ఇష్టాపూర్తరూపం బగుక్రియాకలాపంబు నిజకర్తవ్యానురూపంబుగాఁ దొడంగి

సీ. అగ్రహారములు విద్యాతపోవృద్ధవిప్రుల కిచ్చి యజ్ఞ[7]కర్తలుగ నునిచెఁ
గొమరారఁ జెఱువులు గుళ్లు ప్రతిష్ఠించి లోకసంభావ్యంబులుగ నొనర్చె
నిధులు నల్లిండ్లును నిలిపెఁ దోఁటలు సత్రములు చలిపందిళ్లు వెలయఁ బెట్టె
హేమాద్రిపరికీర్తితామితవ్రతదాననివహంబు లన్నియు నిర్వహించెఁ

తే. జేసెఁ జేయుచునున్నాఁడు సేయనున్న, వాఁడు పునరుక్తకృతిశుభావలుల నెల్ల
[8]ననఁగ శ్రీవేమవిభున కయ్యలరు పేర్మి, వశమె వర్ణింపఁ దద్భాగ్యవైభవంబు. 19

1 కృతిం. 2 బహుళ. 3 సమ దర్థశ్ర. 4 విశాలవీచికరజాలముసంకులు. 5 సుధీత్వంబం బెడం 6 రాశిను.
7 కర్తలుగ మనిచె. 8 ననిన శ్రీవేమనృపునకు నలరెఁ బేర్మి.

ఉ. చుట్టు నిజప్రభాపరిధి సోఁకున సర్వదివేలుశైలముల్
గట్టిపసిండిదై తనకుఁ గాంచనభూధ్రములొప్పఁ బాత్రమై
[1]చుట్టము లెల్ల నాత్మసమశోభితసంపదనొంద నొప్పెఁ దాఁ
జుట్టపుమేరు వన్వినుతి సొంపున వేమనరేంద్రుఁ డున్నతిన్. 20

చ. కులజలరాశిచంద్రుఁ డగుకోమటిప్రోలనయు న్నితంబినీ
తిలకము పుణ్యురాలు పతిదేవత యన్నమయుం గృతార్థతా
కలితులు వీరు వేమవిభుఁ గానఁగఁ గాంచినపుణ్య మెట్టిదో
కొలఁదుల నెన్ని జన్మములఁ గూర్చిరొ నాఁ బొదలుౙ్ జనస్తుతుల్. 21

సీ. పంట[2]కులస్వామి ప్రఖ్యాతు[3]ఁ డౌర వేమయపితామహుఁ డనుమాన్యతయును
ధూతకలంకుండు దొడ్డయ సైన్యనాయకుఁడు మాతామహుం డనువినుతియు
నాదిరాజన్యతుల్యాచారనిధి మాచవిభుఁడు పూర్వజుఁ డనువిశ్రుతియును
శ్రీయుతుల్[4]పోతయ చిట్టయ నాగయ ప్రభులు మాతులు లనుభవ్యతయును

తే. దనమహత్త్వంబు భూషింపఁ దాను వారి, పేరు వెలయింపఁజాలుగంభీరమహిమ
నాత్మగుణముల నొదవించునన్వయైక, పావనుఁడు వేమజనపతి గేవలుండె. 22

తే. తనకు నద్దంకి తగురాజధానిగాఁ బ, రాక్రమంబున బహుభూము లాక్రమించి
యనుజతనుజబాంధవమిత్రజనుల కిచ్చె, నెదురె యెవ్వారు వేమ[5]మహీశ్వరునకు.

క. వైతేయారికి మాఱట, చేతులక్రియ నొప్పి రెండుఁ జేదోడ్డై వి
ఖ్యాతులు [6]తమ్ములు వేమ, క్ష్మాతలపతి కన్నవిభుఁడు మల్లప్రభుఁడున్. 24

వ. అయ్యిరువురయందును. 25

ఉ. అన్నచమూవరుండు సకలార్థసమన్వితుఁ డన్నదానసం
పన్నుఁ డభిన్నబాహుబల[7]భాసి భవాంఘ్రిసరోజపూజనా
సన్నుతితత్పరాత్ముఁ డవసన్నవిరోధి ప్రసన్నభావుఁ డ
[8]భ్యున్నతశాలి [9]కీలితశుభోదయుఁ డూర్జితుఁ డయ్యె నెయ్యెడన్. 26

వ. తదనంతర[10]ప్రభుండు. 27

శా. బాహాదర్పమునం బ్రతీపధరణీపాలావలిం దోలి యు
త్సాహోదగ్రుఁడు మోటుపల్లి గొని సప్తద్వీపసవ్యస్తుసం
దోహంబుౙ్ దనకిచ్చు నెచ్చెలి సముద్రుం బ్రీతిఁ గావించుచుౙ్
మాహాత్మ్యంబు వహించె మల్ల[11]రథినీనాథుండు గాఢోద్ధతిన్. 28

క. రామునకు లక్ష్మణుఁడు సు, త్రామసుతుఁడు ధర్మజునకుఁ దగసౌభ్రాత్రం
బేమెయి నెఱపుదు రామెయి, వేమప్రభుఁ గొల్చె మల్లవిభుఁడును భక్తిన్. 29

శా. వేమ[12]క్ష్మాధిపు కూర్మిపుత్త్రుఁడు దయావిభ్రాజి యవ్యాజతే
జోమార్తాండుఁడు కీర్తనీయసుగుణస్తోమంబులం దేమియుౙ్

1 చుట్టములెల్లనాత్మసమశోభితభంగిఁ దనర్పనొప్పఁ. 2 జన. 3 రెడ్డి. 4 మాతయ. 5 భూమి. 6 వెలసిరి.
7 రాశి?. 8 త్యున్నత. 9 కీలితశుభోన్నతు. 10 ప్రభత్వుండు. 11 ధరణి. 12 క్ష్మావిభు.

రామమూర్తి[1]కి లోఁచుగాక సరియై [2]రాజిల్లె రాజార్చితుం
డామహామాత్యగణుం డెందుఁ బోతయచమూపాగ్రేసరుం డిమ్మహిన్. 30

వ. తదీయానుజుండు. 31

క. దానంబునఁ గర్ణునిసరి, మానంబున పేర్మి ననుపమానుఁడు బుధస
న్మానచతురుండు ప్రోలయ, సూనుఁడు గోవటి సమస్తసులభుఁడు కరుణన్. 32

వ. వేమధాత్రీపతికిఁ బరమమిత్త్రుండును సకలజగజ్జైత్త్రుండును నగుమాతులప్రియ
పుత్త్రుండు. 33

మ. జయమే కయ్యమునందు నెంతటరిపుక్ష్మానాథులం జెందసీఁ
డయసంపన్నత నెన్నఁడున్ వెలితిగాఁ డాద్యక్రమాయత్తమై
నయ మాత్మీయముగాఁ జిరస్థితుల నానందించునాథ్యుండు చి
ట్టయనూకప్రభుఁ డిద్ధసత్త్వగుణని[3]ష్ఠుం బట్టి పుణ్యుం డిలన్. 34

వ. ఇట్లు [4]సకలసమృద్ధులఁ బ్రసిద్ధప్రభావుం డైన వేమజననాథుం డొక్కనాఁడు
ప్రమోదంబు మిగులం బేరోలగంబుండి. 35

క. అంబుజభవనిభుఁడును [5]బ్రో, తాంబావిభుఁడు నగుసూరనార్యునిసుతు న
న్నుం బూజితధూర్జటిచర, ణాంబుజు శ్రీవత్సగోత్రు నంచితచరితున్. 36

వ. సవినయంబుగాఁ బూజించి యిట్లనియె. 37

తే. సకలభాషాకవిత్వవిశారదుఁడవు, సాధుసమ్మతుఁడవు నిత్యసౌమ్యమతివి
భవ్యుఁడవుగాన నీమీఁదఁ బరగఁ బక్ష, మేను గలిగియుండుదు నెప్డు నెఱ్ఱనార్య.

శా. నాతమ్ముం[6]డు ఘనుండు మల్లరథినీనాథుండు నిన్నాతత
[7]శ్రీతోడన్ సముపేతుఁ జేసి యెలమిం జేపట్టి మాకిచ్చుటం
జేతోమోద మెలర్ప రామకథ మున్ జెప్పించి యత్యుత్తమ
ఖ్యాతిం బొందితి నింక నేను దనియన్ గావ్యామృతాస్వాదనన్. 39

క. భారతపురాంశమని యిం, పారఁగఁ జెప్పుదురు [8]బుధులు హరివంశము నీ
వారమ్యకథఁ దెనుంగున, ధీరోత్తమ నిర్వహించి తెలుపుము మాకున్. 40

వ. అనినం బ్రహర్షితపులకితదేహుండనై యమ్మహాభాగునిసమగ్రసంప్రార్థనంబుఁ
గృతార్థతాకలితనృత్తం బగుచిత్తంబునం గైకొని యిట్లంటి. 41

ఉ. నన్నయభట్టతిక్కకవినాథులు చూపినత్రోవఁ బావనం
బెన్నఁ బరాశరాత్మజమునీంద్రునివాఙ్మయ మాదిదేవుఁడౌ
వెన్నునివృత్త మీవు కడువేడుకతో వినునాయకుండ వి
ల్లెన్నియొ సంఘటించె మదభీప్సితసిద్ధికి రాజపుంగవా. 42

క. కావునఁ జెప్పెదఁ గల్యా, ణావహమహనీయరచనహరివంశము స

---

1 నిలోలుగాక. 2 రాజిల్లు. 3 ష్ఠాపుణ్యగ. 4 సర్వసిద్ధుల. 5 శ్రీతాంబుజ. 6 డగుమన్న. 7 స్ఫీతశ్రీ.
8 జనులు.

ద్భావమున నవధరింపుము, భూవినుతగుణాభిరామ ప్రోలయవేమా. 43
వ. అని యమ్మహానాయకుఁ గృతినాయకత్వంబున కభిముఖుంగా నొనర్చి జగద
ర్పితం బగుప్రబంధంబు నిర్మింప నుపక్రమించితి నవ్విధం బెట్లనిన. 44

## కథాప్రారంభము.

సీ. [1]కామ్యంబు జగదేకరమ్యంబు నగునైమిశారణ్యమునఁ బుణ్యయజనశీలు
రై యున్నయాశౌనకాదిసన్మునులు ప్రసిద్ధవేదవ్యాసశిష్యు ననఘు
రోమహర్షణపుత్త్రు రుచిరవాగ్వైభవు నుగ్రశ్రవసుం డనుకథకవర్యు
నర్థిఁ బూజించి మహాభారతాఖ్యాన మఖిలంబు వరుసతో నతనివలన
తే. విని [2]మనంబులు సమ్మోదవనధి నోల, లాడుచుండంగ వెండియు నంత తృప్తి
సనక నూతనకౌతుకసంప్రయుక్త, హర్షరభసులై యిట్లని రతనితోడ. 45
శా. వ్యాసప్రోక్తము భారతాగమము నీ వత్యంతహృద్యోక్తి వి
న్యాసం బొప్పఁగ విస్తరింపఁగఁ గడున్ హర్షించె వీనుల్ సము
ల్లాసోద్భాసిని యయ్యె బుద్ధి శ్రుతితుల్యం [3]బద్భుతార్థోదయ
శ్రీసంభావిత మిప్పురాణము ప్రశంసింపంగ నిట్లొప్పునే. 46
ఉ. ఇమ్మహితేతిహాసమున నెందును నబ్భరతాన్వయప్రసం
గమ్మునఁ బూర్వభూపతులకర్మవిశేషములున్ గుణప్రకా
రమ్ములు దేవదైత్యమునిరాక్షసయక్షఖగాదిపుణ్యవృ
త్తమ్ములు ధర్మనిశ్చయవిధమ్ములు పెక్కెఱింగించి తిమ్ముగన్. 47
ఉ. కౌరవపాండవప్రవరగౌరవలీలలు నీవు చెప్పఁ దీ
పారెడుభంగి వింటిమి గుణాకర యింక జగత్త్రయంబునన్
ధీరులు శూరులున్ విభవదీప్తులు నా నుతిగన్నయాయదు
క్ష్మారమణాన్వయోత్తములచందములున్ విన వేడుకయ్యెడున్. 48
వ. తదీయ జన్మచరిత్రప్రపంచంబు సమస్తంబును విస్తరప్రశస్తంబుగా నుపన్యసింప
వలయు ననిన నక్కథకుండు ప్రముదితహృదయుండై వారలం గనుంగొని [4]మీ
రు వినంగోరినయీయర్థంబు జనమేజయజననాయకునకు వైశంపాయనుండు చెప్పి
నది యేనును జెప్పెద వినుండు మహాభారతశ్రవణానంతరంబ యాపరిక్షిత్తన
యుండు పరాశరతనయశిష్యున కిట్లనియె. 49
సీ. మునివర కురువంశమును యాదవాన్వయంబును నాదుమది నొక్కప్రోవ కాఁగఁ
దోఁచుఁ గౌరవకోటిఁ దొడరి కీర్తించుచో యాదవులను జెప్పి తచట నచట
నంతటఁ దృప్తి నాయంతరంగంబున నొదవదు తద్వృత్త మొకటి గొఱంత
వడకుండఁ బ్రత్యక్షపరిచితం బైనదిగాదె నీబుద్ధికిఁ గాన యిప్పు
తే. డీవు సెప్పఁగ వినుట సమిద్ధహర్ష, కరము పరమేష్ఠి మొదలుగాఁ గ్రమముతోడ

1 సౌమ్యంబు. 2 మనంబున సంతోష. 3 బద్భుతోపాదన. 4 మీరలు.

వలయుప్రఖ్యాతపురుషులవర్తనములు, గూడనెఱిఁగింపవేవృష్ణికులమువిధము.

క. అని బహుమానముగా నడి, గినజనమేజయున కతులకృప వైశంపా
యనముని యిట్లను సభినం, దనపూర్వకముగ నుదాత్తతరహృద్యోక్తిన్. 51

చ. విను హరివంశనామమున విశ్రుతమైనపురాణ మగ్రమం
బనుపమవాగ్విశేషవిభవాఢ్యుఁడు సత్యవతీసుతుండు సె
ప్పినయది యేను నీకు వినిపించెదఁ బూజ్యతమంబు వంశవ
ర్ధనము సమస్తపుణ్యఫలదం బిది శ్రోతకు వక్తకున్ నృపా. 52

ఉ. భాసితశుద్ధియుక్తుఁడవు భవ్యయశుండవు నైననీవ యు
ద్భాసితబుద్ధియుక్తమును భవ్యయశంబును నైనయాదవో
ల్లాసిచరిత్రమున్ వినఁ దలంపఁగ నర్హుఁడ విద్ధవైభవ
శ్రీసుఖసుస్థిరాయువులఁ జెందఁగఁ బాత్రమవై తనర్చుటన్. 53

## సంక్షేపరూపంబగు నాదిసృష్టిప్రకారము.

వ. తత్ప్రకారంబునకుఁ బ్రారంభం బెట్లనిన నఖిలేశ్వరుం డగుపరమాత్ముం డాత్మ
యోగంబున నాత్మయుం బ్రకృతియు ననుతత్త్వమిథునంబు నిర్మించెఁ బ్రకృ
తికి మహత్తును మహత్తునకు నహంకారంబును నహంకారంబునకుఁ బంచ
భూతంబులుం బ్రభవించె నాభూతంబులవలన ననేక[1]భూతభేదంబు లుద్భూతంబు
లయ్యె నిది సనాతనమైనసృష్టికి సంక్షేపంబు తక్కినయవి దీనికి విస్తరావయవం
బు లవియెట్టి వనిన నవహితుండవై యాకర్ణింపుము. 54

సీ. అఖిలజగత్సృష్టి నాత్మ నపేక్షించి యాత్మోద్భవుండు నారాయణుండు
జలముల సృజియించి సమధికం బగు[2]నిజవీర్యమం దిడుటయు విస్మయముగ
విమలహేమాకృతి నమరుమహాండమై కర మొప్పెఁ దద్భూరిగర్భమూర్తి
రై యుండి బహువత్సరాత్మకం బగుకాల మేఁగిన నది యవియించుకొనుచుఁ

తే. బుట్టి యజుఁడు క్రిందటివ్రయ్య భువియు మీఁది
వ్రయ్య దివియు ను నడు మంబరంబుఁ జేసి
దిశలు కాలంబు మనసు బుద్ధియును వాక్కు
గామరోషరత్యాదిసర్గము నొనర్చె. 55

వ. మఱియు నతండు మరీచి యత్రి పులస్త్యుండు పులహుం డంగిరసుండు గ్రతువు
వసిష్ఠుండు ననువారి నేడ్వుర నుత్పాదించె నమ్మహాత్ములు క్రియానిరతులుఁ
బ్రజాపతులునై వెలసి రాహిణ్యగర్భుండు నిజరోషంబున నంతకుం గలిగించె
యోగవిద్యాప్రభుండుగాను సనత్కుమారు సృజించె మేఘవిద్యుదింద్రధనువుల
నశనిరోహితనిర్ఘాతకేతువులఁ బర్జన్యపూర్వకంబుగాఁ బుట్టించె ఋగ్యజుస్సామా
థర్వణంబులు సంపాదించి యజ్ఞ[3]సిద్ధికిం బ్రతిష్ఠించి సర్వగాత్రంబుల ననేకభూతం
బుల నిర్మించె నిట్లు ప్రవర్తిల్లినసృష్టికి నభివర్ధనంబు గోరి. 56

1 భూతంబులు పుట్టె. 2 నట్టి. 3 సృష్టి.

క. తన[1]మేని రెండుసగములు, వనితాపురుషులుగఁ జేసి స్వాయంభువుఁడన్
మనువును శతరూపాహ్వయ, మనుపత్నియుఁ గా నొనర్చె మహిమోజ్జ్వలుఁడై.
వ. వార[2]లిద్దఱకుఁ బ్రియవ్రతోత్తానపాదులు జనియించి రందు. 58
సీ. ధర్మునిసుతసూనృతాదేవి యుత్తానపాదునివలన సంపన్నయశులు
ధ్రువుఁ డనఁ గీర్తిమంతుం డనఁ గాసు నా యుష్మంతుఁ డన [3]మహాద్యుతి యనంగ
ననఘులనలువురఁ గనియెఁ బుత్త్రుల నందు ధ్రువుఁడు నిర్మలనిష్ఠతోడ మూఁడు
వేలు దివ్యాబ్దముల్ వినుతతపంబు గావించి ముకుందు మెచ్చించి సప్త
తే. మునులకంటె మీఁదై యొప్పుననుపమాన, సుస్థిరజ్యోతిరాత్మకస్ఫురితపదవి
వడసె సర్వగీర్వాణతపస్విసిద్ధ, సమితి యాశ్చర్యమునఁ దన్ను [4]సంస్తుతింప. 59
వ. అట్టిధ్రువునకు శంభు వనుదానికి శిష్టియు భవ్యుండును ననుకొడుకులు పుట్టిరి
శిష్టికి సుచ్ఛాయ యనుసతి రిపు రిపుంజయ రిప్ర వృకల వృకతేజసులన నేవురం
గనియె నందు రిపునకు బృహాసతికిం జాక్షుషమనువు జనియించె. 60
క. ఆతండు పుష్కరిణి యను, నాతికి వీరణసమాఖ్యనందనుఁ గనియెన్
బ్రీతి యొసఁగ నడ్వల యను, గోఁతి యతనివలనఁ గాంచెఁ గొడుకులవరుసన్.
వ. ఊరుండునుం బూరుండును శతద్యుమ్నుండును దపస్వియు సత్యుండును సత్యవా
క్కును గవియు నతిరాత్రుండును నగ్నిష్టువును సత్యద్యుమ్నుండును నభిమన్యుం
డు ననంబరగిన యాపదుండ్రయందును బెద్దవాఁడైనయూరునకు మహాప్రభ
యందుఁ గ్రమంబున నంగుండు సుమనుండు స్వాతి క్రతు వంగిరసుండును గయుం
డు నననార్వురు పుట్టి[5]రందు నంగుండు మృత్యుపుత్త్రి సునీథం బరిణయంబై
వేనుం డనుకొడుకుం బడసె నతండు. 62

ఉ. ధర్మువు దప్పి తాపసమతంబున కంకిలిపాటొనర్పఁ గ్రో
ధోర్మిమహాత్ములై తపసు లొక్కట యాతని దక్షిణింపఁగే
ల్మిర్మథనంబు సేసిన జనించెఁ బృథుం డనురా జతండు స
త్కర్మధురీణుఁడై నిలిపె ధార్మికసేవిత మైనమార్గమున్. 63
క. అంతియ కాదు వసుంధర, యంతయు గోరూపఁ జేసి యాఁడెఁ గుశలుఁడై
సంతతబహువస్తునివహ, మెంతవలచి[6]రంత యంత యేర్పడఁ గురియన్. 64
వ. అతనికి హవిర్ధాన యనుమానినికి శిఖండిహవిర్ధానులు జనియించిరి శిఖండికి
ధిషణ యను తెఱవకుఁ బ్రాచీనబర్హియు శుక్లుండును గయుండును గృష్ణుం
డును నథ్వరుండును నజినుండును ననునార్వురు [7]వొడమిరి ప్రాచీనబర్హికి సము
ద్రపుత్త్రి యైన[8]సవర్ణయందుఁ బ్రచేతసు లనువారు పదుండ్రు ప్రభవించి పది
వేలవర్షంబులు ఘోరతపంబు సేసి సోమకన్యక యగుమారిషం దమకు ధర్మ
పత్నిఁగా వరియించి యయ్యింతియందు. 65

1 మేను. 2 లిద్దఱికి. 3 యశస్వంతుఁడనఁగ ?. 4 సన్నుతింప. 5 రయ్యంగుండు. 5 రవ్వరంత. 7 వొడమి
రందు. 8 సంవర్ణ.

క. దాక్షిణ్యాధనునిఁ గాంచిరి, దక్షు నశేషక్రియైకదక్షుఁ బ్రభుఁ బ్రజా
ధ్యక్షు నసదృక్ష[1]తేజున్, సాక్షాత్పరమేష్ఠిఁ బరమసంయమ శీలున్. 66

వ. అని చెప్పిన విని జనమేజయుం డతని కిట్లనియె. 67

తే. [2]ఆయజునికాలిపెనువ్రేలియందుఁ బుట్టె, దక్షుఁ డన వింటిఁ [3]దొంటికథాప్రసక్తి
నిపుడు ప్రాచేతసుండనియెదు మునీంద్ర, యివ్విధం బేమి దెలియంగ నెఱుఁగవలయు.

వ. సోమదౌహిత్రుం డైనయతండ యాసోమునికి మామ యెట్లయ్యె నని యడి
గిన వైశంపాయనుం డిట్లనియె. 69

మ. విను సర్గంబు లయంబు భూతముల కుర్వీనాథ నిత్యంబు లెం
దును జన్మింతురు దక్షుఁ డాదియగునాద్యుల్ సర్వకల్పంబులన్
జనికిం గారణముల్ పృథగ్విధములై సంధిల్లు లే దెవ్విధం
బున నూహింపఁగఁ జిన్న పెద్ద యగుచొప్పు న్వావియున్ వారికిన్. 70

ఉ. గౌరవలాఘవంబులకుఁ గారణ మిందఱకున్ దపస్సమా
చారము తారతమ్యము నిజం బిది జన్మగురుత్వహీనతల్
గోరి గణింప రివ్విధి యకుంఠితబుద్ధి నెఱుంగు పుణ్యుఁ డిం
పారఁగఁ బొందుఁ గాంక్షిత[4]సుభాగమమున్ బరలోకభద్రమున్. 71

సీ. తొలితొలి సృష్టికిం దొడఁగి యంబుజసూతి దలపోయ నాతనితలఁపునందు
మునిదేవదానవమనుజాదిభూతంబు లొక్కట జనియించి యక్కజముగ
నవి[5]యెన్నియును గల్గె నన్నియయ్యై యుండెఁ గాని వర్ధిల్లుట గలుగ దయ్యె
నివ్విధం బటుసూచి యించుక చింతించి భూతవృద్ధికి హేతుభూత మొకటి

తే. గాంచి మిథునధర్మంబు నిర్మించెఁ దత్ప్ర, ధానసంప్రయోజనకారి[6]దక్షుతకును
జనికి సంకల్పదర్శనస్పర్శనముల, తొల్లి హేతువులై చెల్లు దురితదూర. 72

వ. ఆదక్షప్రజాపతికి వీరణపుత్త్రి యైనయసిక్నియందుఁ బుత్త్రసహస్రపంచకంబుపుట్టి
తండ్రిపనుపున భూతసృష్టిసేయ నుత్సహించునెడ నారదుండు సనుదెంచి. 73

ఉ. బాలురు మీర లీధరణిభాగము క్రిందును మీఁదు దిక్కులున్
మూలలు నెంత యక్కొలఁది ముందటె నిక్క మెఱింగికాక యు
క్కీలయి యిట్లు సృష్టిపనికిం దమకింపఁగఁ జన్నె యన్న వా
రోలిన యన్నివంకలకు నొక్కట నారయ నేఁగి రందఱున్. 74

క. అప్పోయిఁ జని యొకఁడైనన్, గ్రమ్మఱఁ జనుదేఁడ తత్ప్రకారంబునకు
[illegible][7]యఁగ నాదక్షుఁడు, క్రమ్మఱ నాత్మజసహస్రకముఁ బుట్టించెన్. 75

వ. వారు మునుపటివారియట్ల ప్రజలసృజియింపం దొడంగినఁ దొంటిచందంబున
[8]నారదుం డరుగుదెంచి పలికిన. 76

---

1 తేజుని. 2 అజునికుడికాలిపెనువ్రేలి. 3 తొలుత. 4 శుభా. 5 యును గాక. 6 దక్షుఁడొకఁడ. 7 యంగ దక్షుఁడు. 8 నారదుండు సను.

తే. ఇయ్యకొని లెస్సపని సెప్పె నిమ్మునీంద్రుఁ
డాదిఁ జన్న[1]వారలక్రమ మరయవలదె
యనుచు [2]నన్ని దిక్కులకు నత్యాదరమునఁ
బోయియు[3]పోకలన డిందిపోయి రనఘ. 77

క. అది గతముగ బ్రాతసనిన, పదవి యరయఁబోక సనదు బ్రాతక యని చె
ప్పుదు రార్యు లవ్విధమ్మున, వదలి చనినయాత్మజులకు వగచుచు మఱియున్.

వ. దక్షుండు నిజపత్నియం దఱువండ్రు కూఁతులం గని ధర్మునకుం బదుండ్రను గశ్యపునకుం [4]బదుమువ్వురను జంద్రునకు నిరువదియేడ్వుర నరిష్టనేమికి నలువురను గృశాశ్వునకు బహుపుత్త్రునకు నంగిరసునకు వేర్వేఱ నిద్దఱిద్దఱ నిచ్చె వారివలన వసురుద్రాదిత్యవిశ్వసాధ్యాదిదేవతలును దైత్యదానవయక్షరాక్షసగంధర్వాప్సరోవిహంగ[5]భుజంగమప్రముఖులుం బ్రభవించిరి మఱియు గోగజాశ్వ[6]ఖరోష్ట్రసింహశార్దూలాద్యఖిలక్షుద్రజంతువులును జనియించె వృక్షతృణలతాగుల్మాదులు నుద్భవించె నందుఁ గశ్యపభార్య యైనదితిదేవి హిరణ్యకశిపుహిరణ్యాక్షులం గనియెం దత్సంతానం బపరిమేయం బై యదితిసంతతి యైన యాదిత్యులతో విగ్రహించె నట్టివిగ్రహంబున. 79

## ఇంద్రుఁడు వజ్రాయుధముచేత దితిగర్భంబు ఛేదించినప్రకారము.

మ. అమరశ్రేణికి దైత్యసంతతికి నన్యోన్యాహవం బుద్ధత
క్రమరోషంబున నైన నందు సురవర్గం బేచి యవ్వైరిసం
ఘములో ముఖ్యులఁ బల్వురం దునుమ శోకం బంది దైతేయమా
త మనోవల్లభుఁ గశ్యపుం బ్రకటతాత్పర్యంబునం గొల్చినన్. 80

క. ఆతఁడు ప్రసన్నుఁడై య, న్నాతి వరం బడుగుమనిన నాకేశు ననిన్
ఘాతింపఁగ నోపెడుసుతు, నాతతబలు నవ్వరాంగి యర్థించుటయున్. 81

తే. అమ్మహాత్ముఁ డాయమ్మతోడ నబల నీవు, శుచిత నెప్పుడు నేమఱ కచలనియతిఁ
దగిలి నూఱబ్దములు చూలు దాల్పనోపు, దేని నట్టిపుత్త్రుఁడు జనియించు ననిన.

వ. అయ్యుగ్మలి యయ్యుగ్రవృత్తంబు నడప నొడంబడియెం గశ్యపమునియు గర్భప్రదానంబు సేసి తపోవనంబున కరిగె నమ్మగువ నిత్యంబునుగాఁ ద్రికాలస్నానంబును వివిధోపవాసవ్రతంబులుం బూని శుచి యై యుండె నంతఁ దదంతరాయా[7]పేక్షుం డై సహస్రాక్షుండు సనుదెంచి నమస్కరించి తల్లీ నీవు వ్రతస్థితవై యునికి యెఱింగి శుశ్రూష యాచరింప వచ్చితి ననిన నమ్ముగ్ధ సంతసిల్లి. 83

మ. తనయా [8]యెంతయు మేలు సేసి తిటు మత్స్వామీస్యసంసేవివై
యనురూపస్థితి నుండు మబ్దశతపర్యాప్తిన్ జనింపంగ నీ

1 వారిక్రమంబు నరయ. 2 నట్టి. 3 పోకలనడంగి. 4 పదమువ్వురు. 5 భుజంగ. 6 ఖరతురగ. 7 పేక్షి యైన. 8 యెంతటి.

యనుఁగుందమ్మునిఁ జూచునుత్సవము నీకబ్బున్ జగం బంతయున్
విను మీ రిద్దఱుఁ గూడి యేలుఁడు కదున్ విఖ్యాతి సంధిల్లెడున్. 84

క. అనియె నతండును దత్సే, వనతాత్పర్యంబు [1]తగ నెపం బిడి యేప్రా
ద్దును నెడమడు గగుమదిలో, ననువర్తింపంగఁ గించిదవశిష్టముగాన్. 85

వ. సంవత్సరశతం బతిక్రాంతం బై ననొక్కనాఁ డమ్ముదిత పాదశౌచంబు సేయమఱచి నిద్రితయైన నది రంధ్రంబుగాఁ దదీయోదరంబు సొచ్చి జంభారి దంభోళిం గొని తద్గర్భం బేడువ్రయ్యలుగా వ్రేయ నయ్యర్భకుండు రోదనంబు సేసిన. 86

క. మారుద యని పలుకుచు నతి, దారుణరోషంబుతోడఁ దచ్ఛకలము ల
వ్వీరుఁ డొకటొకటి యేడే, డై రూపఱ నడిచె నంత నభ్యుత్థితయై. 87

క. అసురజనని కడునార్తిని, పసమటి యిటుసేయఁ దగునె వాసవ యనఁగాఁ
ద్రసదంతరంగుఁ డగుచును, వెస వెలువడి విబుధవిభుఁడు వినతాంగకుఁడై. 88

చ. అడుగులయందు శౌచవిధి యాత్మ నొనర్పఁ దలంప కీవు కా
ల్గడ దలయంపిగా నిదుర గైకొన నేనది యంతరంబుగాఁ
గడఁగి మదంతహేతు వగుగర్భము నొంచితి దీనిఁ దప్పుగాఁ
దడవక సైఁపుఁగా వలయుఁ దల్లి నినుం గొనియాడు లోకముల్. 89

చ. అనవుడు నింద్రుతో ననియె నమ్మునిపత్ని యొకింతయేనిఁ గీ
డన వశమే భవచ్చరిత మంతయు లెస్సయ కాక యింక నా
కు నొకటి మేలు సేయఁగఁ దగున్ గులిశాహతి[2]చేత నైనయ
త్తనుశకలంబు [3]లన్నియు వధం బొనరింపక కావు మింతటన్. 90

వ. ఈనలువదితొమ్మిదియును దేవతలై నీవు మారుద యనుట కారణంబుగా మారుతు లనం బరగి దేవాసురసమరంబులందు నీకుం జేదోడై [4]నడువవలయు దీనికి నొడంబడు మనియె నతం డవ్విధంబునకుం బ్రియంబు నొందె నిది సకలభూత సంభవప్రకారంబు. 91

క. ఈసృష్టివిధం బెఱిఁగిన, భాసురపుణ్యుండు సకలభయములవలనన్
బాసియు నతులైశ్వర్య, శ్రీసౌఖ్యము లొంది మోక్షసిద్ధియుఁ గాంచున్. 92

వ. విను మివ్విధంబునం గలిగినభూతవిశేషంబులకు నజుండు ప్రత్యేకంబ యధికారు లం గలిగించి యభిషేకం బొనర్చె నంతయు వివరించెద. 93

సీ. పృథుఁడు భూపతులకుఁ బెద్దవాఁడై యుర్వి యంచితనీతిఁ బాలించువాఁడు
ద్విజతారకాతరువ్రజయజ్ఞములకు నుజ్జ్వలతపంబుల కోషధులకు సోముఁ
డర్థసంపదలకు [5]నంబుధివితతికి రాజన్యులకును వైశ్రవణుఁ డొడయఁ
డఖిలభూతముల ననంతపిశాచసంచయముల శాసించుఁ జంద్రధరుఁడు
తే. విష్ణుఁ డాదిత్యులకు వసువితతి కగ్ని, జలములకుఁ బాశపాణి వేల్పులకు నింద్రుఁ

1 జగు. 2 జేసియైన. 3 లిన్నియు. 4 లంటులుగావలయు. 5 యక్షరాక్షసులకు.

డసురకోటికిఁ బ్రహ్లాదుఁ డంతకుండు, పితృసమూహంబునకు నధిపతులు వరుస.

క. నాగులకు వాసుకియుఁ బెఱ, భోగులకుం దక్షకుఁడుఁ బ్రభులు పక్షులకుఁ గా
నాగాంతకుండు మనుజవరా! గంధర్వులకుఁ జిత్రరథుఁడును నొడయుల్. 95

క. కరులకు నైరావతమును, హరులకు నుచ్చైశ్శ్రవంబు నవనీస్థలిపై
నరులకు నృపతియు హిమగిరి, గిరులకు నేఱుల కుదధియుఁ గీర్తితభర్తల్. 96

వ. ఇదియాదిగా నాదిసర్గంబునం బరమేష్ఠి నియమించినయాధిపత్యంబు లట్లు నిశ్చయించి యాజగద్ధాత ధాత్రియంతయు నాలుగుచెఱంగులుగా నేర్పఱిచి యందుఁ బూర్వదిక్కున విరాట్పుత్రుం డగు[1]వైరాజును దక్షిణదిక్కునం గర్దమపుత్రుం డగుశంఖపదుండునుం బశ్చిమదిక్కున రజఃపుత్రుం డగుకేతుమంతుండును నుత్తరపుదిక్కునం బర్జన్యపుత్రుం డగుహిరణ్యరోముండును బరిరక్షకులుగాఁ బ్రతిష్ఠించె నన్నలువురు రాజులును మధ్యమభూమీశ్వరుం డగుపృథుండు తమకు ననుశాసకుండుగా భాసిల్లి రివ్విధంబునం బూర్వులచేత నీయుర్విసర్వపర్వతద్వీపసాగరసమేతయై యనుభూతిం బొందె నంతంజాక్షుషమన్వంతరా[2]నంతరంబున వనజభవుండు వైవస్వతమనువునకు సమగ్రసామ్రాజ్యం బొసంగె ననిన విని జనమేజయుండు. 97

చ. మునివర యెవ్విధంబున సముద్భవ మొందెఁ బృథుండు! ధాత్రి యే
యనువున దోహయోగ్య యగునట్లుగఁ జా నొనరించె? నెవ్వర
మ్మనుజవరేణ్యుపన్పున సమంచితవస్తువిశేషదోగ్ధలై
రనయముఁ జిత్రమట్టి తెఱఁ గంతయు నా కెఱిఁగింపు నాపుడున్. 98

**పృథుచక్రవర్తి భూమిని గోవుఁగాఁ జేసి వస్తువులు గొన్న ప్రకారము.**

వ. అతనికి వైశంపాయనుం డిట్లనియె. 99

సీ. ఆదియుగంబున నంగుండు నాఁ జనుభూమీశ్వరుఁడు [3]మృత్యుపుత్రి యైన
నీరజనయన సునీథయం దధికబాహాసమున్నతు వేనుఁ దనుతనూజుఁ
గనియె రాజై వాఁడు తనదుమాతామహుఁ బోలి క్రౌర్యంబునఁ బుణ్యజనులఁ
బీడించి ధర్మంబుఁ బెడఁబాయఁగాఁ ద్రోచి వేదవిరుద్ధదుర్వృత్తి మరిగి

తే. యెల్లవారలఁ బిలిచి మీరే సుకృతము, నాచరింపఁగ వలదు మీ రధ్వరముల
తెరువు పోకుఁడీ మేర నతిక్రమింతు, రేని జంపుదుఁ జెఱుతు నెవ్వానినైన. 100

తే. యజన మిజ్యుండు యష్ట నా నతిశయిల్లు, నిన్ని తెఱఁగులవస్తువు లేన [4]కాఁగఁ
దలఁపుఁ [5]డేమేనికర్జంబు గలిగెనేని, [6]బన్నుగా నది చేయుఁడు నన్నుఁ గుఱిచి.

వ. అని యాజ్ఞాపనంబు సేసిన. 102

సీ. జపములు గాయత్రిసహితంబుగా [7]మాసె వేదంబు పేరును వినఁగ లేద
సోమపానక్రియచొప్పులు [8]రూపతె హుతములు [9]కలవయ్యె హుతవహునకు

1. సుధన్వుని. 2 నంతరంబు. 3 మృచ్యు. 4 కాని. 5 ఏమిని. 6 బన్నుగాఁ జేయుఁడీ మీరు. 7 మాసె. 8 రూపరె. 9 కరువయ్యె.

సర్వదైవతసమర్చలు గట్టిపెట్టంగఁబడియె బూర్తంబులకును సమసెఁ
బరహితంబులు దానపరతలుఁ గడతేఱె సతతవ్రతోపవాసములు వొలిసె

తే. [1]స్వామిచందంబు సేవకజనుల కనిన, మాట నిజముగ వేనకుమాత్రలేశుఁ
డఖిలధర్మపరాఙ్ముఖుఁ డయిన నతని, పగిది చెల్లించి రెందును మనుజకోటి.

వ. [2]ఆమెయిఁ దలంకి తపస్వివరులెల్ల [3]నమ్మహీపాలుపాలికిం జనుదెంచి. 104

మ. జనసంత్రాసనవృత్తిఁ జేయఁదగునే సత్కర్మనిర్మూలనం
బొనరింపన్ నృప నీకు [4]నిట్లు విను మే మొప్పారఁ బెక్కబ్దముల్
వినుయాగంబు దొడంగఁ జూచెదము నీ వీక్షోణికిన్ రాజ వీ
వనుకూలుండవు గమ్ము మాక్రియకు ధర్మాయత్తచిత్తంబునన్. 105

తే. క్షత్రియునిఁ దెచ్చి తొల్తొలి గద్దియనిడి, పట్టబద్ధుఁ గావించు వోఁ బ్రజలు దమ్ముఁ
గావ ధర్మంబునడపను గాదె సమయ, మర్థిఁ బలుకుదు రివది యరయవలదె. 106

మ. అనినం బెల్చన నవ్వి యమ్మునులతో నాతండు నన్నొక్కరుం
డనుశాసింపఁ బ్రభుండె ధర్మమున కధ్యక్షుండ నే నొల్లకుం
డిన సర్వోర్వియుఁ ద్రొక్కి తోయములలో ముంచింతు [5]మన్నైకవ్ర
త్తు నశేషాండ[6]పుటంబు గాల్తు వల దీదుర్వాక్యముల్ మాదెసన్. 107

వ. మీ రేమియు నెఱుంగ రూరక పొం డనుటయు వారు మఱియును బెక్కుతెఱం
గులం [7]బలుకం దొడంగి తా రెంత దెలిపిన నాదుర్వినీతుండు తనదుర్వినయంబు
చూపం గడంగినం గనిసి నిజతేజోబలంబున నాబలశాలిం [8]బట్టి మిడుకమిడుకం
ద్రొక్కి మంత్రయుక్త[9]కుశంబుల నతనియెడమతొడ [10]ద్రచ్చిన నందు. 108

క. కాలినకొఱవి తెఱంగునఁ, [11]గాళిమమును గుఱుచమేను గలపురుషుఁ డొకం
డాలోకనదుస్సహుఁడై, యాలో జనియించి [12]భీతి నడుకుచు నెదురన్. 109

వ. కృతాంజలియై నిలిచినం జూచి మునులు నిషీద యని పలికి నిషేధించి రతండు
కల్మషసంభవుండు నిషాదుం డనం బరఁగె వింధ్యప్రముఖసంచారు లగుపాప
కారులు కిరాతకైవర్తాదు లెల్లఁ దత్సంతానజాతులై రమ్మహాద్విజులు మఱియును.

**వేనుశరీరమథనంబునఁ బృథుఁ డుద్భవించినప్రకారము.**

క. [13]కర మొప్పఁగ వేనజనే, శ్వరుదక్షిణకరతలంబు సంరంభముతోఁ
దరువంగ నరణిమథన, స్ఫురితుం డగుజాతవేదుపోలిక యమరన్. 111

1 స్వామిచందంబ చందంబు ; స్వామిభృత్యులచందంబు జనులకనిన, మాట నిజము లేదయ్యె క్షమాతలేశు. 2 అమ్మెయి తలరి. 3 నమ్మానవ. 4 నిట్లుచితమే యి. 5 మిమ్ముం దహింతు ; మిమ్ముం దఱిఁ, దునియం ద్రుంతు నశేషముల్ వలవ దీదుర్వాదముల్ మాదెసన్. 6 ముదాల్తు నింక. 7 దెలుపం. 8 బెట్టుకట్టి. 9 కుశస్థలంబుల. 10 దర్చిన నందు. 11 గలంబగుకుఱుచమేనుగల. 12 చూడనడఁగుచు. 13 కరవొప్పఁగ.

ఉ. ఆజగవాఖ్యమై పరగునాద్యశరాసనముం సముల్లస
త్తేజము దీప్తబాణములు దివ్యకనత్కవచంబుఁ దాల్చి యు
ద్వేజితశత్రుఁ డప్రతిమదీర్ఘతనుండు జనించె రాజవి
ద్యాజితలోకుఁ డైనపృథుఁ డమ్మును లద్భుతవార్ధిఁ దేలఁగన్. 112

క. అతఁడు ప్రభవింప మహా, భూతము లన్నియును బ్రీతిఁ బొదలుచు నేహా
కౌతూహలమున నచటికి, నేతెంచె నుదాత్తమూర్తు లెంతయు వెలయన్. 113

మ. అభిషేకార్థముగా నిజోదకము లింపారంగఁ గొంచుం సరి
త్పతిభుఁ డాపూర్ణసరిత్సరస్సహితుఁడై ప్రాదుర్భవించెం సరో
జభవుం డింద్రుఁడు లోనుగాఁగలమరుత్సంఘంబుతో నేఁగుదెం
చె భువిం బేర్కలసంయమీంద్రతతి వచ్చెం బేర్చుమోదంబునన్. 114

ఆ. అట్లు జాతుఁ డైనయాసుపుత్రుండు పు, న్నామనరకమోక్షణం బొనర్ప
వేనుఁ డపుడ పుణ్యవృత్తి సంసేవ్యలో, కముల కరిగె సురలు గారవింప. 115

ఉ. అమ్మెయిఁ గూడినట్టిఘను లందఱు నాతని నత్యుదగ్రపీ
ఠమ్మున నుంచి పెంపు ప్రకటంబుగఁ బావనమంత్రయుక్తతో
యమ్ముల సార్వభౌమ విభవాఢ్యునిఁగా నభిషిక్తుఁ జేసి రొ
క్కుమ్మడి మ్రోసె దివ్యమురజోత్కటనాదము లెల్లదిక్కులన్. 116

వ. ఇవ్విధంబున నా[1]సమిద్ధతేజునకుం బూజితస్థైర్యం బగునైశ్వర్యం బొసంగి కృతకృత్యులై [2]కృత్యవేదు లగునాచతుర్ముఖాదులు నిజస్థానంబుల కరిగిరి తదనంతరంబ.

క. ఏకాతపత్రయగుసిరి, గైకొని నృపమౌళిరత్నకలికాకలితా
లోకంబు చరణపీఠ, శ్రీకున్నతి యొసఁగఁ బృథుఁడు చెన్ను వహించెన్. 118

చ. తనజనకుండు ధర్మగతి దప్పుట నొప్పటి తొల్లి యొల్లఁబో
యినజనకోటి దాను గడు నెక్కుడుగా నొనరించునాదరం
బున ననురంజనోత్సవముఁ బొందఁగ రాజనుపేరి కొక్కఁడుం
బెనుపగుమాత్ర మయ్యె గుణపేశలుఁ డాతఁడు నీతిధన్యతన్. 119

చ. జలనిధులైన మెట్టలగు శైలములైన నడంగు [3]నుర్వియు
త్తలమయినం దలంబ యగు దావములైనఁ దిరోహితంబులై
తొలఁగు నతండు సంచరణదోహలముం బ్రసరించుచో రసా
తలసురధామసీమలను దద్రథ[4]దుర్గము లేదొకింతయున్. 120

క. దునకయు వెదపెట్టకయుం, దనరె నఖిలసస్యములును ధారుణి గోవుల్
పెనుపొందెఁ గామదోహిను, లనఁ దరువులు మధురమధుఫలాఢ్యము లయ్యెన్.

సీ. ఆసమయమున ము న్నంభోజసంభవుయాగంబునందు [5]సుత్యాహమునను
సొరిది సంజాతుఁడై సూతుండునాఁ జనుమునియుఁ దన్మఖకాలమునన జనన

1 విశుద్ధ. 2 కృతజ్ఞ. 3 నర్వియత్తల. 4 రోధము. 5 సౌత్యాహమునను.

మొంది మాగధుఁడు నా నొప్పుసంయమియు నయ్యాజునాజ్ఞఁ గైవారులై దివిజుల
నలరించుపని నున్కి నందులబుషులు వేల్పులుఁ బ్రియంబునవారిఁ బిలువఁబనిచి
తే.పృథునరేశ్వరుఁడిటమీఁదఁ జేర్మియొసఁగఁ, జేయఁగల[1]కార్యములుసవిశేషకృతులు
నాత్మదృష్టిమైఁ గని మీర లతని యెదిరి, కేఁగి కైవార మొనరింపుఁ డింపుమిగుల.
వ. అని పనిచిన నమ్మహామునుల పనుపు గైకొని వార లరిగి యావైన్యుం గని
మధురమనోహరగంభీరధీరపవిత్రచిత్రస్తోత్రంబుల నమ్మహాక్షత్రియు నుద్దేశించి
యుపన్యాసంబులు సేసినం బ్రీతుండై యయ్యాదిమవదాన్యుండు సౌజన్యసుముఖ
త్వంబు శోభిల్ల సూతునకు సూతదేశంబును మాగధునకు మగధజనపదంబు ను
ద్యోగంబుగా నిచ్చిన నయ్యౌదార్యంబు సూచి కార్యాపేక్షులై మహీజనం
బులు మన కితఁడు వృత్తిప్రదాత యగు నని కదిసి తమతమ నేర్పు [2]లెలర్పం
గొలువం జొచ్చి రట్టిసేవవలన నతనిచిత్తం బెఱింగి మాకు నెల్లనాఁటికి శాశ్వ
తంబులై నడుచుజీవనంబులు గావింప వలయు నని యభ్యర్థించిన నట్లకాక యని
యొడంబడి. 123

## పృథుచక్రవర్తికి భూదేవికి నైన సంవాదప్రకారము.

సీ. ఆరాజపుంగవుం డతిరౌద్ర మగుశరాసనమును సందీప్తసాయకములు
గైకొని ప్రజలకుఁ గామితవస్తువు లెల్లకాలంబును నిచ్చుచుండుఁ
గాత యివ్వసుమతి యీతెఱం గొనరింప కున్న వ్రక్కలుగఁ జేయుదు ననంగ
వెఱచి గోరూపయై పఱచె మేదిని యమ్మహాయోగబలదుర్జయాత్ముఁ డలుక
తే. వెనుకొనంగ నాయమయును వనజభవుని, నెలవులోనుగజగములన్నియునుదూఱి
దూఱి యెచ్చోటుసొచ్చినఁదోనతగులు, వైన్యుఁగనుఁగొనితనుఁగాచువారు లేమి.
వ. అతనిశరణంబు సొచ్చి వినయవినమితోత్తమాంగయై యిట్లనియె. 125
చ. అధిప ప్రజాభిపోషణము నర్థి నొనర్పఁ దలంచితేని మ
ద్వధ మొనరించియే యకట ధన్యత నొందెదువాఁడ వొప్ప ద
ద్విధము చరాచరాత్మకము [3]వేడుక నేను ధరింతు నాకు దు
ర్విధి [4]యొలయంగ నింతయును వే చెడి[5]పోవుట నీవ చూడుమా. 126
క. అన్నంబు నాయధీనం, బన్నము లేకున్న నిలుచునయ్యా యొడ ల్లీ
సన్నపుఁదలఁ పుడిగి నుసం, పన్న మగునుపాయ మొకటి పాటింపు తగన్. 127
తే. విను ముపాయపూర్వక మగువిపులయత్న, మరయ [6]సర్వార్థసాధక మఖిలజీవు
లందు వనితలవధ్య[7]ల యగుట నన్నుఁ, గావు నామాటవిని కార్యగతికిఁజొరుము.
క. [8]అనుడు జననాథుఁ డిట్లనుఁ, దనకై యొరులకయి బహువిధప్రాణులఁ జం
పినఁ గీడగు నొకటికిఁ దునిమి, మనుచు [9]టురుదె దేని జీవనుండవిఁ జెపుమా.

---

1 కార్యములను విశేష. 2 లేర్పడం. 3 విశ్వము. 4 యొనయంగ. 5 పోవదె నీవు. 6 సకలార్థ. 7 లట్లగుట.
8 అనుడుజననాయకుండను. 9 టురవె.

ఉ. కావున మత్ప్రయోజనము గైకొని చేయనినిన్నుఁ ద్రుంచి యే
నీవివిధప్రజావితతి నెక్కటి దాల్చి [1]సమగ్రజీవన
శ్రీ వెలయించి నామహిమ సిద్ధముగా నఖిలంబునందు సం
భావన [2]మొందఁ జేసెద నభంగుర మిప్పని సాగరాంబరా. 130

వ. నీవు సర్వార్థసమర్థ వగుట యెఱుంగనే నన్ను నిట్లు గారింపం దలంచి యిష్మె
యికి మేకొనవు గాక యది యట్లుండె నా[3]కోర్కియు సిద్ధించునట్లు గావించి
మదీయదుహితవై యెల్లలోకంబులం బ్రఖ్యాతి [4]గలిగించుకొని బ్రతుకు [5]మిట్లు
చేసెదవేని నిన్ను [6]గుఱిచి కైకొనినయీరౌద్రసాయకం బుపసంహరించెద న
నిన నద్దేవి యొక్కింత చింతించి యతని నాలోకించి. 131

క. గోరూప నైననా కిం, పారఁగఁ గ్రేపుల ఘటించి యన్యోన్యవస్తు
క్షీరములు పిదికికొనుటకుఁ, గోరి పనుపు వివిధభూతకోట్లనువరుసన్. 132

వ. అట్లయిన నెల్లవారికి వలయువాని నెల్లవస్తువులోలి నొసంగ నోపుదు నిది యీకుఁ
బరమోపాయంబు మఱియొక్కటిగలదు నిమ్నోన్నతభాగంబులవలన సమంబు
గాకున్న నాయాకారంబు చక్కనగునట్లుగాఁ జూడు మనిన నట్లకాక యని వై
న్యుండు కార్ముకకోటిం గొని [7]శిలలు ప్రోవుసేసి శిలోచ్చయంబులు గావించి యె
ల్లచోట్లు సవరగ్గై యుండ నొనర్చి నగరగ్రామాదులు రచియింపం బనిచెఁ దొల్లి
నివాసంబులు సస్యంబులు గోరక్షణవాణిజ్యంబు లనునవి లేవు కేవలవనసంచర
ణంబునఁ గందమూలఫలంబులు భక్షింపడి ఘటియించి యుపయోగింతురు పృథు
మహీపాలుపాలనంబు మొదలుగా సమస్తవస్తుసిద్ధి గలిగె నని యిందు మువ్విధం
బున ననన్యసామాన్యసమాచరణధుర్యుం డయినయప్పురుషవర్యుండు. 133

సీ. [8]స్వారోచిషుం డనఁ జనుమనుప్రవరుని వత్సంబుగాఁ జేసి వఱలుతనదు
హస్తంబు పాత్రమై యతిశయిల్లఁగ మహీధేనువుఁ బిదికె ధాత్రీజనులకు
సకలసస్యములును సర్వయుగంబుల వృథగాక ఫలియించువిధముగాఁగ
నొనరింప లోకు లభ్యుదయసమేతులై వర్తిల్లి రతఁ డెల్లవలనఁ గలుగు

తే. భువనవాసులఁ బిలిచి మీరవికలముగ, వలయునవి వేలు వేలు మీవలను మెఱయ
నిద్ధరాదోగ్ధ్రిఁ గ్రేపులనెలమిఁ జేర్చి, [9]పితికికొనుఁ డని పనిచె [10]సమ్మతము మిగుల.

వ. వారు నతనియత్నంబు గొనియాడి యట్లుచేసి [11]రందు. 135

క. సోముఁడు వత్సముగా సు, త్రాముగురుఁడు [12]దోహకుఁడుగఁ దగ నఖిలచ్ఛం
దోమయ[13]పాత్రికఁ బితికి ర, నామయులగుమునులు బ్రహ్మమనుదుగ్ధంబున్. 136

క. సురలు గొనిరి కాంచన వి,స్ఫురదజపాత్రమున బలరిపునివత్సముగా
మరిగించి సవిత దోగ్ధగ, నరుదగు[14]తేజంబు దుగ్ధమై సిద్ధింపన్. 137

1 సమస్త. 2 నొంద. 3 కోర్కె. 4 గలిగించికొని. 5 మిట్ల. 6 గుఱియించి. 7 నేలలు. 8 స్వాయంభు
వుం. 9 పిదికి. 10 వమ్మదము. 11 రంత. 12 దోహకుఁడు 13 పాత్రంబిదికి. 14 సారంబు.

క. పితృకోటి [1]పిదికె వైవ, స్వతకాలురు గ్రేపుఁ బిదుకువాఁడును గా రా
జతపాత్రంబున దుగ్ధం, [2]బతులాస్పదమై యొలర్ప నవసీసురభిన్. 138

క. ఆయసపాత్రంబున ఘన, మాయాదుగ్ధంబు గొని రమర్త్యవిరోధుల్
పాయక విరోచనుఁడు గ్రే, పై యొప్ప [3]ద్విమూర్ధుఁ డనుసురారి పిదుకఁగన్.

క. వసురుచి పిదుకఁగఁ బాత్రము, బిసరుహముగఁ జిత్రరథుఁడు పెయ్యగఁ గొని రిం
పెసఁగ[4]న్ గాన క్షీరం, బసమున గంధర్వవరులు నమరాంగనలున్. 140

క. తార పిదికికొనఁ జాలి కు, బేరునివత్సముగ విడిచి పిదికిరి యక్షుల్
ధీరమతు లామ[5]పాత్రను, దారాంతర్ధానశక్తి తగుదుగ్ధముగన్. 141

తే. రజతనాభుఁడు దోగ్ధగా రాక్షసులు పి, శాచములు నృకపాలభాజనములందుఁ
గనిరి నరరుధిరాఖ్యదుగ్ధము సుమాలి, వత్సమై పెంపొనర్పఁగ వసుధఁ బిదికి.

క. వాసుకి పిదికెడువాఁడుగ, భాసితఫణ[6]పాత్ర గరళబహుదుగ్ధము లు
ల్లాసమునఁ గ్రేపు తక్షకుఁ, డై సమకొనఁ గొనిరి దారుణాద్భుతభుజగుల్. 143

క. [7]మేరుగిరిదోగ్ధగా నీ, హారనగముఁ గ్రేపుఁ జేసి యద్రులు పిదికెన్
భూరిశిలాపాత్రికలన్, గోరిమహౌషధులు రత్నకోటులు నొప్పన్. 144

క. వృక్షములు లతలు గొనియెన్, బ్లక్షము గ్రేపుగఁ బలాశపాత్రికలన్ [8]బాల్
ప్రక్షతిఁ బునఃప్రరోహత, నక్షత సాలంబు దోగ్ధయై తిలకింపన్. 145

వ. ఇవ్విధంబున సకలచరాచరభూతంబులు నాత్మీయ వాంఛితంబులు శాశ్వతంబులుగాఁ బడసి పరమానందంబునం బొదలం ద్రైలోక్యకామదోహినియై ధాత్రియు విధాత్రియుఁ బావనియు ననుభవ్య[9]నామంబులం బ్రాజ్ఞవర్ణితయై వసుంధరాదేవి పృథునిశాసనంబున నిలిచి యతనికిఁ బుత్రియై [10]పృథ్వి యను పేరం బరగి మధుకైటభమేదోమేదురయగుటం దొల్లియు మేదినియను పేరి మెయుఁ గనియెనంత [11]ననేకసస్యశోభితయు ననేక[12]వసురత్నాకరయు నపరిమితపురగ్రామప్రతిష్ఠానగరిష్ఠయు నవిరతప్రాణిసముదయసంకీర్ణయునై యతిశయిల్లె నీదృశప్రభావ నిత్యధన్యుం డైన యవ్వైన్యుండు రాజన్యులకు నాద్యుం డనవద్యుండయి వెలింగి భువనపూజ్యుం డయి [13]సామ్రాజ్యంబునఁ బ్రాజ్యసుఖం బనుభవించె నని చెప్పి వైశంపాయనుండు. 146

సీ. సకలభూతములకు సంభావనీయుఁడు పృథుచక్రవర్తి ప్రస్ఫీతకీర్తి
వేదవేదాంగపవిత్రవర్తను [14]లైనవిప్రులకును నీతివిక్రమములఁ
బరగురాజులకును బశుపాలనాకృషివాణిజ్యరతు లైనవైశ్యులకును
ద్రైవర్ణికార్చనాతత్పరు లగుశూద్రులకు నమస్కార్యుం డలంఘ్యగుణుఁడు

తే. వృత్తిదాత యాదిమధర్మవృద్ధికరుఁడు, శూరవర్యుండు గావున శూరులకును

1 పిదికె. 2 బతులస్వధయై. 3 ద్విమూర్ధయను. 4 సుగంధ. 5 పాత్రి. 6 పాత్రి. 7 మేరుశృ దోగ్ధయుఁగా. 8 బల్. 9 కంజ్ఞలం బ్రాగ్వర్ణితయై. 10 పృథ్వియనఁగా. 11 ననస్యశోభిని. 12 సురత్నాలంకృతయు. 13 భూజ్యంబగు సామ్రాజ్యసుఖం. 14 లగు.

మాన్యుఁ డాజికిఁ జనుచోట వైన్యుఁ దలఁచి, భటులు గెలుతురనాయాసభంగిఁ బగఱ

క. ఈపృథుచరితము జనులకుఁ, బాపహరము భూరిపుణ్యఫలదము నిత్య
శ్రీపుత్రపౌత్రవర్ధన, మోపి పఠించినను వినిన నొసఁగు విముక్తిన్. 148

**వైశంపాయనుఁడు జనమేజయునకు మన్వంతరంబుల నెఱిఁగించుట.**

వ. అనిన విని జనమేజయుండు మన్వంతరంబుల తెఱం గడిగిన వైశంపాయనుం డిట్లనియె. 149

క. తోయజసంభవుసాతూ, త్కాయసముద్భవుఁ డు[1]దాత్తదానాఢ్యుఁడుం
డాయతమతి యాదిమనువు, స్వాయంభువుఁ డపరపద్మసంభవుఁ డనఘా. 150

వ. అతనికాలంబున [2]యామాభిధానులు పన్నిద్దఱు దేవతలైరి పరమేష్ఠితేజం బసర మూర్తియై యింద్రత్వంబు నొందె మరీచి యత్రి యంగిరసుండు పులస్త్యుండు పులహుండు క్రతువు వసిష్ఠుండు సప్తమునిపదంబు గైకొనిరి ప్రియవ్రతోత్తాన పాదులు మనుపుత్రులు ధాత్రీపరిపాలనంబునకు [3]నభిషేకంబు భజించి రందుఁ బ్రియవ్రతునకు నాగ్నీధ్రుం డగ్నిబాహుండు మేధుండు మేధాతిథి వసువు జ్యోతిష్మంతుండు ద్యుతిమంతుండు హవ్యుండు *వపుష్మంతుండు సవనుండు ననం బదుండ్రు కొడుకులు గలిగిరి వారిలో నగ్ని[4]బాహు మేధ హవ్యు లను వారు మువ్వురు విరక్తు లయి పోవం దక్కినయేడ్వురు నేడుదీవులకు నేలికలై వేర్వేఱ పెక్కండ్రఁ దనయుల నుత్పాదించి వర్షాధిపతులం గావించిరి. 151

క. స్వారోచిషుఁ డనుపేరను, వారుండు ద్వితీయమనువు తద్దయు వెలసెం
దారాజికదుషితు లనం, గా రెండుగణంబు లైరి క్రతుభుజులు నృపా! 152

వ. [5]విపశ్చిన్నామధేయుండు యజ్ఞశతసుకృతంబున నింద్రుం డయ్యె [6]నూర్జుండు ప్రాణుండు దత్తుం డగ్ని ఋషభుండు చ్యవనుండు బృహస్పతి యనువారు సప్తమునిత్వంబు నంగీకరించిరి [7]చైత్రుండు గింపురుషుం డాదిగా మనుపుత్రులు రాజకులంబులం గలిగించిరి. 153

సీ. విను ముత్తముండు నా వెలసె మూఁడవమను వతనికాలంబున నమరగణము
లైదు సుధామసత్యశివప్రతర్దనవశవర్తు లన నొప్పె వాసవత్వ
మొందె సుశాంతినా నొకపుణ్యకృత్తు సుతేజుఁడు మొదలైనదీప్తతేజు
లనఘు లేడ్వురు వసిష్ఠాత్మజన్ములు మును లైరి [8]రోగి నిషుఁ డూర్జుఁ డనఁ దనూర్జుఁ
తే. డనఁగ మధుమాధవులు నాఁగ [9]ననఁగ సహుఁడు
[10]శుచి యనఁగ శుక్రుఁ డన నభస్యుఁడు నభుఁ డన
మనుతనూభవదశకంబు మహి [11]భరించెఁ
దత్తదన్వయములుఁ బెక్కుదన రె నందు. 154

* సంస్కృతగ్రంథములో "వపుష్మంతుఁడు" లేదు. పుత్రుండు ఉన్నది. వ్రాతప్రతిలో "హవ్యుండు" లేదు. పుత్రుండు ఉన్నది. 1 ధాతకాలా. 2 యమా. 3 నభిషిక్తులై. 4 బాహుమేధవత్రు. 5 మహికి. 6 నూర్జంబుఁడు, 7 హరిద్రుండు. 8 రోలి. 9 నటకుచియన. 10 సహుఁడనఁగ. 11 భరించె.

తే. తామసుఁడునాఁ [1]జతుర్థుఁ డతామసాఖ్యుఁ, డధికుఁడై యొప్పమనువుదదంతరమున
దేవతలు [2]హారసత్యసుధీసుధాదు, లనఁగ నాలుగుగణములై యమరి రోలి.

వ. శిబి యనుమహాభాగుండు వేల్పులం బాలించె కావ్యుండును బృథుండు నగ్నియు జహ్నుండును ధాతయుఁ [3]గపివంతుండును బవనుండును ననువారు సప్తర్షిభావంబులు వడసిరి జ్యోతియుఁ దపస్యుండును సుతపుండును దపోమూలుండును దపోధనుండును దపోరతియు తన్వియు ధన్వియు నకల్మాషుండును బరంతపుండును ననుమనుతనూజులు పదుగురు రాజులైరి పంచమమనువయిన రైవతుకాలంబునం గలవారల వినిపించెద. 156

తే. విను సుమేధసు లనఁగ భూతనయులనఁగ, వరుసతోడ వైకుంఠులు స్వామిభోగు
లనఁగనాలుగుగణములై రమరులమర, విభుతఁ గాంచెఁబుణ్యాత్ముఁడు విభుఁ డనంగ.

వ. వేదబాహుండు వినిద్రుండు వేదశిరుండు హిరణ్యరోముండు సత్యనేత్రుండు పర్జన్యుం డూర్ధ్వబాహుండు ననువారు సప్తమును లైరి ధృతిమంతుం డవ్యయుండు తత్త్వదర్శి [4]నిరుత్సుకుం డరణ్యుండు ప్రకాశుండు నిర్మోహుండు [5]సత్యవాక్కు కృతియు రైవతుండు ననుమనుప్రభవులు భూప్రభువులైరి చాక్షుషుం డాఱవమనువు తత్కాలంబున. 158

తే. ఆద్యులు[6]ప్రభూతఋభువులునాఁ బృథుగ్భా, లనఁగ లేఖులునా వేల్పులైదుగణము
లైరి వేల్పుల నేలె శతాధ్వరక్రి, యాజితత్రిలోకుండు మనోజవుండు. 159

వ. అంగిరసుపుత్రు లేడ్వురు మునులై వెలసిరి మనునందనులైనయూరుప్రభృతు లుర్వి పాలించిరి సప్తమం బగువైవస్వతమన్వంతరం బిప్పుడు వర్తిల్లెడు నిందు వసురుద్రాదిత్యమరుద్విశ్వే[7]సాధ్యాశ్వను లనునవిమిషు లేనిమిదిగణంబు [8]లూర్జస్వి యనువాఁడు దేవేంద్రుండు కశ్యపాత్రివిశ్వామిత్రగౌతమభరద్వాజజమదగ్నివసిష్ఠులు సప్తమునులు మనుజాతు లయినయిక్ష్వాకుప్రముఖులు మహీ[9]శు లయి నిజవంశంబులు ధరణిం బ్రతిష్ఠించిరి. 160

క. మనువులు నమరులు నింద్రుఁడు, మునులును నిజవిహితకాలములతుదిఁదొలఁగం
జనఁగా నన్యులు వెసఁ గ్రా, కొని నిలుతురు తత్పదము లకుంఠిత[10]గరిమన్. 161

### వైశంపాయనుఁడు జనమేజయునకు ననాగత మన్వంతరములఁ జెప్పుట.

క. వీరెల్లను దమతపముయధి, కారంబులు నిర్వహించి కడపట నాత్మో
త్తారక మగు బోధము గని, చేరుదు రఖిలాత్ము మగుడఁ జెందరు భవమున్.

వ. అతీతవర్తమానమన్వంతరంబు లెఱింగించితి నిటమీఁద సూర్యసుతుండు సావర్ణుం డష్టమమనుత్వంబు నొందెడు నతనికాలంబున సుతపస్సునాభముఖ్యులన నమర్త్యులు మూఁడుగణంబు లయ్యెదరు బలిదైత్యుండు దివిజాధిపత్యంబుఁ బడయుఁ

1 అతుర్థుఁడు నామహాత్ముఁ. 2 హారిసత్య 3 కపిధానుండు; కపివరుండు. 4 నియుక్తం. 5 సత్యవంతుండుకృతియు. 6 ప్రసూతఋతులనిరాఁ. 7 దేవసాధ్య. 8 ఆశాజస్వి. 9 పతులయి. 10 గతివిశా.

బరశురాముండు పారాశర్యుండు ఋశ్యశృంగుండు కృపాచార్యుం డశ్వత్థామ [1]దీప్తిమంతుండు గాలవుండు నీయేడ్వురు మహాముని[2]పదంబున వెలుంగుదురు పరీవానుండును తురీవానుండు సమ్మతుండు ధృతిమంతుండు వసుండు వరిష్ఠుండు నాఘుండు ధృష్టుండు వాసుండు సుసరీషుండు వృష్ణి సుమతి మొదలుగా మనుతనయులు మనుజవిభులుగాఁ గలరు మఱియు దక్షదౌహిత్త్రులు నలువురు మేరుసవర్ణులయి సావర్ణ్యులనం బరగి యాకనకశైలంబుతటంబునఁ దపోనిష్ఠనున్నవారు రుచిప్రజాపతిపుత్త్రుండు రౌచ్యుండును భూతిసంభవుండు భౌత్యుండునుగా ననాగతమనువు [3]లేడ్వురు వీరలయందును సురలు సురేంద్రులు మునులును మనూద్భవులును వేఱువేఱ పురాణంబులం బరికీర్తితులయి యుండుదురు. 163

సీ. యుగచతుష్టయమును నొక్కటియై యేకసప్తతివారముల్ [4]చనిన నేని
మన్వంతరం బగు మన్వంతరంబున సలిలప్లవం బగు సలిలసంప్ల
వావసానము సృష్టి యంచితచరిత యీసరణిని యుగసహస్రంబు దెగిన
నబ్జాసనునకు దినాత్యయం బొదవు నత్తఱి సర్వభూతబృందములు నొక్క
తే. పెట్ట యాదిత్యరశ్ములు పెల్చఁ బ్రేలు, నట్టి చెడిదంబునకు నోర్వ కమరవరులు
మునులు నజుఁడుమున్నుగ మహామూర్తివిష్ణు,నుదర దేశంబుసొత్తురు బ్రదుకఁ గోరి.

వ. ఇప్పుడు చెప్పంబడ్డయీ ప్రపంచవర్తనం బంతయుం గల్పంబులీలలం దెల్లను సాధారణం బైనవిధంబు నీవడిగినయఖిలమన్వంతరంబులు సంక్షేపరూపంబున నీకెఱింగించితి నేతదీయ [5]విస్తరకథనంబు వర్షశతంబునకైన నశక్యవిధానం బనియుపన్యసించి వైశంపాయనుం డన్నరనాయకుతో మఱియు నిట్లనియె. 165

తరువోజ. ఈవిశ్వమును సృజియింపంగఁ గర్తయీశ్వరుఁ డాద్యుఁడ హేతుఁ డక్షరుఁడు
గోవిందుఁ డనఘుఁ డేకులమునం దాత్మ గోరి యుద్భవమొందెఁ గువలయంబలర
నావృష్ణిభూవరాన్వయము గీర్తించునట్టియీకథనంబునం దేను జెప్ప
వైవస్వతుం డిప్డువర్తిల్లుమనువువంశంబు వినుము భవ్యముగాన తొలుత. 166

క. తనహృదయేశ్వరుఁ గశ్యపు, ననుకూలప్రీతిఁ గొలిచి యదితి యతనిపా
వనతేజంబునఁ దాలిచె, దనయుం జాలుగ సహస్రధాము మహాత్మున్. 167

క. ఆచండంబున నుండి వి, రోచనుఁ డాత్మీయతిగ్మరుచిఁ దల్లితనూ
గోచరకాంతి యఖిలమును, వే చెన్నఱఁ జేసెఁ జిత్రవిభవస్ఫూర్తిన్. 168

వ. కశ్యపసంయమియు నయ్యతివం జూచి యవ్విధం బెఱుంగమిం జేసి నీయుదరంబులోనిగర్భాండంబ మృతంబు గావలెనని పలికె నది గారణంబుగా మార్తాండుం డనుపేర నుదయించి యాదిత్యుం డత్యుగ్రతేజంబున జగత్త్రయంబునకు నధికసంతాపంబు సేయుచుండె నతనికిఁ ద్వష్టకూఁతురు సంజ్ఞాదేవి దేవియై యసాధారణం బగుసౌకుమార్యంబు గలయది గావున. 169

---

1 దీప్త. 2 పదవి. 3 లారువురు. 4 చనినమనువు నంతరంబయిదుమన్వంతరాంతరమున. 5 కథావిస్తరంబు.

చ. కనఁగన నెల్లప్రొద్దుఁగొని కాలెడు వేఁడిమిఁ జేర్చుభర్తమే
నెనయను డగ్గఱన్ సయిఁప కెంతయు భీతి నొదుంగుచున్ లస
ద్వనరుహపత్రలోచన యవంధ్యచరిత్రమునన్ దదాత్మకిం
పునెఱయఁజేయుచుం గనియెఁ బుత్త్రుల నిద్దఱ నొక్కకన్నియన్. 170

వ. వైవస్వతమనువును యముండును యమునయు నన నిట్లు మువ్వురం గనియు నవ్వ
రాంగి యోర్వలేక నిజచ్ఛాయం జేసి ఛాయయను [1]దానిం బుట్టించిన నది తనయె
దుర నిలిచి పనియేమి యని కేలు మొగిచి యున్న యన్నాతిం జూచి. 171

క. [2]తాను బతివేఁడిమిఁ బరిగ్లానాకృతినైయు కడుం దలంకెడు తెఱఁగ
మ్మానవతిసతికి నెంతయు, మానన నెఱిఁగించి యనియెఁ బ్రాంజలిరీతిన్. 172

ఆ. పుట్టినింటి కేను వోయి యొక్కించుక, యూఱడిల్లి వత్తు సుదతి నీవు
వింతతనము లేక విభునకుఁ బ్రియము నా, మాఱుగా నొనర్చు మనుము నెమ్మి.

క. [3]మఱచియయిన నా యిత్తెఱఁ, గెఱిఁగింపకు పతికి బిడ్డ లీమువ్వురకున్
నెఱసినగారామేమియుఁ, గొఱఁతవడక యుండ [4]నడపి కొలువుము శుభమున్.

క. నావుఁడు నది యాయమతో, దేవీ తలవట్టియీడ్చి తిట్టుకొలఁది రో
షావేశముఁ బతి యొందిన, నేవిధమున నిన్నుఁ జెప్ప నిది నిజ మనినన్. 175

వ. సంప్రీతమానసయై సంజ్ఞాదేవి తండ్రిపాలికిం జని తనవచ్చినకారణం బెఱింగించి
సిగ్గునం దలవాంచి యున్న విశ్వకర్మ యక్కొమ్మం గినిసి బుజ్జవంబులుఁ దర్జనం
బులుఁ బెరయ నశ్రుకణకలికాకపోలం బగుతదాననం బాలోకించి. 176

క. ఎంతయుఁ గ్రూరుం డయినను, శాంతుఁ డయిన బతియ చువ్వె సతికారయ న
త్యంతప్రబంధువు [5]తదతి, క్రాంతి దలఁచుకాంత యొందుఁ గనునే శుభముల్. 177

తే. పొమ్ము నీప్రియు[6]పాలికి నమ్మ తగదు, విడువు తలఁ కని కన్నీరు దుడిచి కూర్మిఁ
[7]గౌఁగిలించి వీడ్కొలిపినఁ గ్రమ్మఱంగఁ, బోక వెగ [8]డగ్గలింప నప్పువ్వుఁబోఁడి.

వ. నిజాకారంబు మఱుఁగు[9]పఱుపం దురంగిరూపంబు దాల్చి యొక్కవివిక్తప్రదే
శంబునం బతిసమాగమంబుఁ గోరుచుఁ దదీయధ్యానపరవశయై యుండె నంత
నిక్కడ. 179

### ఛాయాదేవియందు సౌవర్ణశనైశ్చరతపతులు పుట్టిన ప్రకారము.

సీ. ఛాయసంజ్ఞాదేవిచందంబునన సూర్యునందు శుశ్రూషణం బాచరించు
చుండంగ నతఁడును నొం డెఱుంగక యనురాగవిహారైక రతిదలిర్ప
సౌవర్ణుఁడును శనైశ్చరుఁడును దపతియుఁ బరగు కన్యయు జనించిరి క్రమమున
నయ్యింతి దనపాపలందు మిక్కిలికూర్మి బెలయ సంజ్ఞాదేవిబిడ్డ లయిన
తే. మువ్వురను వేఱడము సేయ నవ్విధంబు, [10]సైఁపలేక యొకప్పుడు శమనుఁ డలిగి

1 ఛాయం. 2 తనపతి వేఁడిమిఁ బరి. 3 మఱచైనను. 4 నెరవికొలుదుము. 5 దనవి, క్రాంతిదలఁచు కాంతయందు గనునె సుఖంబుల్. 6 పాలికొఁబుమ్ము. 7 కౌఁగలించి. 8 డంగలింప. 9 పడం. 10 సాఁపఁగాలేక శమనుఁ డొకప్పు.

చరణమస్మాఁకుదల్లిపైఁ జాఁచెఁ దన్న, దాని కాయము [1]రోష సంతాప [2]మెసఁగ.

క. జననియనక యిట్లింతయు, నను[3]లంకించి తటుగావునం బదము మహిం
దునిసిపడుఁ గాత యని పెల్చన శపియించుటయు వెఱచి జనుఁ డాతురుఁడై

వ. తండ్రిపాలి కరిగి ప్రణతి యొనర్చి తనయపచారంబు తల్లి కోపించియిచ్చిన శా
పంబును నెఱింగించి. 182

ఉ. ఎందఱు గల్గినం బ్రజల[4]కేకవిధం బగులాలనంబు నే
యం దగరే సవిత్రులు మదంబ [5]మమున్ ముగురన్ సహింప దే
చందమొ పిన్నవారలకుఁ జాలఁగఁ బక్షముసేయ దీనికిన్
డెందములోనఁ దాల్మి ఘటింపక యే నిటు తప్పుసేసితిన్. 183

తే. [6]బాల్యమందును నజ్ఞానభంగినైన, [7]యదియు దీని సహించి శాపానుభవము
వగులకుండంగఁ జేయవే జగదధీశ, యనినఁ గరుణించి కమలాప్తుఁ డతనితోడ.

క. వినయజ్ఞుఁడు ధార్మికుఁ డితఁ, డనఁ బరగిన నీవు నిట్టు లగుట యరిది యి
ప్పనికి నిమిత్తం [8]బేమో, యనఘా కలుగంగఁ [9]జాలు నాత్మఁ దలంపన్. 185

వ. అది యట్లుండె మాతృవాక్యం బమోఘంబు గావున నొక్కతెఱంగు నేసెదం
గ్రిములు భవచ్చరణమాంసంబు ధరణిపయిం దొరఁగింపఁ గలయవి యంత శాప
ఫలం బనుభూతం[10]బ యగు నని పలికి ఛాయాదేవిం జూచి నీవు సర్వసంతతి
యందును సదృశవాత్సల్యపుగావు గామికిం గతం బేమి యని యడిగిన నది
యేమేనుత్తరం బీఁబోయినం గనలి యినుండు నిజంబు చెప్పుము చెప్పకున్న
నిన్నుఁ గఠోరశాపానలంబు పాల్పఱుతు ననుటయు. 186

ఆ. సంజ్ఞ సనిన తెఱఁగు సకలంబుఁ జెప్పెన, త్తెఱవ యతఁడు రోషదీప్యమానుఁ
డగుచు విశ్వ[11]కర్ము నావాసమునకు నేఁగుటయు నమ్మహాత్ముకోప మెఱిఁగి. 187

వ. అతఁడుం దనకూఁతురు మగిడి మగనిపాలికిం బోవమియు నాత్మదృష్టిం [12]దెలిసి
యల్లునిం బ్రియవినయసంభావనంబుల ననునయించి ప్రసన్నుం గావించి. 188

శా. నీతేజం బతితీవ్రమై పరగుట న్నిక్కంబు సైరింపలే
కాతంకంబునఁ బొంది సంజ్ఞ భవదీయాకార[13]శాంతత్వముం
జేతోవృత్తమునందుఁ గోరుచుఁ దపశ్శీలాత్మయై యున్నది
వాతన్విన్ జరితార్థఁ జేయఁ దగదే యాత్మానుకూలంబునన్. 189

మ. భవదీయం బగుదివ్యయోగము గణింపన్ శక్యమే యద్భుతం
బవికారం బది చెప్పనేల నను నీవాజ్ఞాపనం బిష్టసే
యువిధం బించుక గల్గె నేని విను చిత్రోపాయసంధాయినై
భువనాభ్యర్చిత యొండుచంద [14]మిల నొప్పం జేయ నీమూర్తికిన్. 190

1 కోప. 2 మదర. 3 భంగించి. 4 కేక్రియంబున బుజ్జనంబు. 5 యు మమ్ముఁను ముగ్గురన్నదే; యు మమ్ముఁబురన్. 6 బాల్యము నస్సైన. 7 నయ్యనిది దీనిపైఁడు. 8 బేమే నసఘా. 9 బోలు. 10 బగు. 11 కర్మ యా. 12 గని. 13 కాంత. 14 ముల నొప్పల్ దెత్తు.

చ. అనుటయు నవ్విధంబునకు నంబుజబాంధవుఁ డియ్యకొన్న నా
తనిపటుదీప్తిమండలి ముదంబున నొగ్గమునం దమర్చి వే
తునియఁగ[1]ఁ దర్చెఁ జిత్రకృతిధుర్యుఁ డవార్యజగత్ప్రమోదవ
ర్ధనుఁడు సురేంద్రవర్ధకి యుదంచితతేజము ద్రెస్సి రాలఁగన్. 191

వ. ఇట్లు కిరణంబు లెల్ల [2]నుఱివి డుల్లి విన్ననైనం [3]గాంతిమాత్రదేహుండై పద్మినీ
కాంతుండు నిజకాంత యున్నరూపంబు యోగదర్శనంబునం గని తానునుం
దురంగమూర్తియై యచ్చటి కరిగి కదియుటయు [4]నమ్మగువ యన్యపురుషుం
డనుతలంపునఁ బిఱుఁదు డాఁచి యడఁగుటయు నిరువురనాసాపుటంబులు మో
చిన [5]నాసత్యులు పుట్టిరి తదనంతరంబ. 192

శా. ఆరూపంబటువాసి నైజతను వింపారంగఁ దాల్పంగ[6]ఁ జే
తోరాగంబున [7]నవ్వెలంది నిజనాథున్ గాంచి తానున్ శుభా
కారం బేర్పడ నిల్చె నయ్యిరువురుం గామోపభోగక్రియా
ధారేయం బగునుజ్జ్వలోత్సవమునన్ ధన్యాత్ములై రెంతయున్. 193

వ. ఆవివస్వంతుండు తనయగ్రపుత్రుం డగు వైవస్వతునకు సప్తమమన్వంతరాధి
పత్యం బొసంగె యముండు నిజధర్మవివర్ధనంబున ధర్మరాజనువిఖ్యాతియు మ
హత్త్వంబునుం గనియె సావర్ణుం డిటమీఁద నష్టమమనుభావంబు భజియింపం
గలవాఁడై మేరుశిఖరంబునందు గరిష్ఠ యగుతపోనిష్ఠ [8]వసియించి యుండె శనై
శ్చరుండును గ్రహపదవిం బ్రదీప్తుండై నిలిచె [9]యమున మహానదియై లోకపా
వనస్ఫూర్తిం బ్రవర్తిల్లెఁ దపతి సంవరణుం డనురాజునకు రమణియై భారతవంశ
[10]ప్రదీపకరం బగునపత్యంబులుం బడసె నాసత్యులాశ్వినేయులన నమరులకు వై
ద్యులై యనవద్యవిద్యాగరిమంబునం బెంపొందిరి బృందారకశిల్పియు ననల్పం
బగుతపనతేజోరజఃపుంజంబున నజునకున్ ప్రతిమానవిమానంబును దానవధ్వంసికిఁ
బ్రశంసనీయవిక్రమం బగుచక్రంబును ఫాలలోచనునకు నాభీలం బగుశూలం
బును రచియించె నిట్లు కీర్తితం బైన. 194

క. ఈదేవజన్మకథనం, బాదరమున వినినఁ బ్రీతులై చదివిన స
న్మోదంబున వ్రాసిన ల, క్ష్మీదీర్ఘాయువులు సుతసమృద్ధియుఁ గలుగున్. 195

క. అని జనమేజయవిభునకు, మునివైశంపాయనుండు మును పరిపాటిన్
వినుపించినకథ యంతయు, ననుపమచారిత్ర యన్నమాంబాపుత్రా. 196

శా. లక్ష్మీలాభ[11]విధాయినిర్మలగుణాలాపైకధర్మా యశో
ల్లక్ష్మాకల్పితలోకలోలుపవధూలభ్యావలోకా సమ
స్తక్ష్మాభోగఫలాత్మభాగ్యవిలసత్సౌభాగ్యయోగ్యా మహా
సూక్ష్మోపాయహృతాన్యభూపవిభవాశూరత్వశక్రోద్భవా. 197

1 ప్రచ్చె. 2 నుఱ్ఱు. 3 కాంతి. 4 నది. 5 నాసత్యదస్రులు. 6 తేజో. 7 బొందె కాంతయు నిజేశుఁ, 8 నధిష్ఠించి. 9 నయ్యమున. 10 ప్రదీపకులగు. 11 విధానధర్మగుణకళ్యాణ్యైక.

క. సకలద్వీపాంతరర, త్న కలాపనిరంతరార్చ[1]నాకలనారం
భకకురుమలూరిపురనా, యకమల్లచమూవరేణ్యహారినిషేవ్యా. 198

మాలిని. బహుళహయగజేంద్రస్ఫారసేనాసహస్ర
ప్రహతకటకరాష్ట్రభ్రష్టవిద్విష్టసంప
ద్గ్రహణపరమధన్యోదగ్ర[2]ఘాటీభటశ్రీ
మహితజయవిజృంభామంజురాజోపలంభా. 199

గద్యము. ఇది శ్రీశంకరస్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానందసౌందర్య
ధుర్య శ్రీసూర్యసుకవిసంభవ శంభుదాసలక్షణాభిధేయ [3]యెఱ్ఱయ నామధేయ
ప్రణీతం బైన శ్రీహరివంశంబునఁ బూర్వభాగంబునఁ బ్రథమాశ్వాసము. 200

1 సకలవిభవకరం, జకకుకుళపురిప్రియకా, యా   2 ఘటిం.   3 యజ్ఞయ.

శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయనమః.

# పూర్వభాగము-ద్వితీయాశ్వాసము.



లీలాలక్షణని
త్యాలంకృతధామ పూరితాశ్రితకామా
కేళీసుఖసుత్రామా
భూలోకసహస్రధామ ప్రోలయవేమా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నట్లు వైశంపాయనుండు వైవ
స్వతుజన్మం బెఱింగించి మఱియు జనమేజయున కిట్లనియె. 2

క. వైవస్వతమనువునకు ధ, రావర తొమ్మండ్రు సుతులు ప్రభవించిరి బా
హావిజితలోకు లధిక, శ్రీవిలసితు లమ్మహాత్మచిత్తం బలరన్. 3

వ. ఇక్ష్వాకుండును నాభాగుండును ధృష్టుండును శర్యాతియు నరిష్యండును ప్రాంశువును
నరిష్టుండును గరూషుండును బృషధ్రుండు నను పేళ్లం గలవీరలు వీరలు జనించిరి
వీరు జనియింపకమున్న యమ్మనువు పుత్రకామేష్టి చేసి యందు మిత్రావరుణు లను
దేవతల నుద్దేశించి యొక్కయాహుతి వేల్చిన నయ్యగ్ని యందు భవ్యరూపాభి
రామయు దివ్యాంబరాభరణభాసితయు నగుకన్య యుదయించిన నజ్జనకుం డిల
యనునామం బొనరించి యిందు రమ్మని వాత్సల్యం బెసఁగఁ బిల్చిన నయ్యతివ యత
నిం జూచి. 4

క. చిరపుణ్య యేను మిత్రా, వరుణులయంశమున [1]సంభవము నొందితి న
ప్పరమతపస్వులపాలికి, నరిగెద నిది ధర్మ మర్హ మయినది నాకున్. 5

సీ. అని యాక్షణంబ తాసట సని వారలఁ గని కేలుమొగిడించి వినత యగుచు
నిలిచి మీయంశంబువలన నేఁబుట్టితి ననుఁ బన్పుఁ డెయ్యెని పనులు మీర
లనుటయు మిత్రుండు నవ్వరుణుండును దరుణి నీ వెంతయు ధర్మశీల
వీబుద్ధి యీసత్య మీవినీతత కన్య లెవ్వారలకుఁ గల దివ్విధంబు
తే. మెచ్చు గావించె మామది [2]మచ్చెకంటి
మాకుఁ గూఁతుర వైతి వింక మనుకులంబు

1 సంభవంబొందితి. 2 మచ్చకంటి.

వెలయఁజేయుపుత్త్రుఁడవు గా వలయుఁ జువ్వె
యపుడు సుద్యుమ్నుఁ డనునామ మమరునీకు. 6
వ. అట్టిపురుషత్వంబునందుఁ బరమధర్మపరతయు [1]లోకప్రియకారితయు సర్వసమర్చ
నీయతయు [2]నిన్ను నధికయశోవిజృంభితుం గావించు నవైవస్వతమనువుం గాన
నరుగుమని పనిచిన మగిడి చనునప్పు డర్ధమార్గంబున. 7
తే. సోమనందనుఁ డత్యంతసుందరుండు, బుధుఁడు గామించి పొందె నప్పువ్వుఁబోఁడి
నైలుఁ డనఁగఁ బురూరవుం డపుడు జనన, మొందె నమృతాంశువంశకరోదయుండు.
క. ఇలపదపడి సుద్యుమ్నత, వెలిఁగి మహారాజ్యవిభవవిభ్రాజితతో
నిలయేలె ధర్మనీతి, స్ఖలన మొకింతయును లేక కడుదీర్ఘముగన్. 9
వ. ఆసుద్యుమ్నునకు నుత్కలుండును వినతాశ్వుండును గయుండును ననువారు
పుట్టి రందు నుత్కలుం డుత్తరవిషయంబునకుఁ బతియయ్యె వినతాశ్వుండుపశ్చిమ
ధరణీపాలనంబు పరిగ్రహించె గయుండు గయాభూమి యగుపూర్వదిగ్భాగం
బేలె వైవస్వతమనువు మనుజలోకంబున దండనీతిప్రవర్తించి మార్తాండలోకం
బున కరిగినపిదప నిక్ష్వాకుండు మధ్యమదేశంబు శాసించె నాసుద్యుమ్నుండు
వసిష్ఠానుమతంబునఁ బ్రతిష్ఠానపురంబునం బ్రతిష్ఠితుండై యుండి. 10
క. తనవనితాదశఁ గాంచిన, తనయునకుఁ బురూరవునకుఁ దత్పురసామ్రా
జ్యనిరూఢి యొసఁగి మోదం, బునఁ దప మొనరింప విపినభూమికిఁ జనియెన్. 11
వ. ఇక్ష్వాకువెనక[3]వారైనమనుపుత్త్రు లెనమండ్రయందును. 12
సీ. వినునరిష్యంతికి జనియించెఁ బుత్త్రశతంబు నాభాగుఁడు తనయు నొకని
నంబరీషుం గాంచె ననఘు ధృష్టునకు ధార్ష్టకనాములై బహుక్షత్త్రవరులు
పుట్టిరి శర్యాతి [4]పుత్త్రుఁ డానర్తుఁ గన్నియ సుకన్యాఖ్యను నెమ్మిఁ గనియె
నయ్యింతి భార్గవచ్యవనుని గాదిలి భార్యయై సద్వృత్తిఁ బరగె నందు
తే. వీరుఁ డానర్తుఁ డానర్తవిషయమునఁ గు, శస్థలీనామనగరవాసమునఁ గరము
[5]ప్రీతినుండంగ [6]సూనుఁడు *రేవతుఁ డనఁ, గలిగి నూర్వురుకొడుకులఁ గలుగఁ జేసె.

## రైవతుఁడు రేవతిని బలరామున కిచ్చిన ప్రకారము.

వ. [7]అందఱకు నగ్రజుం డైన రైవతుండు కకుద్మి యను పేరు వెలయ విలసిల్లుచు నాత్మీ
యకన్యయైన రేవతిం దోడ్కొని తనసుచరితంబున సిద్ధం బైన సిద్ధపదగమనంబున
బ్రహ్మలోకంబునకుం గార్యార్థియై చని. 14
క. ఒక్కముహూర్తము [8]వనజజుఁ, డక్కడ గాంధర్వగోష్ఠియందుండ భువిన్
బెక్కుయుగములటఁ బోయిన, నక్కజముగఁ దాను నప్పు డప్పరమేష్ఠిన్. 15

1 లోకోష. 2 నీతనువు నధికశృంగారంబు; నీతను వధికయశోవిభ్రమంబు. 3 వారగు. 4 పుత్త్రకుఁ డానర్తుఁ డనువాని సుతసుకన్యాఖ్య నెమ్మిఁ, గనియె నయ్యింతి భార్గవునకు గాదిలి. 5 తృప్తి. 6 సూనుఁడై బుషభుఁ డనఁగ; సూనుఁడు రేవ్రుఁ డనఁగ. 7 అందఱికి; అందున. 8 కమలజుఁ. * సంస్కృతహరివంశమునందు, 'రేవో నామ మహాద్యుతిః, ఆనర్తవిషయశ్చాసీ త్పురీ చాస్య కుశస్థలీ, రేవస్య రైవతః పుత్త్రః కకుద్మీ నామ ధార్మికః.'

తే. కాంచి మగుడ నేతెంచుచో ఘనులువృష్ణి,[1]భోజవంశజుల్ కృష్ణుండురాజుగాఁగ
నాకుశస్థలి ద్వారక యనఁగఁ బరగు, దివ్యనగరుగాఁ జేసి వర్తిల్లుచుండ. 16

క. ఆతఁడు రేవతి నతివి, ఖ్యాతబలుం డైనబలున కాత్మేశ్వరిగాఁ
బ్రీతి నొసఁగి తపమునకై, గీతయశుం డరిగె మేరుగిరితటమునకున్. 17

సీ. ఆఁకలి సీరువ ట్టలంత జరారోగములు కాలగుణములు మొదలుగాఁగ
దోషంబు లెవ్వియుఁ దోయజభవులోకమునఁ బ్రభవింపవు మనుజనాథ
కాన రైవతుఁడు దత్కన్యయు వికృతులఁ బొందరై రతఁ డటవోయి యుండ
నిట తత్సహోదరు లేకోనశతమును నుండఁ గుశస్థలి [2]నుగ్రులైన

తే. రాక్షసులు ద్రోచికొనుటయు రాజసూను, లఖిలదిశలఁ జెల్లాచెదరైరి క్షితి
నాకకుద్మికి సుతులు లేరయిరి గాని, తక్కుగలయందఱకును సంతతులు గలిగె.

వ. తత్కులసంభవులు సర్వదేశంబులను శార్యాతు లన మహాక్షత్త్రియపూజ్యులైరి నాభాగునికులంబు వా రన్నివర్ణంబులం గలిసి పోయి రరిష్టున కిద్దఱుకొడుకులు గలిగి వైశ్యత్వంబు నొందిరి కరూషతనూజులు కారూషు లన వేర్వేఱ వంశకరత్వంబు నొందిరి పృషధ్రుండు గురుహోమధేనువు వధియించి తదీయాశాపంబున శూద్రభావంబు నొందె నిట్లు వైవస్వతమనునందను లెనమండ్ర తెఱంగులుం దెలిపితి నందఱకు నగ్రజుం డైనయిక్ష్వాకుండు. 19

క. అనతులై మానవపతు, లానతి యొదలలఁ దాల్ప నఖిలోర్వియు స
త్వానందుం డగుచు నయో, ధ్యానగరము తనకు రాజధానిగ [3]నేలెన్. 20

క. అతనికిఁ బుత్త్రులు నూర్వురు, ప్రతాపవిభవైకనిధులు ప్రభవించిరి త
ద్వితతికి నాద్యుఁడు తేజో, యుతుఁడు వికుక్షి యనునాతఁ డుర్వీశవరా. 21

వ. శకునిప్రముఖు లయినతక్కినకొడుకులు పూర్వోత్తరాపరదేశంబులకు వేర్వేఱ శాసకులైరి వికుక్షియు జనకనియోగంబున నొక్కనాఁడు పితృకార్యార్థంబు శశమాంసంబు దేర నడవికిం జని బుభుక్షితుండై శశంబు భక్షించుటం జేసి శశాదుం డనుపేర వసిష్ఠువచనంబునఁ దండ్రిచేతఁ బరిత్యక్తుండై తత్పరోక్షంబున గురుండ యభిషేకింప నయోధ్యాపతి యయ్యె నతనికి. 22

క. జనియించెఁ గకుత్థ్సుం డను, జనపతి [4]కాకుత్థ్సభవ్యసంజ్ఞ నిజకులం
బునవారి కెల్లఁ దేజో, జనకంబై బెరయఁ జిరయశశ్శ్రీయుతుఁడై. 23

తే. విను మనేనుండనఁగ నుద్భవించె నాక, కుత్థ్సునకునయ్యనేనుండుకొడుకుఁబృథునిఁ
గనియె విష్టరాశ్వుండు తత్తనయుఁడతని, కార్ద్రుఁడుదయించెజనకసౌహార్దశాలి.

వ. ఆర్ద్రునకు యువనాశ్వుండు జనియించె యువనాశ్వునకు శ్రావస్తుఁడుపుట్టి [5]శ్రావస్తి యనుపురంబు నిర్మించెఁ దత్తనూజుం డగుబృహదశ్వుండు కువలయాశ్వుం గనియె నతండు పుత్త్రపౌత్త్రశతవంతుండై నపిదప నాత్మీయవిభవంబు [6]తత్పుత్త్రుల కిచ్చి తపోవనంబున కరుగ నున్న [7]నుదంకుం డనుబ్రహ్మర్షి వచ్చి యిట్లనియె. 25

1. భోజవరులునుఁ గృ. 2 క్రూరులైన. 3 మెలఁగెఁ. 4 కాకుత్థ్సు లనఁగ. 5 శ్రావస్తి. 6 తద్వంశంబున సునిధి. 7 నుత్తంకుం.

## కువలయాశ్వుండు దుందుండను రాక్షసునిం జంపిన ప్రకారము.

సీ. మధువనునసురకాత్మజుఁడుక్రూరుఁడుదుందుఁడనుదానవుఁడుమదీయాశ్రమంబు
చేరువ నంభోధితీరవాలుక బిలమునను నిద్రించి పెల్చనను నేఁట
నొకమాటునిడుదయూర్పూర్పంగమంటయుఁబొగలుఁబెంధూళితోనెగసినభము
గప్పు[1]నావనభూమి కంపంబుసప్తవాసరములు ఘోరమై పరగు నధిప
తే. యోర్వరాదు[2]మూకయ్యెడ నొక్కమాక, కాదుసర్వభూతములకుఁగరముబాధ
యట్లు గావున నవ్విబుధారిఁ దునిమి, వెండి చనుము తపంబు గావించుపనికి.
వ. అమ్మహాదైత్యు వధియింపం బూనువానికి నాత్మీయతేజంబున నాప్యాయనం బొ
సంగి జయంబు గావింతు నని నారాయణుండు నాతో నానతిచ్చె నీవు దక్క
నెక్కటి వానిం బరిమార్ప నమరులయందును శక్తుండు లేఁడట్లు చేయు మనిన
నన్నరేంద్రుండు. 27
క. విను శస్త్రన్యాసంబె, నొనర్చి తపమునకు దీక్ష నొందితి నింకన్
జనునే [3]క్రౌర్యంబు భవ, ద్వినియుక్తసుఁ జేపక యుండువిధ మొనరింతున్. 28
వ. అని తదాజ్ఞాకరణంబునకుఁ బుత్రసమేతుం డగునాత్మజాతు నప్పగించి యప్పర
మతపస్విచేత ననుజ్ఞాతుండై యాతం డరిగెఁ గువలయాశ్వుండు నుదంకు ము
న్నిడుకొని కొడుకులతోడ ససైన్యంబుగా రక్కసుపై నడిచె నప్పుడు. 29
ఉ. ఈతఁడు దుందునిం దునిమి యెల్లజగంబుల దుందుమారవి
ఖ్యాత[4]పదైకభాజనత నందెడునంచు దివంబునన్ సుర
వ్రాతము వల్కుచుం గుసుమవర్షము దుందుభిసంప్రణాదమున్
బ్రీతి ఘటించుచుండె మునిబృందము సమ్మదమందె నెంతయున్. 30
క. వారిజనాభుని తేజం, బారాజోత్తమునియాత్మయం [5]దొలయఁగ ఘో
రారిజయహేతుభూత, స్ఫారవికాసమయి యతనిభావం బలరెన్. 31
వ. అట్లరిగి యమ్మహాతేజుండు తనూజులం బనిచి సముద్రసికతాఖననంబు సేయించి
తన్మధ్యసుప్తుం డగుదనుజుం గదల్చె నంత నమ్మహాసురనాసానేత్రవదనంబుల వె
లువడి యుదీర్ణదహనజ్వాలాజాలంబు భూపాలపుత్రులు మువ్వురఁ దక్క ననేక
సహస్రంబుల భస్మీకరించి విస్మయావహంబై కదియ నతండు తనయోగవిద్య
వలన నప్రమేయంబగుతోయంబు నుత్పాదించి యాకృశానుం బ్రశమితుం జేసి
పైతామహం బగునస్త్రంబునం బగతుం బడవైచి తదీయకాయం బుదంకునకుం
జూపి సమ్మోదం బాపాదించిన నమ్మహాతపస్సిద్ధుండు. 32
చ. నృపునకుఁ బ్రాజ్యరాజ్యపదనిత్యతయున్ సుకృతైకబుద్ధియున్
రిపుజయలక్ష్మియున్ శుభగరిష్ఠముగాఁ దుది దివ్యవైభవా
భ్యుపగమము న్వరంబులుగ నొప్పెసఁగన్ గృపసేసి సంగర
కుపితసుతాళి కక్షయసుఖం బగునాకము నిచ్చె నచ్చటన్. 33

---
1 యావని. 2 మూకయ్యెడు నొప్పమూత్ర. 3 కార్యంబు. 4 విద్దైక 5 దెలియఁగ.

వ. కువలయాశ్వుండును మునీంద్రు వీడ్కొని పురంబున కరుగుదెంచెఁ దత్పు
త్రులు మువ్వురయందును బెద్దవాఁడగు దృఢాశ్వుండు వంశకరుం డయ్యె
నతనికి హర్యశ్వుండు నాతనికిఁ గుంభుండు నమ్మహీపతికి సంహితాశ్వుండును
బుట్టె నన్నరపతి యకృతాశ్వుండును గృతాశ్వుండు నన నిద్దఱం గాంచె నకృ
తాశ్వునకుఁ బ్రసేనజిత్తును బ్రసేనజిత్తునకు యువనాశ్వుండును యువనాశ్వునకు
మాంధాతయు నుద్భవించిరి. 34

సీ. శశిబిందుఁ డనుజనేశ్వరునితనయఁ బదిగోటుల కొడుకులకును దాన
యగుచైత్రరథి భార్యయయ్యె నయ్యువనాశ్వసుతున కమ్మాంధాత శూరవర్యుఁ
డుదయార్కనిభతేజుఁ డుదయాస్తశైలపర్యంతభూచక్ర మత్యంతమహిమ
నేలె తనూజుల నిరువురఁ బురుకుత్సు ముచికుందుఁ గనియెఁ బ్రమోదలీల

తే. నందుఁ బురుకుత్సుఁడిందుజయైనతటిని,యాలుగాఁగాంచెఁ ద్రసదశ్వనవ్విభుండు
పుత్త్రుసంభూతనాము సంభూతుఁ జేసెఁ, దత్తనూజుఁడు పరగెఁ ద్రిధన్వుఁ డనఁగ.

వ. ఆత్రిధన్వునకు సూర్యారుణుండు పుట్టి యుత్తరకోసలంబులు శాసించుచు సత్య
వ్రతుం డనుసుతునిం గనిన నక్కుమారుండు కృతదారపరిగ్రహుండై యంత
నిలువక. 36

తే. [1]పారుఁడొక్కఁడు పెండ్లైనబాలఁ దాను, బాల్యముననీసుననుఁ జెల్లుబడిని బుచ్చు
కొనినఁ దద్విధం బెఱిఁగి తజ్జనకుఁ డలిగి, తిట్టి వెడలిపొమ్మనుడుఁ బార్థివసుతుండు.

క. ఎక్కడి కేఁగుదు ననినన్, గుక్కలఁ జంపితినుజనులఁ గూడి తిరుగు నీ
దిక్కునఁ బుత్త్రుఁ డనుమమత, నెక్కొన దేమియును నాకు నిజము దురాత్మా.

చ. అనుటయుఁ దండ్రి వాక్యమున నాతఁడు వెల్వడిపోయెఁ బట్టణం
బనఘ పురోహితుం డయినయట్టి వసిష్ఠుఁడు నూరకుండెఁ బు
త్త్రుని నటు పాఱవైచి నిజధుర్యతయంతయు నుజ్జగించి కా
ననమున కేఁగె భూవిభుఁ డనాథత[2]ఁ గుందె ధరిత్రి యంతయున్. 39

వ. అయ్యధర్మంబువలనఁ దద్విషయంబునఁ బండ్రెండేండ్లు పర్జన్యుండు వర్షింపక
నిలిచె నమ్మెయిం గలఁగు రాష్ట్రంబును బురంబును నంతఃపురంబును శాసించి
విశ్వాసనీయం బగు ప్రభుత్వంబు [3]పెంపొనర వసిష్ఠుండు గరిష్ఠం బగునాజ్ఞాబలం
బున రక్షించుచుండ నటమున్న. 40

సీ. తనకుటుంబంబును దద్దేశమునఁ బెట్టి వినుము విశ్వామిత్రమునివరుండు
సాగ[4]రోపాంతికస్థలిఁ దీవ్రతపమున వర్తింప నప్పను వఱపునందుఁ
గూడులే కాతనిచేడియ మువ్వురుకొడుకులలోపల నడిమివాని
మెడఁ ద్రాడువోసి యమ్మెద నూఱుగోవుల కెవ్వరేఁ గొనుఁ డనునెడ నెఱింగి

తే. కరుణ సత్యవ్రతుం డిది గాదు గూడ, దేనప్రోచెద నిందఱ నిదినిజంబు

---

1 వరుఁ డొకఁడు పెండ్లియైన యబ్బాల (ము. పా.) 2 కుండె. 3 పెంపున సొంపార వసిష్ఠుని యాజ్ఞాబలంబున వర్తిల్లె నయ్యఖిలంబును సురక్షితంబయ్యె. 4 గానూపక.

విడువుమని గళబంధంబు విడిచె వాని, కయ్యె గాలవుఁ డనునామ మవ్విధముగ.
వ. ఆరాజపుత్త్రుండు విశ్వామిత్త్రునివాఁ డయ్యెడుకొఱకును గృపావశంబునను వి
ప్రకుటుంబ[1]పోషణంబు పుణ్యం బనుబుద్ధివలనను [2]నిరతంబును మృగమహిషవ
రాహాదివన్యసత్త్వంబుల నబ్బినవానిం జంపి తెచ్చి కౌశికకళత్త్రపుత్త్రసముదయం
బున కొసంగుచు నదియ మహనీయం బగుయజనంబుగా సంకల్పించి ద్వాదశ
[3]వార్షిక యగుమానసదీక్షవహించి పితృవాక్యకరణంబును దప్పకుండ నడిపిన
వాఁడై వర్తిల్లె నవ్వర్తనంబున. 42
క. తనుఁ దొరఁగు తండ్రిసుడుపఁడ, మునివరుఁ డని యతనిచిత్తమున నేప్రొద్దుఁ
బెనుపగుకోపంబు వసి, ష్ఠునిదిక్కునఁ గలిగె నొక్కచో నట్టితఱిన్. 43
వ. అక్కుమారుఁ డెక్కడఁ దిరిగియు మాంసంబుగానక కామదోహిని యగువసిష్ఠు
హోమధేనువుం గని. 44
తే. ఆఁకటను సీరువట్టున నగ్గలంపు, దప్పిఁ బులుగు[4]ను నొకచోటఁ జొప్పడమిని
దొంటిపగను నెట్టనకిరాతుండపోలెఁ, జంపి యగ్గోవు[5]రక్తమాంసములు గొనియె

**సత్యవ్రతుండను రాజు వసిష్ఠవచనంబునఁ ద్రిశంకుండైన ప్రకారము.**

వ. అదియెఱింగి వసిష్ఠుండు గనలి యోరి నీవు తండ్రి చిత్తంబునకు రామియు గురు
దోగ్ధ్రీవధంబును నప్రోక్షితమాంసోపయోగంబు ననుమూఁడు తెఱంగుల హృద
యశంకువులు గావించితి గావున త్రిశంకుండ వైతి నిన్నేమిసేయ నేర్తుం బొమ్మనియె
నిట్లు సత్యవ్రతుండు గురువాక్యంబునఁ ద్రిశంకుం డన నెందును వినంబడియె నంత.
తే. కఱవు [6]దీఱెను నాలిని గన్నప్రజల, వెదికికొని వచ్చి కౌశికుం డుదితమహిమ
నానరేంద్రనందను [7]చేఁత కాత్మలోన, నగ్గలము మెచ్చి వరమిత్తు నడుగు మనిన.
క. తనకుఁ గ్రతుదీక్ష సుపద, ర్శన మొనరింపు మని వేఁడె సత్యవ్రతుఁ డ
మ్మునిసింహుఁడు నొడఁబడియెఁ ద,దనురూపద్రవ్యసంచయంబులు గూర్పన్. 48
వ. సర్వగీర్వాణవరిష్ఠులు వసిష్ఠుండునుం జూచుచుండ నతనిం బూజ్యరాజ్యాభిషేక
పూర్వకంబుగా నఖర్వగర్వోత్తేజం బగుయాజనంబునం బూజనార్హునిం జేసి శరీ
రంబుతోడన దివంబునకుం బుచ్చె నట్టి సత్యవ్రతుభార్య కేకయకన్య సత్యవ్రత
యనునది హరిశ్చంద్రునిం గనియె నమ్మనుజేంద్రచంద్రుండు. 49
మత్తకోకిల. తేజ మొప్పఁగ విస్ఫురద్భుజదీప్త[8]కేళికృపాణిచే
రాజవంశసమాజ మెల్లఁ బరా[9]జయంబున [10]మ్రగ్గఁగా
రాజసూయముచేసి సర్వధరాజనంబులఁ బ్రోచి [11]సం
మ్రాజనం బెనుపొందె నిందు విరాజి[12]తామలకీర్తులన్. 50
క. అతనికి లోహితుఁ డనియెడి, సుతుఁ డుద్భవ మయ్యె వృకుఁడు సుతుఁ డాధరణీ
పతికి వృకసుతుఁడు బాహుఁడు, శ్రుతవంతుం డయ్యెఁ గామసుఖసక్తిమెయిన్.

1 పోషణంబును. 2 నిత్యంబును. 3 వర్షి. 4 మృగంబులు; మృగంబొండు. 5 మేనిమాంసంబు. 6 దీఱిన; దీరిన. 7 చేఁత. 8 క్షత్త; లుప్త. 9 క్రమంబున. 10 మ్రుంగఁగా. 11 సాంమ్రాజితం. 12 తంబగు.

వ. [1]రాజ్యానుసంధానం బేమఱి యుండ నయ్యెడరున హైహయులు శకయవనకాం
భోజ[2]పారదోపప్లవులం గూర్చుకొని యతనిపై నడతెంచి రాజ్యంబుగొనుటయు.

ఉ. బాహుబలంబు మోఘముగ భూమిను లిద్దఱుఁ దోడిరా వెస
న్బాహుఁడు వోయి ఘోర[3]విపినంబులు దూఱి యడంగి యుండి దుః
ఖాహతచిత్తుఁడై యచటఁ బ్రాణవియోగము నొందె నంతఁ ద
ద్దేహిని [4]సారగర్భవతి తీవ్రపుశోకము నైఁపఁజాలమిన్. 53

క. పతితోడ నగ్నిసొర ను, ద్యత యగుటయుఁ జూచి యప్పుడనుకంపాకం
పితమతియై భార్గవకుల, పతి యౌర్వుఁడు సావు మాన్చి బంధుండ వోలెన్. 54

వ. నిజాశ్రమంబున నిడుకొని రక్షింప నటతొల్లి సవతి సూపోపక చూలు సెడు
టకై పెట్టిన బెట్టిదంపుగరళంబు తనయుదరంబునన యుండ నయ్యువిద ప్రసూతి
యయ్యె నవ్విధంబు తనదివ్యభావంబున నెఱుంగుం గావున [5]నమ్మునిదేవుం డట్లు
జనియించినకొడుకునకు గరంబుతోడన గర్భంబున నునికిం జేసి సగరుం డను
నామం [6]బాచరించి. 55

క. క్రమవర్ధితుఁ డగుబాలుని, సమస్తవేదముల వివిధశాస్త్రములఁ బరి
శ్రమశాలిఁ జేసి రిపువి, క్రమ[7]మర్దనచండమాగ్నికాండం బొసఁగెన్. 56

శా. ఆదివ్యాస్త్రము పేర్మిఁ జేసి [8]పటుబాహాశక్తి [9]సుద్రిక్తుఁడై
యాదుర్వారబలుండు క్రోధవతి [10]వశ్యంబై చవర్ హైహయ
చ్ఛేదక్రీడ యొనర్చి వెండి వరుసం జెండాడెఁ [11]దన్మిత్రులన్
ఆదిం దండ్రికిఁ గీడుచేసినయనేకామిత్రధాత్రీశులన్. 57

వ. ఇవ్విధంబునఁ బగ నిశ్శేషంబు గావింపం బ్రతినసేసి కల్పాంతరౌద్రుం డగు
రుద్రుండు భూతజాతంబు బారిసమరుభంగిఁ గసిమసంగి శకయవనకాంభోజ
పారదపహ్లవులం బొడిసేయ వారు వెరలి యాసగరగురుం డగువసిష్ఠమహాముని
శరణంబు సొచ్చి యభయంబు వేఁడిన. 58

క. ధీరుఁ డాకతీరుతోడను, వారలఁ జేకొని కకుత్థ్సవంశవరేణ్యున్
వారించిన నతఁడును విని, ప్రారంభము గురునిపంపుఁ బరికించి తగన్. 59

వ. అవ్విరోధులం బరిభవించి విడుచుటయ చంపుట యగునని తలంచి శకులశిరం
బులుగొఱిగి ముఖరోమచయంబులు నిలిపి యవనకాంభోజుల మస్తకంబులు
సర్వముండితంబులు సేసి పారదుల ముక్తకేశులం గావించి పహ్లవుల నన
వరతశ్మశ్రుధారులుగాఁ బనిచి తత్సంబంధు లగుకొలిసర్పుల మాహిషకుల దా
ర్వులఁ [12]జోళులం దాదృశులుగా నాజ్ఞాపించె వీరెల్లం దొల్లి యుత్తమక్షత్రియు
లారాజశ్రేష్ఠుండు వసిష్ఠవచనంబున నిట్లు తదీయ ధర్మధ్వంసం బొనర్చుట నది

1 రాజ్య. 2 పారదపహ్లవులం. 3 గహనంబులు. 4 దారు. 5 నమ్మునీంద్రుం. 6 బొనరించి. 7 విదుఁడుగ నస్త్రమగ్నికాంతం. 8 తన. 9 యుద్రిక్తమై. 10 ధైర్య; ధన్య. 11 దన్మిత్రులం బాదిజ (ము.పా). 12 జోళకేరళులం దాదృశులనగా; ధాత్రీశుల.

మొదలు వేదాధ్యయనయజనప్రముఖంబులకు బాహ్యులై మ్లేచ్ఛులం గలసిరి తదనంతరంబ. 60

సీ. శౌర్యనివరమున నాత్మ భార్యలలోన [1]నొకతకుఁ దుంబీఫలోదరమున
నఱువదివేవు రుద్యతతేజులును మఱియొక్కతె కాత్మజుం డొక్కరుండ
పంచజనుఁ డనంగఁ బరగి యన్వయకరుఁ డగువాఁడు కలుగుట నన్నరేంద్రుఁ
డఖిలదిక్కులు ప్రతాపాఢ్యుఁడై సాధించి తను ధర్మవిజ[2]యి యీతఁడ యనంగ
తే. నతుల[3]కీర్తి నున్నతి గని యశ్వమేధ, దీక్ష గైకొని యశ్వంబుఁ ద్రిప్పి తేరఁ
బనిచె నందఱఁ గొడుకుల వినుము హారు, వీరులై యవ్విధంబు గావించుచుండ.

వ. ప్రాగ్దక్షిణజలధితీరంబున నత్తురంగంబు నింద్రుం డపహరించి రసాతలంబున డాఁచుటయు. 62

తే. తండ్రిపనుపున నందఱు ధరణియెల్లఁ, దిరిగి రాఁ ద్రవ్వి డిగిపోయి యురగభూమి
నాదిపురుషు నవ్విష్ణుని యపరమూర్తిఁ, గనిరి సంవర్తమార్తాండకపిలుఁ గపిలు.

వ. తత్సమీపంబునన యధ్వరహయంబు గాంచి కలుషించి. 64

క. అవినీతులై యెఱుంగక, యవనీశ్వరసుతులు [4]పాఱుఁ డశ్వహరుఁడు వీఁ
డవుఁ జంపుఁడు మ్రింగుఁ డనుచుఁ, గవిసి పొదివి రసురలట్ల కఠినస్ఫూర్తిన్. 65

సగరపుత్రులు కపిలు కోపాగ్నిచేత భస్మీభూతు లగుట.

వ. అట్టియవజ్ఞత సైరింపక యమ్మహానుభావుండు. 66

క. ఎఱమంట లుమియుచూడ్కుల, జూఱచుఱఁ జూచుటయు నపుడ చోద్యంబుగనం
దఱు దగ్ధదేహులై రూ, పఱి తఱుచుగ భస్మరాసులయిరి నరేంద్రా. 67

వ. ఇట్లు బర్హికేతు సుకేతు శూర పంచజను లనునలువురు దక్క నఖిలసుతసముద
యంబు పొలిసిన నవ్విధం బెఱింగి సగరుండు సనుదెంచి యమ్మునిదేవుం [5]దెల
చినం బ్రీతుండై యతం డారాజునకుం గీర్తిస్వర్గంబు లక్షయంబులుగా నొసంగి
సముద్రుం బుత్రుంగా నిచ్చె సరిత్పతియు సాగరుండై సగరునకుం బ్రణామంబు
నేసి యశ్వమేధీయం బగునశ్వంబు సమర్పించినం గైకొని వచ్చి క్రమంబున. 68

క. రాజన్యమౌళిమణి నీ, రాజనరాజితపదాబ్జరమ్యుం డగునా
రాజొనరించెను దివిజస, మాజ మలర నశ్వమేధయాగశతంబున్. 69

వ. అమ్మహాబాహుండు నిజబాహుబలంబునఁ బాలించినపురంబుకోలది యఱువదివే
లని విందు మట్టి సగరునకుం బుత్రుం డైనపంచజనునకు నంశుమంతుండు పుట్టె
[6]నతనికి ఖట్వాంగుం డతనికి దిలీపుఁడుంబుట్టె రాదిలీపమహీపతికి భగీరథుండు జని
యించి యేకరథంబునన వసుంధరయంతయు జయించి సార్వభౌమపదంబునొంది.

చ. గిరిశజటాటవీనియతఖేలనలోలతరంగయై సురా
సురనరసేవనీయజలశోభితయై యసమానపావన

1 నొకరిక. 2 యుండి. 3 శాంతి. 4 చోరు 5 దలంచినని. 6 నతఁడు ఖట్వాంగదిలీపుం గనియె నా.

స్థిరమహిమాఢ్యయై పరగు దేవతరంగిణిఁ దెచ్చి యుర్విపైఁ
బరపి నిజప్రసూత యనుప్రస్తుతి నొందఁగఁ జేసె నెల్లెడన్. 71

తే. ఆభగీరథజనపతి యనఘుఁ గాంచె, శ్రుతుఁడు నాఁగఁ ద్రిలోకవిశ్రుతుని సుతుని
నతఁడు గనియె నాభాగుఁ బుణ్యైకభాగు, నంబరీషుండు నిర్దోషుఁ డతనిపట్టి. 72

సీ. ఆయంబరీషున కఖిలాన్వయప్రదీపుఁడు సింధుద్వీపుఁడు పుట్టె నధిప
యనపాయుఁ డగు*నయుతాయువు తత్పుత్రుఁ డా రాజు నలసఖు నక్షహృదయ
విద్యా[1]విదునిఁ గాంచె వినయపూర్ణుని ఋతుపర్ణునిఁ గల్మాషపాదు నతఁడు
గనియె నాతఁడు సర్వకర్మునిఁ బుట్టించె ననరణ్యభూపతి యతనిసుతుఁడు

తే. తత్తనూజుఁడు నిఘ్నుఁ డాతనికి సూను, లిద్ద ఱనమిత్ర రఘువు లుదీర్ణతేజు
. లందుఁ బెద్దవాఁ డడవికి నరిగెఁ దపము, సేయ రెండవువాఁడు శాసించె నుర్వి.

క. భూమి[2]సమున్నతుఁ డగునా, భూమీశుఁడు గాంచెఁ బుత్రుఁ బుణ్యచరిత్రున్
రామప్రపితామహు ను, ద్దామబలు దిలీపుఁ గ్రతుశతప్రవిధాయిన్. 74

క. విఘటితరిపుదర్పోదయుఁ, డఘవిరహితుఁ డాదిలీపుఁ డాత్మజుఁ బడసెన్
రఘు [3]ననఘునిభువనవన, ప్రఘణోపలరత్నదీపభాస్వరతేజున్. 75

మ. అజుఁ డారాజతనూజుఁ డూర్జితవివేకాలోకవిస్ఫూర్తి[4]యం
దజుఁ డాభూపతికిం దనూభవుఁడు నిత్యౌదార్యసత్యక్షమా
భజనోద్యన్మతిశాలి పఙ్క్తిరథభూపాలుండు భూపాలక
వ్రజగోపాలకకేళితత్పరభుజవ్యాపారభవ్యుం డనిన్. 76

చ. అతనికి నగ్రనందనుఁడు హారిపితృప్రియకారి దారుణ
వ్రతవహనైకసంపదభిరాముఁడు రాముఁడు భూమికన్యకా
స్మితయుతవీక్షణప్రసరసిద్ధమనోరథుఁ డిద్ధ[5]చాపుఁ డు
ద్ధతదశకంధరోన్మథనదర్పధురంధరుఁ డివ్వసుంధరన్. 77

క. ఆరామున కనుపమధ, ర్మారాముఁడు కుశుఁడు పుట్టె నతిథి యనుమహా
వీరుఁడు జనించెఁ గుశునకు, నారాజోత్తముఁడు నిషధుఁ డనుసుతుఁ గాంచెన్.

వ. ఆనిషధునకు నలుండు జన్మించె వినుము రఘుకులజాతుం డైనయన్నలుండును
వీరసేనసంభవుం డగునలుండునుంగా నుర్వీశ్వరులలోనం బ్రసిద్ధులిద్దఱు నలులింతి
య యట్టినలునకు నభుండును నభునకుఁ బుండరీకుండును బుండరీకునకు క్షేమధ
న్వుండును క్షేమధన్వునకు దేవానీకుండును దేవానీకునకు [6]నహీనగుండును న
హీనగునకు సుధన్వుండును బ్రభవించి రిది వైవస్వతమనుప్రసూతి యైన యి
క్ష్వాకువంశంబు. 79

చ. త్రిభువనదీపుఁ డై వెలుఁగుదేవుఁడు భానునియన్వయంబు భ
క్తిభరితబుద్ధియై వినినఁ గీర్తనసేసినఁ బాయుఁ దీవ్రపా

1 విధుని. 2 సమన్వితుఁ. 3 ననఘుభువనభరణ. 4 మద్భుజు. 5 సంపదు. 6 అహానస్వతుఁడు.
* అయుతాజిత్ - అనిమూలము.

పభయము లిష్టసంపదయు భవ్యయశంబును బొందు నెందుదు
ర్లభ మనఁ గల్గు దివ్యపదలక్ష్మియుఁ జేకుఱు మర్త్యకోటికిన్. 80
వ. అనిన విని జనమేజయుండు మునీంద్రా సూర్యదేవుండు పితృగణంబులకుఁ బ్ర
భుం డని వింటిమి పితృగణంబు లనువా రెవ్వరు [1]తత్సమారాధనంబున నయ్యె
డిఫలం బెట్టిది యెఱింగింప వలయు ననిన వైశంపాయనుం డిట్లనియె నీవడిగిన పి
తృకల్పంబు మార్కండేయుండు సనత్కుమారువలన విని పిదప భీష్ముం డడుగ
వివరించె నాగాంగేయుండు కౌంతేయాగ్రజునకు శరతల్పశాయియై యుండి
చెప్పినయది యప్పరిపాటిన యుపన్యసించెద. 81

జనమేజయునకు వైశంపాయనుఁడు పితృదేవల తెఱఁ గెఱిగించుట.

క. విను ధర్మనందనుఁడు భీ, ష్మున కిట్లనుఁ బితృగణంబు [2]మునిసురతతిచే
తనుఁ బూజ గొనఁగఁ జాలిన, దని పెద్దలు సెప్ప విందు మనఘువివేకా. 82
చ. తమతమకర్మములఁ దిగువఁ దప్పకపోదురు వేఱువేఱ లో
కములకుఁ దండ్రితాత లనఁగాఁ గలపెద్దలు పుత్రు లిచ్చుటల్
గొమరుగఁ బెట్టుపిండములు గుడ్చుట యెట్లొడఁగూడు వారికే
క్రమమునఁ దత్ఫలంబు నొసఁగంగ [3]సమర్థులు వారు కర్తకున్. 83
ఆ. [4]ఇట్లు గాక పితరు లెవ్వరేఁ గొందఱు, గలరొ యివ్విధంబు గరము చోద్య
మెఱుఁగవలయుఁ దెలుపవే యన్న నిట్లని, చెప్పె నతని కవ్విశేషవిదుఁడు. 84
సీ. అనఘ మాతండ్రి శంతనుఁడు లోకాంతరంబున కేఁగినను నేను వినయ మొప్ప
నౌర్ధ్వదైహికములయందుఁ బ్రశస్తమె నెసఁగుపిండము దగ నిడ దొడంగఁ
గంకణకేయూరకమనీయమును నరుణాంగుళీదళమును నైనహస్త
ముర్వి భేదించి సముత్థితం బగుటయుఁ గని యన్న రేంద్రునికరమఁగాఁగ
ఆ. నిశ్చయించి యధికనిపుణంబుగా విచా, రించి శాస్త్రనియమరీతి [5]యొకఁడు
నాదరించి భువిఁ గుశాస్తరణంబు సే, సితిని [6]శాస్త్రవిధిఁ బ్రసిద్ధబుద్ధి. 85
వ. అవ్విశిష్టకర్మంబునకుం బ్రీతుండై మాతండ్రి నిజరూపంబుతో నిలిచి నా కిట్లనియె.
చ. అనుపమధర్మవేదివి మహాపురుషుండవు నీవు వేదవా
క్యనియతి పాటిగా నిలిపి తాత్మ భవన్మతిచొప్పెఱుంగఁ గో
రి [7]నిరుపమంపుఁ గేలు ప్రసరించితిఁ బుత్రులఁ గన్న పుణ్యకీ
ర్తనులకు నెక్కుడై నెగడుధన్యత నొందితి నేఁడు నందనా. 87
క. విను రాజు లెట్టిధర్మము, గొనియాడుదు రట్ల నడుచు గురుకొని ధాత్రీ
జనము భవన్మత మింకిట, వినుతింపక యున్నె సకలవిద్వత్తతియున్. 88
వ. కావున వరం బిచ్చెద సకలప్రాణిసంహర్త యగుమృత్యువు నీచెప్పినట్ల చేయం
గలయది యింకను నీకెయ్యది యభిమతం బనిన నతనికి నభివాదనంబు నేసి నీ

[1] తత్సమారాధన. [2] మునిగణతతిచే. [3] అవారలు. [4] అట్లుగాక పితరులన వేఱఁ గొందఱు. [5] యు కడు. [6] విగమ.
[7] నరకమేసుగేలు పదరించితి (నసరించితి).

ప్రసాదంబున నాకు సర్వంబును సంపన్నంబ యిదియొక్కటి యానతీవలయు నని
నీవు నన్నడిగినయర్థంబ యడిగిన నమ్మహామతి యవ్విధం బభినందించి యిట్లనియె.
తే. ఆదిసర్గసముద్భవు లమరులకును, బూజనీయులు పితరులు పుణ్యమూర్తు
లనఘ దివమునఁ దేజోమయంబులైన, దేహముల నొప్పుదురు సిద్ధదివ్యబలులు.
క. మము గుఱిచి నాపుగోత్ర, క్రమమున మీ రర్చ సేయఁగా నే మేలో
కమునం దున్నను మాక, య్యమితకృపానిధు లొనర్తు రానందంబున్. 91
వ. ఇది సంక్షేపరూపంబునం జెప్పితి వీఁడె మార్కండేయుండు నీచేత నేఁడు నిమం
త్రితుండై యస్మదనుగ్రహంబు చేసి యున్నవాఁ డిమ్మునీంద్రుండు నిఖిలార్థ
వేది యితని నడుగుము తాను పితృభక్తుండు పైతృకవిధివిశేషంబులు వివరిం
చు నని యానతిచ్చి యంతర్హితుం డయ్యె నంత నేను వినయంబునం బూర్వ[1] ప్ర
శంసనం బొనర్చిన నప్పరమతపస్వి యిట్లనియె. 92
సీ. విను పితృపూజనం బొనరించి తత్ప్రసాదంబున నేను మోదంబు నెరయ
దీర్ఘాయువును [2]యశోదీప్తతయును గాంచి పరగుదు నిట్లుండి బహుసహస్ర
యుగకాల మేఁగుఁటయును మేరుతటమునఁ బ్రకటితనిష్ఠఁ దపంబు సేయ
నొకనాఁడు భానుబింబోజ్జ్వలం బగువిమానము నాకుఁ జేరువ నభమునందుఁ
తే. [3]దోఁచునంగుష్ఠమాత్రగాత్రుని సుదగ్ర, తేజు నగ్నియం దగ్ని ప్రదీప్యమాన
మగు తెఱంగున నొప్పారియందు వెలుఁగు, పురుషు నొకరునిఁ[4]గంటి నద్భుత మెలర్ప.
మ. కని యత్యంతము సంభ్రమంబు బెలయంగా భక్తిఁ బ్రత్యుద్గమం
బును బాదగ్రహణంబుఁ జేసి యెలమిన్ బూజించి [5]ప్రీతుండనై
నిను నాద్యం బగుదైవతంబుగ మదిన్ దేవా వితర్కించెద
న్నను ధన్యాత్ముని జేయవే కృప భవన్మాహాత్మ్యముం దెల్పుటన్. 94
వ. అనవుఁడు నప్పురుషుండు నామీఁద యనుగ్రహంబుతోడి పరిగ్రహదృష్టి దీపింప
నాపూర్ణస్వరం బగువాక్యంబున నిట్లనియె. 95
చ. వనరుహగర్భమానసభవప్రకరంబున కెల్లఁ బెద్ద నే
ననఘ సనత్కుమారుఁ డని యాగమకోటియు నన్ను సంప్రకీ
ర్తన మొనరించుఁ బుట్టువు మొదల్దగ నిట్లు కుమారతాదశం
దనరుటఁ గీర్తమయ్యె నభిధానము నాకు జగత్త్రయంబునన్. 96
వ. మఱి మరీచ్యాదు లగు మదీయభ్రాత లేడ్వురు తపోవీర్యజ్ఞానంబులందు నన్ను
మన్నింతురు వారు ప్రజాపంతులై నిజవంశంబు లెందును బ్రతిష్ఠించి లోకధా
రణంబు సేయుచు సర్వసములై వర్తిల్లుదు రేము యతిధర్మపరాయణు
లము నారాయణధ్యానతత్పరం బగుభావంబున సన్మద్భావనాపరులకుఁ బ్రజాధ
ర్మకామంబులు వర్ధిల్లం జేయుచు విహరింతుము నీవు భృగువంశపావనుండవు
నాదర్శనంబుగోరి తపంబు సేయుటవలనం బ్రసన్నుండ నైతి నెయ్యది యభీష్టం

1 ప్రశ్నం. 2 నేఁ. 3 దోఁచె. 4 గాంచి త. 5 ప్రమువ్వండనై; బ్రుంకువ్వంతనై.

బడి వేఁడు మనిన నేను పితృగణంబులప్రథమసృష్టియుఁ దత్పూజాఫలంబులు
నీయడిగినయట్ల యడిగిన నమ్మహాయోగీశ్వరుండు నా కిట్లనియె. 97

### సనత్కుమారుఁడు మార్కండేయునకుం జెప్పిన పితృదేవతాప్రభావము.

సీ. అబ్జాసనుఁడు తన్ను నర్థితో గుఱిఁచి యజించుట గోరి సృజించె సురల
నాతని విడిచి వా రాత్మఫలార్థులై యన్యముఖంబుల యజనవిధులు
[1]నడపఁగఁ గోపించి నలువ [2]తత్త్వజ్ఞాన మెడలునట్లుగ శపియించుటయును
భ్రష్టవిజ్ఞానులై పాఱి రందఱుఁ గూడి త్రిదశులచేటునఁ ద్రిభువనములు
ఆ. మోహవార్థిలోన [3]మునిఁగిన నార్తులై, వార లాసమస్తవరదు శరణు
సొచ్చి రతఁడు గరుణ హెచ్చుగ [4]సర్వలో, కాహితైకబుద్ధి నాదరించి. 98
క. మీ రక్కట కష్టవ్యధి, చారము చేసితిరి దీని సైఁచితి నింకన్
భోరనఁ బ్రాయశ్చిత్త, ప్రారంభుల రగుఁడు బోధపరిణతి యొదవన్. 99
వ. ప్రాయశ్చిత్తవిధియును మీతనయుల నడిగి [5]తెలిసికొని తదుక్తమార్గంబున నడు
వుం డనిన నిర్జరులు నిజ[6]తనూజులపాలికిం [7]జని ప్రబోధనభ్యర్థించినవారు వాఙ్మనః
కర్మంబు లగుదుష్కృతులకుఁ గర్తవ్యంబు లగుమంగళాచరణంబులు దెలుపం
దెలుపఁ గర్మకాండతత్త్వంబు విశదం బగుటయు లబ్ధసంజ్ఞులై తదనంతరంబ. 100
ఆ. పుత్త్రులార యింకఁ బొందు విజ్ఞానుల, రైతి రనుచుఁ దమ్ము నాత్మసుతులు
పలుకుటయు నిలింపు లలఘుసంతోషంబు, గదురఁ జనిరి బ్రహ్మకడకు పొగడ.
వ. చని తద్వాక్యంబులు విన్నవించిన విని విరించి నవ్వుచు నది యట్టిద వారలు
ప్రజ్ఞాప్రదాతలు గావునఁ దండ్రులై మిమ్ముఁ బుత్త్రుల రని పలికిరి శరీరకర్తల
గుటం జేసి మీయందును బితృత్వంబు సిద్ధంబ యి ట్లన్యోన్యసంభావితులై మీ
రిరుదెఱంగులవారును దేవతలును బితరులు నై త్రైలోక్యసంభావితుల రగుఁ
డనినం గ్రమ్మఱ వచ్చి సురలు సురజ్యేష్ఠువలన సంశయచ్ఛేదం బైనవిధంబు
కొడుకులకుం జెప్పి. 102
క. పితృభావము మీ కిట్లు ప్రతిహతమై చెల్లె నింకఁ బ్రఖ్యాతులరై
సతతంబును సకలసమ, ర్చితుల రగుఁడు మముఁ బురస్కరించి ముదమునన్. 103
వ. పితృసమారాధనతత్పరు లగువారికిఁ బుత్త్రపౌత్త్రధనధాన్యాదు లగునైహికవిభ
వంబులు నక్షయంబు లగు నాముష్మికసుఖంబులును సిద్ధించు నస్మదాప్యాయ
నంబు సోమునకు నాప్యాయనం బగు నతండు సచరాచరం బగులోకంబున కా
ప్యాయనం బొనర్చు నని పలికి రిది పితృగణంబునకుం గలిగినయాదిసర్గంబును
దత్పూజాఫలంబును జెప్పిన విని మార్కండేయుండు మహాత్మా పితరు లెన్నిగ
ణంబులై వర్తిల్లుదు రేలోకంబున నుండుదు రానతీవే యనిన సనత్కుమారుం
డిట్లనియె. 104

1 నడుపంగ. 2 తత్పరిబోధ. 3 మునుఁగఁగ. 4 లోకహితైకబుద్ధి వారి. 5 తెలుసుకొని. 6 తనయుల 7 బోయి.

తే. ఏడుగణములై వెలుఁగుదు రెలమిఁ బితరు
లమరలోకంబునందు సంయమివరేణ్య
యందులో [1]సమూర్తులు నాలుగరయ మూర్తి
విరహితంబులు మూఁడయ్యె విను గణములు. 150

సీ. ఘనుఁడు విరాజునాఁ జను ప్రజాపతి తనూభవులు వైరాజు లన్పరమసంజ్ఞఁ
బరగెడుపితరులు భవ్యు లమూర్తులు మూఁడుగణంబులు మోదమాను
లగుచు సనాతనం బగులోకమునఁ జరింతురు వారిమానసోద్భూత యొక్క
కన్నియ మేనాఖ్య గలిగి నీహారశైలేంద్రునిభార్యయై యిష్టలీల
తే. సుతుల మైనాకుఁ డనఁగఁ గ్రౌంచుం డనంగఁ, బడసె నిద్దఱ మఱియు నపర్ణ యేక
పర్ణ యేకపాటల యనుపడఁతుకలను, గనియె నమ్మువ్వురును దపంబునకుఁ దొడఁగి.

వ. స్థావరజంగమాత్మకం బగుజగంబులంతటికి భరం బగువ్రతభారంబుఁ బూని రం
డేకపర్ణ యొక్కవటపర్ణంబును నేకపాటల యొక్కపాటల[2]దళంబును దమకు నా
హారంబుగాఁ గొనుచు నదియు నొక్కసహస్రవర్షంబు నిండిన నొక్కమాఱు
నియతంబుగాఁ జేసి పదివేలసంవత్సరంబులు నడప నపర్ణ యొయ్యదియు నొల్లక
నిరాహారయై యుండె నవ్విధంబునకుఁ దల్లి సస్నేహదుఃఖాకులయై యుమా యని
నివారణార్థం బగువాక్యం బుగ్గడించుట కారణంబుగా నుమాభిధానం బాయ
మకుఁ ద్రైలోక్యవిదితం బయ్యె నివ్విధంబునఁ దపస్సిద్ధి వడసి కన్యారత్నంబులు.

చ. అతులితనిత్యయౌవనము నద్భుతయోగబలోదయంబు శా
శ్వత మగుబ్రహ్మచర్యము నవంధ్యములై తముఁ జెంద సజ్జన
ప్రతతులు [3]లోకపూజ్య లని ప్రస్తుతి సేయఁగఁ దత్త్వబోధవి
చ్యుతభవబంధనం బగుయశోవిభవంబునఁ బేర్చి రందఱున్. 108

తే. వారిలోనఁ బెద్దాయుమ భూరిపుణ్య, యయ్యుమాదేవి సర్వలోకైకజనకు
నమ్మహాదేవుఁ జెంది యర్ధాంగభాగ,[4]యై యనన్యమాహాత్మ్యధన్యత వహించె. 109

వ. అప్పరమేశ్వరికిఁ గృత్రిమపుత్రుం డైనశుక్రుండు[5]యోగాశ్రయుం డై పరగె రెం
డవయాయమ యేకపర్ణ [6]యసితునకు భార్యయై కేవలుం గనియెఁ దృతీయయైన
యేకపాటల [7]జైగీషుం డనుభవ్యమునిం బొంది శంఖ[8]లిఖితులం గాంచె శుక్రప్ర
ముఖు లయినవీరిందఱు *యోగవిద్యాప్రవర్తకులు మఱియును. 110

సీ. అనఘ యగ్నిష్వాత్తు లనఁగ మరీచిపుత్రులు దేవగణసేవితులు పితరులు
సోమపయా[9]ఖ్యవిశ్రుతలోకనిత్యవాసులు వారిమానససూతి యైన
కన్య యచ్ఛోదనాఁ గలిగి యచ్ఛోదసరస్సుఁ బుట్టించె నారమణియొక్క
తఱి నాత్మజనకుఁ డంతర్ధానమునఁ బొంది యుండంగఁ గానక యుదితతేజుఁ

1 మూర్తములు 2 పువ్వంబును. 3 లోకమాత. 4 మయ్యె ననన్యమహితత; మహత్త్వ. 5 యోగభాష్యుండై; యోగాచారుండై. 6 యసిత్తునకు. 7 జైగీషవ్యుండను. 8 కలితులం. 9 ఖ్యాతపుర. *ఒకప్రతిలో యోగవిద్యాప్రవర్తలని స్త్రీలకె చెప్పియున్నదిగాని వారిపుత్రులకుఁ గాదు. మఱియొకప్రతిలో వీరిద్దరే యాచార్యులని గలదు.

ఆ. డద్రికాభిధాన యగునచ్చరయుఁ దాను, వరవిమానమున దివంబునందుఁ
గరము వెలుఁగునుపరిచరు నింద్రతుల్యుని, గాంచి వాంఛితంబు గడలుకొనఁగ.

క. ఈతనికిం గూఁతు రగుట, యేతపముఫలంబొ యనుచు నిచ్చఁ దలఁచి తా
నాతప్పున యోగచ్యుత, యై తూలి యధోముఖత్వ మంది యడలఁగన్. 112

తే. భాను[1]బింబంబుతో సుపమాన మగువి, మానములఁ ద్రసరేణుప్రమాణదేహు
లై [2]వెలుంగుచుఁ దోఁచి రాయమపితరులు, కావ రేయని పలికె నక్కన్యకయును.

క. వా రోడకు మని దానిని, ధారుణిపైఁ బడకయుండఁ దగ నిల్పుటయున్
గోరి యది ప్రస్తుతించినఁ, గారుణ్యా మెలర్ప నయ్యఖండితతేజుల్. 114

వ. అవశ్యభావి యైనయయ్యర్థంబు తమయోగదృష్టిం జూచి యక్కన్నియతో నమ్మా నీకొక్కటి సెప్పెదము దేవదానవమానవలోకంబులం దెవ్వరికిం దమ చేసినకర్మఫలం బనుభవింపక పొలియదు నీవు వసువుం దండ్రి గాఁ గోరితివిగావున నతనికూఁతురవై యష్టావింశతితమం బగుద్వాపరయుగంబున నీయద్రిక మత్స్య రూపధారిణియై యుండఁ దదీయోదరంబున జన్మింపం గలదాన [3]వప్పుడు. 115

మ. మునివంద్యుండు వసిష్ఠపౌత్రుఁడు వినిర్ముద్రప్రభావాభివ
ర్ధనధర్ముండు పరాశరుండు నినుఁ బుత్రశ్రీసముద్దీప్తఁగా
నొనరించుం భవదాత్మజుండును మహాయోగాఢ్యుఁ డేకాకృతిం
జనువేదంబు చతుర్విభాగములుగా శాసించు ధీసంపదన్. 116

వ. మఱియు మహాభిషుం డనురాజు శంతనుండయి పుట్టిన నతనికిం బత్నివై చిత్రాంగదవిచిత్రవీర్యు లనుపుత్రులం గనియెదవు నీకన్యాత్వం బేమిటను వైకల్యంబు నొందక యుండు నట్టిశుద్ధిశోధన క్రమ్మఱ నెప్పటియోగస్థితిని పొందంగలదాన వని యనుగ్రహించి రక్కన్యకయు నట్టిదయయ్యె నిట్లు చెప్పంబడిన రెండు దెఱంగులపితృగణంబులు నమరులకుఁ బూజనీయులని వెండియు. 117

**పితృగణంబులలో మూర్తిసహితుల మూర్తిరహితుల వివరించుట.**

సీ. వినుము దివంబున విభ్రాజములు నాఁగ వెలుఁగులోకంబులు గలుగువారు
బర్హిషదాఖ్యులై పరగినపితరులు సుతులు పులస్త్యున కతులధర్మ
మూర్తులు గణములు మూఁడయి పసియించె యక్షగంధర్వరక్షోహివిహగ
పతులచేఁ బూజలు సతతంబుఁ గాంతురు వారిమానస యైనవరతనూజ

తే. యలఘుయోగాఢ్య పీవరి యనఁగ నొప్పు
నింక నప్పరాశరసుతుఁ డిద్ధతేజుఁ
[4]డరణిఁ గనియెడుపుత్రు సుదాత్తయోగ
ధరుని శుకుని భర్తగఁ బ్రమోదమునఁ జెందు. 118

వ. అమ్మహాభాగుం డయ్యోగినియందుఁ *గృష్ణుండు గౌరుండు ప్రభుండు శంభుండు బుతుండు జయుండు భూరియు నన నేడ్వురుకొడుకులను [5]గీర్తిమతి యనుకన్య

1 బింబంబుకటు. 2 యులమితోడఁ. 3 వందు. 4 ధరణి. 5 గృత్వి * ఒకప్రతిలో నలుగురని మొదటినలుగురు నే యొకప్రతిలో బుతుండు జయుండు అనుటకు బురుంజయుండని యొర్వురని యున్నది.

కను గనంగలవాఁ డాకన్నియ యణూహుం డనురాజునకుం బత్నియై యోగసి
ద్ధుం డగుబ్రహ్మదత్తుం గనియెడు నిట్లు క్రమంబునఁ గీర్తింపఁబడిన వైరాజులు
నగ్నిష్వాత్తులు బర్హిషదులు ననుమూఁడుదెఱఁగులపితరులు మూర్తిరహితు లిం
క మూర్తిసహితు లగువారిం జెప్పెద. 119

క. జ్యోతిర్భాసము లనఁ బ్ర, ఖ్యాతంబులు సురపదములు గల వందు[1]ఁ గడుఁ
బ్రీతి వసింతురు పితరులు, *శ్రీతోఁడ సుకాలు లన వసిష్ఠతనూజుల్. 120

తే. వారు పూజనీయులు విప్రవర్ణములకు, వారిమానస యగుకన్య వారిజాక్షి
గోసమాహ్వయ శుక్రునికూర్మిపత్ని, యయి వెలుంగించె భార్గవాన్వయము నెల్ల.

క. తనరును మరీచిగర్భము, లనులోకము లధికశుభము లంగిరసునినం
దను లగుపితరులు భాస్వరు, లనువారు వసింతు రచట నతులవిభూతిన్. 122

క. భూవరులు వారి నెప్పుడు, భావింతురు తన్మనఃప్రభవ యైనయశో
దావినతాహ్వయ గన్నియ, యావిశ్వ మహత్తుపత్నియై కడుఁ బేర్మిన్. 123

వ. దిలీపాభిధానుం డయినమానవపతిం గనియె నతనితురంగమేధంబునం దృప్తు
లైనభూదేవత లితండు లోకపావనుం డీయజమానుం జూచినవారికి నిమ్మహాత్ము
తోడ నవభృథస్నాతు లైనవారికి నక్షయస్వర్గంబగు ననువాక్యంబులుగ్గడింతురు.

సీ. పులహానందనుఁ డగుభూరిపుణ్యుఁడు కర్దమప్రజాపతికి నాత్మజులు వసువు
లనుపేరిపితరు లుదాత్తతేజులు గామదము లనఁబరగులోకములయందు
వెలుఁగొందుదురు వైశ్యకులమున కర్చనీయులు వారిమనసున నుద్భవించి
కన్నియ నహుషునిగాదిలిదేవియై [2]వైధాత్రి యనునది వసుమతీశు

ఆ. నయ్యయాతిఁ గాంచె ననఘ హిరణ్యగ, ర్భాత్మజాతుఁ డైనయవ్వసిష్ఠ
సుతులు వేఱె కలరు †సుకలాఖ్యపితరులు, వారు శూద్రవర్ణవంద్యు లెందు.

క. మానసము లనంబరగిన, మానితలోకములు వారిమహితపదంబుల్
మానససుత వారికి రే, వానది పురుకుత్సధరణివరుభార్య మహిన్. 126

వ. పితృగణంబులరూపంబులు లోకంబులు వినియోగంబులు వేర్వేఱ వివరించితిఁ
బితృసమారాధనంబు సర్వయుగసాధారణంబు. 127

క. పితృవిధియొక్కఁడు విను దై, వతకార్యముకంటె ద్విజవరదానవసి
ద్ధతపస్వితతికిఁ బూజ్యులు, పితరు లనుచుఁ జెప్పు శ్రుతు లభిన్నప్రతిభన్. 128

మ. సుతసౌభాగ్యజయాయురర్థసుఖితాశుద్ధిక్షమావైభవ
స్మృతివిద్యావినయాదిసర్వశుభముల్ జెందించు వైరాగ్యసం
యుతవిజ్ఞానము మృత్యుమోచనమహాయోగంబుఁ గైవల్యక
ల్యతయుం జేయుఁ బితృప్రమోదనఫలం బల్పంబె యూహింపఁగన్. 129

1 లసంప్రీతి. 2 వైరాజి యన నది; వీరాజి యనునది పీఠవర్య. * సుకాలు లనుటకు బదులుగా నొకవ్రాఁతప్రతిలో జారు లని ముద్రితప్రతిలోఁ బూరులని యున్నది. సంస్కృతప్రతినిబట్టి యిట్లుంచితిమి. † సుకలాఖ్యపితరులనునది సంస్కృతమునలేదు.

### పితృదేవతా సమారాధన ఫలవిశేష ప్రభావము.

సీ. స్వర్గకాములు పితృవర్గంబు గొనియాడి యిహలోకసుఖలీల లెల్లఁగాంచి
మౌక్తికమాణిక్యమరకతమయములై యమరుకాంచనవిమానములు వచ్చి
హంససారసమయూరాభియుక్తంబులై తమఁ గొనిపోవ గంధర్వగీత
లప్సరోలాస్యంబు లనిమిషసిద్ధచారణకీర్తనంబులు రమ్యములుగఁ
తే. జని యనేకమనోరథసంప్రణీత, వివిధవిషయానుభవములఁ దవిలి పెక్కు
యుగసహస్రములు విహరింతురూర్ధ్వలోక,పదము లెన్ని యన్నింటనొప్పిదమెలర్ప.
†[ తే. గ్రహణతిథు లమావాస్యసంక్రమము లధిక
ముఖ్యకాలముల్ పితృకార్యములకు ననఘ
యపరపక్షంబు మేలు మూఁడష్టకలును
నాగ్రహాయణసమయంబు లగ్రిమములు. 131
క. అనురూపదినముల గృహ, స్థునిగృహమును గుఱిచి వాంఛతోఁ బితృగణముల్
సనుదెంచు నివాసస్థల, ము[1]నకుం జను దెంచు గోసమూహముల క్రియన్.] 132
తే. అష్టకలఁ బితృకోటియభ్యర్చనంబు, గాన కరిగిన నుభయలోకములుఁ దప్పు
నరున కవ్విధియం దొందునాస్తికత్వ, మొప్ప దనుపమశ్రద్ధ యత్యుత్తమంబు.
సీ. పాడ్యమిఁ బితృపూజ పాటింపఁ గాంచనాగమము భాసురపశూత్కరము విదియఁ
దదియశాత్రవగణధ్వంసంబు చవితిఁ బరచ్ఛిద్రదర్శనప్రాప్తి ప్రకట
లక్ష్మి పంచమి[2]ఁ గీర్తి లాభంబు షష్ఠి సప్తమి మహీసర్వప్రధానశక్తి
యష్టమి నవమి నుత్కృష్టతయును బ్రభుత్వము బ్రహ్మవర్చసవ్యాప్తి దశమి
తే. వేదసమ్మతైశ్వర్యంబు వినుతవేద, వాదితయును నేకాదశి వసుమతీశ
పదముజయమును బారసిఁ బ్రజలపెంపు,పుష్టతయును[3] ద్రయోదశిఁబొందుజనుల.
క. తరుణవయస్సున సమసిన, పురుషులకును శస్త్రనిహతిఁ బొరసి తెగినయ
న్నరులకుఁ గర్తవ్యము పిత్ర్య, పరిచరణము భూతతిథిఁ దపస్వివరేణ్యా. 135
క. అమవసఁ బితృనియతి ప్రయ, త్నమున నొనర్పంగ వలయుఁ దత్క్రియ సోమ
ప్రముదితుఁ జేయును సోమ, ప్రముదంబునఁ బ్రీతినొందుఁ ద్రైలోక్యంబున్.
వ. శశిబిందుఁ డడుగఁ బితృపతి పిత్ర్యవిధానంబునందు నక్షత్రఫలం బెఱింగించె న
త్ప్రకారంబు వినుము. 137
సీ. కృత్తికఁ బైతృకక్రియ[5]ఁ జేసి విపులతేజంబు రోహిణిఁ బ్రజాసంప్రవృద్ధి
యోజస్సు మృగశిర నుగ్రక్రియాశుద్ధి యార్ద్రఁ బుత్రప్రీతి యదితితారఁ
బుష్టి పుష్యంబున భుజగ[6]తారను బ్రభ సుతలబ్ధి పితృతార నతులబంధు
గణవరిష్ఠత పుబ్బఁ గమనీయసౌభాగ్య ముత్తరఁ బ్రచురదానోత్సవంబు
తే. హస్తమున సంపదలు చిత్ర నధికరూప, మంత మగునపత్యము వణిగ్వైభవంబు

---

131, 132 పద్యములు గొన్ని వ్రాఁతప్రతులలో లేవు. ఈభావము మూలమగు సంస్కృతగ్రంథమున లేదు.

1 మునకు నరుగు. 2 యశో. 3 (బుష్కలంబు. 4 (బ్రజల. 5 సేయ. 6 తారతిథిగ.

పవనుతార విశాఖ సత్పాత్రయుక్తి, మైత్రమునఁ జక్రవర్తిత్వ మహిమ నొందు.
క. శతమఖతార జనాధీ, శత యారోగ్యంబు విను నిశాచరతారన్
సితకీర్తి సలిలతారను, గతశోకత విశ్వతారఁ గలుగుజనులకున్. 139
ఆ. అభిజిదాదికంబు లగుమూఁట నాగమా, ధ్యతయు సద్గతియును నర్థచయముఁ
[1]జెందు వెండి రెంటఁ జేకురు[2]నౌషధ, సిద్ధియును సమృద్ధజీవనంబు. 140
క. గోవుల[3]పేర్మియు రౌప్యధ, నావాప్తియు హయవిభవము నాయువు పెనుపున్
గావించు నహిర్బుధ్న్యుఁడు, దైవత మగుతార దొడఁగి తక్కినసాల్గున్. 141
తే. రజతదానంబు రజతపాత్రంబు రజత, కథయుఁ బితరుల కానందకరము తొల్లి
యంచితాస్పదరాజత మైనపాత్రఁ, బితరు లమ్మహీ[4]దేవిని బితికికొనుట. 142
క. రజతంబుభంగిన మహా, రజతంబును బితృహితమ్ము రవ్యతిలలు మే
షజకంబళమును దుహితృత,నుజుఁడుఁ గుతపమునుఁ బితృప్రనుతకారణముల్.
క. ఆజ్యంబు నపూపంబులు, యోజ్యంబులు ముద్గమాషయుక్తము మాంస
ప్రాజ్యమునై [5]పితృగణముల, యిజ్యాతంత్రంబు నడచు డిచ్చుశుభంబుల్.
క. విను కృష్ణమృగాజిన మి, చ్చినఁ జూపిన సన్నిహితము సేసినఁ బితృమో
దన మగుఁ ద్రిదండియగుయతి,యును యోగియుఁబాత్రములు తదుత్తమపూజన్.
తే. అనఘ పితృసమారాధన మాచరించు, నపుడు తత్క్రియ నాదిమధ్యాంతవేళ
లందునియతితో దేవతాభ్యఃపితృభ్య,యనుమహాసూక్తిజపియించుడధికశుభము
క. విను పిండదానసమయం, బునయందును భక్తిపూర్వముగ దీనిఁ బఠిం
చిన నయ్యన్నం బమృతము, నెనయుఁ దురగమేధఫలము నిచ్చుఁ గృతాత్మా.
క. రాక్షసులు దొలఁగుదురు ప్ర, త్యక్షతనొందుదురు పితరు లప్పుడు సుకృతం
బక్షయ మగు నీసూక్తి య, ఘక్షయకారిణిగఁ జదువుకళ్యాణులకున్. 148
సీ. మూర్తివియుక్తులు మూర్తిమంతులుఁ బరిజ్ఞానులు యోగవీక్షణులు నైన
ప్రభు లింద్రముఖ్యనిర్జరులకు దక్షకశ్యపమరీచ్యాదిప్రజాపతులకు
సప్తమహామునీశ్వరులకు మన్వాదు[6]లకును సరిత్పతులకును శేష
నక్షత్రతారాగ్రహక్షోణిగగనంబులకు[7]ఁ దండ్రు లిందుపావకమహాత్ము
తే. లఖిలలోకైకదాతలు నఖిలవంద్యు, లాఢ్యు లధ్వరంబులును బ్రహ్మంబుఁ దార
యనఁగఁబరగి సప్తవిధంబు లగుగణముల, నమరుపితరులఁ బ్రాంజలినై భజింతు.
తే. ఏడు[8]దీవులయం దర్చ్య మీస్తవంబు, పరగు సప్తార్చ మనుపేరఁ బరమపుణ్య
మబ్జభవుఁడు చెప్పినయది యధికసిద్ధి, కరము పితృగణసమ్మోదకారణంబు. 150
వ. నీవు పితృభక్తుండవు కావున నుపదేశించితి విశేషించి నాయందు సభక్తితాత్ప
ర్యం బగుచిత్తంబుతో వర్తిల్లుదు నీకుం బరమజ్ఞానసమేతం బగుదివ్యచక్షువు

1 జేయు. 2 భైషజ. 3 పెంపును గు. 4 దేవుల. 5 పితరులకును, నిజ్యన. 6 లకు నరిత్పాదోధులకు నశేష.
7 లింద్రు. 8 దీవులందులయర్ఘ.

ప్రసాదించెద దానం జేసి యోగసిద్ధుండవై సిద్ధమూర్తు లగు [1]పితరులం బ్రత్య
క్షంబుగాఁ గనియెద వని చెప్పి సనత్కుమారుండు మఱియు నిట్లనియె. 151

సీ. పూర్వయుగంబునఁ బుణ్యశీలుఁడు భరద్వాజమునీంద్రు[2]నితనయు లేడ్వు
రు త్తమయోగధర్మోపేతులై యుండి దుశ్చరిత్రము కొంత దొడరుటయును
భ్రంశంబుఁ బొంది తపము మున్ను నేసియు సిద్ధిగానక కడుఁ [3]జేవ దక్కి
తోయనిమగ్న వస్తువు రోయుభంగిఁ బశ్చాత్తాపమునఁ దత్ప్రసన్న గతియ
తే. తలఁచి తలఁచియెందును దరిదాప లేక, కాలధర్మము నొంది నాకమున కరిగి
యందు దివ్యసుఖంబుల నధికదీర్ఘ, మైనకాలంబు సలిపి మర్త్యమున వెలసి.

వ. ఇప్పుడువారు కౌశికుం డనుమునికిం బుత్రులై జన్మించి యున్నవారు వారింకఁ బిత్రు
ప్రీతికై ఘోరహింస యొకటి యొనర్చెదరు దానం జేసి కుత్సితయోనులఁ బె
క్కింటం బుట్టవలసియుండుఁ బితృప్రసాదంబుకలిమివలన నన్నిభవంబులందును
జాతిస్మరత్వం బనుబంధంబై వచ్చుటం బ్రకృష్టం బగుధర్మచరితంబునఁ జిత్తంబు
లు వోలయం గలయవి పిదప బ్రాహ్మణజన్మంబు వడసి మొదలఁ [4]బ్రారబ్ధం బైన
యోగధర్మం బెప్పటియట్ల [5]కని పరమసిద్ధియుం బ్రాపింతు రట్లుగావున. 153

మ. సకలక్లేశనిబర్హణంబును మహాసారంబు సర్వార్థద
ర్శకముం సిద్ధినిషేవితంబు నగుసూక్ష్మజ్ఞానయోగంబు నీ
వకలంకస్థిరబుద్ధిఁ దాల్చి నియతాహారుండవై [6]యింద్రియ
ప్రకరోచ్ఛేద మొనర్చి యుండుము పరబ్రహ్మంబు ప్రాప్తం బగున్. 154

తే. యోగ[7]ధర్మంబునకు నెక్కు డొక్కటియును, నిఖిల[8]మందును లేదిది నిశ్చయంబు
నీమనమునందు నిక్కంబు నిలిపితేనిఁ, జేరు గాలక్రమంబున సిద్ధపదము. 155

వ. అని యానతిచ్చి నన్నుం బరమానుగ్రహదృష్టిం బరిగ్రహించి యయ్యగ్రిమ
బోధనిధి యచ్చోటన యంతర్ధానంబునొందె నట్లద్దేవమునితోడి సంభాషణతత్పర
త్వంబున నున్న [9]నాకుసంవత్సరంబులు పదునెనిమిదియునొక్కదివసంబపోలెఁ గడ
చె నాఁకలి నీరువట్టు డప్పి నిద్ర యనునవి మొదలయిన మానుషధర్మంబు
లెవ్వియునుం బొందక తిక్రాంతం బైనకాలంబును బిదప శిష్యులవలన నెఱిం
గితిఁ దదనంతరంబ. 156

విజ్ఞానము మునుపుగ భ, వ్యజ్ఞానము దివ్యచక్షురన్వితముగ స
ర్వజ్ఞుఁ డగునమ్మహాత్ముని, యాజ్ఞ బ్రాదుర్భవించె నప్పుడు నాకున్. 157

వ. అట్టి దివ్యదృష్టివలన నేనున్న చోటన యుండి కురుక్షేత్రనివాసు లైనకౌశిక
పుత్రు లయ్యేడ్వురం గంటి నందులో నేడవవాఁడు శుకపుత్రి యైనకీర్తిమతికి
నణుహుం డనురాజువలన బ్రహ్మదత్తుం [10]డనువాఁడై పుట్టి కాంపిల్య[11]పురాధిప

1 పితృవరులం. 2 తనూజు. 3 జేష్ట. 4 ప్రారంభంబైన. 5 కనియెదరు. 6 యింద్రియం బ్రకరోచ్ఛేద. 7 ధర్మంబునెక్కుడొండొక్కటియును 8 మునదియందు. 9 యా. 10 డనఁ బుట్టి. 11 నగరాధిపతియై.

తిర్యై పిదప యోగసిద్ధి వడసె నని మార్కండేయుండు సెప్పెనని చెప్పుటయు భీష్ముతో ధర్మజుం డిట్లనియె. 158

క. అనఘు యణుహుఁ డేవంశ,మ్ము నహాఁ డేకాల మతనిపుట్టువు తన్నుం
దనుఁ డయ్యె నెట్లు కౌశిక, తనయుఁడు సత్తముఁడు బ్రహ్మదత్తుఁ డనంగన్. 159

**భీష్ముఁడు ధర్మరాజునకుఁ గౌశికపుత్త్రులచరిత్రంబు చెప్పినప్రకారము.**

క. అతినిందితజన్మము లే, గతిఁ జెందిరి వరుసఁ గౌశికప్రభవులు స
ద్గతి యెమ్మెయిఁ గలిగెఁ బిదప, నతులయశా దీనిఁ దెలుపు మంతయుఁ గరుణన్.

వ. అనిన భీష్ముం డిట్లనుఁ బూరువంశంబునం బురుమిత్త్రుం డనురాజు గలిగె నతనికి బృహద్రిషుండును నాతనికి బృహద్ధనువ్వుండును నన్నరనాథునకు సత్యకర్ముండును సత్యజిత్తునుం బుట్టిరి. 161

తే. విశ్వజి త్తనఁగాఁ బుట్టె వినుము సత్య, జిత్తునకుఁ ద త్తనూజుండు సేనజిత్తు
వానికాత్మజుల్ నలువు రవార్యబలులు, పుట్టి రందులో రుచిరుండు భూరిబలుఁడు.

వ. పాంచాలేశ్వరుండై తేజరిల్లి పృథుసేనుం డనురాజుం గనియెఁ బృథుసేనునకుఁ బారుండు పుట్టెఁ బారునకు [1]నిశాభిధానుం డుద్భవించె. 163

క. సుతశతముఁ గాంచె నాతం, డతిరథులై [2]నిపుణు లనుసమాఖ్యఁ బడసి రం
దతిశూరుఁడు సమరుం డన, నతఁ డభిమతసమరుఁ డెందు నభినుతిఁ బొందెన్.

వ. సమగునకుఁ బృథుండును బృథునకు విభ్రాజుండును జనియించిరి విభ్రాజున కణుహుండు పుట్టె నతనికి [3]శుకదుహితయై కీర్తిమతియందు బ్రహ్మదత్తుం గనియె నయ్యణుహుండు మత్పితామహుం డగు ప్రతీపభూపాలునాఁటివాఁడు తత్సుతుం డగు బ్రహ్మదత్తునకు విష్వక్సేనుండును నతనికి [4]దండసేనుండును జనియించిరి దండసేనుండు కాంపిల్యంబునకు రాజై తక్కిననృపుల నంచలం బరిపాలించుచుండు ద్రుపదపితామహుండును బృషతజనకుండును నగు[5]దండసేనునిపై నజామీఢవంశోద్భవుం డగునుగ్రాయుధుండు వచ్చి వరదానలబ్ధం బగుచక్రంబుకలిమి నతిదుర్జయుండు గావున. 165

క. సమరంబుచేసి యతనిని, సమయించి తదీయవంశజాతుల నెల్లన్
గ్రమమునఁ బెక్కండ్రఁ దునిమె, సమదభుజాటోపచటుల[6]సంభరితమతిన్. 166

వ. ఇవ్విధంబున [7]దండసేనుందొట్టి నృపాలాన్వయులం బెక్కండ్ర మడియించి. 167

**భీష్ముఁ డుగ్రాయుధుం డనురాజుం జంపినప్రకారము.**

ఉ. ఎందును మాఱు లేక ధరణీశులఁ బల్వుర నాజిఁ జెండియున్
మ్రందఁగఁ జేసి కైకొనక నన్ను జయించుతలంపుతోడ నా
మందవిచారుఁ డుద్యమసమగ్రతమైఁ జనుదెంచెఁ గుంజర
స్యందకఘోటక[8]ప్రకటసైన్యసమూహవిజృంభణంబునన్. 168

---

1 నిశాధి. 2 నవృథులనురాఖ్యఁబడసె నం. 3 శుకునకు జామాత. 4 సుదక్సేనుండు (సం. ప్ర.లో దండసేనుండు). 5 నీలు; నీపు. 6 సంరంభ. 7 సుదక్సేనుం (సం. ప్ర. దండసేనుం). 8 ప్ర.క.ర.

వ. ఆసమయంబున నేను శంతనుండు లోకాంతరగతుం డైన నతనికిం బితృమేధంబు నడపుచు [1]ధరణీశయనప్రముఖవ్రతంబు లవలంబించియుండ నమాత్యులు సేనాపతులు సుత్సాహులై శోకింప నద్దురాత్ముండు దూతం బుత్తెంచిన వాఁడు తద్వాక్యంబులుగా నాయెదుర నిట్లనియె. 169

క. నీమాఁటుఁదల్లి త్రిభువన, భామారత్నంబు గంధవతిపై నాకుఁ
గామంబు గలదు భీష్ముఁడ, యేమియు నన లేదు వేగ యిమ్మా వెలఁదిన్. 170

ఆ. ఇట్లు సేసితేని యిలయును రాజ్యంబు, [2]ధనము నిపుడు నీకుఁ దక్కు వేఱ
దుర్విమోహపరత గర్వంబు సూపిన, బ్రతుకు పరిది యొండు పలుకు లేల. 171

క. నాచక్రముపేరు వినిన, రాచకొడుకు లెల్లఁ దమదురాచఱికంబుల్
వే చెడిపోవంగఁ బాఱుదు, రేచినిలిచి రేనిఁ జత్తు రెఱుఁగవె దీనిన్. 172

మ. అని యిట్లగ్నివిషోపమంబు లగుదుష్టాలాపముల్ వీనులొం
డినఁ జిత్తం బెరియంగఁ గ్రోధము సముద్దీప్తంబుగా సైఁప[3]లే
క నిరోధోద్ధతబుద్ధి నక్షణమ సేనాధ్యక్షులకు సర్వవా
హినులకు సన్నహనంబు సేయుఁ డని యుద్ధైకాగ్రహవ్యగ్రతన్. 173

వ. విచిత్రవీర్యసమేతంబుగా [4]వెలువడునెడ మంత్రకోవిదు లగుమంత్రులుఁ గ్రియావేదు లగుఋత్విక్కులును నిత్యహితకాము లగుసుహృదులుం గూడి నన్నుఁ బరివేష్టించి. 174

సీ. శాత్రవుఁ డత్యుగ్రచక్రహస్తుఁడు నీవు సూతకివై కాయశుద్ధి లేక
యున్నాఁడవకట యాయుధము[5]లంటఁగఁగాదు దివ్యాస్త్రములఁ బ్రవర్తింపఁగాదు
తొలుతఁ గయ్యమునకుఁ దొడఁగుటయును నీతిబాహ్యంబు ప్రస్ఫుటోపాయవిధుల
సామభేదాదినిశ్చయమునఁ జరియించి పోరామి యైనప్డు పోరు టొప్పుఁ
తే. గాన యిప్పటి శోకభంగిఁ గాలయాప, నంబు గావింపఁ జతురజనంబుఁ బుచ్చు
[6]మవులఁ బితృకార్య మేదిన నతులశుభము, లెల్లఁ గైకొని వెసలి జయింపుమగతు.

క. తగువార లిట్లు చెప్పిన, తగవులు వినకునికి సాలఁ దగదని నన్నుఁ
మగుడించి చనిరి చెచ్చెరఁ, బగతుకడకు దూతవృత్తిఁ బండితజనముల్. 176

వ. చని యనేకవిధంబుల ననునయించియు భేదించియు వివిధవస్తునిరూపణంబులం బ్రబోధించియు నద్దురాత్ము సుముఖుం జేయ నేరక చిక్కువడి యుండ నుక్కుమీఱి యక్కుటిలుండు చటులసంచారనిర్వక్రం బగుచక్రంబు మాపైఁ బ్రయోగించిన. 177

మ. పరిణద్ధోగ్రయుగాంతభానుపరిధిప్రస్ఫారమయ్యున్ వేసం
బరిదారైకపరాత్మకుం డయినయప్పాపాత్ముపాపంబునం
[7]బరిహీణాత్మమహత్త్వమై తృణకణప్రాయస్వరూపంబుతోఁ

1 ధరణీవ్రతంబు. 2 ధనము నీకుఁ దక్కు. 3 లే కనిలో నుద్ధత. 4 వెడలు. 5 వట్టఁగరాదు. 6 మెలమిఁ బితృకార్య మొదన నతులవిభవ, మెల్ల. 7 బరిహీనాత్మ.

దిరిగెఁ మాదెస రాక యంతటన తద్దివ్యాయుధం బత్తఱిన్. 178

వ. దాని కమ్మూషుండు విస్మితుం డయ్యును దనయహంకారంబున నిశ్శంకవృత్తి నుండె నేనది యెయ్యదియు నెఱుంగ నాలోనన యాశౌచదినంబులు గడచిన నుర్వీసురోత్తములచేతం గృతస్వస్త్యయనుండనై సస్సైన్యంబుగాఁ బురంబు వెలువడిన నవ్విరోధియు నాకెదురై నడిచె నివ్విధంబునం దలపడి. 179

క. మూఁడుదినంబులు తద్దయు, వాఁడి యగురణంబు సేసి వరబాణాగ్నిన్
మూఁడించితి నయ్యధముని, బోఁడిమి చెడి తద్బలౌఘములు వెస విచ్చెన్. 180

వ. ఇట్లాయుగ్రాయుధుండు నిహతుం డయిననటమున్ను వానిచేత రాజ్యభ్రష్టుండయి పోయినపృషతుండు నాపనుపునఁ గాంపిల్యనగరంబు గైకొని యహిచ్ఛత్రసహితంబుగా నేలెఁ బిదప ద్రుపదు గెలిచి యర్జునుండు ద్రోణున కప్పురంబులు రెండు నొసంగినం బరిగ్రహించి గురుండు కాంపిల్యనగరంబు ద్రుపదున కిచ్చి యహిచ్ఛత్రంబు తాను గొనియె[1] బ్రసంగంబున నే నుగ్రాయుధుని గీటణంగించినచందంబును జెప్పితి నింకఁ బితృసమారాధనఫలానురూపంబగు కౌశికాత్మజులచరితంబు మార్కండేయుండు నాకు నుపన్యసించినది నీకు నెఱింగించెద విను మవ్విప్రు లేడ్వుర పేళ్లును వరుస వాగ్దుష్టుండును గ్రోధనుండును హింస్రుండును బిశునుండును గవియు ఘస్మరుండును పితృవర్తియునన నిట్లు క్రియానురూపంబులై యొడఁగూడె నీదృశనామకర్ము లయినవారు. 181

తే. తండ్రి సచ్చినపిమ్మటఁ దమతమంత, వారలయి గర్గుఁ డనుమునివరునిఁ జేరి
శిష్యవృత్తిమైఁ బరిచర్య సేయుచును స, మంచితాధ్యయనంబు గావించి రర్థి. 182

క. న్యాయాగత మగుగురుసొ, మ్మాయతకపిలాంగి యైన యావొకటి సమ
చ్ఛాయగలక్రేపుతోడిది, యాయేడ్వురఁ గూడి కాతు రాతనియాజ్ఞన్. 183

సీ. ఒక్కనాఁ డాఁకలియును నీరువట్టును నధికమై యూర్వలే కడవిలోన
నందఱు బాల్యంబునందలి చాపలంబును విమోహంబును నెనయుబుద్ధి
నగ్గోవుఁ జంపి యాహారంబు గొనుట గర్జంబుగాఁ గోరి నిశ్చయము సేసి
రందులోఁ గవియును నాఘస్మరుండును దగ దని పెక్కువిధములఁ జెప్పి

తే. రెంతచెప్పిన మానరై రితరు లప్పు, డాత్మఁ దలపోసి పితృవర్తి యనునతండు
మనకు నెబ్భంగులను దీనిమాంస మిష్ట, మేనిఁ బిత్రర్థముగ వధియించుడొప్ప.

వ. అట్లయిన నిమ్మొదవుఁ బుణ్యగతి వడయు మనల నధర్మంబుం బొంద దనిన నట్ల కాక యని యందఱు నగ్గోవు విశసించి విధివిహితంబుగాఁ బితృతర్పణంబు సేసి తచ్ఛేషోపయోగంబునం బ్రీతులై నిజనివాసంబులకుం జనుదెంచి. 185

క. పులి వ్రచ్చి తినియె ధేనువు, నలఘుమతీ క్రేపు దప్పె నదె కైకొనుఁడీ
రలుగకుఁ డని గురుముందటఁ, బలికి రతండును ఋజుస్వభావుం డగుటన్. 186

తే. అది నిజంబకాఁ గొనియె నట్లధమకర్మ, కుశలు లగువారు తుదిఁ గాలగోచరత్వ

---

1 ఇవరంబున.

మొంది యందఱు లుబ్ధకయోనియందు, జాతులైరి దశార్ణదేశమున ననఘ. 187

**కౌశికపుత్రులు గురువరువంచనంబున హీనజన్ములై పుట్టినప్రకారము.**

వ. ఇత్తెఱంగున నేకోదరులై పుట్టి తొలుపుట్టువునం జేసినహింసయు గురువంచనయుఁ గారణంబులుగా నట్టిదుర్జన్మంబు సంభవించినను బితృపూజనంబు కతంబున జాతిస్మరత్వంబును ధర్మరుచియును వఱల నేడ్వురు నిర్వైరుండును [1]నివృత్తియు శాంతుండును నిర్మన్యుండును గృతియు [2]వైహాయసుండును మాతృవర్తియు ననుపేళ్లు గలిగి. 188

చ. అనృతము లేక లోభరహితాత్మకులై నిజజాతియోగ్యతం
దనరినహింసప్రాణచయధారణమాత్రయకాఁ జరించుచున్
వినయము విస్తరిల్ల జననీజనకుల్ గడువృద్ధు లిష్టభో
జనశయనాదులం గరము సంతసిలం బరిచర్యసేయుచున్. 189

వ. కొంతకాలంబు వర్తిల్లి తల్లిదండ్రులు కాలధర్మంబు నొందినపిమ్మటఁ గార్ముకంబులు పరిత్యజించి వనంబున నిరాహారులై ప్రాణంబులు విడిచి రిట్లపరగతిం బొంది [3]కాలాంజనపర్వతంబున సుస్ముఖుండు [4]నిత్యవ్రతస్థుండు స్త్రబకర్ముండు విరోచనుండు [5]వేదితుండు ఘస్మరుండు [6]నంది యనుసంజ్ఞలుగలమృగంబులై జన్మించి.

క. ఎప్పటిజాతిస్మరణము, దప్పక తనుఁ జెంద నెందుఁ దగులనిమతులం
దొప్పెడువివేక మలవడ, నప్పుట్టువు నీఁగి రంచితాత్మసమాధిన్. 191

తే. అవ్విశిష్టధర్మంబున నంతవట్టు, వారు నొక[7]యేటిసీట నొప్పారునిసుక
తిప్ప జక్కవలయిపుట్టి తెలివిఁ దొంటి, బాములన్నియుఁ గానంగఁ బ్రకటనియతి.

వ. సహచరీపరిగ్రహం బొల్లక తపస్విసేవితంబు లగుబ్రహ్మమానాధ్యయనాదుల నంగీకరించి *[8]సుమనుండును మునియును శుచివాక్కుండును [9]శుద్ధుండును చిత్రదర్శనుండును సునేత్రుండును స్వతంత్రుండును ననునామంబులఁ బూర్వజన్మాచరితంబు లగుగురుశుశ్రూషణంబు తపంబు నివృత్తిధర్మంబునను నివి [10]విఫలంబులు గా కునికి నందఱు బ్రహ్మవాదులు యోగనిరతులునై యుండునెడ. 193

ఉ. భ్రాజితతేజుఁ డుత్తముఁడు పౌరవవంశవివర్ధనుండు వి
భ్రాజుఁడు కామినీజనపరంపర గొల్వఁగఁ గేళికాతుకో
ద్వ్యాజితచిత్తుఁడై ప్రమదదోహలమొప్పఁగ నేఁగుదెంచె న
వ్యాజవిభూతిఁ దత్సరిదుపాంతవనాంతమనోజ్ఞభూమికిన్. 194

వ. ఇతనింజూచి స్వతంత్రుండను [11]విహంగమంబు తనమనంబునఁ గోర్కి మిక్కుటంబై యిట్లనియె. 195

క. భరపడి యుపవాసంబులఁ, జిరతపమునఁ బొరలి పొరలి [12]చివికితి నేని

---

1 నిర్వృతియు. 2 విఘంటుండును. 3 కాలాంజర. 4 నిత్యవ్రతస్థుండు. 5 పండితుండు. 6 నాదిసోమాభిధానయుతుఁడు. 7 యేటిదండ. 8 సుమనస్కుండును (సం. ప్ర.) సుమనసుండును. 9 బండితుండును; భద్రదర్శనుండును. 10 వివిధంబులు. 11 విహంగంబు. 12 చిక్కితి.

* సంస్కృతప్రతిలో సుమనసుండు, శుచివాక్, శుద్ధ, పంచమ, చిత్రదర్శన, సునేత్ర, స్వతంత్రులు చెప్పఁబడిరి.

న్నరపతిక్రియ నఖిలసుఖో, త్తర మగుజన్మంబుఁ [1]బొందెదను బ్రియ మెసఁగన్.

తే. నాకు నింతటి సుచరిత్రపాక మొకటి, గలిగె నేనిట్టిదయయగుఁగాత యనఁగ
మఱియు రెండుఖగంబు లమ్మాఁటవలని, యాదరం బగ్గలింపంగ నతనిఁ జూచి.

క. భూపతివై యటుపుట్టిన, నీ [2]ప్రెగడల మగుట మాకు నిక్కము వాంఛా
రూపం బనిపలుకఁ దదా, లాపము లాపతి సముపలాలనచేసెన్. 198

వ. తక్కినచక్రవాకంబులు నాలుగు నప్పలుఁగుతో నీవు యోగధర్మనిష్ఠుండవై కామప్రధానం బగుచరితం బపేక్షించితి గావున నీకోర్కి దప్పకయుండఁ గాంపిల్యనగరేశ్వరుండ వయ్యెదవు వీరు నీకు సఖులు గాఁగలవా రనిన నది నిజంబగుటకుం దలంకి [3]యమ్మువ్వురు నమ్మహాత్ములం బ్రార్థించిన వారియందు సుమనసుం డిట్లనియె. 199

సీ. ఇంకను ఖగజన్మ మీ యేడ్వురకుఁ గల దటమీఁద నీస్వతంత్రాహ్వయుండు
సర్వజంతువులభాషలు నెఱింగెడినట్టిరాజతనూభవుఁడై జనించు
నితనికారణమునఁ బితృహితార్థంబుగ నగ్గోవువధియించి యందఱమును
దారుణం బైనయధర్మంబు ధర్మంబుగా నొందఁ గంటిమి గాన యితఁడు

తే. మనకు సద్గతిహేతువు వినుఁడు మీర, లట్లు జన్మించియుండ నే మన్యముఖము
నందు వినుతింప నొక్కవాక్యంబు వినిన, యపుడ సిద్ధించుఁ బరమబోధాప్తి మీకు.

వ. ఇది నిక్కం బనియె వార లమ్మేనులు విడిచి మానససరస్సున హంసయోనిం బుట్టి పూర్వనామంబుల పరగి పవనాంబుభోజనులై శరీరశోషణంబులు సేయుచుండ నక్కడ విభ్రాజుండును నణుహుం గనియె నతనికి శుకుండు తనకూఁతుఁ బత్నిగా నిచ్చె నంత. 201

మ. తనయుం బట్టముగట్టి పౌరులు నమాత్యశ్రేణియుఁ విప్రులుఁ
దనుఁ బూజించి ముదంబుతో ననుప నాథాత్రీశ్వరుం డర్థిమైఁ
జనియె న్మానసతీరభూమిఁ దప మాశ్చర్యంబు గాఁ జేసెఁ జే
ర్చినకోర్కుల్ గదియంగ నీని హృదయస్థేమంబు సంధిల్లఁగన్. 202

వ. ఆరాజతపస్వి యట్లుండియు నప్పుణ్యాపత్రుల యోగనిష్ఠ నాలోకించి జన్మాంతరంబున వీనిలో నొక్కటికిఁ బుత్రుండనై యోగసిద్ధి వడయుదు నని సంకల్పంబు సేసెఁ బరమతపోవిభ్రాజుండైనయావిభ్రాజువలన భ్రాజిల్లుటం జేసి యక్కాననంబు వైభ్రాజంబునాఁ బరగె నక్కొలనికి వైభ్రాజం బనునామాంతరంబు గలిగె నయ్యేడ్వురు పక్షులయందుల మున్ను యోగభ్రష్టుం డైనస్వతంత్రుం డణుహునకు బ్రహ్మదత్తుండై పుట్టెఁ జిత్రదర్శనసునేత్రులు విప్రులై జనియించి బాభ్రవ్యకండరీకు లనువేళ్ల నతనికి మిత్రత్వంబు నొంది రమ్మువ్వురుఁ గృతాధ్యయనులును నఖిలకళాధికులు నయ్యును బూర్వజన్మంబు లెఱుంగనీనియజ్ఞానంబులు మనంబునం బొదువ వర్తిల్లుచుండి రందు. 203

1 బొందెదఁ. 2 పెగడల. 3 యమ్మువ్వు రమ్మహాత్ములం.

సీ. బ్రహ్మదత్తునకు బాభ్రవ్యుఁ డా[1]చార్యకం బొనరించు నధ్వర్యుఁడును సమస్త
కర్మసఖుండునై కండరీకుఁడు శ్రుతిద్వయపారగుఁడు ప్రసిద్ధతఁ జరించు
నిమ్మెయి నెనసి యనేకవాంఛానురూపము లగుదివ్యభోగములు దమకు
జుబ్బనఁజాలలై సొగయింప వారుండ నణుహుండు గొడుకు రాజ్యాభిషిక్తుఁ
తే. జేసి యోగాత్ముఁడై నిత్యసిద్ధివడసె, రాజసుతుఁడును దేవలప్రభవర్యైన
చెలువ సన్నతిఁ బెండ్లియై చిరగృహస్థ, ధర్మ మొప్పంగ రాజ్యతంత్రంబు నడపె.
వ. తక్కిననలువురు పక్షులు గాంపిల్య[2]నగరంబునందు యొక్క శ్రోత్రియునకుఁ బుత్రు
లై పుట్టి జాతిస్మరత్వం బెడత్రెవ్వక వేదవేదాంగవిజ్ఞానంబును బరమార్థవేదిత
యునైన పరమయోగధ్యానాసక్తియుంగలిగి ధృతిమంతుండుసుమనుండు విద్వాం
సుండును తత్త్వదర్శియు నను నభిధానంబులం బ్రసిద్ధులై యందఱు [3]నేకమతంబగు
సంకేతంబున. 205

మ. భవనంబుం బెడఁబాసి సిద్ధపదవీప్రస్థానముం జేయుపొం
దై వినమ్రాంగకులై మహాత్ముఁ డగుతండ్రిన్ వీడ్కోనం బోవ న
య్యవనీదేవుఁడు వారిఁ జూచి యకటా యాత్మోద్భవుల్ నల్వురం
బ్రవరాచారులఁ గంటి మంటి నని హర్షం బొంది యేనున్నెడన్. 206

ఉ. పుట్టినఁగోలె నావలనఁ బొందినపేదఱికంబు మాన్ప కీ
పుట్టువు మీకు ధన్యముగఁ బూజితుఁగా ననుఁ జేయ కంతయుం
దిట్ట లనంగ విద్యయు వినీతతయుం వెలయింప కిమ్మెయిం
గట్టిడిపొన్కి నిల్లుదొరఁగం దగునే సుతులార యి త్తఱిన్. 207

క. అనుటయు వా రిట్లని రిం, తన నేఁటికి నేము నీకు నఖిలంబు నొస
ర్చినవారము యొక్క వెరవు, విను నీదారిద్ర్యదోషవిభరంబునకున్. 208

క. శ్లోకంబులు రెం డివె యు, స్తోకగభీరార్థవచనశోభితములు నీ
వీ[4]కాంపిల్యాధీశ్వరుఁ, డాకర్ణింపంగఁ జదువు మనుఁగులు నుండన్. 209

ఆ. వినినయపుడ ధరణివిభుఁ డగ్రహారంబు, లును ప్రభూతవస్తుధనచయములు
నిచ్చు నీకు దీనఁ బొచ్చెంబు లేదు మో, దంబుఁ బొందు మధికధర్మనిరత. 210

వ. అని యతని కవ్వాక్యద్వయంబు విదితంబుసేసి యాశ్వాసించి యామంత్రణం
బొనర్చి వెడలి చని. 211

క. రాగాదిదుర్లభంబు [5]ను, సాగతసత్త్వాద్వయోదితానందనిరు
ద్వేగము నగుయోగం బా, యోగీశ్వరు లొంది చెంది రుత్తమసిద్ధిన్. 212

వ. ఇక్కడ బ్రహ్మదత్తునకుం దత్పితామహుం డగువిబ్రాజుండు తొంటితపస్సమయ
సంకల్పంబువలనం బుత్త్రుండై విష్వక్సేనుం డనం బ్రభవించె నట్లు లబ్ధసంతా
నుండై యతండు దేవీసమేతంబుగా నగరబహిరుద్యానంబున విహరించుచు నొ
క్కనాఁ డేకాంతంబున. 213

1 చార్యక మొనరించు. 2 పురంబు. 3 నేకమయంబగు. 4 కాంపిల్యపురీశ్వరుఁ. 5 న, సాగతనిత్య.

క. ఒకచీమ తనప్రియుఁడు కాముకుఁడై యర్థిఁ దెలుపంగ మును బూనినకిం
కరుఁ బాయక భంగించుపలుకు లాకర్ణించి తగఁ బెలుచ నవ్వుటయున్. 214

క. మానిని యెంతయు సిగ్గును, దీనతయును గదిరి పెక్కుదినముల నశన
ధ్యానపరిమ్లానత[1] మెయిఁ, దానూరక యున్నఁ బ్రభుఁడు తద్దయు వంతన్. 215

వ. నిత్యంబునుం దలంచి యవ్విధంబునకు నిమిత్తం బడిగిన నవ్వాలంది నీవు నవ్వుట నన్ను గేలిగొనినచందంబ యందు సందియంబు లే దట్లుగావున జీవితం బింక నేమిటి కనిన నతం డానవ్వునకుం గారణంబు సెప్పె నెంతసెప్పిన నయ్యింతి నమ్మనినెమ్మనంబుతోడ. 216

చ. పురుషవరేణ్య యేల యిటు పొచ్చెపుమాటల నన్నొలంగె దె
వ్వరు జనకోటియం దెఱుఁగువారు పిపీలికపల్కు దేవతా
వరమున నొండెఁ దొల్లిటిభవంబుతపంబున నొండె నద్భుతా
ధ్వరవిధి నొండెఁ గాక గరువం బగుతత్పరిబోధ మబ్బునే. 217

క. నీనగవునకుం గారణ, మేనమ్మం దెల్లఁగాఁగ నెఱుఁగఁగ నదియు
క్తైన నొనర్పక యుండిన, నేనిదె నీయానఁ బ్రాణ మింతట విడతున్. 218

వ. అనిన నతం డెయ్యదియునుం జేయనేరక యయ్యాపదకుం బ్రతీకారంబు చింతించి యార్తశరణ్యుం డగునారాయణు నుద్దేశించి యుపవాసంబుతో నాలుదినంబులు పడియుండ నాలవనాఁటి వేఁకువనుం గలలోనవచ్చి యద్దేవుండు. 219

క. విను మీ[2]రేపకడయ ని, న్ననుపమశోభనము వొందు ననుమానము లే
దనఘా విడువు విషాదం, బనియె నతఁడు మేలుకనియె నక్షణము తగన్. 220

క. హరిచేత వరమువడసితిఁ, జరితార్థుఁడ నైతి ననుచు జనపతి ప్రాతః
కరణీయము దీర్చి యలం, కరణంబుల నుల్లసిల్లి కాంతయుఁ దానున్. 221

వ. మాణిక్యఖచితం బగుకనకరథం బెక్కి కంసరికుండు సారథ్యం బొనరింప బాబ్రవ్యుండు వెల్లసీవిరి వట్ట నిట్టలం బగువిభవంబునం బురంబు సొచ్చునెడం గొడుకులు నలువురుం గఱపినపద్యంబులు పాఠంబులు గొని బ్రాహ్మణుం డిది నాకు నవసరం బని సువ్యక్తవర్ణోచ్చారణం బగునెలుంగున రాజులును మంత్రులును వినఁ దద్వాక్యార్థం బిట్లనిపఠించె. 222

సీ. అమలదశార్ణదేశమునయం దేడ్వురుబోయలై తొలితొలిఁ బుట్టి పిదపఁ
[3]గాలాంజనం బనుశైలోత్తమంబునఁ బెనుపార మృగములై జననమొంది
తనరుశరద్వీపతలమునఁ జక్రవాకంబులై ప్రభవించి క్రమ్మఱంగ
మానసాహ్వయ మగుమహితసరోరుహాకరమున హంసతాగరిమ నొంది
తే. [4]పరగి రెవ్వారు మును వేదపార[5]దృశ్వు, లాకురుక్షేత్రసంజాతు లైనవిప్రు
లట్టివా రదె కడుదూర మైనతెరువు, చనిరి వారలఁబడి దప్పఁ జనునె మీకు. 223

1 య్యు; తో. 2 రేకడపల. 3 కాలంజరం. 4 పెరిగి. 5 దర్శను.

### బ్రహ్మదత్తుఁడు దేవీసహితంబుగాఁ బరమసిద్ధి వడయుట.

వ. అని [1]పఠియించిన విని బ్రహ్మదత్తుండు విచేతనుం డైనయట్లు చేష్టలుదక్కెఁ గండరీ
కుండు కేలనున్న [2]యమ్ములుఁగోలయుం బగ్గంబులు విడిచి సంధులు ప్రిదిలియుండె
బాభ్రవ్యుండు నిపతితచామరం బగుకరంబుతో నస్వస్థచిత్తుం డయ్యె వారిం
జూచి పరివారంబును బౌరులు నాగంతుకులును భయవిస్మయంబుల మునింగి
[3]కలంగిరి కొంతవడికిం దెలిసి యమ్మువ్వురు. 224

క. చెఱిచినది గన్న తెఱఁగున, మఱచినతొలిబాము లెల్ల మదిఁ గని నిష్ఠన్
వఱికొల్పెడుయోగస్థితి, తెఱఁ గంతయు బుద్ధికిం బ్రతీతం బైనన్. 225

వ. ఆనందరసతన్మయు లైరి తదనంతరంబ. 226

ఉ. నిండుమనంబుతోడ ధరణీపతి యాధరణీసురోత్తమున్
బండితపూజితున్ మధురభాషల నెంతయుఁ [4]దన్పి కోరికల్
నిండ నఖండవస్తుశతనిర్భరసంపద లిచ్చి తృప్తి యొం
డొండ యొనర్చి వీడ్కొలిపె [5]నుత్సుకతం ద్వరమాణచిత్తుఁడై. 227

మ. సమదారాతితమిస్రభానుఁ డగువిష్వక్సేను నాత్మీయసూ
ను మహారాజ్యపదంబున న్నిలిపి తానున్ దేవియున్ మంత్రియు
గ్మముతోడన్ జనుదేర నిర్భరవిరాగస్వాంతతన్ గాననాం
తమునం దర్థివసింప నేఁగె విగళద్వ్యాసప్రభావోద్ధతిన్. 228

వ. అప్పుడు మహాయోగతత్పర యగుతత్పత్ని యతని కిట్లనియె. 229

తే. అఖిలజంతుభాషావేది వైననిన్ను, నధిప యేనెఱుఁగనె విషయానుభూతిఁ
దగిలి పూర్వజాతిస్మృతి దప్పియున్నఁ, దెలుపుటకు నిట్లు చేసితిఁ దెఱఁగొకండు.

క. మును [6]చెడిపోయినయోగము, మునినిభ యిటుచేరె నింక ముద మెసఁగ నిరం
జనసిద్ధమార్గ మారసి, చనువార మనన్యసులభసంపత్తిమెయిన్. 231

వ. అని యిట్లన్యోన్యధన్యతాకథనం బొనర్చుచు నరిగి కండరీకుండును శ్రుతికిం
గ్రమప్రణయంబొనర్చి కృతార్థతం జెందె బాభ్రవ్యుండు శిక్షయుత్పాదించి యో
గాచార్యగతిం బ్రాపించె నివ్విధంబు మార్కండేయుండు సనత్కుమారువలన
భవిష్యద్రూపంబుగా విని పిదపం దానుం బ్రత్యక్షంబుగాఁ గని నా కెఱింగించి
యిట్లనియె. 232

క. శంతనుతనూజ యీకథ, యంతయు విని ధన్యతముఁడ వైతి మనసునం
జింతింపుము దీనిన య, త్యంతశుభావాప్తి యగు ననంతనిరూఢిన్. 233

శా. ఈయాఖ్యాన మెఱింగి చిత్తమునయం దేప్రొద్దు మోదించువాఁ
డాయుష్మంతుఁడు శ్రీసమేతుఁడునుఁ బుత్రానేకపౌత్రోదయ
[7]శ్రేయోన్నత్యుఁడు నై సుఖోన్నతి గనుం జెందండు తిర్యగ్జనిన్
ధీయోగంబున నొయ్యనొయ్యన విముక్తిం గాంచు సిద్ధుం డగున్. 234

---

1 పఠించిన. 2 యమ్మునిఁగోల. 3 యడంగిరి. 4 దల్పి. 5 నుత్సుకతత్వర. 6 వడి, 7 శ్రేయోనిత్యుఁడు.

వ. అనిచెప్పి యమ్మునీంద్రుండు నిజేచ్ఛం జనియె నిది పితృకల్పప్రకారంబు చిత్తాయత్తంబుగా నొనర్పు మనిన భీష్మభాషితంబులకుం బరితోషంబు నొంది ధర్మనందనుం డతని నభినందించెనని వైశంపాయనసూక్తం బైనకథావిధానంబు మధురంబుగా. 235

ఉ. చందనచంద్రచంద్రధరశారదనీరదనారదామృత
స్యందిముకుందపూర్వభవహారహరీభహరాద్రిహంసహీ
రేందువినిందితస్ఫురదుదీర్ణయశోర్ణవపూర్ణసర్వది
క్కందర వందదిందిర జగజ్జనసుందర ధైర్యమందరా. 236

క. సర్వధురీణగుణోదయ, సర్వజ్ఞోదాత్తవృత్త సంసిద్ధియశో
గర్విత మల్లచమూవర, నిర్వంచకసోదరత్వనిత్యారాధ్యా. 237

మాలిని. కదనదళదమిత్రక్షత్రగోత్రప్రతానో
త్పదననివహభూరిచ్ఛత్రభవ్యోపధాత్రీ
పదపరిణతదృప్యద్భాగ్యవాఃకేలఖేలా
భ్యుదితపరమసామ్యస్ఫూర్తిమత్తీవ్రఖడ్గా. 238

గద్యము. ఇది శ్రీశంకరస్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానంద సౌందర్య ధుర్య శ్రీసూర్యసుకవిసంభవ శంభుదాసలక్షణాభిధేయయెల్లయనామధేయ ప్రణీతంబైన హరివంశంబునందుఁ బూర్వభాగంబున ద్వితీయాశ్వాసము.

# పూర్వభాగము-తృతీయాశ్వాసము.



శ్రీమత్పంటకులాంబుధి
సోమ [1]చిరయశోమహత్త్వశోభితలోభ
వ్యామోహరహితకోమటి
[2]పేమ సమిద్ధప్రతాపవిపులస్తోమా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నట్లు పితృసమారాధనవిశేషం
బులు వివరించి వైశంపాయనుండు జనమేజయునకు మఱియు నిట్లనియె వృష్ణి
వంశప్రసంగంబున నిట్లన్నియుం జెప్పితి నింకం దస్మాలం బైనసోమాన్వయ
క్రమంబు వినుము పరమేష్ఠికి మానసపుత్త్రుండగు నత్త్రిమహాముని యఖిలలోక
హితార్థంబు మనోవాక్కాయకర్మంబులు ధర్మంబునం దగులం గాష్ఠకుడ్యశిలా
సదృశుండై నిలిచి యూర్ధ్వబాహుండయి నిర్నిమేషావలోకనంబును సర్వలోకా
సాధారణంబునునై యమర మూఁడువేలదివ్యవర్షంబులు మహాతపంబు గావించి.

క. తనశుక్ల మూర్ధ్వగతముగ, నొనరించిన నశ్రుబిందు [3]లొలికె నతనిలో
చనములఁ గాంతిమయములై, యనయము నొకప్రోవుగట్టి యవి వెలుఁగంగన్.

మ. అది సోమాహ్వయమైనగర్భముగఁ ద్రేమాయత్తమై దిక్కులా
పదియుం గైకొని తాల్చి యంతన భరింపంజాల కుర్వీస్థలిన్
బ్రిదులన్ వైచినఁ జూచి యక్షుణామ సంప్రీతిన్ విరించుండు వ
చ్చి దయాలీల యొలర్పఁగాఁ ద్రిభువనక్షేమక్రియాకాంక్షియై. 4

క. సితవాజిసహస్రసమం, చితమగు తేరిపయి నిడినఁ జెలువొందె మహా
ద్యుతి యగుగర్భము సోముం, డితఁ డన బాలుఁడయి వేల్పు లెల్ల నుతింపన్. 5

వ. ఆసమయంబున భృగ్వంగిరసప్రముఖు లగుచతుర్ముఖతనయు లతని ననేకంబు లగు
ఋగ్యజుస్సామసూక్తంబులఁ బ్రస్తుతించిరి తత్తేజంబున జగంబులెల్ల నాప్యా
యనంబు నొందె గర్భపాతంబునప్పుడు సెదరి పుడమిం బడినకాంతిశకలంబులు
మహౌషధులై యొప్పి యిట్లు జనియించినకుమారుండు. 6

ఉ. తొంబదివేలపద్మములు తోరపుసంఖ్యగ నొప్పునట్టియ
బ్దంబులు దారుణం బగుతపం బొనరించిన నిచ్చ మెచ్చి య

1 సమ. 2 వేమాఖ్యసమిద్ధచారు. 3 లొలికె యతని.

య్యంబుజసూతి యోషధుల నప్పుల విప్రుల నేలు వానిఁగాఁ
బంచిన వేడ్కతో నతనిఁ బట్టముఁగట్టిన నత్యుదగ్రతన్. 7

శా. రాజై యాతఁడు బ్రహ్మయిచ్చినయనర్ఘస్యందనం బెక్కి ని
ర్వ్యాజస్ఫూర్తిఁ ద్రిసప్తవారములు పారావారపర్యంతధా
త్రీజైత్రత్వము నొంది యాత్మమహిమన్ శ్రీ లెల్లఁ దన్ జేరఁగా
రాజత్తేజము గాంచెఁ బ్రస్ఫురితసామ్రాజ్యైకపూజ్యస్థితిన్. 8

వ. అట్టియైశ్వర్యంబునకుఁ బ్రియం బంది ప్రాచేతసుం డగుదక్షుండు తనకూఁతుల నిరువదియేడ్వురఁ బత్నులంగా నొసంగినం గైకొని యారాజు రాజసమాజపూజితం బగురాజసూయం బొనరించునెడ నత్రి హోతయు [1]భృగుం డధ్వర్యుండు [2]నారదుం డుద్గాతయు బ్రహ్మ బ్రహ్మయు [3]సనత్కుమారప్రముఖపరివృతుం డగునారాయణుండు సదస్యుండునునైన పరమపుణ్యుం డగణ్యహిరణ్యరత్నరజతరాశిభాసితం బగుత్రైలోక్యంబును యజ్ఞదక్షిణగా నిచ్చె నని చెప్ప విందుము.

తే. ద్యుతియుఁ బుష్టియుఁ దుష్టియు ధృతియుఁ బ్రభయు
వసువు కీర్తియు నను పేరివనిత లతనిఁ
బొంది రట్టియైశ్వర్యవిస్ఫూర్తి నెందుఁ
బరగి యాతఁడు [4]మదిమది భ్రాంతిగదిరి. 10

## చంద్రుఁడు బృహస్పతిభార్యయగు తారం గొనినప్రకారము.

చ. సురగురుభార్యఁ దార యనుసుందరిఁ బుణ్యచరిత్రఁ బత్పతిన్
బరిభవ మొందఁజేసి కడుబల్మి హరించి మహామునీంద్రని
ర్జరవరు లెంతచెప్పినను సక్తిమెయిన్ విడువంగ నొల్లక
ద్ధురతయ చూపుచున్ సతతదోహలతన్ విహరించుచున్నెడన్. 11

వ. వాచస్పతిజనకుం డగునంగిరసునకు శిష్యుండు గావున రుద్రుం డాబృహస్పతిపక్షంబంగీకరించె భార్గవస్నేహంబున భర్గుండజగవం బనుచాపంబు గైకొని యాటోపంబున గురునివాఁడై నిలిచె నప్పుడుచంద్రాపరాధంబులోనివారినకానిరూపించి.

క. పురహరుఁడు బ్రహ్మశిరమును, పరమాస్త్రం బసురవరులపైఁ దొడిగినఁ ద
చ్చిరకీర్తి యెల్లనాశముఁ, బొరసెను బలహీను లైరి పోలుపఱి వారల్. 13

వ. ఇట్లు నిస్తేజులైన[5]యహితులతెఱం గెఱింగి దైతేయులు గడంగిన. 14

తే. దారుణం బగుసమరంబు దారకామ, యంబు నాఁగ దేవతలకు నసురలకును
గరము నిడివిగాలోకసంక్షయ[6]విధాయి, యగుచు వర్తిల్లెఁ గౌరవాన్వయవరేణ్య.

వ. అందు దైత్యులచేత నాదిత్యులు పెక్కండ్రు మడిసిరి శేషించినవారు వారిరుహాసను శరణుసొచ్చిన నద్దేవుండు మహాదేవుం బ్రార్థించి యుడిపి భార్గవుని రావించి తారం దెప్పించి బృహస్పతి కప్పించె నప్పు డంతఃప్రసవయై యున్నయన్నాతిం గనుంగొని యాంగిరసుం డిది మదీయతేజంబు గాదనవుఁడు. 16

---

1 భృగు వధ్వర్యుండు. 2 హిరణ్యగర్భుం. 3 సనత్కుమారాదిమునిని. 4 మతిమతి. 5 యసురుల. 6 కరంబు, స

క. తనరుచినిషీకాస్తంబం, బునమలువునఁ బువ్వుఁబోణి పుత్రుని గర్భ
జనితునిఁ బావకసమతే, జుని నల్లన యుజ్జగించె స్రుక్కుచు భీతిన్. 17

తే. జాతమాత్రుఁడై బాలుఁడు సర్వసురల, యొప్పులనుగెల్చెఁదనమేనియొప్పుపేర్మి
నతనిఁ జూచి వేల్పులు విస్మితాత్ము లగుచు,సంభ్రమావేశ మొందఁదజ్జననిఁబిలిచి.

ఉ. సోమునిపట్టియో గురునిసూనుఁడో యీతఁడు దీని యున్నరూ
పేమియుఁ గొంక కీవు ధవళేక్షణ చెప్పు మనంగ సిగ్గునన్
భామిని గీడుమే లొకఁడు పల్కదు దానికి నల్గి తత్సుతుం
డామగువన్ శపించుటకునై కడఁగన్ బరమేష్ఠి గ్రక్కునన్. 19

ఉ. అతని మాన్చి తారఁ గడుఁబ్రార్థన యొప్పఁగ బుజ్జగించి భా
మా తెలియంగఁ జెప్పు మసమానవిభానిధి యైనయీతనూ
జాతుని హేతు వై నతఁడు [1]సత్య మొకానొకఁ డెవ్వఁ డన్న నా
శీతమయూఖుఁ డంచు సరసీరుహలోచన యొయ్యఁబల్కినన్. 20

క. చనుదెంచి సోముఁ డప్పుడు, తనయుఁ దిగిచి [2]కౌఁగిలించి తన్మస్తము మూ
ర్కొనిబుధుఁ డనునామ మతని, కొనరిచె మునిదేవతాసముత్కర మలరన్. 21

వ. బృహస్పతియుఁ దారం గైకొని చనియె సురలు సురజ్యేష్ఠుని వీడ్కొని నిజ
నివాసంబుల కరిగి రట్టిదారుణంబగు గురుదారహరణదురితంబున. 22

తే. రాజయక్ష్మరోగార్తుఁడై రాజు ప్రతిది, నంబుఁ బ్రక్షీణమండలత్వంబు నొంది
తండ్రి శరణంబుసొచ్చిన దయదలిర్ప, నత్రి తత్పాపపరిహార మాచరించె. 23

క. ఆవెరవునఁ గ్రమ్మఱఁగఁ ద, నూవృద్ధి వహించి విధుఁడు నూతనకాంతి
శ్రీవిలసిల్ల జగత్త్రయ, జీవనహేతు వనువినుతి నేకొని వెలిఁగెన్. 24

క. ఈయాఖ్యానము భక్తిం, బాయక చదివినను వినినఁ [3]బాపరహితుఁడై
యాయుర్వర్ధనపుత్ర, శ్రీయుక్తియు దనరి నరుఁడు చెన్నొందు నిలన్. 25

ఉ. సోమతనూజనందనుఁడు సుందరమూర్తి పురూరవుండు ల
క్ష్మీమహిమన్ వెలింగెఁ బరిశీలిత [4]యజ్ఞుఁ డుదాత్తుఁ డార్తర
క్షామణి యుద్ధశౌండుఁడు విచక్షణుఁ డక్షతసత్త్వుఁ డత్యుదా
త్తామలచిత్తుఁ [5]డాత్మపరమార్థవివేకుఁ డనంగ నున్నతిన్. 26

చ. సురలకు లేనియాతనివిశుద్ధగుణంబుల కాత్మ నెంతయుం
గరఁగి వధూజనైకతిలకం బగునూర్వశి తాన వచ్చి ని
ర్భరవిభవోత్సవస్ఫురణభక్తి వరించిన నాదరించి యా
నరవరుఁ డిష్టభోగకలనం జరితార్థగఁ జేసె నుగ్మలిన్. 27

సీ. మందాకినీసరిన్మహితతీరంబుల నందనంబున మేరునగతటంబు
లన్నింట హేమకూటాద్రిశృంగంబుల గంధమాదనశైలకందరములఁ

---

[1] సత్యము. [2] కౌఁగలించి. [3] పాతక. [4] యజ్వుఁడు. [5] దాత్త.

చైత్రరథాంతరస్థలములనలకాపురంబున మఱియు నిర్జరవిహార
లలితదేశము లెన్ని గలిగె నందెల్ల నయ్యింతియుఁ దాను నశ్రాంతకేళి
తే. [1]నెలమిఁ బదియును బదియేను నిరువదియును, నేఁడు నెనిమిదియును బదియేడు నైదు
నేఁడు లోకోక్కచోటఁగా నెంతయేని, గాల ముద్వేగసౌఖ్యాబ్ధి నోలలాడె.
వ. అమ్మహారాజునకు రాజధాని యై భాగీరథియుత్తరకూలంబునఁ బ్రతిష్ఠానం బను
పురంబు సుప్రతిష్ఠంబు లగుగరిష్ఠసంపదల నొప్పారె నంత. 29

### రజియను రాజుచరిత్రంబు సంక్షేపంబుగా నెఱిఁగించుట.

క. ఆయువును సమావసువు దృ, ఢాయువును వనాయువును శతాయువు ననఁగా
నాయూర్వశియం దతనికి, ధీయుతు లుదయించి రధికతేజులు పుత్రుల్. 30
వ. అందగ్రజుం డైనయాయువునకు నహుషుండును వృద్ధశర్ముండును రంభుండును
రజియును ననేనుండు నన నేవురుకొడుకులు పుట్టిరి వారిలో రజికిఁ బంచశతత
నూజులు జనియించి రాజేయులనం బ్రఖ్యాతులయి రాసమయంబున. 31
క. అమరులు నసురలు నీసున, సమరమునకుఁ దొడఁగుచుండి సన్నుతులయి య
క్కమలజు నడిగిరి తమలో, నమరఁగ నెవ్వరికి విజయ మగునని యధిపా. 32
వ. అడిగిన నద్దేవుండు వారి కిట్లనియె. 33
క. ఘోరాయుధకరుఁడై యె, వ్వారికి నై కడఁగి యాహవం బొనరించున్
వీరవరుఁడు రజిభూపతి, వారలఁ ద్రైలోక్యవిజయవైభవ మొందున్. 34
క. ధృతి యుండును రజి యున్నెడ, ధృతిఁ బాయక శ్రీ వెలుంగు ధృతియు సిరియు సం
గత మయినచోట విజయో, న్నతి ధర్మము దాన [2]యమరు నావుఁడుఁ బ్రీతిన్.
వ. ఆరాజు రాహుదౌహిత్రుండు గావున మాతృవంశంబువా రగుటం జేసి దై
తేయు లాతని నాత్మీయసాహాయ్యకంబునకు నభ్యర్థించిన నతండు. 36
క. దివిజులజయించి మిమ్మును, దివిజుల నేనేలువాఁడఁ దెల్ల మిది ప్రియం
బవునే యనవుఁడు నొడఁబడ, కవనీవల్లభునితోడ ననిమిషవైరుల్. 37
వ. మాకు నధీశ్వరుండు ప్రహ్లాదుండ యస్మదీయం బగునుత్సాహం బఖిలంబును దద
ర్థంబ యీసమయంబున కమరు లియ్యకొనినం [3]గొనిరి యే మొల్ల మనిన
ననిమిషు లవ్విధంబునకు నిచ్చగించి యతనికి నింద్రత్వం బిచ్చువారై రంత. 38
మ. వినమత్కార్ముకమేఘముక్తవిశిఖోద్వేలాంబుధారావళిన్
దనుజాంభోజవనీసహస్రముల విధ్వంసంబు నొందించి య
య్యనపాయుండు తదాశ్రయస్థ మగునుద్యద్రాజ్యలక్ష్మిన్ సుధా
శనగేహంబున శాశ్వతంబుగఁ బ్రతిష్ఠాపించెఁ బెంపేర్పడన్. 39
వ. అప్పుడు పురుహూతుండు. 40
క. నీవింద్రుఁడవై తొడఁబా, టీవిధ మగుటను నరేంద్ర యేఁ బుత్రుఁడనై
నీవిభవమునకు యుక్తుఁడఁ, గావలవదె యనిన నట్లకాకని రజియున్. 41

---

1 నైదు నేఁడును నెనిమిది వాఱుఁ బదియుఁ, బదియు నైదును నెనిమిది వరుసతోడ. 2 తనరు. 3 గాని.

వ. దివంబున నుండి దేవేంద్రలక్ష్మి యనుభవించెఁ దత్పుత్రు లందఱు భూలోకంబు విడిచి నాకలోకంబునకుఁ బోయి శతక్రతుండు తోడంబుట్టువగుట నతనిఁ దమలోన నొకని[1]తోడిపాలివానిఁగాఁ జేసి యఖిలరాజ్యంబును దార యాక్రమించి సర్వలోకంబును భుజియించి రట్టిప్రవర్తనంబుల బహుదీర్ఘంబగుకాలంబు గడచె నివ్విధంబున. **42**

క. సిరిఁ బాసి వాసవుఁడు దన, గురుఁ గానఁగ నరిగి యతనిగురుతరచరణాం
బురుహముల కెఱగి [2]యపరి, స్ఫురితము లగుగద్గదోక్తముల నిట్లనియెన్. 43

మ. రజిచే గద్దియగోలుపోయి విభుతాభ్రష్టుండనై క్రమ్మఱన్
రజిపుత్త్రావళి యాక్రమంబున ననర్థంబుల్ పొరిం బైకొనన్
నిజమై యెందును నిల్వనేరక విపన్నిర్ఘాతతం దూలెదన్
సుజనశ్రేష్ఠ యొకింత నాదెస కృపం జూడందగుం జూడవే. 44

క. మదిలో [3]నన్నుఁ దలంచుచు, బదరీఫలమాత్రహవ్యభాగ మనలునం
దొదవించి తేనియును న, భ్యుదయము నేనొందె మూరిఁబోవనె చెపుమా. 45

చ. అనిన నతండు నీవు నరు నక్కట యింతననేల మున్న యీ
పని యెఱిఁగించితేని నశుభంబులు నీదెస చేరనిత్తునే
విను మిటసూడు సర్వమును వేగమె మేలుగ నుద్వహించెదన్
మనమున శంకఁ దక్కు మనుమానము మానుము లేదు భారమున్. 46

వ. అని యతని నాశ్వాసించి విశ్వక్రియాధుర్యుం డగునయ్యాచార్యుండు తదీయతేజోవృద్ధివిధాయియుఁ బరప్రభావపరిభావియు నగునను ష్ఠానంబు నిర్వహించిన.

క. రజిసుతులు కామరోష, ప్రజనితదర్పమున మోహపరులై ధర్మ
త్యజనంబు నేసి సాధు, ద్విజవిద్వేషాదిదురితవృత్తిఁ దగిలినన్. 48

మ. బలముం దేజముఁ దప్పి పోవుటయుఁ గోపం బార జంభారి యు
జ్జ్వలదంభోళిఁ బరాక్రమించి పటు[4]గర్వస్ఫూర్తి నయ్యందఱం
బొలియింపంగఁ దొలంగి పోయె రజి యుద్భూతప్రభావోగ్రుఁడై
బలవిద్వేషిపునఃప్రతిష్ఠ గనియెం బ్రాజ్యస్వరాజ్యంబునన్. 49

క. శతమఖరాజ్యావాప్తి, ప్రతిపాదక మైనయీయుపాఖ్యాన[5]ము వి
శ్రుతమై దీర్ఘాయురరో, గతలును దురితాపగమముఁ గావించు భువిన్. 50

## యయాతిమహారాజుచరిత్రంబు సంక్షేపంబుగాఁ జెప్పుట.

వ. అనిచెప్పి వైశంపాయనుం డిట్లనియె నహుషునకు యయాతియు సంయాతియుఁ బ్రయాతియు ననువారు పుట్టి రందు యయాతి శుక్రపుత్త్రి యైన దేవయాని యందు యదుతుర్వసు లనువారి నిద్దఱను వృషపర్వపుత్త్రి యైన శర్మిష్ఠయందు

1 తోటి. 2 యుపవి. 3 క నిన్ను దలఁచుచు. 4 గర్జస్ఫూర్తి గొ. 5 మను,

[1]ద్రుహ్యానుపూరులననంగా ముప్వురం బుట్టించి యైశ్వర్యంబున ననిమిషేశ్వర
సదృశుండై వెలింగె. 51

చ. అనుపమదివ్యవాహయుత మైనరథంబు సురేంద్రుఁ డాదరం
బున నొసఁగంగఁ [2]గాంచి యిరుమూఁడుదినంబుల సర్వభూతల
మ్మును నతఁ డేలెఁ దత్సుతుఁడు లోనగువంశ్యులెల్ల న
జ్జనపతియట్ల యమ్మహితసాధన నేలిరి పేర్మి యొప్పఁగన్. 52

వ. [3]పెక్కబ్దంబు లట్లరిగినం బారిక్షితుం డగు జనమేజయుండు గర్గతనయుం డగు
బాలుం బ్రమాదంబున వధియించి బ్రహ్మహత్యఁ దగిలి లోహగంధి యగుదేహం
బుతోఁ బౌరజానపదులచేతం బరిత్యక్తుండయి తిరుగుచు శౌనకుం డను మహా
మునినాశ్రయించి యతండు తురగమేధంబు సేయింపం గిల్బిషంబువలనం బాసె
మున్ను పాతకి యైనప్పుడ యాదివ్యస్యందనం బంతర్ధానంబై నిలువక నాకంబు
నకుం బోయిన. 53

క. ఉపరిచరవసువునకు నె, య్యపువెరవున నింద్రుఁ డిచ్చె నత్తే రాచే
దిపతివలన మగధనరా, ధిపుఁడు బృహద్రథుఁడు వడసెఁ దేజం బెసఁగన్. 54

వ. తత్సుతుం డగుజరాసంధు వధియించి భీముండు వాసుదేవున కిచ్చె నట్లు యయాతి
సప్తద్వీపంబులుం దనబాహుబలంబున సాధించి. 55

సీ. [4]పూరోత్తరం బగుపుడమికి [5]నొడయునిఁగను జేసి యదునగ్రతనయు నిలిపె
దక్షిణపూర్వమై తనరుదేశమునకుఁ బ్రభువుఁ గాఁ జేసితుర్వసుని నిలిపెఁ
బశ్చిమోదగ్భూమిభాగముల్ రెంటికి నధిపతులుగ ద్రుహ్యు ననుని నిలిపె
మధ్యమంబై యొప్పుమండలంబునఁ బరిస్ఫుటభూతిగంభీరుఁ బూరు నిలిపె

తే. సకలరాజ్యంబు [6]సుతులకు సత్కరించి, తాను సన్న్యస్తశస్త్రుఁడై తనరువిషయ
భోగములమీఁదితృష్ణ యుపాంగ [7]సుతులఁ, బెంపుశోభిల్లఁబిలిచి సంప్రీతితోడ.

క. తనముదిమిఁ బుచ్చికొని యూ, వన మింతని వేఁడు వేఁడ వారల నర్థిం
చిన నెవ్వరు నీరైరా, జనపతి నలువురకు నిచ్చె శాపము లోలిన్. 57

క. [8]కడపటివాఁ డగుపూరుం, డడుగక [9]మును దండ్రి కాత్మయౌవన మిచ్చెం
గడు సంతసమునఁ గైకొని, యడరెడురాగంబుతోడ [10]నతివలుఁ దానున్. 58

తే. దేవయానసమేతుఁడై దేవచరిత,భూములందుఁ బ్రభూతసంభోగరుచులఁ
బెద్దగాలంబు విహరించి పెరుగుచున్న, కామమున కేమిటను గడ గానలేక. 59

వ. క్రమ్మఱం బూరుపాలికి వచ్చి యతనియౌవనం బతనికి యిచ్చి యాత్మీయంబగు
జరాభారంబు వహించి కామోద్దేశంబు లగువానిం బేరుకొని సుభాషితంబు
లిట్లని యుదాహరించె. 60

1 ద్రుహ్యుండు ననుండు నుఁ బూరుండు నను ముగ్వురిం. 2 గ గల్చి. 3 పెక్కుతరంబు. 4 పూరుని మధ్యమ
భూమికి నధిపుఁగా నభిషేక, మొనరించె నవనినాథు, లేక, పూరుని...నికిరాజుగాన...రించెనధిపుఁడట్లు. 5 నొడయుఁగా నొన
రించి. 6 పుత్త్రుల. 7 ఖాత్మ, జూతు లంతట 8 కడపుట్టువాఁడు. 9 మున్న తగ నాత్మ. 10 నన్నరవతియుక్.

### యయాతిమహారాజు పఠించిన సుభాషితంబులు.

తే. అంగములు కూర్మమెట్లు ప్రత్యాహరించునట్లు కామముఁ[1] దనయందడఁపఁ జాలు
ధన్యచిత్తులానందతత్త్వంబు నొందు, టితరు లెల్లఁ గాలగ్రస్తు లింత నిజము. 61
క. పసిఁడియుఁ బశువులు భామలు, వసుమతి మీఁదఁ గలయంతవట్టు నొకఁడ యిం
పెసఁగఁగ [2]నెవ్వఁడు దనియ విసువఁ [3]దగదె తృష్ణవలన విరతిప్రాప్తిన్. 62
క. సమధికభోగంబులచే, సమయుం గామ మనునది మృషావాదం బా
జ్యమునం దోడ్తో ననలం, బమితంబై యొదవుఁ గాక యాఱునె యెందున్. 63
క. అని పలికి వనంబునకుం, జని దేవీసహితుఁడై యసామాన్యతపం
బొనరించి [4]ప్రసిద్ధం బగు, వినుతపదంబున విభుండు వెలుఁగొందె నృపా. 64
వ. అని యిట్లు పరమపావనం బగు యయాతిచరితం బెఱింగించిన. 65
క. విని జనమేజయవిభుఁ డి, ట్లను నస్మద్వంశమునకు నాద్యుఁ డయినపూ
రునివంశశాఖ లన్నియు, వినవలతుం జెప్పవే పవిత్రచరిత్రా. 66
క. నావుడు నమ్ముని యిట్లని, యావిభునకుఁ జెప్పఁ బూరునాత్మజుఁడు గుణ
శ్రీవిలసితుఁడు ప్రవీరుఁడు, నా వెలసె మనస్యుఁ డతనినందనుఁడు నృపా. 67
వ. అమ్మనస్యునకు నభయదుండును వానికి సుధన్వుండును సుధన్వునకు సుబాహుం
డును సుబాహునకు రౌద్రాశ్వుండునుం బుట్టిరి. రౌద్రాశ్వునకు ఋచేయువు
దశార్ణేయువు కృకణేయువు కక్షేయువు స్థండిలేయువు సన్నతేయువు జలేయు
వు స్థలేయువు వనేయువు వననిత్యుండు ననుపదుండ్రు కొడుకులును రుద్రయు
శూద్రయు భద్రయు మలహాయు దలదయు సులభయు నలదయు సురసయుఁ
జపలయు రత్నకూటయు ననుకూఁతులు పదుండ్రునుం బుట్టి రక్కన్యకలకు నత్రి
వంశోద్భవుండైన ప్రభాకరుం డనుమహాముని భర్త యయ్యె నతండు. 68
తే. రాహునిహతుఁడై యినుఁ డుర్వరాతలమునఁ, బడఁగ వచ్చినఁ బడనీక పరమయశుఁడు
స్వస్తి యగుఁగాత మని పునస్స్వస్థుఁ జేసి, భువనవాసులచే నెల్లఁ బొగడువడసె.
వ. ఆతనికయ్యింతులందు స్వస్త్యాత్రేయు లనుకొడుకు లనేకు లుద్భవించి విప్ర
వంశంబులకుం గర్తలైరి మఱి కక్షేయునకు సభానరపరమంథుచాక్షుషులు
పుట్టిరి సభానరునకుం గాలానలుం డతనికి సంజయుం డాతనికిం బురంజయుం
డునుం బుట్టి రమ్మహీపతికి జనమేజయుండు పుట్టె. 70
క. జనమేజయునకుఁ బుట్టెను, ఘనుఁడు [5]మహాసారుఁ డన జగద్విదితుఁడు త
త్తనయుండు మహాఘనుఁ డా, యనకు నుశీనరతితిక్షు లాత్మజు లిరువుర్. 71
వ. ఆయుశీనరునకు నృగాయయుఁ గ్రిమియు వాయయు దర్వయు దృషద్వతియు
ననుపత్నులేవురయందును వేర్వేఱ క్రమంబున నృగుండును గ్రిమియును నవుం
డును సువ్రతుండును శిబియునుం బుట్టిరి. శిబి సార్వభౌముండై వెలసెఁ దద్వం
శ్యులు శైబ్యు లనఁ బ్రసిద్ధులైరి. నృగునకు యౌధేయు లను పుత్రులు వుట్టిరి.

1 ధృతు. 2 (బడసియుఁ దనియఁడు. 3 వలదా. 4 సిద్ధసేవితవినుతగతుల నవ్యభుండు. 5 మూనరాలు.

నపునకు నవరాష్ట్రంబును గ్రిమికిఁ గ్రిమిలాపురంబును సువ్రతునకు నంబష్ఠవిష
యంబును సుభోగ్యంబు లయ్యె నింకఁ దితిక్షువంశంబు వినుము. 72

క. ధీరుఁడు తితిక్షుసుతుఁడు మ, హారథుఁడు పృషద్ధ్రుఁ డనఁగఁ బ్రాగ్దేశంబుల్
గోరి భుజియించె సుతుఁ డ, వ్వీరవరున కుద్భవించె [1]ఫేనుఁ డనంగన్. 73

క. [2]ఫేనుఁడు సుతపుఁ గనియె న, మ్మానవపతికిని జనించె మానసజనిధై
దానవబలి [3]బలియనఁ జతు, రానను [4]పనికాత్మ యోగహారివిభూతిన్. 74

వ. అతఁడు బ్రహ్మవలన మహాయోగీశ్వరత్వంబుఁ గల్పపరిమాణం బైనయాయువు ననేకవంశకర్తృత్వంబును వరంబులుగాఁ బడసి యంగవంగసుహ్మపుండ్రకళిం గు లనుపుత్రులం గాంచె నయ్యైవురుం దమపేళ్ల నేను జనపదంబులు గావించిరి వారిలోన నంగుండు. 75

క. సుతు దధివాహనుఁ గనియెను, జితశత్రుని దివిరథాఖ్యు సృజియించె నతం
డతనికిఁ జిత్రరథుం డన, నతిరథుఁ డుదయించెఁ బుత్రుఁ డవనీనాథా. 76

వ. ఆచిత్రరథునకు ధర్మరథుండు పుట్టి విష్ణుపదం బనుశైలంబున నధ్వరంబు సేసి సోముని మెప్పించె నాతనికి దశరథుం డనుతనయుండు పుట్టి రోమపాదుం డను నామాంతరంబు[5]నఁ బరఁగె. 77

క. అజనందనుఁ డగుదశరథుఁ, డజితుండు దనకూఁతు శాంత యనుకన్యఁ బ్రియా
త్మజఁ గా నొసఁగఁగఁ గైకొని, సుజనప్రియుఁ డాత్రిలోకసుందరమూర్తిన్. 78

వ. ఋశ్యశృంగునకుం బత్నిగా నిచ్చిన నమ్మహాత్ముండు పుత్రకామేష్టి సేయింపం జతురంగుం డనుకొడుకుం గనియె నాచతురంగునకుఁ బృథులాక్షుండు పుట్టి చంపుం డనుపుత్త్రుం గాంచె వానిపేర నంగరాజధాని యగుచంపానగరంబు గలిగె నట్టి చంపునకు హర్యంగుండు ప్రభవించె. 79

చ. మునిపతి ఋశ్యశృంగుఁ[6]డు ప్రమోద మెలర్పఁగ శత్రు[7]దారణం
బనుసురవారణంబు దనకై నిజమంత్రబలంబు పేర్మి మే
దినికి డిగింపఁగాఁ గొని యుదీర్ణవిభూతిఁ బురందరాదులం
గొనక వెలింగె శాత్రవ[8]విఘూర్ణకఠోరభుజాబలంబునన్. 80

వ. అట్టి హర్యంగునకు భద్రరథుండు పుట్టె నతనికి బృహత్కర్ముండు పుట్టె నాతనికి బృహద్భానుండును నవ్విభునకు బృహన్మనుండు నమ్మహీపతికి జయద్రథుండు నమ్మహీపతికి బృహత్కర్ముండు నారాజునకు విజయుండు నన్నరేంద్రునకు దృఢవ్రతుండు నాజననాథునకు సత్యకర్ముండునుం బుట్టి రిది యంగవంశం బింక ఋచేయువునన్వయంబు సెప్పెద. 81

క. వినుము ఋచేయువుతనయుం, డనఘా మతినారసంజ్ఞుఁ డతనికి మువ్వురుం
దనయులు సుమతియుఁ బృథుఁడును, ఘనుఁ డప్రతిరథుఁడు ననఁ బ్రకాశితతేజుల్.

1 హేముఁ. 2 హేముఁడు. 3 యన నాదతు. 4 పని వాత్మ. 5 నుఁ గలిగె. 6 ఁడను. 7 వారణం 8 విఘూర్ణనఘోర

వ. వారు వేర్వేఱ వంశకర్తలై రమ్ముువ్వుర [1]వెనుక నందనుం డనుకొడుకు ధర్మనే
త్రుండనునామాంతరంబు గలిగి జనియించి దుష్యంతుండు శుష్యంతుండు ప్రవీ
రుండు [2]ఖగుండు ననువారి నలువురం బుత్రులంగాంచె నందు దుష్యంతుండు.

క. స్వీకృతనాగాయుతబలు, శాకుంతలుఁ బడసెఁ భరతు సర్వదమను లో
కైకప్రకాశకీర్తిన, నేకాధ్వరధుర్యు నార్యహితచరితు సుతున్. 84

వ. ఆతనికి ముువ్వురు భార్యలయందుఁ దొమ్మండ్రు కొడుకులు గలిగి మాతృశాప
కలితం బగునాశంబు నొందినం బిదప భరద్వాజుండు యజనంబు సేయింప విత
థుం డను [3]తనయుండు జనియించి. 85

సీ. సుతుల సుహోత్రుఁడు [4]సూహోతగయుఁడు గర్గుఁడు కపిలుం డనఁగొరి కనియె
నేవ్వుర నందులో నిద్దఱు గౌశ్యుండు గృత్స్న[5]మదుండు నాఁ గీర్తిసియు
[6]లాసుహోతకు నొగి నాత్మజులుదయించిరాగృత్స్న [7]మదునకు ననఘకార్తస్న
[8]మదు లనఁ బరగుబ్రాహ్మణులును క్షత్త్రియ వైశ్యులు గలిగి యివ్వసుధఁ బరగి
తే. రగ్రజుండైన కాశ్యున కధికబలుఁడు, ధార్ష్ట్యుఁ డుదితుఁడై సుతుదీర్ఘతపునిఁగాంచె
దీర్ఘతపునకుఁ బుత్రుండు దివ్యమూర్తి, యైన[9]ధన్వంతరిసమాఖ్యుఁ డవతరించె.

వ. ఆధన్వంతరికిఁ గేతుమంతుఁడును నతనికి భీమరథుఁడును బుట్టిరి భీమరథునకుదివో
దాసుం డుద్భవించి నికుంభుండనుమహాత్ముశాపంబున వేయేండ్లు మనుష్యశూ
న్యయై రాక్షసనిలయం బైననిజరాజధాని యగువారాణసి వసియింప నను వు
గాక గోమతీతీరంబున నగరంబు గావించి యుండె. 87

సీ. హైహయదాయాదుఁ డైనభద్రశ్రేణ్యు తనయులు నూర్వురు తనకులంబు
వారలఁ జంపి దుర్వారులై తనుఁ బిన్ననాఁడు గైకొనక యున్మాదలీల
[10]మందల విడిచిన మహనీయతపమున సుతుఁ బ్రతర్దనుఁ డను శూరుఁ బడసి
శత్రులఁ జంపించి శత్రుజిత్తనునామ మాత్మజునకు నిచ్చె నతనిపుత్రు
తే. లలఘుభుజులువత్సుండు భర్గాహ్వయుండు, నందవత్సుఁడు పితృభక్తినతిశయిల్లి
తండ్రి దయనొసఁగఁగఁబుతుధ్వజుఁడనంగఁ, బేరువడసె నెంతయునుసంప్రీతి[11]యలర

వ. మఱియునుం గువలయం బనునశ్వంబు గలుగుటం గువలయాశ్వుం డనియుం
బ్రసిద్ధుండయ్యె నతనికి నలర్కుం డను రాజు [12]ద్భవించి యనేక [13]శత్రుసంక్ష
యం బాపాదించి కాశీపురంబు క్రమ్మఱ నెక్కించి యఱువదియాఱువేలేండ్లు వసు
ధ పాలించె నతనికొడుకు క్షేమకుండును నాతనితనయుండు సునీథుండు నతని
సుతుండు క్షేమ్యుండుఁ దత్పుత్రుండు కేతుమంతుండును దత్పుత్రభవుండు వర్ష
కేతుండును దదీయసుతుండు విభుండు నన వెలసిరి విభునకు నానర్తుండును

1 జనక. 2 అనఘుండు శనఘుండు. 3 తనూజుండు. 4 సుతహోత. 5 వతుండు. 6 లాసుతహోతకు.
7 వరిలిని ననఘ గార్త్స్నస్య. 8 వతులనఁ బుత్రులు బ్రాహ్మణక్షత్రియ. 9 ధన్వంతరిదన్య తనూఖ్యుఁ బుట్టె. 10 మందను.
11 వెలయ. 12 ప్రభవించి. 13 రాక్షస.

నానర్తునకు సుకుమారుండును సుకుమారునకు సత్యకేతుండును జన్మించి రిట్లు
కాశీశ్వరు లైశ్వర్యంబున నెల్లచోట్లం బేరు గనిరి భర్గుం డనువానివలనం
గలిగినవా రనేకులు నిజకర్మభేదంబుల వేర్వేఱ వివిధబ్రాహ్మణక్షత్రియవైశ్య
శూద్రవంశంబులకుం గర్తలై రింక సుహోత్రుసంతానంబు వినుము సుహో
త్రుండు హస్తిం గనియె నాతండు హస్తిపురంబు నిర్మించె నారాజునకు నజ
మీఢద్విమీఢపురుమీఢు లనువారు ముగ్వురు పుట్టి రంత నజమీఢునకుం
గేశినియు [1]నలినియు ధూమినియు ననుభార్యాత్రయంబు గలిగిన వారిలోనం
గేశినికి జహ్నుండు జనియించె. 89

జహ్నునకు గంగాదేవి కూఁతురైన వృత్తాంతము.

సీ. అఖిలరాజన్యుల నాత్మవశ్యులఁ జేసి యైశ్వర్యసామగ్రి యతిశయిల్ల
సర్వమేధం బనుసత్త్రంబు గావించుచుండంగ నభిసంయుక్తి కరుగు
గంగ యాతనిమఖాగారంబుపై వెల్లి వాఁడిచిన నల్గి యద్భుతతపస్వి
యగునమ్మహాత్ముఁ డయ్యపారతరంగిణిఁ గనుఁగొని తగునె యీగర్వ మిట్లు
తే. మూఁడులోకంబులందును ముష్మయోగములఁ, బొలునినునెందు లేకుండఁబట్టికదియఁ
దిగిచి నీరెల్లఁ గ్రోలెద దేవతలకు, నైనమాన్పంగవశమె నాపయినపేర్మి. 90
వ. అనుచుఁ దత్పయఃపానంబునకుం దొడంగిన నతని నఖిలమునివరేణ్యసముదయం
బులు ప్రార్థించి యమ్మహానదిం దదీయదుహితంగాఁ గల్పించి యనల్పం బగు
నయ్యుత్సాహంబు వారించి రట్టి జహ్నుండు శరీరార్ధంబునం దటినీరూపధారి
యైయునయువనాశ్వపుత్త్రి కావేరియందుఁ బుత్త్రు [2]నజితుం డనువానిం గనియె
[3]నజితునకు బలాకాశ్వుండు పుట్టె నతనికొడుకై నకుశికుండు. 91
చ. తనయు మహేంద్రతుల్యవిభవుఁ బొ మహాగ్రియుని గాంతు నంచుఁ జే
ర్చిననియమంబునం దపము సేయఁగ వద్దయు బ్రీతిఁ బొంది యా
తనికిఁ [4]బ్రదీప్తతేజమునఁ దాన తనూభవుఁడై జనించె న
య్యనిమిషభర్త గాధియన నంచితకౌశిక[5]తాగమున్నతిన్. 92
వ. గాధికి విశ్వామిత్రుం డగ్రజుండుగా విశ్వరథుండు విశ్వకృత్తు విశ్వజిత్తు నను
కొడుకులును సత్యవతి యనుకూఁతురుం బుట్టి రాసత్యవతి ఋచీవలన జమ
దగ్నిం గాంచె విశ్వామిత్రునకు దేవరాతప్రముఖు లనేకులు జన్మించి బ్రహ్మ
క్షత్రగోత్రకర్తలై రిది జహ్నువంశంబు. 93
క. విను [6]నలిని యనెడు రెండవ, ననితకు నజమీఢుఁ డధికవైభవుఁ బుత్త్రుం
గనియెను సుశాంతునివరనం, దనుఁ బురుహోతి [7]యనువానిఁ దగఁ బుట్టించెన్.
వ. పురుహోతికి [8]బహ్వాశ్వుండు పుట్టె [9]బహ్వాశ్వునకుం దనయులు ముద్గలుండు
సృంజయుండు బృహదిషుండు యవీనరుండు క్రిమిలాశ్వుండు ననువారు గలిగిరి.

1 నీలియు 2 నలజుం. 3 నలజునకు. 4 బృధుశక్య. 5 శేజుఁ నున్నతిన్. 6 నీలి యనఁగ. 7 ని జతండు
8 బాద్ర్యశ్వుండు 9 నతనికి.

క. జనకుఁడు వీ రేవురు బహు, జనపదరక్షణమునందు [1]శక్తు లనుచుఁ జే
రొక్కనెఁ బాంచాలరఁ బదముల, ననఘా పాంచాలురై రుదగ్రవిభూతిన్. 96

వ తదీయదేశంబులు పాంచాలంబు లనంబరగి వానిలోన ముద్గలునకు మౌద్గల్యుండు పుట్టి నలపుత్రి యైన [2]యింద్రసేనయందు [3]వారస్యుం గనియె సృంజయునకుఁ బంచజనుండును బంచజనునకు సోమదత్తుండును సోమదత్తునకు సహదేవుండును సహదేవునకు సోమకుండునుం బుట్టిరి. 97

క. సోమకునకు నూర్వురుసుతు, లాముష్యాయణులు జంతుఁ డాదిగఁ గీర్తి
శ్రీమహితు లైరి పృషతుం, డామొత్తంబునకు నెల్ల నవరజుఁ డధిపా. 98

వ. పృషతునకుం బుత్రపౌత్రులై ద్రుపదధృష్టద్యుమ్ను లన వెలసిరి మఱియు నయ్యజమీఢునకు మూఁడవభార్యయైన ధూమిని భవదీయపూర్వవంశజులజనని యధికతేజుం డగుతనూజుం బడయుదు నని. 99

క. అనలపరిచర్యయును భో, జననియతి యు[4]పాశ్రయంబు సంధిల్లఁగ హా
యనములు పదివేలు తపం, బొనర్చె నిటు సేయ వశమె యువిదల కనఁగన్.

వ. ఆపుణ్యచరిత్ర పవిత్రకుశసంస్తరణంబునం దగ్నిహోత్రసమీపంబున శయనించి యుండఁ దదీయభర్త తత్సాంగత్యంబు ననుభవించె దానంజేసి ధూమవర్ణుం డయ్యు నత్యంతదర్శనీయుం డగు ఋక్షుండనుతనయుండు జనియించి జనలోకపూజ్యంబగుసామ్రాజ్యంబున రాజిల్లె నట్టిఋక్షునకు సంవరణుండు పుట్టె.

ఉ. క్షాత్రసమగ్రుఁ డైనకురుఁ గాంచెఁ గులైకధురంధరుం జగ
జ్జైత్రవిచిత్రకర్మగుణసమ్మితు నాతఁడు గాఁడె యీకురు
క్షేత్రము సేసె జహ్నుసుత సీమగఁ బూని ప్రయాగదాఁక లో
కత్రయపావనంబుగ నఖండితకీర్తిధనంబు చేకుఱన్. 102

వ. అమ్మహీపతికి మహాధర్మపరిరక్షకుం డగుపరీక్షిత్తు జన్మించె నాజనపతికి జనమేజయుండు [5]శ్రుతసేనోగ్రసేనపూర్వజుండై జననంబు నొందె నాజనమేజయునకు సురథుండును సురథునకు విదూరథుండును విదూరథునకు ఋక్షుండును ఋక్షునకు భీమసేనుండును సుతులై రివ్వంశంబునందు ఋక్షపరీక్షిజ్జనమేజయు లిద్దఱిద్దఱును భీమసేనులు మువ్వురు నని యెఱుంగుము. 103

తే. అనఘ భీమసేనునకు భవ్యప్రతాపుఁ, డగు ప్రదీపుఁ డుద్భవమొందె నతనిసుతులు
ప్రభులు దేవాపిశంతనుబాహ్లికులు త్రి, లోకవిఖ్యాతు లపగతశోకమతులు.

వ. అందు దేవాపి కొండికప్రాయంబునన తపంబునకుం బోయి భార్గవచ్యవనునకుఁ గృతపుత్రుండై దేవతలకు నాచార్యుం డయ్యె శంతనుండు రాజై జాహ్నవియందు భీష్ముని వాసవి యైనసత్యవతియందుఁ జిత్రాంగదవిచిత్రవీర్యుల నుత్పాదించె విచిత్రవీర్యుఁ డనువానికి ధృతరాష్ట్రపాండురాజులు పుట్టి రందు వైచిత్ర

1 ఁజితురు. 2 నీలపుత్రి సం. ప్ర. 3 బభ్యశ్వుం; వధ్యశ్వుస్య. 4 వాఙ్మయంబుం; వాగ్యతుంబు. 5 శ్రుతసేనుండును గ్రసేనుండుభీమసేనుండు జననంబునొందిరందు.

వీర్యుం డగుపాండునిపుత్త్రుండు భవత్ప్రపితామహుం డర్జునుండువంశకరుం డైనయభిమన్యుం గనియె బాహ్లికునకు సోమదత్తుండు పుట్టె సోమదత్తసంభవులు భూరిశ్రవశ్శలశల్యులు మువ్వురు పుట్టిరి బహుశాఖ లైనపూరునిసంతతి యంతయు నెఱింగించితి నింక దుర్వసువంశంబును ద్రుహ్యునిగోత్రంబును ననువు నన్వయంబును గ్రమంబునం బేర్వేఱం జెప్పెద నాకర్ణింపుము. 105

### దుర్వసువంశక్రమంబు సంక్షేపంబుగాఁ జెప్పుట.

సీ. వహ్నిసమాఖ్యు తుర్వసుఁ డాత్మజు[1]నిఁ గాంచెగోభానుఁ డనువహ్నికొడుకతనికిఁ
త్రైసానుఁ డనఁ బుట్టె త్రైసానునకుఁ గరంధముఁ డుద్భవించె నద్ధరణిపతికి
ధుర్యచిత్తుఁడు మరుత్తుఁడు నాఁగ జనియించె సంవర్తయజ్వఁడై చను మరుత్తుఁ
డధిప యాతఁడు గాక యస్యుఁడు సుమ్మి మ్మరుత్తుఁ డపుత్త్రుఁడై రూఢతేజ
తే. భరతజనకుఁడుదుష్యంతు భ్రాతయైన,ఘనునిదిష్యంతుఁగఁ బెంచుకొనియెఁజూవె
యివ్విధమున దుర్వసువంశ మేఁగుదెంచి,బూరువంశకమిశ్రమయ్యెఁ బౌరవేంద్ర.

వ. ఆదిష్యంతునకు [2]గురుధాముండు ప్రభవించె వానికి [3]నాశ్రితుండు పుట్టె [4]నాశ్రితు[3]నకుఁబాండ్యకేరళకోళచోళులననల్వురు గలిగి ప్రత్యేకవంశప్రవర్తులై నిజ నామంబుల జనపదంబులు గావించిరి. 107

తే. [5]దుహ్యునకుఁ దనూభవుండు సేతుఁడు నాఁగఁ
బుట్టె నంగారుఁ డనఁగఁ దత్పుత్త్రుఁ డేచి
ధూతరిపుని మాంధాతునిఁ దొడరి పదియు
నాలుగు నెలలు ఘోరరణం బొనర్చె. 108

వ. పిదపఁ దదీయసఖ్యంబు వడసి మరుభూములకుం బతియయ్యె నతనికి గాంధారుం డనువాఁడు పుట్టి తనపేర గాంధారదేశంబు సేసెఁ దత్కులప్రభులు తురగారోహణకుశలులై విక్రమాదిగుణంబులం బరగిరి మఱియు ననువునకు [6]ఘర్మండను కొడుకు పుట్టె [7]ఘర్మునకు ఘృతుండును ఘృతునకు దుదుహుండును దుదుహునకుఁ బ్రచేతనుండును బ్రచేతనునకు సుచేతనుండును సుచేతనునకుఁ బుత్త్రశతంబు గలిగెఁ దద్వంశ్యు లెల్లను ధర్మవిరహితంబు లగుమ్లేచ్ఛవిషయంబులకుం బతులై రింక యదువంశ విస్తరంబు వివరించెద. 109

తే. యదువునకునందనులు సహస్రదపయోదు,లనఁగఁ గ్రోష్టు[9]నీలాంజనులనఁగ నేవు
రూర్జితులు దేవసన్నిభు లుద్భవించి, రందుఁ బెద్దవాఁ డైనసహస్రదునకు, 110

వ. హైహయుండును హయుండు వేణుహయుండు నన మువ్వురుకొడుకులు పుట్టిరి. హైహయుం దొడంగి ధర్మనేత్త్రుండు కార్తి సహస్రజిత్తుండు మహిష్మంతుండు భద్రశ్రేణ్యుండు దుర్దముండు ధేనుకుండు ననువారు క్రమంబునఁ గలిగిరి ధేను

1 గనియె 2 కరుద్ధామకుండు. 3 నక్రీడుండు. 4 నక్రీడునకు. 5 ద్రుహ్యునకు. 6 ఘర్మం. 7 ఘర్మ.
8 విస్తరం బుపన్యసించెద. 9 నీలాంజకు.

కునకుఁ గృతవీర్యకృతాగ్నికృతధన్వకృతౌంజసు లన నలువురు సంజాతులైరి కృత
వీర్యునకుం గార్తవీర్యార్జునుం డుదయించి. 111

సీ. పదివేలవర్షముల్ పరమదుష్కర మగుతపమాచరించి యుదాత్తతేజు
నత్రితనూజు దత్తాఖ్యు నారాధించి యాతతకరుణఁ గయ్యంబులందుఁ
జేతులు వేయును జెంద నెప్పుడు దుష్టు దండించుమహిమయు ధర్మసరణి
దప్పక పృథివియంతయు నేలుశక్తియు సకలప్రజానురంజనము వెరవు
నిష్టవరములుగాఁ గొని యేకరథిక. మున సమస్తధాత్రీపతులను జయించి
యేడుదీవుల జన్నంబు లేడునూఱు, ప్రగుణవైభవశ్లాఘ్యంబులుగ నొనర్చె. 112

చ. అతని[1]మఖంబులందుఁ బ్రియమంది మహాముని యైననారదుం
డతులమహత్త్వుఁ డర్జునున కన్యులు తుల్యులె యెవ్వరు న్మహా
శ్రుతమున నీగి ధర్మమున శౌరత ధీరత సంయమంబునన్
వ్రతమున నంచుఁ బాడె సురవర్యమునీంద్రసభాంతరంబులన్. 113

క. వినుపంచాశీతిసహస్ర నిరూపితహాయనములు సకలోర్వియుఁ బా
లన సేసి పిదప భార్గవ, ఘనపరశువువలన నతఁడు గనియె విముక్తిన్. 114

వ. అట్టి కార్తవీర్యునకు శూరుండును శూరసేనుండును [2]ధృష్టుండును గృష్ణుండును
జయధ్వజుండును ననఁ బుత్రపంచకంబు వెలసిరందు జయధ్వజుం డవంతీశ్వ
రుండై తాలజంఘుం గనియె నతనికి నూర్వురు వుట్టి తాలజంఘాఖ్యులైరి వారి
లోన వంశకరుం డైనవృషునకు మధువు వుట్టె మధువునకు వృష్ణి యుద్భవించె
నివ్విధంబున యదువువలన యాదవులును మధువువలన మాధవులును వృష్ణి
వలన వృష్ణులు నను పేళ్ల హైహయులు ప్రసిద్ధిఁ బొందిరి యయాతిసంభవు [3]లేవుర
వంశంబు లివి యని వైశంపాయనుండు. 115

క. ఈయదువంశములు విను, ధీయుతునకుఁ [4]గలుగు సంతతియుఁ బ్రాభవముం
శ్రీయును [5]నధికవిభూతియు, నాయువు ననఁ బరఁగుశుభము లైదును ననఘా.

తే. పంచభూతాత్మ మైనప్రపంచ మెల్లఁ, దారయై యొప్పుచున్నయుదారపుణ్యు
లలఘులై పంచవంశ్యులనభినుతింపఁ, గలుగుఁ బంచేంద్రియార్థమాంగల్యశుభము.

### యదువంశక్రమంబు సంక్షేపరూపంబునం జెప్పుట.

వ. ఇంక నఖిలజగత్ప్రసిద్ధుం డగుపురుషోత్తమునకుం బ్రభవస్థానం బైన [7]యదునితృతీ
యపుత్రుం డగుక్రోష్టునన్వయంబు వినుము. క్రోష్టునిపుత్రుండు [8]వృజినీవం
తుండు స్వాహి యనుతనయుం బుట్టించె స్వాహికి రుశంకుండును రుశంకునకుఁ
జిత్రరథుండును బుట్టిరి. 118

క. అతనికి శశిబిందుఁడు వి, శ్రుతవిభవుఁడు శతసహస్రసుదతీదయితుం
డతులితసుతదశకోటి, స్థితికారి జనించె సప్రతిమపుణ్యుఁ డిలన్. 119

1 మఘంబు. 2 వృషుండు. 3 లపూర్వ. 4 గలదు. 5 గీర్తియు. 6 శరసంభవం బిది యభి. 7 యదూత్పత్తియదు. 8 పాఠ.

తే. అన్న రేంద్రునినందను లందఱకును, నాద్యుఁడైనపృథుశ్రవుఁ డంతరుఁ డను
తనయుఁ బడసెనుయజ్ఞుఁ డాతనితనూజుఁ, డుశనుఁ డామహీవిభు నియాత్మోద్భవుండు.

క. ఘనుఁడు [1]శితేపుం డతనికిఁ, దనూజుఁడు మరుత్తుఁ డనఁగఁ దత్ప్రభవుం డ
జ్జనపతి కంబళబర్హిషుఁ, గనియె నతఁడు పుత్రశతముఁ గాంక్షించి తగన్. 121

వ. మహనీయంబు లగుదానధర్మంబు లనేకంబు లనుష్ఠించుచుండం బుత్రశతతుల్యుం
డయి రుక్మకవచుం డనువాఁడు పుట్టి పరాక్రమంబునఁ బ్రసిద్ధి నొంది కవచ
ధనుర్బాణధారు లగువైరుల నూర్వుర రాజుల వధియించి రాజ్యపదంబు సంస్థి
తంబుగా నొందె నతనికిఁ బరాజిత్తనఁ గొడుకుఁ బేరివాఁడు పుట్టె నాపరాజిత్తునకు
రుక్ముండు పృథురుక్ముండు [2]జ్యామఘుండు పాలితుండు హరి యన నేవురు గొడు
కులు గలిగి రందుఁ బాలితహరితు లనువారి నిద్దఱిని దండ్రి యధ్వరంబున మహా
ద్విజులకు దక్షిణగా నిచ్చె రుక్ముండు రాజై పృథురుక్ముం డాప్తుండుగా నుండె.

క. [3]జ్యామఘుఁడు రాజ్య మొల్లక, సామజనిభ[4]గమన యైనశైబ్య దనపురం
ధ్రీమణితోఁ జనుదేరఁగ, శ్రీమహితుఁడు గానఁ దపము సేయఁగ నరిగిన్. 123

సీ. అట్లు ప్రశాంతుఁడై యారణ్యకద్విజవినుతమై యొప్పువర్తనముతోడ
నుండంగ నొకవిప్రుఁ డుత్తమ[5]నృపధర్మకోవిదుం డాతని వివిధములఁ
బోధించి దండంబు పోలదు తపము భూపతులకు నను బుద్ధి వట్టుకొనఁగఁ
జెప్పిన నారాజు చింతించి యన్నలు వొందినసిరి దిక్కు వోవ నొల్ల

తే. కరిగి [6]ఋక్షవద్గిరితటమందు శుక్తి, మతి యనంగఁ బేర్చినపురి [7]నతులశక్తి
నాక్రమించి యచ్చటఁ గుటుంబాధివాసముగ నొనర్చి మహాభుజస్ఫూర్తి యెసఁగ.

వ. ఒక్కరుండును రథం బెక్కి యడియాలంబులో డిపడగ యుల్లసిల్ల నుద్దీప్తచాప
ధరుండై నర్మదయు మృత్తికావతియు ననుమహానదులయుపాంతదేశంబులు
జయించుటకై వెడలిన. 125

ఉ. ఆతని[8]దాడికిం దలఁకి యచ్చటిభూపులరాజు లెల్ల న
త్యాతురులై కళత్రతనయాప్తసుహృద్రథవాజి వారణ
వ్రాతము లుజ్జగించి చెడిపంగఁ దొడంగి రతండు హాసవి
ద్యోతముఖాంబుజుం డగుచుఁ దోలె విరోధిచయంబుఁ గన్కలిన్. 126

తే. అయ్య యమ్మ నన్నుఁ [9]దన యని పిలుచుచుఁ దల్లిబిడ్డ పట్టెఱుఁగక తల్లడమున
బాలవృద్ధదుర్బలులు గ్రుస్సిపడఁగఁ గాండిశీకులైరి దేశములయశేషజనులు.

జ్యామఘుం డనురాజు వనంబున నున్న కన్నియం గొనివచ్చుట.

వ. ఆసమయంబున. 128

సీ. కాటుకకన్నీరు కస్తూరికాపత్రకాంతికపోలంపుఁగాంతిఁ [10]బెనుప
వీడినపెన్నెఱివేణి విచిత్రనవీనాభ్రమై కమ్మవిరులు గురియఁ

---

1 శినేయుం. 2 జ్యామఘుండు. 3 జ్యామఘుఁడు. 4 గమను. 5 నృపకోటి. 6 ఋక్షవత్తటమునయందు, 7 యతుల. 8 ధాటికిం. 9 దన్న. 10 రేఖలకు నొనఁగ.

దూఁగాడుపయ్యెద దోదూయమానమన్మథ వైజయంతికామహిమఁ బడయఁ
గరుపారునెమ్మేను కమనీయచైత్రకోరకితలతాసధర్మతఁ దలిర్ప
తే. వెఱపుసేయుచేఁతలు తన్ను వితతభద్ర, లక్షణంబులై యిట్టు లలంకరింప
నొంటిపడి చిక్కి పోలేక యున్న కన్యఁ, గనియె నొక్కత నట నాజనవిభుండు.
క. కని యోడకు మని చేరం, జని రాజతనూజఁ గా నిజం బరసి యెఱిం
గినవాఁడై మదిలోఁ దన, యనపత్యత సూచి రాగ మతిశయ మొందన్ 130
క. సంతతి లేకున్నను మ, త్కాంతపయి న్వెఱయొకతెఁ గామింపక యే
నెంతయు ధృతి నుండితి నిది, యింతయు విధిఘటన దీని నేను వరింతున్. 131
వ. అని యబ్బాల నరదంబుపై నిడికొని మగిడి తనపురంబునకుం జనుదెంచి యంతి
పురంబు సొచ్చునప్పు డవ్విజయోత్సవంబున. 132
క. కైసేసి తాను సుదతులు, సేసలు వెట్టుటకు శైబ్య చిత్తంబున ను
ల్లాస మెలర్ప నెదుర్కొని, యాసరసిజనయనఁ గనియె నరదముమీఁదన్. 133
చ. కని మది సీసుతో నలుక గ్రమ్మన [1]నుప్పతిలంగ దండు పో
యినపని నాథ నీకు నిటు నెంతయు బాగయి వచ్చె నొక్కతె
న్ననువునఁ దేరిపై నిడుకొనం బదిలంబుగ నుంచి యిమ్మెయిం
గొని చనుదెంచి తేఁ దగుఁ దగు న్నవరక్తులు గారె భూపతుల్. 134
తే. అనిన నాతఁడు భయమున నబల నీకు, దీనిఁ గోడలిఁగాఁ గోరి తెచ్చినాఁడఁ
బార్థివాత్మజ నుత్తమభద్రమూర్తి, నెలమిఁ గైకొను మనిన నయ్యగురుఁబోఁడి.
చ. తనయులు నాకు లేరు మఱి తన్వి తనూజసమేత నీకు లే
దనయము దీనిఁ గోడ లనునట్టివిధం [2]బొకఁ డెద్ది సెప్పు మా
యన విని నీవు గానఁగను నాత్మజు నొక్కని వాని కెంతయుం
బెనుపుగ నిప్పయోజముఖిఁ బెండిలిసేయుదుఁగాక వేడుకన్. 136
వ. ఇట్టిభవిష్యద్భావంబు నిరూపించి యిక్కన్యం దోడ్కొని వచ్చితి నని యతం
డప్పుడప్పడంతికి నొండుత్తరంబు సెప్ప నెరవు గానక యిట్లు పలికిన నల్లన నవ్వ
చు నవ్వామనయన యవ్వరాంగి నంగీకరించె [3]నివ్విధంబునం బరిణయవయస్క
యై యుండ నాశైబ్య కతిపయదివసంబులకు గర్భంబు దాల్చి కొడుకుం గనియె
వానికిఁ దండ్రి విదర్భుం డనుపేరు వెట్టె గారవంబునం బెనిచి కౌమారంబునం
బూర్వజన్మతపోగౌరవంబుకలిమిం గుమారీభావంబు పొలివోవక యున్నయ
న్నాతి నతనికి నుద్వాహం బొనర్చె నదియును స్నుషాభిధానంబున [4]నెందును
వెలసి. 137
క. క్రథకైశికు లన నిద్దఱుఁ, బ్రథితయశులఁ గాంచె రోమపాదుఁ డనఁగఁ బ్ర
థితరిపుని మూఁడౌసుతుఁ, బృథివీసముగుణు రణోగ్రుఁ బిదపం గనియెన్. 138

1 నిక్కటిలంగ. 2 బొక యెద్ది. 3 నిట్లుండం. 4 నయందు; నయ్యెందును.

వ. ఆరోమపాదునకుం బభ్రుండును బభ్రునకు ధృతియునుం బుట్టిరి తత్పుత్రపౌత్ర
పరంపర బహు[1]ముఖంబుల నెగడెఁ గైశికునకుం జేది యుద్భవించె వానివలనఁ
జైద్యాన్వయంబు గలిగె స్నుషాప్రథమపుత్త్రుం డగుక్రథునకుఁ గుంతియుఁ
గుంతికి ధృష్టుండును ధృష్టునకు దాశార్హుండును *దాశార్హునకు వరార్హుండును
బుట్టిరి మఱియుఁ గ్రమంబున వ్యోమజీమూత[2]నికృతులును భీమరథనవరథదశ
రథులును శకునికరంభదేవరాతదేవక్షత్రులు ననఁబడితరంబు లరిగిన. 139

క. మధురవచనుఁ డుదయించెను, మధు వను వసుధావిభుండు మాధవు లనఁగా
నధరీకృతాన్యనృపతులు, సధర్ము లాత్మీయు లాత్మసంజ్ఞఁ దలిర్పన్. 140

క. పురుఁ డన మధునకుఁ బుట్టెం, బురుషాగ్రణి యైనసుతుఁడు పురునకుఁ బుట్టెం
బురుహోత్రుఁ డతని కంగుఁడు, పురుహూతపరాక్రముండు పుట్టె నరేంద్రా.

వ. అంగునకు సత్వతుండు పుట్టెఁ దద్వంశ్యు లెల్లను సాత్వతు లనం బరగిరి సత్వ
తునకు భజమానుండు దేవావృధుం డంధకుండు మహాభోజుండు వృష్ణి యను
పుత్త్రులు జన్మించి రందు భజమానునకుం[3]గ్రిమియును గ్రమణుండును[4]గృష్ణుం
డును దశజిత్తును శతజిత్తుండును సహస్రజిత్తుండు నయుతజిత్తుండు ననం బెక్కం
డ్రు గలిగి పెక్కువంశంబులు గలిగించిరి దేవావృధుండు బహుయజ్ఞకర్తయై
సర్వగుణపవిత్త్రుం డగు పుత్త్రుం బడయుదు నని. 142

క. పర్ణాశనదీతటమున, నిర్ణయముగఁ దప మొనర్ప నెయ్యము మైన
య్యర్ణవగంభీరుని గుణ, పూర్ణతఁ గనుఁగొని ప్రియంబు పుట్టినమదితోన్. 143

వ. అమ్మహాతరంగిణి పరమమంగళం బగునంగనారూపంబున నాభూపాలు వరియించె
వారికి బభ్రుండు పుట్టె నట్టితండ్రికిం గొడుకునకు జగంబులయందు. 144

తే. దేవసన్నిభుండు దేవావృధుండు దూ, రమున వినిన[5]యజ్ఞరమ్యపదము
లరయఁ జేరి చూచినప్పుడు బభ్రుని, గుణము[6]లనఁగఁ గీర్తిఘోష మెసఁగె. 145

తే. అఱువదియు నాఱువేలు నా నమరుసంఖ్య
గలుగుపురుషులు మును ముక్తిగలుగువారు
వారు పొందినగతియ దేవావృధుండు
బభ్రుఁడును బొంది రండ్రు సద్బ్రహ్మవిదులు. 146

వ. మహాభోజుండు మహాధర్మశీలుండై బహుయజ్ఞంబులు బహుదక్షిణంబులుగా
నొనర్చి యపరిమితసువర్ణగోదానంబు లనుష్ఠించి బ్రాహ్మణభక్తి నిర్వహించి గర్వి
తారాతిదళనంబునం బరమక్షాత్త్రంబు జైత్త్రంబు గావించి వెలసె నతనివంశంబు
రాజులు మృత్తికావతీతీరభూము లేలి మార్తికావతు లనం బెంపొందిరి వారి
లోన శ్వఫల్కుం డత్యంతసమాఖ్య వడసె నతనికి నక్రూరచిత్రకులు పుట్టి రక్రూ
రునకు సుదేవోపదేవులు చిత్త్రకునకుఁ బృథువిపృథు లాదిగాఁ బెక్కండ్రు కొ

1 విధంబుల. 2 బృహతులును. 3 కృమియు. 4 ధృష్టుండును. 5 యట్ల. 6 గరఁగ.

* దాశార్హునికొడుకు వ్యోముఁడు గాన గది తప్పు, వ్యోముని విడిచినఁ బరిగణనము తప్పు.

డుకులును శ్రవణశ్రవిష్ఠ లనుకూఁతులుం గలిగిరి మఱి యంధకునియన్వయంబు వినుము కుకురుండు భజమానుండు [1]శుచి యనువార లంధకప్రసూతులు వారియందుఁ గుకురునకు ధృష్టుండు పుట్టె ధృష్టునకుఁ బుత్రపౌత్రులయి కపోతరోముండును దైత్తిరుండునుం గడచిరి తైత్తిరునకుం గొడుకును మనువుండు ను నై పునర్వసుండును నభిజిత్తుండునుం బరగిరి. 147

క. అభిజిత్తునకు మహాయశుఁ డభిమానసమున్నతాత్ముఁ డాహుకుఁ డనఁగాఁ
బ్రభవించె ననుజరైయె జగ, దభినుత యాహుకి జనించె నవనీనాథా. 148

అంధకవంశక్రమంబు సంక్షేపంబుగాఁ జెప్పుట.

వ. ఆయాహుకి యవంతీశ్వరనకుం బత్ని యయ్యాహుకుండు సర్వవంశప్రదీపకుం డై బంధుజనంబు నాత్మసమృద్ధివిభవోజ్జ్వలంబుగాఁ [2]బెనిచి యనంతగజతురంగపరివార మగు రాజ్యలక్ష్మి యేకభోగ్యంబుగా నుల్లసిల్లె. 149

సీ. ఆతనికిఁ గాశికా జాత్మజయందు దేవప్రభునిభులు దేవకుఁడు నుగ్ర
సేనుఁడు ననఁగఁ బ్రసిద్ధులు పుట్టి రా దేవకునకు నోలి దేవవంతుఁ
[3]డన సుదేవుఁ డనంగను నుపదేవుం డన దేవరక్షితుఁ డన దీప్తభుజులు
కొడుకులు నలువురు కూఁతులు దేవకియును శాంతి యును దేవయును సుదేవ

తే. యును ననఁగ దేవరక్షితయును మఱియు వృక, దేవియును నుపదేవియును శ్రీవిశాల
లైనశ్రీదేవులే యన ననుపమాన, సరసమూర్తులు జనన మొందిరి క్రమమున.

వ. ఉగ్రసేనునకుఁ గంసుఁడు జ్యేష్ఠుండుగాఁ గ్రమంబున న్యగ్రోధుండును సునాముండును గుహ్యుండును [4]శంకుండును భూమిపుఁడు రాష్ట్రపాలుండు సుతనుండు ననాధృష్టుండు సారసుండు పుష్టిమంతుం డనఁ [5]దొమ్మండ్రు కొడుకులును గంసయుఁ [6]గంసవతియు సుతనువు రాష్ట్రపాలికయు [7]గుహ్యాయు నన నేవురుకూఁతులుం బుట్టిరి. 151

క. ఈకుకురువంశకీర్తన, మాకర్ణించిన మనమ్మునందు నిలిపినం
జేకుఱుఁ బ్రజాసమున్నతి, శ్రీకలితం బైనసుచిరజీవన మొదవున్. 152

వ. అంధకద్వితీయపుత్రుం డైనభజమానునకు [8]విదూరథుండును విదూరథునకు శూరుండును శూరునకు శమియు శమికిఁ బ్రతిక్షత్రుండును బ్రతిక్షత్రునకు హృదికుండునుం బుట్టిరి హృదికునకుఁ గృతవర్మపూర్వజుండుగా శతధన్వ దేవార్హులు జనియించి రివ్విధంబున సత్వతతనూజు లైనభజమానదేవావృధమహాభోజాంధకులయన్వయంబులు సెప్పంబడియెఁ గడపటివాఁ డైనవృష్ణివంశంబు ప్రశంసించెద. 153

క. విను గాంధారియు మాద్రియు, ననఁగా వృష్ణికిఁ బురంధ్రు లందు[9]మొదటి యా
లనఘుఁ గనియె [10]మిత్రవివ, ర్ధనుని సుమిత్రుని నమిత్రదళనధురీణున్. 155

---

1 శమీకుండు బలబర్హిషుండు నను. 2 జేసి. 3 డన నల యుపదేవుఁడన వసుదేవుండు నన. 4 శంఖుం. 5 బదురు. 6 కంకవతియు, 7 గంకయు. 8 విడూరథుండు. 9 దొలుత. 10 మిత్రవివర్ధనునన.

వ. మాద్రికి యుధాజిత్తుండు దేవమీఢుండును [1]ననమిత్రుండును ననువారు పుట్టి రందు దేవమీఢునకు శూరుండు పుట్టె. 155

క. శూరోత్తముఁ డగుశూరుఁడు, మారిష యనుపత్నియందు మహనీయగుణో
దారు వసుదేవు దేవా, కారుఁ గనియె నిర్వికారగౌరవపరమున్. 156

ఉ. ధీనిధి యుత్తముండు వసుదేవుఁడు పుట్టినయప్పు డంబరం
బానకదుందుభిధ్వనితమై కురిసెం గుసుమప్రవర్షముం
దానన చేసి యాగుణసుధాముఁడు మానవ[2]నాథ భూషణుం
డానకదుందుభిస్ఫుటసమాఖ్య వహించె జగత్ప్రసిద్ధిగన్. 157

తే. పిదప వసుదేవుఁ డనుపేరఁ బేర్చుకాంతి, నప్ర[illegible] యొప్పుటనతిశయిల్లె
నతనిజననంబునకుఁ బ్రీతి నందె నెందు, జగమస్థావరాత్మకసకలజగము. 158

వ. ఆవసుదేవునకు ననుజులయి దేవభాగుండు దేవశ్రవుండు ననాదృష్టి యనువారు మొదలుగాఁ దొమ్మండ్రు బహుసంతతులం బడసిరి తత్సంతానంబులలోన దేవభాగునకుం బుత్త్రుం డగునుద్ధవాచార్యుండు బుద్ధితత్త్వంబున నింద్రాచార్యుతోడం బురుడించె మఱియుం గౌశికుండు సుమిత్రుండు మొదలుగా నెందఱేనిఁ బ్రఖ్యాతు లయిరి పృథుకీర్తియు శ్రుతదేవయు శ్రుతశ్రవయుఁ బృథయు రాజాధిదేవియు నన నేవురు చెలియండ్రు గలిగిరి వారిలోన. 159

సీ. శూరుఁడు పౌరానిచుట్ట మాకుంతిభోజునకుఁ దాఁ గుంతినాఁ దనయ గాఁగఁ
బృథ నిచ్చె నాయమ ప్రథితతేజుం డగుపాండుని భర్తగాఁ బడసి ధర్మ
మారుతశక్రాశ్వినీమహితాంశజన్ములఁ గనియెఁ బాండవుల నఖండయశుల
శ్రుతకీర్తి [3]వృద్ధశర్ముఁడు గరూశాధీశువల్లభయై దంతవక్త్రుఁ గాంచె

తే. వినుశ్రుతశ్రవ చైద్యుఁడు విగతరోషుఁ, డైనదమఘోషుఁ డుద్వాహమైయుదగ్ర
నరిభటాభీలు శిశుపాలు నాహిరణ్య, కశిపుతేజోంశసంభవుఁ గలుగఁజేసె. 160

వ. శ్రుతదేవకుం గేకయేశ్వరువలన నేకలవ్యుండు పుట్టి నిషాదులలోనం బెరిగె రాజాధిదేవి రహావంత్యు లగువిందానువిందులం బ్రభవించె వసుదేవునకు బాహ్లీకపుత్త్రి యైనరోహిణి ప్రథమపత్నియై బలభద్రుం డాద్యుండుగాఁ గ్రమంబున సారణుండు శరుండు దుర్దముండు [4]శమనుండు శ్వభ్రుండు పిండారకుండు [5]కుశికుండు గదుండు ననుకొడుకులం జిత్ర యనుకూఁతుంగాంచె నాచిత్రయ సుభద్ర యనుపేర నెగడి కురువంశవర్ధనుం డయినయర్జునుం జెందె. 161

ఉ. దేవకి యాదిగాఁగ వసుదేవుఁడు దేవకుకూఁతు లందఱన్
దా వరుసన్ వివాహమయి తామరసేక్షణు నాద్యు నచ్యుతున్
దేవకియందుఁ గాంచె జగతీవర తక్కినవారియందుఁ దే
జోవిదితాత్ములం గనియె సూనులఁ బల్వుర నాగదాదులన్. 162

క. బలదేవుఁడు రేవతియం, దలఘుబలుని సుతుని నుల్ముకాహ్వయుఁ గనియెన్

1 శరిత్రులకు. 2 లో. 3 వృధుకీర్తి. 4 మదనుండు. 5 శిశిరుండు.

లలనలు మఱియు నతనికిం, బలువురు మదిరాదు లర్థిఁ బడసిరి సుతులన్. 163

వ. కృష్ణునకు రుక్మిణీప్రముఖు లయినదేవు లెనమండ్రును మఱియుం బదియాఱు వేలునూర్వురుం గలిగిరి వారియందు లక్షయునెనుబది[1]వేవురు గొడుకులు పుట్టి రందఱకుఁ బ్రద్యుమ్నుండు పెద్దవాఁ డయ్యె మఱియుఁ జారుదేష్ణసాంబాదు లనేకులు ప్రసిద్ధులయి తనర్చిరి. 164

తే. అనఘు వృష్ణికనిష్ఠనందనుఁడు పుణ్య, శీలుఁ డనమిత్రుఁ డాత్మజు శినిసమాఖ్యుఁ [2]గాంచె సత్యకుఁడు దయింౘెఘనుఁడు శినికి, సత్యకునకు సాత్యకి పుట్టె సత్యయశుఁడు

వ. అతనికి యుయుధానుం డనునామంబు ముఖ్యం బై యుండెఁ దద్వంశ్యులు శైనేయు లనం బరగిరి మఱి యుధాజిత్తువంశంబు మెఱయ ననిమిత్రుండు జనియించె ననిమిత్రునకు నిఘ్నుం డనువాఁడు పుట్టె నిఘ్ననకుఁ బ్రసేన సత్రాజిత్తులు పుట్టిరి. 166

## సత్రాజిత్తు సూర్యు నారాధించి శమంతకమణి సంపాదించుట.

క. సత్రాజిత్తు విమలచా, రిత్రమునకు నాత్మలోనఁ బ్రియ మంది తగ న్మిత్రుం డయ్యె ద్రిభువన, [3]మిత్రుఁడు మిత్రుండు కృప నమిత్రధ్వంసీ. 167

వ. అట్టిసత్రాజిత్తు సముద్రతీరంబుననిలిచినియతుం డై పదునొకండుదినంబులు సూర్యు నారాధించినం బ్రసన్నుం డై యద్దేవుం డతనికి మేలు సేయుతలంపున నం బెంపారుమూర్త్యంతరంబు ధరియించి తదగ్రభాగంబున నిలిచిన నతనికిఁ బ్రణతుం డై వివిధవాక్యంబులఁ బ్రస్తుతించి. 168

తే. దేవ నీవు నభంబున నేవిధమున, వెలుఁగు దట్లు దురాలోకవిపులమూర్తి నిచ్చటికిని విచ్చేసితి రెట్లు నిన్నుఁ, గన్నులారఁగఁ గని మేలు గాంచువాఁడ.

వ. అనుటయు సూర్యుండు నగుచు నిది యొక్కరత్నంబు స్యమంతకనామధేయంబు కంఠావలంబి యైనన త్తేజంబువలన నతిసౌమ్యం బయ్యెను మదీయరూపంబు నీకుం దేఱిచూడ రాకున్నది యట చూడు మనుచు నది పుచ్చి యతనికినలుతం బెట్టి వరంబు వేఁడు మని పలికిన. 170

క. అతఁ డమ్మణి యీఁగియ యభి, మతవరముగ నడుగుటయును మార్తాండుఁడు న ట్లు తగంగ నిచ్చి యంత, ర్హితుఁ డయినఁ బ్రమోద మాత్మ నెసకం బెసఁగన్.

వ. మగుడి సత్రాజిత్తు ద్వారకానగరంబున కరుగు దేరం గని యెల్లవారును విస్మయ సమ్మోహాసంభ్రమంబులం గమలనాభుపాలికిం బోయి. 172

క. దేవర దర్శించుటకై, తా వచ్చుచు నున్నవాఁడు తపనుం డిదె తే జోవిసర మెసఁగ నన విని, యావిభుఁ డల్ల నగి వార లందఱతోడన్. 173

వ. అతని నర్కప్రసాదలబ్ధరత్నుం డైనసత్రాజిత్తుం గా నెఱింగించె నట్లు సనుదెంచి సరోజినీ[4]బాంధవసఖుండు సుఖంబున నున్నంత. 174

---

1 వేలు. 2 గరిమ. 3 మిత్రుఁడు యన మిత్రుని శమిత్రుని భేది. 4 సఖు.

ఉ. నిచ్చలు నమ్మహామణి వినిర్మలకాంచనరత్నభారముల్
వొచ్చెము లేక యెన్మిది ప్రభూతముగాఁ గురియున్ ధరిత్రిఁ దా
నెచ్చట నుండె నచ్చటికి నేయుపసర్గము నేభయంబు నే
యచ్చికయున్ జనింపక సమంచితసుస్థితి నిచ్చు నిచ్చమై. 175

మ. అది దామోదరుఁ డుగ్రసేనునకు నొయ్యం జేర్పఁగాఁ గర్జమున్
మది నూహించుచు నుండుఁ గృష్ణుఁ డడుగన్ మానోచితుం డివ్విభుం
డిది యీకుండను రాదు వేఱొరుల కే నెట్లిత్తు నంచుం బొరిన్
దదనుధ్యానము సేయుచుం దలఁకు సత్రాజిత్తుఁ డెల్లప్పుడున్. 176

వ. కృష్ణుండును గులంబులోనం [1]గలహంబు పుట్టునని తలంచి తాను శక్తుం డయ్యును గొననొల్లక యయ్యై ప్రసంగంబులం గోర్కి సన్నవాఱం బలుకుచుండఁ జుట్టంబు లందఱు నెఱింగి యుండుదు రిట్లు సత్రాజిత్తు జనార్దనునివలన శంకించి య మ్మాణిక్యంబు ప్రసేనున కిచ్చె [2]నదియును నశుచి యైనవాఁడు దాల్చినం దనగుణంబులు సూపక ప్రాణాపద నొనర్చు నత్తెఱం గయ్యిరువురు నెఱుంగ రంత. 177

సీ. ఆప్రసేనుఁడు తురగారూఢుఁడై మహావిపినదుర్గంబుల [3]వేఁటలాడ
నొకసింహ ముగ్రమై యుఱికి గుఱ్ఱము నాతనిఁ జంపి బలుఁగండ యనుతలఁపునఁ
గ్రమ్మ రత్నము నోరఁ గబళించునంతలో నేతెంచి మృగపతి నెలుఁగుఱేఁడు
జాంబవంతుఁడు మహాసత్త్వుండు వధియించి యమ్మణి గైకొని సమ్మదమునఁ

తే. జని బిలంబు ప్రవేశించి తనతనయుఁడు,శిశువుసుకుమారుఁడనువానిచేతికాడ
మానికంబును నిచ్చె నమ్మాడ్కి నవధిఁ, జనిననారాజసుతుబంధుసముదయంబు.

క. మృగయాతత్పరుఁడై చని, మగుడండు ప్రసేనుఁ డేమిమాయయొ రమ్యం
బగుమణి[4]కై యేపాపులు, దెగిరో ప్రాణమున కేమి తెఱఁ గిఁక ననుచున్. 179

వ. ఇవ్విధంబు కృష్ణకృత్యంబ కా నోపు నని యొండొరులతోడ నొయ్యనొయ్యన [5]పలుకుచుండం గర్ణపరంపరం బరివాదంబు ప్రకటం బగుటయు లోకవేది యగు నయ్యాదిపురుషుం డాకీడు మాన్చుకొనుటకై యెవ్విధంబున నైనం బ్రసేను చావు చేటరసెద నని చుట్టంబులు వినం బలికి యాప్తులు వెరవరులు నగుపరి[6]చరులుం గొనిచని వింధ్యంబు ఋక్షవంతంబు ననుపర్వతంబులు గ్రుమ్మరి యొక్క ప్రదేశంబున. 180

మ. బలవత్సింహచపేట[7]పాటితతనుప్రభ్రష్టభూషాంబరా
కులకేశప్రకరుం గరస్ఖలితఖడ్గు న్ముక్తపల్యాణసం
వలితగ్రీవవికీర్ణకేసరమృతాశ్వప్రాంతసంస్థున్ రజః
కలుషశ్మశ్రుముఖుం బ్రసేనుఁ గనియెం గ్రవ్యాదసంవేష్టితున్. 181

వ. కని తదీయశరీరంబున నమ్మహారత్నంబు కానక యనతిదూరంబునఁ బడియున్న సింహశవంబు నాలోకించి యచ్చోట ఋక్షపదంబు లుపలక్షించి సర్వాపేక్ష

1 కలహ. 2 నది యశుచి 3 వెంటఁదిరుగ. 4 కైపాపాత్ములు. 5 ముసుకు. 6 జనంబులు. 7 వటిష.

ణీయం బగుమణికిం గలగౌరవంబు నూహించి యయ్యెలువునడుగులజాడ బిల
ద్వారపర్యంతంబు ననుసరించి వచ్చిన సహచరవర్గంబు నిలిపి బిలంబు సొచ్చి కొం
తదవ్వుపోయి జాంబవత్పుత్రునకు ధాత్రి యొనరించు బుజ్జవంబులయందు. 182

క. వీరుఁ బ్రసేను వధించె వృ, గారి యదియు జాంబవన్నిహత మయ్యె మహో
దార మగురత్న మిదె సుకు, మారక నినుఁ జేరె నేడ్వ మాను మ యింకన్.

వ. అనునెలుం గాకర్ణించి రయంబున. 184

క. అంతర్బిలమున కేఁగి య, నంతద్యుతినూత్న మైనయారత్నము నం
తంతఁ గని కదియుటయు మది, నెంతయు భయ మంది దాది హృదయంబడరన్.

వ. కావవే యని పలుక నయ్యార్తరవంబునకు జాంబవంతుండు బఱతెంచి. 186

మ. అతనిం గాంచి యుదగ్రకోపమున బాహాబంధురవ్యూహనో
ద్ధతిమై దాఁకినఁ గృష్ణుఁడుం [1]బటుభుజవ్యాఘాతనిర్ఘాతసం
పతనాక్షీలబలంబునం దొడరె నిబ్భంగిన్ రణం బేకవిం
శతిసంఖ్యాకలితాహముల్ హరికి ఋక్షస్వామికిం జెల్లఁగన్. 187

వ. యాదవేశ్వరునియనుచరు లక్కట నేఁడెనిమిదిదివసంబులు గాచికొనియుండి బల
దేవానుజుండు బిలాంతరంబు వెలువడఁ డయ్యెఁ బ్రాణంబులతో నున్న నిన్నాళ్లే
ల తడయు ననుచుం జేటు వొచ్చి మగుడిపోయి కృష్ణుండు నిహతుం డయ్యెనని
చెప్పిన. 188

క. శోకించి చుట్టములు పర, లోకవిధులు నడుప నిర్విలోపత విహితా
నేకతిలపిండదానము, లాకృష్ణున కట యొనర్చె నాప్యాయనమున్. 189

వ. దానం జేసి యతండు సత్త్వహానిం బొందక యెప్పటియట్ల యుండె జాంబవంతుండు
నిరాహారత్వంబుకతనను బ్రబలసంప్రహార[2]భేదంబులవలనను బలహీనుండై
యోటువడి యద్దేవ నకు సవినయప్రణామం బొనర్చి. 190

మ. సురగంధర్వభుజంగ [3]మద్యచర రక్షోముఖ్యులు స్నిదెసం
బరిభావం బొనరింప నోప రని మద్భావంబునం దోఁచె నె
వ్వరు తిర్యగ్భవు లైనమాదృశులు దేవా నిన్ను మత్స్వామి దా
శరథిం బ్రాప్తపునస్సముద్భవునిఁగా శంకించెదం జెప్పవే. 191

క. అనిన నగుచు నవ్విభుఁ డా, యన కాత్మావతర[4]ణంబు నఖిలము నెఱిఁగిం
చిన నాతఁడు భక్తిసమ, ర్చనలు దగ నొనర్చె నధికసమ్మోదమునన్. 192

వ. తదీయకరతలస్పర్శనంబున నాయతసమరశ్రమంబు నుజ్జగించి ఋక్షేశ్వరుండు.

క. తనకూఁతు జాంబవతి నాఁ, జనుకన్నియఁ దెచ్చి యిచ్చె సస్నేహత న
వ్వనజేక్షణునకు నతఁడును, వనజాస్యఁ బరిగ్రహించె వాంఛ [5]యొలర్పన్. 194

1 బ్రతి. 2 ఘోరంబునను. 3 ముఖ్యవర. 4 భంగియు. 5 యొలర్పఁ.

**శ్రీకృష్ణుఁడు జాంబవతిం బరిగ్రహించి నిజపురంబునకు వచ్చుట.**

వ. అట్లు కన్యారత్నంబు నివేదించినయనంతరంబ శ్యమంతరత్నంబును సమర్పించినం బ్రణతునిచేతిది గొనఁ దగనిదైనను బరివాదపరిహారార్థం బయ్యర్థవిదుండు గైకొని చరితార్థుండై జాంబవతిం దోడ్కొని పురంబున కరుగుదెంచిన. 195

ఉ. పౌరులు బంధుమిత్త్రులును భాగ్యఫలంబులు నేఁడు మాకు నిం
డారఁగఁ బండె నచ్యుతుఁ డపాయ మొకింతయు లేక యిమ్మెయిం
జేరె జగంబు లన్నియును జేకుఱ నేలితి మంచు సమ్మద
స్ఫారతఁ దృళ్లియాడి రెలప్రాయము వచ్చినయట్లు వృద్ధులున్. 196

క. సకలయదువృష్ణిభోజాం, ధకసభయును వినఁగ శౌరి తనవృత్తాంతం
బొకటేనియుఁ దప్పక యుండఁగ, నసుటిలమతిఁ దెలియఁ జెప్పె సాశ్చర్యముగన్.

వ. శ్యమంతకమణియు సత్త్రాజిత్తున కిచ్చె నివ్విధంబున మిథ్యాభిశంసనశమనంబు గావించికొని గోవిందుం డందఱు నభినందింప జాంబవతి నంతఃపురంబు భూషణం బుగా నునిచెఁ బ్రాక్తరత్నం బైనయాప్రసేనానుజన్ముండు. 198

క. లేని ప్రయి వెట్టితిమి హరి,పై నక్కట దీని కిదియ ప్రాయశ్చిత్తం
బైనది యని తననందన, నానతుఁడై సత్యభామ నతనికి నిచ్చెన్. 199

వ. అక్కుమారిక నక్రూరకృతవర్మశతధన్వప్రముఖు లగుయాదవు లెందఱేని నెప్పుడు నడుగు చునికిం జేసి వాసుదేవుని కిచ్చుట దమకు నత్యంతంబును నవజ్ఞతగా నెక్కించుకొని సత్త్రాజిత్తు శత్త్రుంగాఁ దలంచుచుండుదు రయ్యందఱు నొక్కనాఁడు తద్విషయం బగు[1]మంతనంబున నుండి శతధన్వున కిట్లనిరి. 200

మ. మన మెల్లం దన[2]తోఁటిమంచితన మాత్మం గోరి కోరంగఁ గై
కొన కాకృష్ణునిసొమ్ముఁ జేసె ఖలుఁడై కూఁతుర్ సహింపంగ వ
చ్చునె [3]యీపాడి విచార [4]మేమిటికిఁ దుచ్ఛుర్ వీనిఁ ద్రుంగించి యెం
దు నలభ్యం బగుమానికంబు గొని సంతోషింత మంతర్గతిన్. 201

చ. ఎఱుఁగనివాఁడ పోలె హరి [5]యివ్విధి యూరక చూచె నేని లే
దుఱక మనంబులోనఁ బగ యూఱడుచందమ యైనఁ జేర్చి యం
దఱమును నొక్కఁడై కలసి దప్పఁగఁ బాయుద మెవ్వ రెక్కడే
నొఱగినవారి కెల్లఁ దగ నోర్తము నిశ్చయ మిట్లు దీనికిన్. 202

వ. అనిన నతండు నవ్విధంబున కియ్యకొనియె జనార్దనుండు జతుగృహదాహనంబు నఁ గుంతీనందనులు మ్రంది రనువార్త వినిన తాను బరమార్థవేది యయ్యును దుర్యోధనుబుద్ధికి నిజంబు గావించుటకై వారణావతంబునకుఁ బోవుటయు రంధ్రాన్వేషి యగుటం జేసి. 203

**శతధన్వుఁడు సత్త్రాజిత్తుం జంపి శ్యమంతకమణి నపహరించుట.**

తే. అలఘుచరితు సత్త్రాజిత్తు నర్ధరాత్రి, సుప్తుఁడై యుండ వధియించి లుప్తధర్ముఁ

1 శ్యమంతకరత్నంబు మనంబునఁ నుంచి. 2 తోడి. 3 యీపాడి; యీ చింత. 4 మేఁటికి నలంచక. 5. యిప్పని.

డైన శతధన్వుఁ డతనియనర్ఘదివ్య, వినుతమాణిక్యరాజంబు గొనుచుఁ జనియె.

సీ. తండ్రిఁ జంపినఁ గడుఁ దలఁకి యత్యంతవేగము గల గుఱ్ఱాలఁ గట్టినట్టి
తేరెక్కి చెచ్చెర వారణావతమున కరిగి యాతెఱంగు నారాయణునకు
సర్వంబు నెఱిఁగించె సత్యభామాదేవి వాసుదేవుండు నవ్వామనయన
మనసులో నున్నయుమ్మలికయు మానెడుపంతంబుమాట లొక్కింత కొఱఁత

తే. వడక యుండంగఁ [1]బలికి యప్పడఁతిఁ గొనుచుఁ
బురికిఁ జనుదెంచి యేకాంతమున హలాంకు
[2]తోడఁ దలపోసి శతధన్వుఁ దునిమి యతని
చేతిరత్నంబు గొనుపని సేయఁ దలఁచె. 205

వ. ఇట్లయ్యిర్వురుం గూడి కీడొనర్ప నుద్యోగించు తెఱువ యెఱింగి శతధన్వుండు వారితోడి[3]పోరికిఁ బెనుప్రాపై నిలుచునట్లు కృతవర్మ [4]నడుగం బోయిన నతం డియ్యకొనక బలదేవవాసుదేవులదెస విరోధంబునకుఁ [5]దానొనర్పమి దెలియం బలికె నక్రూరుం గలపికొనువాఁడైన నతండు. 206

మ. [6]అసురీహారమృణాళహంసము [7]మహేంద్రాంతఃపురీకర్ణప
త్రసమున్మీలనమూలశిల్పి [8]గుమతధ్వాంతార్కబింబంబు దు
ష్ప్రసహం బెవ్వనిచక్ర మట్టిహరికిం బ్రత్యర్థినై నిల్వఁగా
వసమే యెంతటివానికిన్ వెఱతు నివ్వైరస్యముం బూనఁగన్. 207

వ. ఏ నతనిశరణాభిలాషకుండ దోషాచరణంబునకు నెట్లు గణంగుదు [9]వెఱంగనయి మున్ను మీతలంపునం గలసితి నవి యన్నియు నప్రయోజనం[10]బు లనిన శతధన్వుం డట్లేని నాకు నిక్కడ [11]నన్యుండు రక్షకుండు లేఁడు తొలఁగిపోయెద నీ వీయలభ్యరత్నంబు దాఁప వలయుఁ బ్రాణంబుపయి వచ్చునంతటి పోరామియుం దుసు నెవ్వరికి నెఱింగింప కుండునది యని యొడంబఱచి యతనిచేతి కిచ్చి యాప్రొద్ద పురంబు వెలువడి పూర్వోత్తరదిశాభిముఖుండై. 208

**శతధన్వుఁడు కృష్ణునకు వెఱచి తురగారూఢుండై పాఱిపోవుట.**

క. తనకు నొకనాఁట శతయో, జనములు పనుహృదయ మను లసత్తురగనితం
బిని గలిమి దాని నెక్కి ప, వనసమగతిఁ జనియె మనసు [12]వడఁకఁగ భీతిన్. 209

ఉ. అంత నెఱింగి శౌరియు సహాగ్రజుఁడై రథ మెక్కి యయ్యప
క్రాంతుని వెన్నడిం దగులఁగాఁ దనపోయెడిదవ్వు వోయి తా
నంతటఁ బోవలేక మృతి[13]బొందె హయాంగన భోజవర్యుఁ డు
న్భ్రాంతతఁ బాదచారి యయి పాఱె విదేహపురంబుచేరువన్. 210

క. కనుఁగొని కృష్ణుఁడు బలదే, వున కిట్లను హయములకు నెవ్వ లగు గడు వెసం
జన నిచ్చుట గావున నీ, వనఘా కొనిరమ్ము రథము నల్లన వెనుకన్. 211

---

1 వాడి 2 తోడ. 3 పోరునకు. 4 నొడఁబఱుప. 5 నొడఁబఱుప 6 అసురవ్రాత. 7 సురేం. 8 గుముద. 9 ఖణింగురునయ్యా. 10 బనిన. 11 నుండుమనుదక్షుండు. 12 వణఁకఁగ. 13 నంధి.

University of Hyderabad LIBRARY Acc. No. ...... Dated 4-9-87 Hyderabad 500

తే. విగతవాహనుఁ డైనయవ్విమతుఁ డొప్పు,కోలది ¹నెల్లకఁ [illegible] ముట్టి
పట్టికొనియెద ననిన నబ్బలుఁడు నట్ల, కాక యన డిగ్గ [illegible] కంసరిపుఁడు.
క. కొంతదడ వరిగె వెనుకొని, యంతటఁ గడు నలిగి యాతఁ [illegible] న
త్యంతక్రోధంబున మది, ²శాంతింపక తునియవైచెఁ ³జక్రము చేతన్. 213
వ. ఇట్లు తల ద్రుంచి శతధన్వుం జేరఁబోయి.
క. తలయును నురయు నొడలును, దలుగా శోధించి చూచి తత్తనువున న
వ్విలసితరత్నము గానఁడ, హలధరుఁడును గూడ వచ్చె నంతటిలోనన్. 214
వ. అతం డవ్విధం బతనికిం జెప్పి శతధన్వవధంబు వితథం బయ్యె ననుపలుకు పలికిన
నది బొంకనుతలంపునఁ గటకటంబడి బలుండు. 215
తే. ⁴అకట తృష్ణ యెట్టిదియొ నీయట్టివాఁడు, నిస్సరో యింతమాత్రకు నిట్టిఁడయ్యెఁ
బలుకు లేటికి నీతోడి భ్రాతృధర్మ, మింక నింతియ చాలు నీయిచ్చఁ జనుము.
వ. అని యతనిశపథవాక్యంబులు విశ్వసింపక సాంత్వనంబులు గైకొనక యిమ్మాయ
లేనెఱుంగనియవియె యుడుగుమని పాసి యొక్కరుండును మిథిలాపురంబునకుం
జని జనకరాజుచేత సత్కృతుండయి తత్సదనంబున నుండె వెన్నుండును సైన్య
సుగ్రీవమేఘపుష్పవలాహకంబు లనురథ్యంబులు గల యాదివ్యరథంబుతోడ
మగుడి ద్వారవతీపురంబునకు వచ్చె నక్కడ. 217
క. వైదేహపురనివాసు న, హోదుర్దమసత్త్వ సాత్వతాగ్రణి ఘును దా
మోదరపూర్వజుఁ గానం, గా దుర్యోధనుఁడు వచ్చి కడు వినయమునన్. 218
వ. సవిశేషార్చనాతోషితుం గావించి యతం డాచార్యుండుగా గదాకౌశలం బంత
యుం దుది ముట్ట నభ్యసించు నంతఁ గొంతకాలంబునకు సుగ్రసేనాదియాదవ
వృద్ధులు రత్నంబు కృష్ణునకుం జేపడమి లెస్సగా నెఱింగి పోయి బలభద్రున
కవ్విధంబు దెలిపి యతనిం దోడ్కొని చనుదెంచి రనంతరంబ. 219
సీ. అక్రూరుఁ డమ్మేటి సమ్మహారత్నంబు దనకు వచ్చిన ననుదినము గురియు
పసిఁడియు మణులు నల్పంబు నాత్మోపభోగమునకుఁ గొనక దానములు ధర్మ
ములు హుతంబులు బంధుపూజనంబులు నూర్జితములుగజరపుచుఁ దనరియొందు
నతులితంబై దానపతి యనుపేరు ప్రఖ్యాతి నొందఁగ నిత్యయజన మొకఁడ
తే. కృత్యముగ నిష్ఠతోడ దీక్షించియుండె, నఱువదియు రెండు నేఁడు లిత్తెఱఁగుతోడ
నెడప కెపుడును మారియు నపఁగె వఱపు, లుడిగె భద్రంబు వర్తిల్లుచుండె నుర్వి.

అక్రూరుఁడు విడిచిపోవుటవలన ద్వారకయం దుత్పాతంబులు పుట్టుట.

వ. అనఁడును నొక్కతఱిఁ బదియబాంధవు లగుభోజులు శత్రుఘ్నుం డనుయాదవు
వధియించిన. 221
తే. కలఁకపుట్టి యాదవులలో నిలువననువు, గాక తానుజుట్టలుఁ దోలఁగంగఁ జనియె
నమ్మహాత్ముఁడతనిపోక యాదిగాఁగ, బుట్టెబహుదోషములుయదుపురమునందు.

1 నెల్లనుఁ. 2 చింతింపక. 3 చక్రము. 4 అక్క.

వ. అట్టియనావృష్టిమారిదవాగ్ని వ్యాధ్యాద్యుపద్రవంబులుసూచి వృష్ణి[1]ప్రముఖులు దమలోనం జింతించునెడ వసుదేవనందనుండు. 223

క. మున్నెన్నఁడు లే దొక్కట, యున్నయునికిఁ బెక్కుకీళ్లు గ్రమ్ముగ ను
త్పన్నములై పూనక యి, ట్లున్నవిధమునకు నిమిత్త మూహింపఁ దగున్. 224

వ. ఎయ్యది యేని నొక్కటి లేక యిట్లేల యగు ననిన నందఱుం దనుకులవృద్ధుం డతని కిట్లనియె. 225

క. జననుత విను మక్రూరుని, జనకుండు శ్వ[2]ఫల్కుఁ డున్న జనపదమున సం
జనితంబులు గా వెన్నఁడు, ననుపమదుర్భిక్షమారకాది భయంబుల్. 226

వ. కాశీశ్వరుదేశంబునం దవగ్రహపీడ పాటిల్లినం బెద్దలు సెప్ప నతండు[3]శ్వఫల్కుం బ్రార్థించి తోడ్కొనిపోయి యద్దురితంబులఁ బాపికొనియెఁ దొల్లి యాకాశ్యపత్ని గర్భిణియై సముచితసమయంబునఁ బ్రసవింపక పండ్రెండేండ్లు చూలు మోచిన నచ్చెరువు నొంది యవ్విభుండు నిజప్రభావంబునఁ దద్గర్భంబు గూఁతురుగా నెఱింగి తల్లి మీఁతల్లికిం గ్లేశంబు సేయక వెడలుము భవదీయవదనావలోకనంబున నన్నుఁ గృతార్థుం జేయవలదే యనినం గడుపులో నున్నకన్య తండ్రిం జెర్కొని.

క. అనుదినమును నేఁ డాదిగ, ననఘా యొక్కొక్క మొదవు నవనిసురున కి
చ్చిన నింక వత్సరత్రయ, మున కేను జనింతుఁ జేయుము మదీప్సితమున్. 228

వ. అనిన నట్లకాక యని యయ్యనుష్ఠానంబు విధంబునడప నుక్తకాలంబునం గన్నియ పుట్టిగోప్రదానప్రసూత యగుటం జేసి గాందిని యనుపేరు గాంచి క్రమంబునం బెరిగి పెండ్లిప్రాయంబున నున్నదిగావున నన్నాఁతి నశ్వఫల్కుండు దనకుం బరమోపకారిఁ గాన నాతం డొసంగె నట్టిశ్వఫల్కునకుం బుట్టిన నన్నరనాథుండు పరమోపకారి యైనయాశ్వఫల్కునకు నొసంగె నట్టితండ్రికిం బుట్టిన కొడుకునకుఁ బితృప్రభావం బెట్టును లేకుండునే యక్రూరుం డసాధారణగౌరవోదారుం డట్లు గావున. 229

క. ఆతఁడు దొలఁగిన నెంతయు భీతికిఁ బట్టయ్యె నియ్యె నిట్లు పృథివి దగదు ని
త్యాతిశయగుణుని దెస నొక, చేతావన్మాత్రమునకు నెగ్గు గణింపన్. 230

వ. అనినం దద్వచనం బంగీకరించి రథాంగధరుండు తదపరాధంబు సైరించినవాఁడయి యుగ్రసేనానుమతంబున నక్రూరు రావించిన నుపప్లవం బంతయుం బ్రశాంతం బయ్యె నంతం గృష్ణుం డొక్కనాఁ డంతర్గతంబున. 231

## శ్రీకృష్ణుఁ డక్రూరునిచేత నున్న శ్యమంతకరత్నంబు బయలుపఱుచుట.

సీ. ఘనుఁడు [4]శ్వఫల్కునితనయుఁ డక్రూరుండు తండ్రిప్రభావంబు తాను జూపె
నను డల్పపు హేతువు నరయ ననల్పంబు గలదు దుర్భిక్షాదికలుషశాంతి
యందుఁ గారణ మొక్కఁ డాస్యమంతకరత్న మున్నది యాతనియొద్దఁ దప్ప
విడి యమ్మహామణి కీదృశాద్భుతభూతి గలుగుట విందు మీఁ యలఘుశీలుఁ

1 ముఖ్యులు. 2 ఫల్కు. 3 శ్వఫల్కుం. 4 శ్వఫల్కు.

తే. డోలి నొకజన్న మొనరించియొండు క్రతువు, దోనతోడఁ గెడునసదృశదానగరిమ
[1]యొకపడకయుండఁ జలిపెడు నింతవ్యయము, సేయనేమెఱుఁగనిసిరి[2] చెందెనెందు
వ. అని యూహించి సమస్తయదువృష్ణిసమూహంబున నొంకుకార్యంబు పేర నతనిం బిలిపించి. 233
క. ఆపనికిఁ దగినసరసా, లాపంబులఁ గొంతసేపు లాలితమృదుగో
ష్ఠీపరిణతుఁడై పదపడి, యాపురుషోత్తముఁడు నగుచు నబ్భోజవిభున్. 234
వ. దానపతీ యని సంబోధించి యల్లన యిట్లనియె. 235
చ. సకలజగంబు[5]లందుఁ గడుసారము నాఁ దగునుజ్జ్వలశ్శ్యమం
తకమణి నీకు నిచ్చె శతధన్వుఁడు నీవును డాఁచినాఁడ వి
య్యకుటిలకర్మ మోర్వఁగలయంతటికిన్ హిత మేను నాత్మ దీ
నికిఁ గడు సంతసిల్లితిఁ నిక్క మెఱుంగుదు మంత యొప్పుడున్. 236
క. నీయొద్దనుండుటయు విను, మాయర్థం బగుటఁ జేసి మది నెఱిఁగియు నుం
డేయదియును బలుకము భవ, దీయమహత్త్వంబు బహుమతిం జూపుటన్.
వ. ఈరాహిత్యమేయుండు రత్నవిషయంబై నయవిశ్వాసంబువలన మాదెసం బ్రస
న్నుండు గాకుండు నట్టిదుశ్శంక నంగీకరింపం జేయం జిత్తంబునకు సమాధానం
బెప్పుడు లేక యున్నారము మాకుం బ్రియంబుగా నమ్మణిశ్రేష్ఠం బివ్వరిష్ఠవిచా
రుండు [4]మాకుం జూపవలయు ననుటయు నక్రూరుం డానారాయణునకు సవిన
యంబుగా నిట్లనియె. 238
క. శతధన్వుఁడు నా చేతికి, నతులితమణి డాఁప నిచ్చి యరుగుట గల దే
నతిదుర్భర మవ్వస్తువు, సతతక్లేశమున మోచి జరపితి దినముల్. 239
తే. దాని కిచ్చిననేమగునో కొక్కొ యొకయుఁ డగుటయు భక్తి నిచ్చెద నపుడ యేను
నేఁ పడుగు నెట్లి యడుగు నన్నీరజాక్షుఁ, డనుచు గోరుదు భవదీప్సితార్థకృతికి.
క. ఇదె కైకొను మమ్మణి నీ, మది వలసినవారి కిమ్ము మమ్మధికసుఖా
స్పదహృదయులఁ [6]జేయుము దగ, నవభిమతచరిత్ర యనుచు సంప్రీతిమెయిన్.
వ. తనకట్టినచీరకొంగున నున్నముడి[7]యూడ్చి కాంచనసంపుటంబు దెఱచి సభామ
ధ్యంబు మాధ్యందినార్కతేజోవిరాజితం బగునట్లు గావించువిరాజితప్రభావిసరం
బున నసమానం బగునమ్మాననీయరత్నంబు నయ్యదురత్నంబునకుం దట నివేదిం
చిన నత్యంతలోచనీయం బగుతదీయవైభవంబున. 242
సీ. బలదేవుఁ డిది నాకుఁ బద్మనాభునకునుఁ బొత్తుల సొమ్మని బుద్ధి సేసె
సత్యభామ మదీయజనకునిసడసినయర్థంబు తనుఁ జేరు నని తలంచె
నగ్రజుఁ బ్రియురాలి నాత్మ[8]జూడక కృష్ణుఁ డొక్కింతవడి గోర్కి నుడిల[9]కొనియె
సకలయాదవులును సంస్పృహాలోకనస్మేర[10]విస్మిత రసస్తిమితులైరి

1 యొదవకుండఁగఁ జలిపెడు. 2 యే యితవిశి. 3 నందు. 4 గింకిం. 5 మాడుపోం. 6 శుభా. 7 దీయందగు.
8 లికిచి. 9 దలంచి. 10 కొనఁగ. 11 నిక్కము.

తే. వృష్ణివరుఁ డంత నాభోజ[1]వీరవరున, కనియె ననఘు యారత్నంబు నాత్మశుద్ధి
కెల్ల చుట్టాలకును నిది యింత సూప, వలసె నింతియ నాదైనవాంఛితంబు.

వ. దీనికిం దాలధ్వజుండును నేనును సత్యభామయు నష్టాల మన్యులకుం బనిగాదు సకలకాలశుచులును సంభృతబ్రహ్మచర్యులును నగుసుజనులచేత ధార్యమాణంబై యిమ్మానికంబు నిజంబు నిజప్రభావంబుఁ జూపుం గావున నే మెవ్వరము నింత [2]నియమంబున కోర్వము సర్వగుణసంశుద్ధభావుండవు నీవ తదీయధారణయోగ్యుండవు నీక యిచ్చితి ననిన నట్లకాక యని సంతసిల్లి. 244

క. ఆరత్నము గైకొని య, క్రూరుం డతిమొదలుగాఁగఁ గొంకక సాలం
శౌరముగ బయలుమెఱసి యు, దారతఁ దేజంబు మిగిలెఁ దపనుఁడ పోలెన్.

తే. జలజనాభుమిథ్యాభిశంసనవిముక్తి
యైనయిక్కథ చదివిన ననుదినంబు
వినినఁ జదివిన సడిలేక జనులు సర్వ
దోషరహితులై యెందు నొందుదురు శుభంబు. 246

క. అని వైశంపాయనుఁ డ, త్యనుపమయశుఁ డగుపరీక్షిదాత్మజునకుఁ జె
ప్పినపుణ్యకథన మఖిలము, [3]ననతారివిదారి దారుణాసివిభాసీ. 247

శా. కాంతాఖేలనపుష్పబాణ కరుణాకల్యాణ విజ్ఞానవ
చ్చింతాస్వీకృతశౌరి [4]సత్కృపమఖశ్రీప్రీతగీర్వాణ దు
ర్దాంతోదగ్రశరాసనప్రథితవిద్యాద్రోణ వాణీధురీ
ణాంతర్వాణిజనార్చితోజ్జ్వలగుణా యానమ్రవిద్వద్గణా. 248

క. రామాయణహరివంశ, శ్రీమన్మధుర [5]ప్రసంగ సిద్ధ చిరయశ
స్సామర్థ్యకరణ[6]నిపుణా శ్రీమల్లచమూవరేణ్యసేవితహృదయా. 249

మాలిని. సుజనభజనదుష్టస్తోమనిర్మర్దకామా
త్యజనచతురవృత్తిస్థాపనోద్దీపితా[7]ర్థా
యజనముఖసుకర్మప్రాభవాభంగకీర్తి
ధ్వజ కలియుగకృష్ణా దానకేళీ సతృష్ణా. 250

గద్యము. ఇది శ్రీశంకరస్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానంద సౌందర్య ధుర్య శ్రీసూర్యసుకవిసంభవ శంభుదాసలక్షణాభిధేయయెఱ్ఱయనామధేయ ప్రణీతంబైన శ్రీహరివంశంబునంబూర్వభాగంబునందుఁదృతీయాశ్వాసము.

1 విభున కిట్టు లనియె. 2 నియతి. 3 ననయము నానందదనిస్మితాస్యం దగుచుఁ. 4 సవసార్చి. 5 ప్రబంధసేవ.
6 వితర్య 7. ర్థిప్రజనసముఖకర్మ.

# పూర్వభాగము-చతుర్థాశ్వాసము.



శ్రీసంభావితవక్షో
భాసురమణిహారకిరణపరిచయచతురో
ల్లాసమృదుహాస యవిరత
భూసురగృహరచితహేమ ప్రోలయవేమా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నట్లు విచిత్రోపన్యాసవిశారదుం
డైనవైశంపాయనువాఙ్మయం బభినందించి జనమేజయుం డతని కిట్లనియె. 2

సీ. యదువంశసంజాతు లగుభూపతుల నెల్లఁ బరిపాటితో వింటిఁ బరమపురుషుఁ
డగుశౌరి సేసినయట్టియాశ్చర్యంపుఁబనులు సవిస్తరఫణితిఁ జెప్ప
నన్నియు విన వేడ్క యయ్యెడు నద్దేవుప్రకృతి యెయ్యది యేవిధంగి వచ్చి
మర్త్యుఁడై పుట్టె నమర్త్యులు గొలువంగ సురలోక మేలుచు సురవిరోధు

తే. లాత్మశౌర్యనిరాకృతులై యొదుంగఁ
బరఁగు పరమేశ్వరుఁడు విశ్వభర్త యకట
కష్టతర మైనమనుజసర్గంబుఁ జొరఁగ
నెవ్విధంబునఁ దనమది నిచ్చగించె. 3

క. దేవత లాదిగఁ గలభువ, నావాసుల నెల్లఁ గాచునధికుఁడు ధరణీ
గోవ్రులఁ గాచె నితం డను, నీవెడమాయపుఁ [2]ప్రసక్తి యేల భజించెన్. 4

క. పదునాలుగుజగములు దన, యుదరంబున [3]జతనుపడఁగ నునుచుమహాత్మో
విదుఁ డోకమానవభామిని, యుదరంబున నెట్లు డంగి యుండె [4]మహాత్మా. 5

శా. లోకం బంబుధి ముంచి యెంతయు నిరాలోకంబుగాఁ జేసి ని
శ్శోకుండై చతురాస్యజన్మగృహమై శోభిల్లుపద్మంబు నా
భీకాసారమునం దలిర్పఁగఁ గడుం బెంపారుసర్వాత్ముఁ డే
యాకాంక్ష న్వసుదేవసూనుఁ డనువేషం బూని సింగతిన్. 6

వ. మఱియు నప్రమేయప్రభావుండై యాకాశంబు మొదలయినభూతంబులం గలి
గించి భూతతన్మాత్ర లుపాదానంబుగా సోమాగ్నిమయంబు లగుశుక్రశోణిత
విహితంబులై పొడముశరీరంబులు ప్రాణముఖసమీరణంబులఁ జేష్టించువెరవు

1 జలుంగ. 2 ప్రసిద్ధినేల. 3 జతన. 4 గృతాత్మా.

సూత్రించి కళాకాష్ఠాదులచేతం బరిగణితం బైనకాలచక్రంబు యుగమన్వంత
రపరార్ధరూపంబునం [1]బరివర్తించుచు నుత్పత్తిస్థితిసంహారంబులకుం దా నొక్క
రుండ హేతువై పవిత్రంబులకు నుత్తమపవిత్రంబును దపంబులకుం బరమతపం
బును వినయంబులకుం బ్రకృష్టవినయంబునుం దేజస్సులకు నత్యంతతేజస్సును
గతులకు నుదాత్తగతియును ధర్మంబులకు సేతువు నధర్మంబులకు నఘాతంబును
వేదంబులకు వేద్యంబును బోధంబులకు బోధ్యంబునుం బ్రాప్తులకుం బ్రాప్యంబు
నగునవస్తు వతండ యన వెలుంగుసర్వజ్ఞుండు నిసర్గజరామరణవిహ్వాలం బగుదే
హంబు నుద్వహించుడ యత్యద్భుతం బవ్విధంబు నాకుం దెలియ నుపదేశింపు
మనినం బరీక్షిత్తనయునకుం బారాశర్యశిష్యుం డిట్లనియె. 7

క. నీ వడిగినయీయర్థము, భూవర కడుంగడిఁది దురవబోధం బైన
న్నా విన్న తెఱంగున నీ, భావ మలర విస్తరింతుం బరిపాటిం దగన్. 8

తే. విష్ణుమాహాత్మ్యకథనంబు వినుట కిట్లు
బుద్ధి జనియించె [2]నెంతయుం బుణ్యతముఁడ
వీవు హరిలీలఁ గీర్తింప నిప్పు డొదవెఁ
గాన నేను గృతార్థుండఁ గౌరవేంద్ర. 9

మ. విను సర్వంబును దానయై జగము లావిర్భావదుర్భావముల్
తనయం [3]దొందఁగ నొందుఁ బొందక యచింత్యం బప్రమేయంబు నాఁ
జనురూపం బనిరూపణీయవిశదేచ్ఛం గ్రాల వెల్గొందు ని
త్యనిరాలంబుఁ డనాద్యుఁ డచ్యుతుఁడు చిత్సత్యాత్ముఁ డత్యున్నతిన్. 10

క. యజ్ఞాకారుఁడు విష్ణుఁడు, యజ్ఞేశుఁడు యజ్ఞసత్క్రి[4]యార్చితుఁడును స
ర్వజ్ఞుఁడు యజ్ఞఫలప్రదుఁ, డాజ్ఞాప్రభుఁ డఖిలమునకు నను నాగమముల్. 11

చ. అనఘ సహస్రపాదుఁడు సహస్రభుజుండు సహస్రవక్త్రలో
చనుఁడు సహస్రమస్తకుఁడు సర్వమహీవియదంతరాత్మభా
సనదురపేక్షతేజుఁ డజశంకరశక్రసమస్తదేవతా
మునిమనుధాతృముఖ్యబహుమూర్తిమయుండు ముకుందుఁ డొక్కఁడున్. 12

వ. అట్టిమహామహిమ గలదేవుం డొక్కొక్కకాలంబున [5]జగంబుల కుపద్ర
వంబు వుట్టినచోట్లను బృథివికి భరం బైనపట్లను సాధులకు బాధలు గదిరిన
యెడలను ధర్మంబులకుం జలనం బెలసిననెలవులను విచిత్రంబు లగుజన్మంబు
లం బచరించి లోకస్థితి నిర్వహించు నతనియవతారంబులు మున్నైనయవియు
నింక నయ్యెడునట్టివియును సహస్రసంఖ్యంబులు వానిం బురాణవిదు లెఱుం
గుదు రేనునుం గొన్ని కీర్తించెద. 13

ఉ. లోకము [6]సర్వముం జలములోన మునింగి హతప్రకాశమై
యాకుల మైనచో యుగసహస్రసమం బగుకాల మాత్మవీ

1 బ్రవర్తిలుచు. 2 గావునన్. 3 దుందగ. 4 యాచక్యర్చ్యుఁడు. 5 లోక. 6 లన్నియున్.

ర్యాకమనీయసుప్తి నలరారి ప్రబుద్ధత నొంది ఫుల్లనా
భీకమలంబునం గనియెఁ బెంపుగ నచ్యుతుఁ డాచతుర్ముఖున్. 14

వరాహావతారంబు సంక్షేపరూపంబుగాఁ జెప్పుట.

వ. ఇది పౌష్కరం బనునవతారం బాసమయంబున మధుకైటభు లనుదానవులు
సమరోన్ముఖులై తొడరిన సమయించి యద్దేవుండు దీప్తం బగు తేజంబున వెలింగె
మఱియుం గల్పాదియం దమ్మహాప్రభావుండు భవ్యశ్రుతిచరణంబును యూప
దంష్ట్రంబును బ్రాయశ్చిత్తనఖంబును జిత్యాముఖంబును వహ్నిజిహ్వంబును గ్ర
తుజానుకంబును దక్షిణాహృదయంబును నాజ్య[1]నాసికంబు నుపాకర్మోష్ఠంబును న
హోరాత్రలోచనంబును వేదాంగశ్రవణంబును సామస్వనంబునుం దర్భరోమం
బును బ్రవర్గ్యావర్తభూషణంబును బ్రహ్మశీర్షంబును హవ్యకవ్యవేగంబును వివి
ధచ్ఛందోమార్గంబును బ్రాగ్వంశకాయంబు నగుయజ్ఞవరాహరూపంబు ధరి
యించి. 15

సీ. క్రొవ్వాఁడికోఱలనువ్వంపుమెఱుఁగుల విలయాంధకారంబు వెలరువాఱ
ఘురఘురధ్వనులు నిర్భరముగఁ బర్విన నెలసి బ్రహ్మాండంబు లెదురు మ్రోయ
మునుమించి నిడుమోర మొంచి దూఁటిన మహా[2]జలధిపూరము తల కెడవుగాఁగఁ
దోరంపుగొరిజలత్రొక్కున నొక్కలెల్ల నలిగులిగ్గయి సర్పనాథుఁ డోదుఁగ
తే. నేలపాతాళములఁ[3]గ్రిందియిఱుకుగొంది, కరిగితోయార్తయైయున్నధరణిఁ జూచి
మొగము[4]దాఁపుగ నిచ్చినిద్దృఢశక్తి, గరిమగడలొత్తఁగా నెత్తెఁ గిరివిభుండు. 16

వ. ఇట్లెత్తి సప్తసాగరసప్తద్వీపసప్తమహీధరవిభాగవిభాసిత యైనయమ్మహీదేవి మర
ల నమ్మహాతోయమధ్యంబునఁ బదిలంబుగా నునిచె నిది వరాహావతారంబు నార
సింహం బగునవతారంబు వినుము. 17

చ. దితికొలుపుట్టి దైత్యకులదేవత దైవతలోకదుస్సహో
ద్ధతభుజుఁ డాహిరణ్యకశిపుస్ఫుటనాముఁ డనామయాకృతిం
గృతయుగవేళఁ జేసె గతకిల్బిషుఁడై తప మూర్జితక్షమా
[5]స్మృతిధృతిశాంతిదాంతిముఖసిద్ధగుణంబుల మేటి పేఁ దనన్. 18
తే. పదునొకండువేలేఁడులు బ్రహ్మచర్య, నియతి దప్ప కమ్మెయి ఘోరనిష్ఠ [6]నడప
నబ్జభవుఁ డాతనికి మెచ్చి హంసయుక్త, వరవిమానంబుతో సురోత్కరము గొలువ.

క. చనుదెంచి వేఁడుము వరం, బని పలికిన నున్న దాఁకి సాష్టాంగముగా
వినతి యొనరించి యంజలి, జనితోత్తంసముగ శిరము సమ్మై యొప్పన్. 20

వ. అసురేశ్వరుం డఖిలసురాసురయక్షరక్షోగంధర్వభూతపిశాచోరగమనుష్యతిర్య
క్కులవలనను శైల[7]పాదపశస్త్రంబులచేతను నార్ద్రశుష్కాదులచేతను దనకుం
జావు లేకుండను ఋషిశాపంబులు దన్నుం[8]బొరయకయుండను సూర్యసుధాకర

1 నాసాబు. 2 జలధిపూరము తలకు. 3 క్రిందని. 4 దాపుగ. 5 స్థితి. 6 (గడప. 7 వారి. 8 జోరక.

దహనసలిలగ్రహనక్షత్ర[1]దిగ్భ్రామ్యధికారంబులు దానకైకొని నడపను శక్ర
వైవస్వతవరుణధనాధ్యక్షపదంబులుఁ దనసొమ్ములై [2]యుండను గామక్రోధమద
ప్రముఖంబులు తనపంపు [3]సేసి వర్తింపను నభ్యర్థించిన నట్ల యొసఁగి బిసరుహాస
నుండు నిజలోకంబున కరిగిన. 21

చ. తలఁకి నిలింపు లందఱు పితామహుఁ గానఁగఁ బోయి దేవ నీ
వలన వరంబు లిట్లు గని వాలినదైత్యుఁడు మమ్ము నింక నే
కొలఁదుల నైఁచునే కరము గొందలపెట్టక యెట్లు గావునం
దలఁపు మొకింత శాత్రవవధంబువిధంబును లోకనాయకా. 22

వ. అనినం బరమేష్ఠి వారి నుపలక్షించి. 23

చ. అసుర తపంబుపేర్మి యిటు లారయ వచ్చిన నెమ్మెయి న్వరం
బొసఁగక పోవరాదు వినుఁ డున్నతిమై నిటమీఁద వాఁడు న
నయ్యసదృశనిష్ఠురక్షణ ఫల మనార్యముగా భజియించుఁ బుణ్య మె
ల్ల సమసిపోవఁగాఁ జెడు బలం బఱె విష్ణుపరాక్రమంబునన్. 24

క. అంతఁక నోపుఁ డెట్లయి,నం [4]దత్కార్యప్రవృత్తి నావుడుఁ జని రా
బృందారకు లసురయుఁ బెం, పొందినవర మట్లు వడసి యుప్పొంగుమదిన్. 25

సీ. అమరేంద్రు భంగించి హవ్యవాహను గాసిచేసి యంతకుని నిర్జించి నిరృతి
దండించి వరుణుని గం డడఁగించి సమీరు మర్దించి కుబేరుఁ జెఱిచి
యీశాను నొత్తి ఫణీశులఁ ద్రొక్కి సాధ్యుల నొంచి సిద్ధుల నుక్కణఁచి
వసువుల స్రుక్కించి వారిజాప్తుని యేపు మాపి యశ్వినులయాటోప ముడిపి
తే. గరుడగంధర్వఖేచరవరులఁ బెక్కు, గతులఁ గారించి యప్సరోగణము నేలి
యధికు లగుతాపసుల నెల్ల నతకరించి, యఖిలలోకాధిపత్యంబు నందె నంత.

ఉ. భ్రష్టత నొంది దేవతలు బామరి దుగ్ధపయోధిమధ్యవి
స్పష్టభుజంగశయ్యను సుభావ [5]సమీహితసుప్తి నొప్పు శి
ష్టేష్టవిధాయి విష్ణు జగదీశ్వరు నార్తశరణ్యు సత్కృపా
దృష్టిసమగ్రుఁ జేరిరి ప్రదీప్తపరాక్రమచక్రశోభితున్. 27

తే. చేరి దైన్యంబుతోఁ దమచెడ్డచేటు, లన్నియును విన్నవించి లోకాధినాథ
యజుఁడు మొద లగుసర్వభూతావళికిని, నిక్క మెవ్వరు శరణంబు నీవు దక్క.

క. దైతేయుపఱచుబాముల, కే తెఱఁగున నోర్వఁ జాల మిఁక నీయడుగుల్
ప్రీతిం గొలుచుచు నుండెద, మాతల [6]సీవెట్టు లుంచె దటుసూడు దయన్. 29

క. దితిసూనుఁ దునిమి మఱియును, దితిజకులము పీఁచమడఁచు [7]తేఁకువ మదిఁ బూ
నిత యేని మమ్ము నేలుట, సత మగు నమ్మెయికిఁ గరుణ సమకొలుపఁ గదే. 30

---

1 దిగ్భ్రామ్యాది. 2 నడపను. 3 సేయను. 4 దగఁ దత్కార్యప్రవృత్తి. 5 సమీహిత. 6 నెట్లున్నో చూచు కూడియు తోడఁణ. 7 తెగువను.

వ. అని యభ్యర్థించినఁ బాంచజన్యధరుండు సురవరులదెసం [1]బ్రసాద సుముఖుండై

శా. మీమీసంపదలుం బదంబులును నెమ్మిం గ్రమ్మనం గ్రమ్మఱం
గా మీసొమ్మగు నెమ్మనంబునఁ గలంకల్ మానుఁ డింకం సమ
స్తామర్త్యోత్తములుం భవద్రిపుఁడు నేఁ డస్మద్భుజాభోగిపీ
తామూలాసుసమీరుఁడై పడఁగఁ బూర్ణానందతం జూడుఁడా. 32

క. ఇదె పోయెదఁ జిత్రజయా,భ్యుదయము నొందెదఁ ద్రిలోకములకు [2]సుభద్రం
బొదవించెద నని యప్పుడ, కదలి కరరుహాకరణాదికాకర్మఠుఁడై. 33

విష్ణుదేవుఁడు నృసింహావతారంబున హిరణ్యకశిపుం జంపుట.

సీ. స్కంధవిధూననస్ఖలితసటాసమీరమున ఖేచరవిమానములు దూల
దంష్ట్రాసముద్ధూతదహనచ్ఛటానిహతంబున [3]దిగ్వివరంబు లెరియఁ
గ్రోధతరంగితఘోరనిశ్వాసవేగమునఁ బాథోధిపూరములు గలఁగ
దర్పసంభృతమహోదగ్రహుంకార ఘోషమున బ్రహ్మాండోదరములు వగులఁ

తే. గలుషనేత్రకనీనికా [4]కపిలరోచు
లరుణ [5]శశిభృన్మరీచుల నాక్రమింప
నవుఁడు నరసింహమూర్తి యొప్పారఁ దాల్చి
విభుఁడు దైతేయునెదుర నావిర్భవించె. 34

వ. అట్టిదారుణరూపంబు నాలోకించి యాలోకకంటకుండు కంటకితాంగుఁ డగుచు
భయవిస్మయరసంబుల మునింగియుఁ గలంగక [6]యనేకదనుజభటసహాయుండై
యెదిర్చినం గార్చిచ్చు మృగంబులం బొదువుభంగిఁ [7]బ్రిదిలిపోనీక పట్టి యిట్టు
లంబగుబలంబున. 35

మ. గరుడత్త్రోటికఠోరఘోరనఖనిర్ఘాతంబులు వైరిపై
దుర ముగ్రోద్ధతిఁ జీరి నెత్తురులు [8]సర్వోర్వీనభోదిక్తటీ
పరిణాహంబుల నెల్ల వెల్లిగొనఁ బైపైఁ జల్లి [9]ప్రేవుంబొదుల్
గర మాటోపముమై నతండు పౌరి నాకర్షించె హర్షించుచున్. 36

వ. ఇట్లు శత్రువధం బాపాదించిన. 37

క. శితనారసింహనఖరా, హతదైత్యమహాప[10]హారంబునఁ ద
ర్పితయయ్యె ననఁగఁ బరిశాం,తత [11]బొందెఁ ద్రిలోక[12]పీడ తత్క్షణమాత్రన్.

క. సురలును మునులును ముదమున నరసింహు వసహ్యా[13]రంహు నానావిధవా
క్పరిణతిఁ బ్రణుతించుచు ని, ర్భరభక్తిప్రణతికరణపరులై రర్థిన్. 39

వ. అయ్యాదిదేవుం డట్లు దేవపదంబులు ప్రతిష్ఠించి యుంచెం గాలాంతరంబున

---

1 ప్రహృష్ట. 2 సుశుభదం. 3 దిగ్వదనంబు 4 కటికి. 5 రోచిమరీచుల; నేత్రమరీచుల. 6 యనుదర
7 పగిదిఁ. 8 పర్వోర్విభంబయిం. 9 ప్రేవుల్ గదుడా. 10 నూప. 11 బొంగెఁ. 12 క్రితి. 18 శౌర్య.

హిరణ్యకశిపు [1]సుతుమనుమం డగువిరోచనతనయుండు బలి యనువాఁడు బలి
యుండై బలసూదనసంపద యాక్రమించిన. 40

## వామనావతారంబు సంక్షేపరూపంబుగాఁ జెప్పుట.

**తే.** అదితి నిజపుత్రహితముగా నాదిదేవు, [2]వరదు విష్ణుపుగుఱిచి దుష్కరతపంబు
సేయుటయు మెచ్చి యాపుణ్యశీలకుదయ,మయ్యె వామనాకారుఁడై యవ్విభుండు.

వ. ఇట్లుదయించి యింద్రానుజుం డితం డుపేంద్రుం డనఁ బరగి బ్రహ్మచారివేషం
బున నధ్యయనంబు సేయుచుండ నక్కాలంబున బలిదైత్యుండు నిత్యం బగు
విష్ణుభజనతాత్పర్యంబును [3]నార్య స్తవనీయం బగుదానశీలత్వంబును ననాకులం
బగుధర్మాచరణంబునుం దనకు నైజంబులై వెలయ నశ్వమేధం బొనరింప నుపక్ర
మించిన. 42

క. ఆతనిపాలికి నర్థి, త్వాతిశయము దోఁప నంబుజాక్షుఁడు దైత్య
వ్రాతభయదవిక్రముఁడు స, నాతనవైభవుఁడు వంచనం జనుదెంచెన్. 43

వ. అవ్విధంబు ప్రాజ్ఞులు [4]సూచింపక యున్న యెఱింగియు. 44

చ. హరి యఖిలైకదాతపరమాద్భుతలక్ష్మికి ధామ మస్మద
ధ్వరమున నర్థియై [5]యడుగ ధన్యుఁడఁ బుణ్యుఁ డగణ్యవస్తుసం
భరణుఁడ నేన యంచుఁ దనభావమునం బ్రియమందె దానవే
శ్వరు నడిగెం బదత్రితయసమ్మితధాత్రి యతండు వేడుకన్. 45

వ. విరోచనతనయుండును బహుమానప్రదాపకలనంబునం దనమనోరథపూరణం
బాచరించిన నవటుకుమారుండు. 46

**తే.** ఇనునిఁ దనమౌళిరత్నంబు నిద్ధహార, తరళరత్నంబు గటిసూత్రపరిధిమధ్య
రత్నమును నూపురాగ్రవిరాజమాన,రత్నమునుఁ జేయుచునుఁ బ్రవర్ధనముబొందె.

వ. ఇట్లు విక్రమమాణుం డైనయాత్రివిక్రముఁ విక్రమంబు సైరింపక [6]విప్రజిత్తి యశ్వ
[7]శిరుండు శ్వపతియు,శంకుండు శంకుకర్ణుండు పుష్కరుండు నికుంభుండు బాష్క
లుండు గగనప్రియుండు[8]సమ్మతుండు శరభుండు బృహత్కీర్తి మహాజిహ్వుండు
శంబరుండు విక్షురుండు[9] వేత్రుండు నింద్రతాపనుండు వాతాపి యసిరోముండు
పులోముండు వైశికుండు కాలదమనుండు కరాళుండు రాహువు మొదలుగాఁ
గలయసురముఖ్యులు కూర్మకుక్కుట బకమకరసృగాలబిడాలాద్యనేకవికృతవ
క్త్రంబులు బహుబాహుచరణమస్తకంబులుం గలవికటకాయులునగు రాక్షసు
లతోడంగూడఁ బరిఘపట్టినప్రాసకృపాణ ప్రముఖప్రహరణంబులు బాల్చి యత
నిఁజిక్కువఱచుటకై యొక్కట కడంగి పొడిచినఁ బదజానుకూర్పరకరతలాహ
తుల నందఱం దూలించి యవ్విశ్వరూపధరుండు విశ్వంబు నాక్రమించి.. 48

1 పౌత్రుం. 2 వరదు విష్ణుగుఱించి. 3 భవ్య. 4 సూచింపన్నట యన్నట మున్నట. 5 యేయ్యఁగడు.
6 విప్రచిత్తి. 7 శంఖుండు. 8 సంహారుండు. 9 వృత్రుండు.

క. అవలీల నసురనాయకు, నవమానితుఁ జేసి త్రిభువనాధీశ్వరవై
భవ మొసఁగె నింద్రునకు ముని, నివహంబులు ప్రస్తుతింప నిఖిలము నలరన్.
వ. వామనావతారం బాకర్ణించి తింక జామ[1]దగ్న్యునవతారంబుఁ జెప్పెద వినుము.

### పరశురామావతారంబు సంక్షేపరూపంబుగాఁ జెప్పుట.

శా. అత్రిప్రోద్భవుఁ డుద్భటాత్ముఁడు త్రిలోకారాధనీయుండు ద
త్తాత్రేయుం డనుసంయమీంద్రుఁడు సరోజాక్షావతారంబ యి
ద్ధాత్రిం దొల్లి సమస్తధర్మములు విధ్వస్తంబులై పోయినం
జిత్రైశ్వర్యము పేర్మిఁ గ్రమ్మఱఁ బ్రతిష్ఠించెన్ మునిశ్లాఘ్యుఁడై. 51
మ. అతనిం బుణ్యయశోవిజృంభితుఁ[2]గృపై కాయత్తచిత్తాంబుజుం
గృతవీర్యాత్మజుఁ డైనయర్జునుఁడు భక్తిం గొల్చి తేజస్సము
న్నతదోస్స్తంభసహస్రమున్ సకల[3]గోత్రామండలైకాధిక
[4]ర్తృతయున్ యోగ్యవిభూతియున్ బడసి యుద్దీపించె[5]దీప్రస్థితిన్. 52
సీ. జమదగ్నిసుతుఁ డగ్నిసదృశతేజుఁడు రాముఁడై జనియించి విశ్వాత్ముఁ డాద్యుఁ
డాకార్తవీర్య[6]నహార్యధైర్యుని ననేకాత్మజబంధుసహాయు ఘనుని
నాజిలోఁ దొడరి యుత్తేజితపరశుధారాముఖంబు నతిరౌద్రభంగిఁ
దునుమాడి యాతనిఁ దొడరి పారావారపరివేష్టితాఖిలధరణిఁ గలుగు
తే. నరపతుల నెల్ల వసుధపై నిరువదొక్క,మాటు త్రుంగించి నెత్తురుమడువులయందు
నిలిపి కోపంబు మాని యస్ఖలితనియతి, నశ్వమేధయాగంబు రమ్యముగఁ జేసె.
వ. అమ్మహాధ్వరంబునందు. 54
మ. అమితస్వర్ణమణిప్రతానము లసంఖ్యస్యందనాశ్వేభగో
సముదాయంబు లగణ్యధాన్యగృహవాసస్త్వల్పదాసీసమూ
హము[7]లత్యుత్తమయోగ్యభూసురుల కుద్యద్భక్తితో నిచ్చె దా
నముగా నాదివదాన్యుఁ డీతఁ డని తన్ వర్ణింపఁ ద్రైలోక్యమున్. 55
వ. మఱియుఁ గశ్యపమునీంద్రునకు నఖిలక్షోణియు [8]మఖదక్షిణగా నొసంగి కృష్ణా
జినోత్తరీయుండు జటామకుటమండలియు నై మహేంద్రపర్వతంబునందు సర్వ
లోకహితార్థంబు నేఁడును దపంబు సేయుచున్నవాఁ డట్టిజామదగ్న్యుజనన
[9]వ్యాపారంబులు నివృత్తంబైనయనంతరంబ. 56

### శ్రీరామావతారక్రమంబు సంక్షేపరూపంబునం జెప్పుట,

క. ఇరువదినాలవత్రేతను, హరి దశరథభూమిపతికి నాత్మవిభూతి
స్ఫురణము చతురంశములుగ,[10]విరచించి జనించె భువనవిప్లవహృతికిన్ 57

1 దగ్నిరామా; దగ్న్య. 2 గృపాయత్తైక. 3 గోపా. 4 పాద్భుతమున్. 5 ధీరప్రస్థితిన్. 6 నహార్యబాహుని. 7 లత్యంతము. 8 మఖ. 9 వ్యాసనకంబులు. 10 విరచించెను భువనరక్ష విభవప్రీతిన్.

వ. ఆన్నాలుగుమూర్తులయందు నగ్రజుండు. 58

మ. అమలాంభోజదళాక్షుఁ డక్షయఘనశ్యామాంగుఁ డాజానుదీ
ర్ఘమహాబాహుఁడు సంహతోరుకఠినోరస్కుండు సింహో[1]రువి
క్రముఁ డద్భుతశౌర్యధైర్యకలనాకల్యుండు కళ్యాణధీ
రమణీయుండు వెలింగె రాముఁడు గుణారాముండు భూమండలిన్. 59

ఉ. శైశవకేళియంద తనసత్త్వము లోకము ప్రస్తుతింపఁగాఁ
గౌశికుఁ డస్త్రకోటి యొసఁగంగఁ బ్రదీప్తతనొంది తన్మనః
క్లేశకరుల్ సుబాహుఁ డనుకిల్బిషరాత్రిచరుల్ ససైన్యుఁ గీ
నాశునిఁ జేర్చి పేర్చు జననాథతనూజుఁ డజేయుఁడై యనిన్. 60

క. వైదేహకన్య పురరిపు,కోదండధ్వంసశుల్క గోరి యతనిచే
త్రోదయిత యయ్యె సాక్షా, చ్ఛ్రీదేవి యయోనిజాత సీత యనంగాన్. 61

చ. అనుపమానూత్న యౌవనమునంద పితృప్రియకారియై విభుం
డనుజుఁడు ధర్మపత్నియు నిజానుగమం బొనరింపఁ గాననం
బునఁ బదునాలుగేఁడులు తపోనియతిన్ వసియించి దేవతా
మునిజనరక్షణక్రియ లమోఘముగా నొనరించె నన్నియున్. 62

క. ఖరు మారీచునిఁ గూల్చుట, విరాధునిఁ గబంధుశాపవిచ్యుతిలాభ
స్ఫురితులఁ జేయుట యాదిగఁ, బరగినయవి తద్వనాంతపర్యట[2]నవిధుల్. 63

తే. భూరిబలసత్త్వమున నెందుఁ బొగడుగనిన, వాలివధియించి సుగ్రీవు వానరేంద్ర
పదవియం దుంచె నద్దేవుఁ డుదధిలోన, నిలిపె[3]సేతువు నాశ్చర్యమొలయఁ బేర్మి.

వ. మఱియు నాత్మదారహరణదురితాపరాధి యైనవాని నహీనతపోవిభవలబ్ధ
ప్రభావు దేవాసురయక్షరక్షోభుజగగంధర్వాది సకలభూతదుర్జయు నపరిమితదను
జకోటిసహస్రపరివారు దారుణబాహువీర్యసముగ్రు దశగ్రీవు నుగ్రసమరంబున
సమయించె నివి యమ్మహాత్మునివిక్రమంబులు తదీయానుజు లగులక్ష్మణాదు లిం
ద్రజిల్లవణాదిసురవిరోధుల వధియించి రిట్టిమహిమచేత నత్యంతమహితుండై
యతం డయోధ్యాపురంబున నభిషేకంబు నొంది దశాశ్వమేధావభృథస్నానశిర
స్కుండై మహాతపస్వు లగుభూసురులకు గోసువర్ణగజరథతురగగ్రామకన్యా
దాసదాసీగృహాదిదానంబులవలన నతిసమృద్ధిగావించి సమ్యదిక్ప్రజాకల్పనంబునం
బరమధర్మంబు వడసె నాతనిరాజ్యంబునందు. 65

సీ. విషశస్త్రజలవహ్నివిమతతస్కరబాధ లొందవెన్నఁడు భర్తలువిదలందు
నతివలు పతులందు నవిలంఘితాచారు లమరువర్ణంబులు నాశ్రమములు
నాత్మీయధర్మమునం దనాలస్యతఁ దనరారుఁ బ్రాణిజాతముల కెల్ల

1 పను. 2 నంబుల్. 3 సేతువాశ్చర్యమైపెలయ.

నొలయ దకాలమృత్యుభయంబు దెవ్వరికిఁ గలఁకలు [1]కఱవులు గలుగ వెపుడు

తే. నఖిలజనులు [2]ననేకవర్షాయుషులు స, హస్ర[3]సంతానయుతులు సహస్రవిధులు
నగుచు [4]మోదింతు రచట లే దకృతదంభ, దర్పకార్పణ్యలోభాద్యధర్మగతులు.

క. మునులును సురలును వేడుక, మనుజులలోఁ గలసి మెలసి మనుచుండుదు రెం
దును గుడుపుఁడు గట్టుఁడు గొనుఁ, డనుమాటలు వినఁగవచ్చు నఖిలక్షోణిన్.

క. పదివేలును బదినూఱులు, నొదవిన లెక్క యగునేఁడు లుర్వీస్థలిపైఁ
ద్రిదశహితార్థముగ నిలిచి, పదపడి రఘువిభుఁడు నిత్యపదవిం బొందెన్. 68

వ. రామావతారానంతరం బనంతవిభవుం డగులక్ష్మీవిభుండు యాదవరామత్వం
బును గృష్ణత్వంబు నొందె నందుఁ బ్రలంబముష్టికమైందద్వివిదవధంబును నరిష్ట
కేశికువలయాపీడచాణూరకంసధ్వంసనంబును మురనరకశిశుపాలకాలయవనసా
ల్వపౌండ్రహననంబును బాణపరాభవంబును మఱియు ననేకదుష్టపార్థివప్రహ
రణకరణోద్యమంబును మొదలయినవి యద్దేవుదివ్యకర్మంబు లింకం గలియుగాం
తంబునఁ గల్కి యాత్మకుండై విష్ణుయశుం డనుపేర నవతరింపంగలవాఁడు. 69

చ. హరియవతారసంకథన మాగమసమ్మిత మాద్యసంయమీ
శ్వరహృదయానుమోదనము సన్మతిఁ బ్రాంజలియై పఠించినం
దిరముగ విన్న నాపదుపధిం దరియించి నరుండు మంగళ
స్ఫురణము లెల్లఁ గాంచి తగఁ బొందుఁ దుదిన్ హరిలోకవాసమున్. 70

వ. అని యుపన్యసించి వైశంపాయనుండు జనమేజయునితోఁ ద్రివిక్రమావతార
శోభితుం డైనవిష్ణుపరాక్రమంబు లింకనుం గీర్తించెద విను మని యిట్లనియె. 71

## దేవదానవులకు జరిగిన తారకామయం బను యుద్ధప్రకారము.

తే. అనఘ కృతయుగంబునందు వృత్రధ్వంస, మయినపిదపఁ దారకామయంబు
నాఁగ జెల్లె నొకరణమ్ము దేవతలకు, దానవులకు నధికదారుణముగ. 72

క. అందు సురారులచేతం, గ్రందుగ సురసిద్ధయక్షగంధర్వాదుల్
సందళితదేహులై భీ,తిం దూలి తలంచి రాదిదేవు ముకుందున్. 73

వ. అట్లు దలంచుటయు నార్తశరణ్యుండు గావున విక్రాంతజగత్త్రయుం డగు త్రివి
క్రముండు విక్రమోత్సుకుండై సజలజలధరశ్యామం బగుదివ్యదేహంబు హే
మాంబరకౌస్తుభ[5]హారంబుల మాణిక్యముకుటంబున దేదీప్యమానం బై సకలధా
తుమయం బగుసమున్నతాంజనశైలంబు గ్రేణిసేయఁ జక్రశార్ఙ్గగదాఖడ్గశం
ఖంబులు సాకారంబులై పరివేష్టింపఁ జంద్రసూర్య[6]చక్రంబును మందరమహీధ
రాక్షంబును మేరుగిరికూబరంబును ననంతరజ్జుసంబంధంబును దారకాకుసుమపరి
కీర్ణంబును గరుడధ్వజవిభ్రాజితంబును నగు భువనరూపస్యందనంబు నధిరోహించి

---

1 కఱువులు. 2 సహస్ర. 3 సంఖ్యసుపుత్ర పౌత్రాదులగుచు. 4 సవని. 5 హారము. 6 రథాంగంబును.

యాకాశంబున నాకౌకసులయాలోకనంబులకు నభిగమ్యుండైనఁ గృతాంజలులై వారు జయ జగన్నాథ జయ జనార్దన జయ హృషీకేశ జయ సర్వభూతేశ్వర యనునివి [1]యాది యగు వివిధస్తోత్రకీర్తనంబులు మున్నుగాఁ గీర్తనం[2]బొనర్చి దివిజవరులు తమకునైనభయంబులు విన్నవించినఁ బ్రసన్నుండై మధురగంభీర భాషణంబులనవ్విభుండు వారి కభయం బిచ్చి తద్విరోధుల వధియించుటకుఁ బ్రతిజ్ఞ జేసిన. 74

తే. సత్యసంధుఁ డైనచక్రాయుధునిపూన్కి యమృత మర్థిఁ గనినయట్లు గాంచి
దివిజవరులు మున్ను దిగులుసొచ్చినమనం,బులు కలంక దేఱి పురికొనంగ. 75

వ. సమరోద్యుక్తులై రాసమయంబున. 76

దేవతలు రాక్షసులమీఁద యుద్ధసన్నద్ధులై వెడలుట.

చ. వనజహితుండు దీప్తవిభవంబున నొప్పె నశేషదిక్కులుం
దనరెఁ బ్రసన్నలై పరమతాపసవర్యులు వేల్వ హవ్యవా
హనుఁడు ప్రదక్షిణార్చి నెలకొనెఁ గరం బనుకూలవర్తియై
యనిలుఁ డెలర్చె నిర్జరుల కయ్యెడుశత్రుజయంబు దెల్పుచున్. 77

వ. అట్టికళ్యాణనిమిత్తంబులకుఁ జిత్తంబుల నుత్సాహంబు లొదవి పొదలుచు వసురుద్రాదిత్యమరుదశ్వివిశ్వేసాధ్యులుసపరివారులయి పురుహూతపురోభాగంబున కరుగుదెంచి రతండును బిశంగహయసహస్రయుక్తంబును [3]సముద్దీప్తాశనిధ్వజవిరాజితంబును దేజోవిరాజితార్కమండలంబును బ్రచండమారుతమనోజవంబునుసువిహితత్రిదశమనోరథంబును నగు తనరథంబు మాతలిసారథికంబై పార్శ్వంబునం బొలుపారఁ బ్రబలవలాహకమాలికాపరివృతంబై విద్యుదింద్రాయుధాలంకృతం బైనయభ్రమాతంగంబు నెక్కి యుక్కుమీఱి వేయిగన్నులుం గన్నకౌతుకంబునం బ్రతివికాసం బునొందు నస్పందవిభవంబునఁ బ్రభూతభిదురపాణియై భాసిల్లె నతనికెలంకులం బిఱుందనుం గఠోరదండహస్తుండును గాలమృత్యుసహాయుండును నఖిలభూతవ్యాధిపరివారుండును నగుప్రేతపతియు సకలసాగరభోగిప్రకరపరివృతుండై సుజాతముక్తాప్రకరకతభూషణంబుల భూషితం బగు దేహంబుతోఁ బాశప్రకరంబు కరంబున నమర వరుణుండును యక్షరాక్షసులు కోట్లు గొలువ శంఖపద్మాదినిధు లిరుదెసల నిలువఁ బుష్పకాధిరోహణంబున మెఱసి మహాగదకేలం గ్రాల నుల్లసిల్లు సాక్షాత్త్రిలోచనుండపోలెఁ ద్రిలోచనసఖుండును నఖండగర్వంబునం దనర్చిరి తక్కినదిక్పాలురుం దమతమపరివారంబులతో నాత్మీయవాహనంబులు మహనీయంబులుగా నొప్పిరి సప్తతురంగరయతరంగితాకారంబై యనూరుసారథ్యవిస్ఫారం బైనతేరితోడ వారిరుహమిత్రుండును విచిత్రగతిత్వరితంబగు [4]సితాశ్వంబుల శాశ్వతం బగునమందస్యందనంబునఁ

1 మొదలుగా. 2 దర్శనం. 3 సముద్రిక్తాశ. 4. శ్వేతా; సితా.

జందనసుందరం బగుశరీరం బేపారం దారాపరివారుండై నీహార[1]ప్రసారణ
కరుండును సురసైన్యమధ్యం బలంకరించిరి పరిస్ఫుటఫణాచక్రంబు లెసంగఁ
జక్రిప్రభువులు ప్రభూతదంష్ట్రాలశస్త్రులై దుర్విషహవిషానలజ్వాలాజాలంబుల
నంబరంబు వొందువ దనుజభయదం బగునాటోపంబు వాటించిరి శైలేం
ద్రులు సాంద్రపాషాణతరువర్షంబు లమర్షంబునం బగఱపైఁ గురియువారై
పేర్చి రిట్లు సుసంఘటితసన్నాహంబగువివిధవ్యూహంబుగైకొని కన్నాఁకై వెన్నుం
డు వేపురువిభాకరులునుం బదివేపురు ప్రళయమహాపావకులును ప్రోవుగట్టినట్టి
పగిదిం దేజఃప్రతాపంబులు విపక్షదురభిక్షేపంబులై యేపార దీపించె నంతనింతయు
నెఱింగి యక్కడ. 78

**మయుఁడు మొదలగు రాక్షసులు దేవతలమీఁద యుద్ధసన్నద్ధులై వెడలుట.**

తే. పిఱిగిపోయి క్రమ్మఱ నొకవిష్ణుఁ జేతఁ, బట్టి పోటొగ్గి వచ్చెద రిట్టి దివిజు
లయిన [2]నేమిదియుం జూత మనుచు దితిజు, లఖిలసైన్యంబుఁ దగ నేకముఖము సేసి.
వ. నిర్భరోత్సాహంబున నడపి రట్టియెడ. 80
మ. విలసచ్చక్రచతుష్కమై ఘనతరద్వీపిత్వచావేష్టనో
జ్జ్వలమై కిష్కుచతుశ్శతత్రితయవిస్తారాఢ్యమై రెండువే
లెలువుల్పూనిన కాంచనోన్నతరథం బింపెక్కఁగా నెక్కి యు
త్కలుఁడై యేఁగె మయుండు సైన్యమున కేకస్వామి యీతం డనన్. 81
చ. ఇనుమునఁ జేసినంబోలుచు నెన్మిది[3]గండులతేరు వేయు పెం
పెనసినగర్దభంబులు వహింపఁగఁ గ్రోశము విప్పు గల్గి సా
ధనచయకోటి యొప్పఁగ సుపగ్ర[4]తరధ్వజ మభ్రభాగచుం
బిని యయి క్రాలఁగాఁ జనియెఁ దితివిదూరుఁడు దారుఁ డాజికిన్. 82
క. గదఁ బూంచిపట్టి మహాగ్ర, క్కదలఁగఁ ద్రొక్కుచును నడచెఁ గాల్నడ[5]తోఁ బెం
[6]పొందవి విరోచనుఁడు సమ, భ్యుదిత[7]శిఖర మగు[8]చరిష్ణుభూధరము క్రియన్.
తే. వేయిగుఱ్ఱముల్ పూనినవెడఁదయరద, మర్థితో నెక్కి రిపుకోటి నదరఁ జేయఁ
జాలుకడఁక హయగ్రీవుఁ డాలమునకు, నరిగెఁ దనుఁ జూచి దనుజులు హర్షమొంద.
క. వేసేతులనిడు పగుబా, ణాసనము గుణస్వనోగ్రమగునట్లుగ ను
ల్లాసంబునఁ ద్రిప్పుచు ఘో, రాసురుఁడు వరాహుఁ డొప్పె నఖిలధ్వజినిన్. 85
క. [9]వికురుఁడు క్రోధవహన, ప్రక్షురణోగ్రాక్షుఁ డగుచుఁ బటురథవేగ
ప్రక్షుభితక్షితి యగుగతి, వీక్షింపఁగ విస్మయముగ వెస నని కమరెన్. 86
క. అష్టాదశగజరథసా, క్లిష్టం బగురథముమీఁదఁ గేలఁ గడిఁదివి
ల్లిష్టమునఁ బట్టి మెఱసెఁ, దష్ట యనిష్టభట[10]మథనతత్పరశక్తిన్. 87

1 ప్రహరణ. 2 మేమెదిరినఁ 3 గండ్లగు. 4 పతాకనభోగ్ర. 5 మొనతో. 6 ఛదలి. 7 శిరంబుగు, 8 చరిష్ణ; చటిష్ణ. 9 వృత్రకుఁడు. 10 దమన.

తే. శ్వేతుఁ డనఁగ విశృంఖలశ్వేతహరుల, యరదమున విప్రచిత్తికి నాత్మజుండు
శ్వేతరత్నవిభూషణశ్వేతవసన, లసితుఁడై శ్వేతగిరిమాడ్కి నెసఁగెఁ జూడ.

క. బలిసూనుఁ డరిష్టుం డను, బలియుఁడు బలవద్గజేంద్రపరికల్పన యు
జ్జ్వలయై యొప్పఁగ నార్చుచుఁ, బోలుపారె సతోయజలదపోతంబు క్రియన్.

తే. కడిఁదియసుర [1]బాణుండును గడఁగి మేఘ, వాహ మభినవగమననిర్వాహలీల
మెఱయునట్లుగఁ జూపుచు[2] మెఱసె సైన్య,మధ్యమునఁ దుల్యుఁడై [3]వియన్మధ్యరవికి.

క. లంబాభరణంబులతో, లంబుఁడు దానాతిభరవిలంబితగమన
స్తంబేరమంబు నెక్కె బ, లంబులకుం దిలకమయ్యె లలితవిభూతిన్. 91

తే. సైంహికేయుండు దీప్తోరుసింహవక్త్రుఁ, డహితబలముల మ్రింగుదు ననువిధమునఁ
జెలఁగి సెలవులునాకుచు జిహ్వ తార, నేత్రముల రౌద్రరసరేఖ నిర్వహించె.

వ. మఱియు ననేకు లనేకవాహనంబులతోడ ననేకాయుధహస్తులై నడచి రిట్లు
గూడినదానవానీకంబు సురపతాకినికి నభిముఖంబుగా మోహరించెం బ్రవర్తిత
తూర్యఘోషభీషణసంకులంబు లగునబ్బలంబులు రెండును బ్రళయమారు
తోద్ధూతతరంగధ్వనిభీకరంబు లగురత్నాకరంబు లొండొంటిం దార్కొను తె
అంగునఁ గదియ నడచె నాసమయంబునఁ బూర్వాధిష్ఠితం బగురథంబు డిగ్గి. 93

## త్రివిక్రమదేవుండు గరుడవాహనారూఢుండై దేవతలకు సహాయుం బగుట.

సీ. పసిఁడికెందగడు పైఁబఱపినయట్లు దిక్కులఁ బఱుకాంతి పైకొలుపువాని
ముందట నెఱసంజమొలపించుచంచుదష్ట్రోరగమణిదీప్తి నొప్పువానిఁ
బ్రళయాగ్నిశిఖలు పైఁబ్రసరించు క్రోధసంరక్తవిలోచనప్రభలవాని
నిఖిలాండములు నొక్కనెగవున దాఁటంగఁ గలయద్భుతోగ్రవేగంబువాని

ఆ. వైనతేయు నింద్రవజ్రావమానన, చండశౌర్యు నెక్కి చక్రశార్ఙ్గ
గదలు దాల్చి కడిమిఁ గడఁగె సర్వాభయ, ప్రదుఁడు శ్రీవిభుండు బవరమునకు.

వ. అద్దేవునకుం దలకడచి పాకశాసనుండు లోనగులోకపాలురు సకలసురగణం
బులం గొని దనుజనివహంబులం దలపడిన నసురలు నసహ్యరంహస్సంపాతంబున
నిలింపులం గైకొనక [4]తఱిమిన. 95

తే. కరులు కరులును హరులును హరులు నరద
ములు నరదములుఁ గాల్బలములునుఁ గాలు
బలముఁ దాఁకంగఁ గయ్య మగ్గలికఁ [5]బేర్చె
రెండు[6]మొనలకు నతిరౌద్రరేఖ బెరయ. 96

మ. పరిఘప్రాసశరాసిశక్తిముసల[7]ప్రవ్యగ్రశస్త్రౌఘని
ర్ఝరనిర్భిన్నశరీరులై దితిసుతవ్రాతంబుచే దివ్యులుꣳ

1 కేశారుఁడు ఘనకిశోర. 2 ద్రిరిగి. 3 కనష్మధ్య. 4 తలఁచిన. 5 బరఁగ. 6 మొనలును 7 ప్రాయోగ్ర.

సురసంఘాతముచేత దానవులు నస్తోకంబులై నెత్తురుల్
దొరఁగం బుష్పితకింశుకోజ్వలత[1] విద్యోతించి రేకాకృతిన్. 97

వ. తదనంతరంబ. 98

ఉ. ఏపున దానవు లిగిలి యెందును వేలుపుమూఁకఁ గ్రూరమా
యాపరికీర్ణపాశనిచయంబులఁ గట్టినఁ జేతులాయుధ
వ్యాపృతి[2] దక్కి నంఘ్రులు ప్రవర్తనశూన్యత నొంద వాహముల్
ప్రోపఱి[3] నెల్లవారలు ప్రభూతభయార్తిఁ గలంగి రయ్యెడన్.[4] 99

ఉ. అంతయుఁ జూచి గోత్రభిదుఁ డాత్మవిభూతిఁ దదీయమాయ పెం
పంతయు మాన్చి[5] యంధతమసాంబకపంక్తుల నంబరస్థితి
ప్రాంతము లెల్లఁ గప్పుటయు నన్యులఁ దమ్మును గానలేక వి
భ్రాంతతఁ బొంది తూలెడువిపక్షులఁ గూల్చిరి పేర్చి నిర్జరుల్. 100

చ. అసురలు పోవఁగాఁ గని తదగ్రణి యైనమయుండు రోషసం
ప్రసవకఠోరనేత్రశిఖి పర్వఁగ నొప్పనిచేతస్పృష్టమై
యొసఁగెడుమాయ నప్పు డెలయించినఁ బుట్టె యుగాంతసంభృత
ప్రసభకృశానుతుల్య మగుపావకసంచయ మద్భుతోద్ధతిన్. 101

ఉ. ఆతీవ్రానలుపేర్మి వాసవతమిస్రాస్త్రప్రభావంబు ని
ర్ధూతంబై చెడ నంతఁ బోక యది యెందుం దానయై పర్వి స
ర్వాతంకంబుగఁ బ్రేల్పఁగాఁ దొడఁగె దేవానీకముల్ దానవ
వ్రాతంబుల్ సెలఁగెం గలంగి విబుధు ల్వార్ధీశ్వరుం జేరినన్. 102

వ. దివస్పతి[6] యయ్యాపదకుం బ్రతీకారం బవ్వరుణు నడుగుటయు[7] నతం డిట్లనియె.

సీ. విను మార్వఁ డనుమహాముని తొల్లి బ్రహ్మచర్యవ్రతనిష్ఠుఁడై యధికతపము
కడుదీర్ఘకాలంబు నడపంగ జగములకెంతయు భర మైనఋషులు సురలు
నాతనిపాలికి నరుగుదెంచిరి హిరణ్యకశిపుఁ డాదిగా నసురతతియుఁ
జనుదెంచె నట్లు గూడినవారలందఱు నమ్మహాత్మునితోడ ననఘ యిట్లు

తే. నీవు పిన్నప్రాయంబున నెఱయ బ్రహ్మ, చారివై నిష్ఠసలుపంగ సకలకులముఁ
జెడదె విచ్ఛిన్నమూలమై సిద్ధమునులు, వినవె పత్నీసమేతులై కనిరి సుతుల. 104

క. అలజడియె కాక నీకీ, నిలుకడ నొకమేలు గలదె నిజము వినుము మా
పలుకులు సంతతిఁ బడయం, దలకొను మనుటయు నతండు దరహాసముతోన్. 105

వ. వారల నందఱం గలయంగనుంగొని యిట్లనియె. 106

తే. బ్రహ్మయోనిసంజాతుఁడై బ్రహ్మవిద్య, నలవరించుచు బ్రహ్మంబు నాత్మఁజూచు
బ్రాహ్మణుఁడు బ్రహ్మచారియైపరగవలదె, బ్రహ్మయైనఁజాలునెయట్టిభవ్యుఁగలఁప.

---

1 జ్వలితలతా. 2 వ్యాపృతి. 3 పావలనెల్లవారలు ప్రభూత; పోవఁ. 4 రక్షయిన్. 5 నీఱుచేసి. 6 దివపతి.
7 నడుగ.

వ. వేదాధ్యయనయజన[1]ప్రజాసముత్పాదనంబులనుమూఁడు తెఱంగులనుఋణత్రయమోక్షణోపాయంబులై గృహస్థునకుం బాల్పడినవి యేను వనస్థులమై యున్నారము నిరాహారులు పవనజలాదిభోజనులు [2]నశ్మకుట్టాశులును దంతోలూఖలులుం బంచతపులు నగుట వానప్రస్థధర్మంబు పరమధర్మంబు మాకు బ్రహ్మచర్యంబు మున్నిడుకొని పరమగతిం బ్రాపింపవలసి యుండు. 108

క. వినుఁడు తపంబును ధర్మం, బును వ్రతములు యోగచర్యములు నిష్ఫలమై
చను బ్రహ్మచర్యనిష్ఠకు, ననుకూలుఁడు గానిఖలున కని రాదిమునుల్. 109

క. తరుణీసంగమ మెక్కడ, యిర వగుయోగదశ యెక్కడ డెయ్యారికి నే
తెరు వజితేంద్రియుఁ డగుదు, శ్చరితునియోగంబు దంభసంజ్ఞము కాదే. 110

వ. పరమేష్ఠి తనబ్రహ్మచర్యంబు పొలివోవక యుండ మానసు లగునాత్మజుల సృజియించె మీరు బ్రహ్మచర్యంబు గాదని నిందించితిరి. సాధువు లయ్యు [3]నసాధువులుం బోలె నిట్లు పలుకం దగునె నన్ను సంతతి వడయు మనియెద రేని భవద్వచనంబు సేసెద [4]నట సూడుం డని పలికి యతండు. 111

క. తనతపముపేర్మి ననపా, యనిరూఢం బైనకాయ సుమరంగ ఫలితా
శనునందుఁ దొడయొకటి యిడి, గొనకొని మథియించె విశదకుశకాండమునన్.

## ఔర్వుం డనుమునివలన నౌర్వానలంబు సంభవించినప్రకారము.

వ. అబ్భంగి నరణికరణి మథియింపఁ [5]బడునయ్యూరువువలన నౌర్వుం డనుపేర [6]నిరింధనుం డగుననలుండు తనయుండై జనియించి యాకసంబు దాఁకిన యొఱవుంటలు దెసలు వాదువ నొండొండ పెరుగుచుం దనతండ్రి యగునౌర్వమహామునియెదురనిలిచి. 113

క. కడు[7]ఁబెల్లగునాఁకలి నా, యొడ లెరియింపంగఁ దొడఁగె నొక్కట జగముల్
[8]పొడిపొడిగా దరికొనియెద, నెడపక యించుక యనుజ్ఞ యిమ్ము మహాత్మా. 114

వ. అనునవసరంబున లోకపితామహుండు సనుదెంచి యాద్యునిచేత నభినందితుండై నీపుత్త్రున కాహారంబును నివాసస్థానంబును నొసంగెద జగద్దాహంబునకుఁ దొడంగక యుండ వారింపు మనిన నతండు దేవా యేను కృతార్థుండ నైతి నిబ్బాలుని దెసఁ ద్రైలోక్యనాథుండ వగునీవు భావంబు సదయంబుగా నిలుపుటం [9]గడవ మే లెయ్యది యట్ల చేయుదు ననుటయు నవ్విశ్వగురుండు. 115

ఉ. అంబుధిలోన బాడబముఖాకృతి యీతఁడు దాల్చి పెల్చఁ దో
యంబులు గ్రోలుచుండుఁ బ్రళయావధియందు మదీయరౌద్రతే
జంబును దన్నుఁ బొందఁగ నసహ్యసముద్ధతితో సమస్తలో
కంబును [10]నీఱుసేయు నదిగార్యము నావుఁడు నమ్మునీంద్రుఁడున్. 116

1 ప్రజోత్పాదనంబు. 2 అశ్మకుట్టులు; అశ్మకుట్టను; అశ్మకుంటాశులు. 3 నసాధువులపోలె. 4 నట్లు. 5 గదంగిన. 6 నిరింధనుండగు. 7 జర్ఘగు. 8 పాడిపాడి. 9 గడుప 10 నిట్లు.

వ. అవ్విధం[1]బ యొనర్పం గొడుకు నాజ్ఞాపించె నతండును దనతేజంబు లోకబాధకంబు గాకుండ నుపసంహరించి సాగరంబునకుం జనియెఁ జతుర్ముఖాదులు తమతమ[2]నెలవుల కరిగిరి హిరణ్యకశిపుఁ డౌర్వునిం బూజించి సర్వాంగప్రణతుండై.

తే. అజుఁడు సనుదెంచి ప్రార్థించునట్టితపము, లోకమున నెవ్వరికిఁ జెల్లు నీక కాక
యేను భవదీయశిష్యుఁడ నెసరువొందు, నప్పటికి రక్ష యగువిద్య యానతిమ్ము.

వ. అనిన నమ్మహాతపోధనుండు నీవు సర్వభువనశత్రుండవు మిత్రుండవై నన్నాశ్రయించితి గావున మత్పుత్రు చేత నిర్మిత మైన[3]యనింధనాగ్ని రూప యగు విద్యమాయ నీకిచ్చితి సోమ[4]స్పర్శనంబు దక్కం దక్కినయెయ్యవియు దీనికిం బ్రతీకారంబులు గావు నీయన్వయంబున జనియించినవారి కెల్లను రిపునిగ్రహంబు వొందినయప్పటికి నిది వశగతయై యుండు ననియె నట్లు దైత్యపతివడసినయవ్విశేషం బిప్పుడు మయప్రయోగంబున నస్మద్బాధకం బై నయది. 119

క. సితకరునిఁ బనుపు మీనును, నతఁడు నయిన నిపుడ దీని నడంతు మనిన నా
శతమన్యుఁ డబ్ధిపతిభా, షితములకుం బ్రీతుఁడై శశిం జూచి తగన్. 120

వ. అవ్విధం బతని కెఱింగించి. 121

సీ. అంభోధిసుతుఁడ వనంతరసోదయంబులకుఁ గర్తవు సర్వభూతములకుఁ
[5]బోషకుండవు సమస్తౌషధివిభుఁడవు యజ్ఞంబులకుఁ బ్రాణమై తలిర్తు
సుధకు నాధారమై శోభిల్లు దాత్మవై యోగీశ్వరులకు మృత్యువు హరింతు
భూచ్ఛాయ మచ్చగాఁ బొలుపారుతనుకాంతిఁ బ్రసరించి తిమిరంబుఁ బరిభవింతు
తే. నీమహత్త్వంబు[6]మునివర్ణనీయ మట్లు, గాన దివిజుల కైనయక్కఱ దొలంగఁ
జేయు మిప్పాకశాసనియు శీతకిరణ, నీకుఁ దోడ్పడు నవపుఁడు నెమ్మి నతఁడు. 122

వ. పాకశాసనుశాసనంబు గయికొని దనుజానీకంబుపైఁ గడంగి. 123

మ. స్ఫురదాత్మీయమయూఖముల్గలయ [7]నంభోధృత్ప్రథం బంతయుం
బరగం జేసిన మానె నౌర్వదహనస్ఫారాకృతిం గ్రాలుదు
ర్భరమాయావిసరంబు దానవులదర్పస్ఫూర్తియుం డిందె న
ట్లురుదై యొప్పెడు[8]సేతఁ జేసి విధుఁ డుద్యద్ధాముఁడై వెండియున్. 124

మ. క్షితి యాకాశము దిక్కుల [9]న్దలిపి సూడ్కిం జెందనీకెందు [10]ను
ద్వృతసాంద్రోద్ధతిఁ బర్వుదుర్విషహనీహారంబుఁ బూరించి భూ
రితరా[11]రాతిబలంబులం బొదివి మూర్ఛిల్లన్ విశీర్ణిల్లఁ గం
పితచేష్టన్ దురపిల్ల విహ్వలదశన్ శీతిల్లఁ జేసెన్ వెసన్. 125

క. హిమకరునిసరియుమంచున, భ్రమసి ముదుఁగుదైత్యకోటిఁ బాశాభిహతిన్
సమయించె వరుణుఁ డవ్విధ, మమితాద్భుతకారి యయ్యె నాలోకింపన్. 126

---

1 బొనర్పం. 2 నివాసంబులకుం జనిరి. 3 యనింధనాగ్ని; నిరింధనాగ్ని. 4 స్పర్శంబు. 5 బోషకుఁ డవుదు సర్వౌషధీ. 6 ముఖ. 7 సంభోధృత్ప్రథం. 8 సట్టిచేఁత. 9 నైలిపి. 10 నుద్ధత. 11 హేతిజలంబులం.

వ. ఇత్తెఱంగునం బ్రాలేయపాశప్రహారణులైనయయ్యిందుప్రచేతసులచేత నచేత
నంబై తూలు దైతేయసైన్యవ్రాతంబులం జూచి మయుండు క్రమ్మఱ నాత్మీయ
మాయానుండగుక్రౌంచుండు నిర్మించినపార్వతి యనుమాయగీర్వాణులదెసం బ్రయో
గించి ప్రచండగండశైలకరాళంబును బ్రబలపవనోద్ధూతపాదపోత్కటకరా
ళంబును బ్రకుపితపంచాస్యవ్యాఘ్రఘోర[1]కంధరంబును నగుపర్వతసంచయంబు
సర్వదిశలం బుట్టించిన. 127

ఆ. కోటిరాలు వచ్చి కూలె మ్రాఁకులు వచ్చి, పొదివె సింగములును పులులు వచ్చి
కఱచె నట్టిభంగి గాసిరై రమరులు, మానెం జంద్రవరుణమదము పేర్మి. 128

క. తలలు వగిలియును జేతులు, నలిసియుం గాళులునుం దొడలునడుములుం బార్శ్వం
బులునొగిలియు వాహనములు,నలుఁగులుం దుమురయ్యె[2]నులిసెననిమిషబలముల్.

క. సరసిజనాభుఁడు పక్కఁగ, సురనివహమునందు రూపు[3]సాం పెడలనివాఁ
డరిదిగ వెదకినలేఁ డు, ప్పురుసునవెంతయును నెడరు వాటిలినతుదిన్. 130

వ అగ్నిమారుతులం బిలిచి విష్ణుండు మీరిమ్మాయ [4]మాయునట్లుగా నాత్మీయతీవ్రత
సూపి యేపారుం డని పనిచిన. 131

శా. దీప్తజ్వాలము లొక్కపెట్ట దెసలం దీవ్రానుబంధోద్ధత
వ్యాప్తిం బర్వఁగ సర్వదానవబలవ్యాలగ్నుఁడై పేర్చునా
సప్తార్చిన్ బలవంతుఁ జేయుచు నభస్వంతుండు దుర్దాంతుఁడై
సప్తస్కంధములం గదల్చి పొదలెన్ సంపాతచండాకృతిన్. 132

ఉ. ఘోరయుగాంతవహ్నిఁ బటుగోత్రనగావళియెల్ల భస్మసా
త్కారము నొందునట్లు చెడి ధారుణిఁ జూర్ణపుంబ్రోవు లయ్యె న
మ్మారుతమిత్త్రుచే రిపులమాయపుఁగొండలు దేవశత్త్రులున్
భూరిరథాశ్వనాగచయపూర్వముగాఁ బొడియైరి పోరిలోన్. 133

వ. ఇట్లు సకలసైన్యంబులు సమసిన మయుండు సవిస్మయుండై తిరిగె దొరలును సై
రింపలేక తొలంగిరి చెలంగి రథాంగధరుం గీర్తించుచు నమర్త్యులు సమరజయ
విభాసితులైరి లోకంబులు ప్రమోదమేదురంబులై పొదలె నెందునుం దొంటి
యట్ల మహాధ్వరంబులు ప్రవర్తిల్లెం దపోధనులతపంబులు నిర్విఘ్నంబులై తల
కొనియె ధర్మంబును బ్రబలంబై నలుకాలును మోపి నడచె సమ్యక్పరిపాల
నంబు గాంచి భూదేవి భూరిస్థైర్యంబు వడసె వర్ణంబులు నాశ్రమంబులు నిజా
చారంబు లంగీకరించె నంత. 134

## ఇంద్రాదిదేవతలతోడం గాలనేమియనురాక్షసుఁడు యుద్ధముచేయుట.

సీ. రౌద్రరసస్వభావోద్రేక మంతయు సాకారమై తనరారె ననఁగ
వీరగుణోల్లాసవిభవంబు సర్వంబు నవయవప్రౌఢిఁ గ్రొవ్వలరె ననఁగ

1 కందరంబు. 2 మలిగిరి. 3 పొంపుచెడని. 4 తూయించు.

గర్వసర్వస్వరేఖాతత్త్వ మఖిలంబు విగ్రహవ్యాప్తి గావించె ననఁగ
దర్పసంభారదుర్ధమవిశేషం బెల్లఁ దను[1]వికాసంబు గైకొనియె ననఁగఁ
ఆ. ప్రళయకాలదహనుప్రతిబింబ మనఁగఁ గ్రౌ, తాంతరోషవికృతి కాత్మ యనఁగ
నెగడువాఁడు కాలనేమినా నొకదైత్యుఁ, డపరిభావ్యబలనిరస్తరిపుఁడు. 135

క. శతభుజుఁడు శతశిరస్కుఁడు, శతశిఖరోదగ్రశైలసదృశుఁడు దీప్తా
యతపింగశ్మశ్రు[2]గళా, న్వితనీలశరీరుఁ డుగ్రవీక్షణుఁ డెందున్. 136

వ. వనరుహాసనువలన లబ్ధవరుండు గావున నసురులపరాభవంబునకు నమరులవిజ
యోత్సవంబునకుఁ గరంబు గలుషించి దనుజనాయకుల నందఱ నాశ్వాసించి
పురికొల్పుకొని క్రమ్మఱ సర్వసైన్యంబుల సమకట్టించి యగ్రణియై సురలమీఁద
నెత్తి నడతెంచిన నాదిత్యు లందఱు నత్యంతసంరంభంబున జంభారిపురస్సరుం
డుగాఁ గడంగి రప్పుడు. 137

క. బలియుఁ డగుప్రభావు తమకుం, గలిమిం దలఁకేది రిపులఁ గన్నంతన దై
త్యులు మది నరవాయిగొనక, యలఘుప్రహారణమహోగ్రులై తాఁకుటయున్.

క. ఇరువాఁగునకుం గయ్యము, కర మద్భుతభంగి నమరెఁ గరిహయసుభట
స్ఫురితాంగశకలచయదం, తురమై సంగరధరిత్రి దుస్సంచరగాన్. 139

ఉ. తార విరోచన ప్రభృతిదానవముఖ్యులు దర్పరోషదు
ర్వారసముద్ధతిన్ బటుపరాక్రమకేళి యొనర్పఁ దన్మహో
దారత కోహటింపక శతక్రతుముందట నగ్నిదండభృ
ద్వారిపు లాదిగ్గైనసురవర్యులు గోల్తలచేసి రుక్కనన్. 140

చ. పరిఘనిభిన్నులై ముసలపాటితులై కరవాలకృత్తులై
శరపరికీర్ణులై పరశుసంప్రవిదారితులై గదావిభం
గురులయి తోమరప్రకరకుంఠితులై సమరావనిన్ సురా
సురలు పరస్పరాభిహతి శోణితపూరము నించి రయ్యెడన్. 141

వ. అయ్యవసరంబున. 142

ఉ. కోఱలు గీఁటుచు న్నయనకోణములన్ దహనస్ఫులింగముల్
గాఱఁగ నూర్పులం జదల గాలిని యొక్కట తూల బాహువుల్
నూఱునుజాఁచి మై వెనిచి నూఱుశిరంబులు నూర్ధ్వదిక్తటుల్
దూఱఁగఁ గాలనేమి రణదోహలియై కడఁగెన్ సముద్ధతిన్. 143

వ. ఇట్లు గడంగి చరణజానూరుకటినిపాతంబులం గూర్పరముష్టితలాఘాతంబుల ని
శాతహేతిప్రకరప్రహారంబులం గ్రూరసాయకవిదారణంబులం దరతరంబ బృం
దారకసైన్యబృందంబుల నొప్పరిపుచ్చుచుఁ దఱిమి యతం డైరావణారూఢుండై
యున్నశతమన్యు నంతంతం గని యట్టహాసంబుతో నాహ్వానంబు నేసి. 144

1 వికారంబు. 2 కచా.

మ. యిదె కంటే సురనాథ నాభుజమునం దేహారెదుర్ ఘోరమై
గద నీయూదల వ్రయ్యఁ దాఁకి మెదళుం గ్రమ్మించు నేఁడాదిగాఁ
ద్రిదశేంద్రుం డనుపే రడంచి విజయోద్దీప్తుండనై యేన యే
లుదు సందేహ మొకింతయుర్ వలవ దీలోకత్రయీరాజ్యమున్. 145

క. అనుచుం గదియుడు నింద్రుఁడు, ఘనభిదురము వైచె ఘోరకఠినదనుజుఁ ద
ద్ఘనవక్షస్స్థలపాతం, బునఁ గుంఠితధారయయ్యెఁ బొలుపఱి యదియున్. 146

తే. కులనగము లైనవ్రయ్యలై కూలునట్లు, గా నొనర్చునక్కైదు వాకరణిఁ గష్ట
భావ మొంది క్రమ్మఱ వచ్చి పాకశాస, నునికరము సేరె నెంతయుఁదనుకు సొచ్చి.

సీ. ఆలోన గద [1]పూన్చి యభ్రమాతంగంబు కుంభపీఠంబు వగుల్చి యసుర
మఱియొక్కవ్రేటున మఘువవక్షంబును నొగిలించుటయును నేనుంగుఁదాను
బీనుంగు లైనట్లు పృథివీస్థలంబునఁ గూలి గోత్రధ్వంసి కొంతవడికిఁ
దనుఁదానె సవరించుకొని గజేంద్రుని డిగవిడిచి నెమ్మనమున వెగడుఁ గదురఁ

తే. బాఱెఁగరియునునొకభంగి[2]బ్రతికివిగత,[3]తోయమగుతోయదమునకుఁదోయనంగ
మదవిహీనమై యచ్చోన కదలకుండె, నస్తనిర్ఘరకృతి యగునద్రివోలె. 148

వ. ఇట్లు మహేంద్రు మర్దించి యమ్ముఖంబున నమ్మహాదైత్యుండు. 149

క. ఫణిపాశము ద్రెంచి ధను, ర్గుణనిస్వన [4]మడర వాఁడికోలలఁ దనుపుర్
వ్రణితిగ నొనర్చి వరుణుని, రణకర్మోద్యమమునకుఁ బరాఙ్ముఖుఁ జేసెన్. 150

వ. మఱియును. 151

క. పరిఘమున నురము శిరమును, బఱియు నడఁచి ధనదు మూర్ఛపాలువఱచి కి
న్నరకోటిఁ బఱపి యాతని, సిరికొడన నిధిచయంబుఁ జేకొనియె వడిన్. 152

వ. తదనంతరంబ. 153

*సీ. మెచ్చక యెదురైనమృత్యువు మెడ ద్రొక్కి క్రొవ్వాఁడికోఱలు [5]ద్రవ్వరాచి
కింకలో [6]జంకించి కిన్నరగణముల పొంకంబు సెడఁ గొంకువోవ నడిచి
మదురువుగొనిమాఱుమలయుకారెనుఁబోతు[7]నొడిసికొమ్ములుపట్టి మడఁగద్రొబ్బి
మండెడుపటుకాలదండంబు చేతులఁ బిసికి వేఁడిమి యార్చి బెండుచేసి

తే. [8]పిఱికిప్రాణులఁ బొరిగొనుబిరుదుమగఁడ
వగుదు నీవని యందంద మొగముమీఁదఁ
జప్పటలు వెట్టి యాతఁడు జమునిలావుఁ
జేవయును బొల్లగాఁ గాకుచేసి విడిచె. 154

వ. ఇత్తెఱంగున లోకపాలురుం దూలినఁ దక్కినవేల్పులు కన్నవారు కన్న తెరువు
నం బఱచిరి గాలనేమియుఁ దత్పదంబు లాక్రమింపఁ దగినయధికారులంబనిచి.

1 పూంచి. 2 బ్రదికి. 3 తోయదంబునకుం దన్నుఁ. 4 మొఱఁగ. 5 ద్రవ్వరాల్చి. 6 జంకించు. 7 వడిపి. 7 పద. * ఇంచుకమార్పుతో నీపద్యము నృసింహపురాణము లో రెండవయాశ్వాసమున 119 వ పద్యముగ నున్నది.

శా. స్వర్గద్వారము గాయుదీవ్రకరు నుత్పాటించి తారాగణాం
తర్గామిం దుహినాంశుఁ ద్రోచి త్రిజగత్సంసేవ్యు హవ్యాశనున్
దార్గత్యాన్వితుఁ జేసి వారినెలవుల్ దానై తదీయక్రియా
సర్గంబున్ దనసొమ్ముగాఁ గొనియె నాశ్చర్యోగ్రవీర్యంబునన్. 156

వ. మఱియునుం [1]బ్రభావబంధురుం డగుట [2]ననిలస్కంధంబులు నూర్ధ్వభువనబంధం
బులు నతనియధీనంబు లయ్యె సకల[3]సాగరశిలోచ్చయసమేత యగుభూతధాత్రి
యు నతనిచేతికి వచ్చి తచ్ఛాసనంబున నిలిచె నప్సరోగంధర్వాదులుం దదీ
యసేవావృత్తంబ యూఁదిరి దేవతలు చెడిపోయి పలుచోట్లం బడియుండి రివ్వి
ధంబునుం గనియును విష్ణుండు వానికిం గాలపరిపాకం బగుట యపేక్షించి యూర
కుండె నట్లు సర్వపదేశ్వరుండై యసురేశ్వరుం డయ్యసురవంశంబు ప్రశంసనం
బొనర్ప దర్పవిభవంబున శోభిల్లె. 157

కాలనేమి విష్ణుదేవునిమీఁద యుద్ధసన్నద్ధుఁడై పోవుట.

చ. తుదయును ధర్మమున్ శ్రుతము సత్యము లక్ష్మియు నాఁగ నెందుఁ జెం
పమరెడువిష్ణుసంశ్రితము లైదు దెఱంగులు దన్నుఁ జేరమిన్
సమధికరోషతన్ సకలసైన్యసమేతముగాఁ బరాక్రమో
ద్యమ మెసఁగం గడంగెఁ గమలాక్షునిమీఁద జయాభిలాషియై. 158

వ. అప్పుడు. 159

తే. దైత్యవంశనాశము మదిఁ దలఁచుచున్న, యాదిదేవుని విష్ణు ననంతుఁ గాంచి
కలఁగు డెందముతోడ నక్కాలనేమి, యిట్లనియె నతఁడాదిగా నెల్లవినఁగ. 160

సీ. ఏకార్ణవంబునం దెవ్వఁడు మధుకైటభు లనువారి గీటడంచె
దితిజవంశమునకుఁ [4]దేవరయైనహిరణ్యకశిపు నెవ్వఁడు నఖాగ్రములఁ జీరె
ననిమిషారణి యైనయదితిగర్భంబున [5]ననలాభుఁడై యెవ్వఁ డవతరించె
బలియుఁడై యెవ్వఁడు బలిఁ గట్టి తనమూఁడువిక్రమంబుల లోక మాక్రమించె

తే. నసురకామినీనేత్రతోయములు గురిసి, యంబుదద్యుతిఁ ద్రిదశసస్యంబుఁ బ్రోచు
నెవ్వఁ డవ్విష్ణుఁ డతఁడునాకిచటఁ బట్టెఁ, బగయడంగింపఁగను[6]బట్టెభాగ్యఫలము.

మ. ఘనకల్పాంతపతంగబింబసమచక్రం బాజిఁ ద్రిప్పుచుం
దునిమెం బల్వుర నస్మదన్వయుల నీదోర్దర్పధుర్యుండు నేఁ
డును దైత్యాబ్ధులఁ గ్రోల నౌర్వశిఖియాటోపంబునం బేర్చునీ
తనియయ్యస్త్రము యింతకంటెను నిమిత్తం బెద్ది వైరాప్తికిన్. 162

క. జాత్యంతరములఁ బొందుచుఁ, గృత్యం బొకఁ డెఱుఁగఁ డితఁడు గీర్వాణగణ
ప్రీత్యర్థము దైత్యాన్వయ, మృత్యువయై యెసఁగు నొప్పుమికి మితిగలదే. 163

1 ప్రతాప. 2 విజ. 3 జలధి. 4 నవ్వ. 5 నసుజాతుఁడై. 6 పుణ్యఫలముగంటి.

వ. వైకుంఠుం డనంతుండు విష్ణుం డనుపేళ్లు గలిగించుకొను జెల్ల నదియకాదె కావు
న నియ్యపరాధంబు లన్నింటికి ఫలం బనుభవింపఁ గలవాఁడై నాబారిం బడియె
నిన్నారాయణు వధియించి పూర్వులఋణంబు నీఁగెదం గాదేని మత్సాయకదళి
తదేహుండై యుత్సాహంబు విడిచి యితండు నన్ను శరణంబుసొచ్చి ప్రణమిల్లె
డు నదియును మహనీయంబగు ననిపలుకుచుం గలహార్థియై కదియునెడఁ దద్భాషి
తంబు లాకర్ణించి గోకర్ణశయనుండు నయనారవిందంబులు మందస్మితవికాసంబున
నుద్వృత్తంబులుగా నాసవృత్తవిహీనుం జూచి యిట్లనియె. 164

తే. క్రొవ్వి యివ్విధమున [1]నీవు గొన్నికాఱు, లఱచినంతన నీచేత నగునె యొకటి
యాడినట్లు చేయనివాని నకట పురుషుఁ, డండ్రె రజ్జులాడు నేసూరుఁ డైనవాఁడు.

ఉ. దానవకీట నీవటు పితామహుఁ డిచ్చినయీగి నమ్మి దు
ర్మానఘనుండవై సదవమాన మొనర్చితి దాని కంతకుం
బో నినుఁ దొంటిదానవులపోకన పుచ్చి నిలింపులక్ యథా
స్థానములందు నిల్పెద ముదంబునఁ దాపసకోటి మెచ్చఁగన్. 166

వ. అనినం గినిసి విబుధవిరోధి క్రోధద్విగుణారుణరోచు లగులోచనంబులం బుండ
రీకలోచనుం దప్పక చూచి [2]బాహాశతంబునం బృథగ్విధంబు లైనయాయుధంబు
లన్నియుంబూన్చిమయతారవిప్రచిత్తిప్రభృతిదైత్యులాత్మీయప్రహరణపాణులై
తోడం దఱుమం దఱికిం జొచ్చి పొదివినం గులశోణీధరంబు[3]పోలిక నక్షోభ్యుం
డై యాసమరవిచక్షణుండు నిలుచుటయుం గని సైరింపక. 167

ఆ. కాలనేమి యేచి కాలదండమువోని, ఘోరగద యమర్చి దారుణంపు
హాస మెసఁగ నుఱక యడరి గరుత్మంతు, గుఱిచి వీచి వైచెఁ గ్రూరభంగి. 168

క. హరి చూచి వెఱఁగువడ [4]న, ప్పరుషప్రహరణము వచ్చి పక్షీంద్రుని ని
బ్బరముగఁ దాఁకిన వడఁకెం, బొరి నాతఁడు వజ్రనిహతభూధరము[5]క్రియన్. 169

చ. కరుణఁ దదీయదుర్భరము గ్రక్కున మాన్పి జవంబు సత్త్వవి
స్ఫురణముఁ దొంటికంటెనుఁ బ్రభూతముగా నొనరించి దేవుఁ డు
ద్ధురుఁ డగుశత్రుఁ జంపుటకు దోహలియై రభసోగ్రభంగి నా
గరుడనితోడఁ గూడ నిజకాయము వర్ధనమొందఁ జేసినన్. 170

శా. బాహువ్యాప్తి యశేషదిగ్భరితమై భాసిల్లె వక్షస్థ్సల
వ్యూహాక్రాంతి నిరుద్ధమయ్యె గగనం బూర్ధ్వంబు మూర్ధాగ్రస
న్నాహవ్యాహతిఁ దూలె నంఘ్రి [7]యుగముక్ సర్వోర్వియుం గెందె సం
గాహంబుక్ సురశత్రు లుద్ధతభయక్షోభార్తులై [8]రెల్లెడన్. 171

ఉ. క్రమ్మఱ విశ్వవిక్రమణకర్మ మితండు [9]దొడంగె నొక్కొ చో
ద్యమ్మిది యంచు వేల్పులును దాపసులుం బరమేశ సత్కృపా

1 నిపుడు. 2 బాహు. 3 పోలిక. 4 నప్పరుషు. 5 గతిఁ. 6 క్రాంత. 7 మహిముక్. 8 రత్తఱిక్. 9 దొణంగె.

ర్ధి మ్మగుచూడ్కిఁ జూడు మము దైత్యవిఘాతన మాచరింపు లో
క మ్మఖిలంబు గావు మని గాఢమతిం [1]బ్రణుతించి రవ్విభున్. 172

**విష్ణుదేవుండు చక్రాయుధముచేతఁ గాలనేమిం జంపుట**

వ. అమ్మహాప్రభావుండు భవ్యం బగునిజతేజంబునం బ్రత్యర్థితేజంబు తిరోహితంబు సేయుచుఁ గల్పాంతసహస్రకరమండలప్రచండంబును దుస్సహసహస్రా[2]రోపేతంబును విమతసహస్రమేదోరుధిరదిగ్ధంబును సకలచరాచరభూతభయావహోత్సేకంబును సమస్తవినతజనాభయప్రదానదుర్గర్వితంబును సర్వభువనపూజితంబును సాక్షాత్పరమేష్ఠి[3]సృష్టంబును నపరిభావ్యప్రభాపటలదుర్దర్శనంబును నగుసుదర్శనచక్రంబు కరంబున నమర్చి. 173

మ. సురవిద్వేషియుఁ సరోషపరుషస్ఫూర్తిం బ్రయోగింప న
ప్పరమాస్త్రంబు ప్రశస్తమై చని వెసన్ బాహావనం బంతయు
స్మరియం జేసి శిరంబులెల్లఁ దునుమన్ మ్రోడై తదీయాంగ మ
చ్చెరువారం దనతోంటినిల్కడన నిల్చెం గొంతసేఁ పడ్డివిన్. 174

మ. వినతాసూనుఁడు దాని సైఁపక మహావిస్తీర్ణముల్ గాఁగ గ్ర
క్కున తెక్కల్ ప్రసరించి వాయుసమసంక్షోభంబునం బాటి తాఁ
కినఁ దద్వక్షము [4]తాఁకునన్ విఱిగి సంక్షీణాసుఁడై కూలె దై
త్యుని[5]దేహంబు ధరిత్రి గ్రక్కదల వాతోద్ధూత[6]మేఘాకృతిన్. 175

వ. ఇట్లు కాలనేమి కాలగోచరుం [7]డగుటయుఁ దక్కినప్రధానదైత్యులవిశ్వరూపు విశ్వవ్యాప్తివలన నెందునుం బోవనేరక క్రోల్పులికోల్లలం జిక్కినజింకల[8]తెఱంగున భ్రమసియున్నవారున్నచోటన యడంగ యొదుఁగ నమ్మహాబాహుండు బాహుబలం బమర నమితవిక్రమంబు లగుచక్రగదాఖడ్గంబులం దదీయదేహంబులు వ్రయ్యను జదియను దునియనుం జేసి ధరణిం దొరంగించెఁ బెరయసురులు నవ్విధంబునఁ బొడవడంగి రిబ్బంగిం దారకామయం బనుపేరియద్దారుణసంగ్రామంబు నివృత్తం బగుటయు విజయవిభాసి యగునవ్వాసవానుజు నభినందింప నరవిందాసనుండు సిద్ధసంయమిసమేతుం డై చనుదెంచి సబహుమానంబుగా నిట్లనియె. 176

తే. సురలభంగించి సన్మునీశ్వరుల కెగ్గు, చేసి త్రైలోక్యమును గాసి[9]సేయుచుండు
నాత్మ నన్నునుఁ జీరికినైనఁ గొనఁడు, దనుజుఁ డింతటివార తత్సహచరులును.

ఉ. ఈయసురేంద్రు గూల్చుటకు నీవాకరుండును దక్క లేఁడు నా
రాయణ మూఁడులోకముల నన్యుఁడు వేల్పుల[10]యుక్కుగొట్టు ఘో
డాయతశక్తిమైఁ బెటికి తత్ప్రతిఘాతవిభూతి నెన్నఁడుం
బాయకయుండ నిచ్చఁ గడుభవ్యునిఁ జేసితి దేవతావిభున్. 178

1 వినుతించి. 2 ఘోరంబును. 3 శ్లిష్టంబును. 4 నె పోకినం దిరిగి. 5 కాయంబు; మొండెంబు. 6 భూజాలకలిగా. 7 డయినఁ. 8 విధంబున. 9 సేనా నెందు. 10 యక్కుగోలు.

ఉ. ఈవిధ మేను మెచ్చి నిను నిష్టవరంబులచేఁ బ్రకామసం
భావితుఁ జేయఁగోరి యిటు పన్నుగ వచ్చితి [1]నిచ్చమైఁ ద్రిలో
కీవరదుండ వీవు పరికింపఁగ నీకొకవాంఛితంబు ల
క్ష్మీవర యెందు లేమి గని సిగ్గునఁ బొందె మదాత్మ యిచ్చుటన్. 179

క. నినుఁ జూడఁ గోరి యున్నా, రనఘా మల్లోకవాసు లగుమునివరు ల
వ్వినుతాచారులు ధన్యతఁ, దనరు [2]తెఱఁగొనర్ప వలయుఁ దద్దయుఁ గరుణన్

వ. కావున నస్మదీయస్థానంబునకు నాతోడన యరుగుదె మ్మనినఁ బరమేష్ఠివాక్యం
బునకు నియ్యకొని విష్ణుండు జిష్ణుప్రముఖు లగుదివ్యులం జూచి యిట్లనియె.

మ. అమరారాతు లనేకు లీరణమునం దస్మన్మహాచక్రవి
క్రమగర్వంబునఁ గాలనేమిమునుగాఁ గాలాంతముం బొందిరే
క్రమమో తప్పిరి రాహువుఁ బలియు లోకం బింక నిశ్శంకతో
సముదీర్ణం బగుఁగాక యెల్లవిధులన్ సంప్రాప్తనైజస్థితిన్. 182

తే. లోకపాలురు దమతమలోకములన, తొంటియైశ్వర్యములు నిత్యధుర్యమహిమ
నుల్లసిల్లంగఁ గైకొని యుండువారు, గాత యాత్మీయు లానందఘనతఁ [3]బొంద.

క. క్రమమున హవ్యముఁ గవ్యము, నమర పితృప్రీతిసేయ ననఘుసుస్థై య
జ్ఞములు ప్రవర్తిల్లఁగ ధ, ర్మము పాదలి చరించుగాత మహి నలు[4]కాలన్.

మ. కుటిలాచారులు దైత్యు లెప్పుడును మీకుం గీడుగావింప ను
త్కటరంధ్రంబులు వేచి యుండుదురు నిక్కం బెమ్మెయిన్ వారి న
మ్ముట కర్తవ్యము గాదు సాత్త్వికమతు ల్ముగ్ధాత్మకుల్ మీర [5]లో
క్కటియు న్నేరరు మాయ నేమఱకుఁ డేకర్జంబులందుం బగన్. 185

వ. ఏను బోయివచ్చెద నని యానతిచ్చి యప్పరమేశ్వరుండు పరమేష్ఠి పురస్సరుండై
తోడ్కొనిపోవం దదావాసంబునకుం జని యందు. 186

క. ప్రాతస్సవనాహుతు లగు, వైతానికవహ్ను లిద్ధవైభవమునఁ బ్ర
స్ఫీతంబులుగా నొప్పుమ, హాతాపసవరుల సంయతాత్ములఁ గనియెన్. 187

వ. కని యమ్మహాత్మాధ్వరంబులఁ దనకు హితంబులుగాఁ గల్పితంబు లగుభాగంబు
లభినందింపుచు నయ్యింద్రానుజుం డమ్మునీంద్రులకుఁ బ్రత్యేకంబ యభివాద
నంబు సేసి త్రేతాగ్నులకుం బ్రదక్షిణించి సద్యోహుతాజ్యసౌరభోద్గామంబు
లగుతదగ్రిమధూమంబు లుపాఘ్రాణింపుచు ఖచితమాణిక్యజాలంబులగుకనకచ
షాలంబుల నుజ్జ్వలరూపంబు లగుసమున్నతయూపంబు లాలోకింపుచు విస్తారిత
మనోమోదంబు లగువేదనినాదంబు లాకర్ణింపుచు బ్రహ్మలోకంబు గలయం
గ్రుమ్మరుసమయంబున 188

1 మెచ్చితిం. 2 తెఱంగాచరింపు తద్దయు. 3 బొంగ. 4 వొప్పఁగ. 6 లోకూట యెన్నండును.

క. యజమానులు ఋత్విజులును, [1]యజనసమేతు లయియున్ననిమిషులుఁ బ్రహ్మో
దజదాత్ములగుచు నవ్వి, శ్వజగద్విభు నధిగమించి సముదితభక్తిన్. 189

తే. అర్ఘ్య మర్పించి ప్రాంజలులై మహాత్మ, క్రతువులకు నెల్ల నగ్రపూజితుఁడ వీవు
నీవు లేనిసంయమనములు నిష్ఫలములు, వేదవిహితంబు లగుసర్వవిధులు నీవ

చ. దనుజవిభంజనార్థముగ దారుణయుద్ధ మొనర్ప నీవు వో
యిన నఖిలక్రియా[2]తతియు నే మటువాయఁగఁ బెట్టి నిన్నె చిం
తన మొనరించుచుండితిమి ధన్యుల మైతిమి నేఁడు నీజయం
బునఁ బరమేశ మాకొలువు మోదమెలర్పఁగఁ గైకొనం దగున్. 191

వ. అనిన వారియాలాపంబు లాలించి యభ్యర్చనంబు లాదరించి [3]యంచలం బ్రత్యే
కపరిగ్రహంబున ననుగ్రహించి యద్దేవుం డాదిదేవుం డటఁ బితామహునకుం
బ్రణమిల్లి వీడ్కొని తదీయలోకంబు వెలువడి తనకుం బురాణసంశ్రయం బగు
దుగ్ధసాగరంబున కరిగి. 192

మ. ఇనచంద్రద్యుతికోటికిం జొరఁగరాం కెల్లప్పు [4]డాత్మావధా
వనసామగ్రిన తేజరిల్లుచు నజస్వారాజులం బొట్టి యె
వ్వనికిన్ దుర్గమమైనపుణ్యపదవిన్ వైకుంఠనామంబు న
ర్థి నధిష్ఠించి యనంతరంబ పరమోద్దీప్తస్వరూపంబునన్. 193

## నారాయణుండు యోగనిద్రాపరాయణుండై యుండుట.

ఉ. వేయుశిరంబు లొప్పఁ బది [5]వేలుకరంబు లెలర్ప నొప్పి నా
రాయణుఁ డాద్యమైన తనయంచితతల్పముఁ జెంది పెక్కువేల్
హాయనముల్ పరిభ్రమణ మందుల నొందినడప్పమాన్ప భ
ద్రాయితసుప్తిఁ గోరి కనుదమ్ముల[6]దోయి యొకింత మోడ్చినన్. 194

మ. మును గల్పాంతమునందు విచ్చలవిడిన్ మోదంబు [7]పరిల్లఁగాఁ
దనుఁ బాటించి [8]విలోపభోగమహిమన్ ధన్యాత్ముఁడై విశ్వమో
హనునాఁ బ్రాజ్ఞులచేతఁ గీర్తనలు నిండారంగఁ గన్నట్టి ని
ద్ర నెటేం జెందెఁ దదీయభావము సముద్యద్దివ్యయోగాకృతిన్. 195

వ. ఇవ్విధంబున నిద్రితాత్ముండై యద్దేవుండు. 196

ఉ. ఈతఁడు నిత్యసుప్తుఁ డని యిచ్చఁ దలంపఁగఁ గొంత జీతఁ డు
ద్యోతితసత్త్వబోధుఁ డని యూహ మొనర్పఁగఁ గొంద జీతఁ డు
ద్ధూతవికారుఁ డిట్టిఁ డనఁ [9]దోఁచెడువాఁ డనఁ గొంత యచ్యుతుం
డాతతలీల [10]చూపె దనుజారులకున్ భరమయ్యె నాత్మలన్. 197

1 యజనసమన్వితులునైన యయ్యనిమిషులున్, బ్రజనితముదాత్ములై వి,శ్వ. 2 వితతి. 3 యంచలం. 4 డు న్నాత్మభా వసరోజామహిమన్. 5 వేలభుజంబు. 6 దోయొకయింత. 7 సంధిల్లఁగాఁ. 8 చిరోప. 9 దోఁచునెవాఁ డొకకొంద. 10 చూపె.

సీ. ఘర్మాంతమున సుప్తి గైకొని యతఁడు ప్రమోదింపఁ బర్జన్యుఁ డాదరమునఁ
[1]పుష్కలావర్తకంబులు [2]లోనుగాఁగ సర్వవలాహకంబులఁ బనిచి జగము
నాప్లావితము సేయు[3]నప్పుడు వర్తిల్లు నుడుగు యజ్ఞాదిమహోత్సవములు
మేఘాపగమమున మేల్కనఁగా సర్వకల్యాణములు సమగ్రతఁ దలిర్పఁ
తే. బతిఁ బతివ్రత యనిశంబుఁ బరిచరించు, నట్లువిభు నిచ్చ యెఱిఁగి యిట్లనుసరించు
చుండు నయ్యోగనిద్ర యన్యులకశక్య, నిష్ఠ కల్పంబు లిటు లోలి నిద్రసలుప.

వ. ఒక్కొక్క కారణంబున నాఖిలదర్పు లగుదానవులవలన భువనంబులకు నుపద్రవం
బులు దనికినం బలరుదివిజులదుస్స్థితి యెఱింగి యయ్యాదిపురుషుండు గర
ణీయానురూపంబు లగు(రూపంబుల) నవతారంబు లంగీకరించి జగన్మంగళంబు
నిర్వహించు నని యిట్లు వైశంపాయనుండు విష్ణుమూలప్రకృతియుఁ దదీయా
వతారకారణంబులు జనమేజయునకు సవిస్తరంబుగాఁ జెలిపినవిధంబు. 199

శా. లోకస్తుత్యచరిత్ర నిత్యకరుణా[4]లోలన్మనస్సూత్ర య
స్తోకశ్రీతులితామరేంద్ర జనచక్షుఃపూర్ణిమాచంద్ర దా
నాకల్పోజ్జ్వలహస్తపద్మ శశిచూడాధీన ధీసద్మ స
ర్వాకారస్ఫుటబాహువిక్రమనికామాప్తోదయ[5]ప్రక్రమా. 200

క. ధీరసకలార్థిలోకా, ధార జితవికార సుకృత[6]ధారలసితస
ద్ధారాదుర్దిననిర్ముషి, తారిద్యుతిభార నిత్యహర్షస్మేరా. 201

మాలిని. వితతవినయవిద్యా విప్రధర్మాత్మవిద్యా
జితసకలసపత్నశ్రీక సమ్యగ్వివేకా
మతివిభవసుహేంద్రామాత్యసౌజన్యనిత్యా
చతురచతురుపాయా [7]సత్త్వసత్త్వైకయుక్తా. 202

గద్యము. ఇది శ్రీశంకరస్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానంద సౌందర్య
ధుర్య శ్రీసూర్యసుకవిసంభవ శంభుదాసలక్షణాభిధేయయెఱ్ఱయనామధేయ
ప్రణీతంబైన శ్రీహరివంశంబునం బూర్వభాగంబునందుఁ జతుర్థాశ్వాసము.

1 పుష్కలావర్తాద్యములు. 2 లోనుగాఁగల బలువలాహకకోటి. 3 నప్పుడు త్ర. 4 లంబన్మనస్సూత్ర. 5 ప్ర
యా. 6 ధారాయితస; ధారయుతలస; ధారాఢ్యసితా. 7 సత్త్వసత్త్వైక.

# పూర్వభాగము-పంచమాశ్వాసము.



ధరణీసంభృతగృహ
మేధివ్రత విభ్రమోహితవిష్ణుకథా
మాధుర్యబహువిధశ్రుతి
సాధితచాతుర్య వేమజనపతివర్యా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పినట్లు విశ్వంబునకుం బరాయణుం డగునారాయణుండు దుగ్ధసాగరంబున విముగ్ధయోగనిద్రావశుండై నివసింపం గ్రమంబునం గృతత్రేతాహ్వయంబు లగుయుగంబులు రెండును [1]గడచనం దృతీయయుగావసానం బగు[2]కాలఁది బ్రజాభారపీడితయై పృథివి [3]యాక్రోశింప [4]ననుక్రోశవశంబునం బొంది బృందారకులు శతానందున కెఱింగించి యతని మున్నిడికొని. 2

తే. నాగశయనీయశయు మహానందు నాది, దేవు భువనపావను [5]సుధీభావనీయుఁ
బ్రకటమధురవాక్యంబులఁ బ్రస్తుతింప, నల్ల నాలించి మేల్కని యచ్యుతుండు.

ఉ. తెల్లనితమ్మిఱేకులకుఁ దియ్యపునెచ్చెలు లైనకన్నులం
జల్లనిచూపు చూచి యిటు సంగతులై చనుదెంచినారు మీ
రెల్లను లోకముల్ శుభసమేతములే యసురాధముల్ ప్రవ
ర్తిల్లరుగా సమస్తజగతీపరిపీడ యొనర్పఁ గ్రమ్మఱన్. 4

వ. అని యానతిచ్చినఁ గమలసంభవుం డవ్విభునియగ్రభాగంబున ఫాలభాగవిరచితాంజలియై యిట్లనియె. 5

సీ. అవధరింపుము ధాత్రియం దెప్పు డెందును రాజు లన్యోన్యవైరములు దక్కి
పాటియు సత్యంబు పాటించి యాఱుపా లప్పనముగొని ప్రజలమనిచి
యర్థంబు తగఁగ నుపార్జించి బంధుమిత్రామాత్యభృత్యజనాభివృద్ధి
గావించి సతతయాగంబుల దేవభూదేవపితృప్రీతి యావహించి

తే. యధికధార్మికు లగుట వర్ణాశ్రమంబు, లాత్మధర్మముల్ దప్పక యాచరింప
నెల్లవారునుఁ గడు నాయువెక్కు వగయుఁ, దెవులుఁ జావు లేకున్నారు దేవదేవ.

ఉ. ఏనగరంబు చూచిన నరేంద్రులకుం బహులక్షకోటిసం
ఖ్యానము లయ్యెఁ గుంజరహయాదులు మర్త్యులకెల్లఁ జెప్పు సం

1 గడచి తృతీయ. 2 కాలంది. 3 యాక్రోశించి. 4 నాశోక. 5 శుద్ధి.

తానపరంపరల్ జనపదంబు లొకంట నొకంట వేనవే
లైనవి యూళ్లు లిట్లమరె నాదియుగంబును బోలె సర్వమున్. 7

వ. దానం జేసి భూదేవి మహాభారంబున సైరణ దొఱంగి యచల యయ్యును జల నంబు నొంది యార్తయై యాక్రందించె నివ్విధం బరసి ధర్మలోపంబు గాకుండఁ బార్థివకులం బుపసంహృతంబు సేయవలయు [1]నీవు విజయంబు సేసి మేరుశిఖరం బునం గొలువుండి మమ్ము నందఱం దగిన తెఱంగులకు నియోగించుట లెస్స య నిన నబ్జాసనువిజ్ఞాపనంబు విని దివ్యశయనంబువలన నుత్థితుండై. 8

సీ. ఇందిరతొడలపై నింపారఁ జాఁచినయడుగులు మణిపీఠియం దమర్చి
యొక్కింత సడిలినయుత్తంసదామకం బభినవంబుగ మౌళి నలవరించి
కౌస్తుభోజ్జ్వలపదకంబునఁ బెనఁగొన్న చారుహారములనులి చక్కఁ జేసి
కటిమీఁద జాఱినకనకసూత్రంబుతోఁ బీతాంబరముదిండు బిగియఁదిగిచి

తే. శంఖచక్రగదాభయస్మారచిహ్న, ములు గ్రమంబున శ్రీహస్తముల వహించి
యోగనిద్రాంతలీల యిట్లొప్ప నిలిచె, దేవదేవుఁడు దివిజులదృష్టి యలర. 9

వ. నిలిచి తత్సమయసేవానురూపంబుగాఁ బొడసూపి యాయితంబై యున్నవిన తాతనయు వినమితస్కంధంబు బంధురోత్సాహంబున నారోహణంబు సేసి విష్వ క్సేనాదిగణముఖ్యుల కోలాహలశబ్దంబులు మునులజయజయాశీర్వాదరావం బులును దిగ్వివరపూరకంబై చెలంగ ననేకశతసహస్రసంఖ్యంబు లగుసురవిమా నంబులచేత సేవ్యమానుం డగుచు గ్రహతారకాసంచార[2]పూరితం బగుసనాత నమార్గంబు నిజగమనానుగ్రహంబున నతిమాత్రపవిత్రంబుగా ముహూర్తమా త్రంబున నరిగి యవ్విభుండు. 10

ఉ. మేరువు గాంచె సంతతసమీహితఖేలనమోదితాప్సరో
భీరువు కందరాంతరనివేశమధూత్కటసిద్ధగీతికా
చారువు నిత్యసేవనరసవ్యసనభ్రమదబ్ధిబంధుమం
దారువు దివ్య[3]నామయుతదారువు సౌరభవర్ణ మేరువున్. 11

వ. కని యందఱు నాత్మీయంబు లగుయానంబులు డిగ్గం దానును వైనతేయునివలన నవతరణం బొనర్చి. 12

సీ. అమ్మహాశైలంబునందు మీఁదటినెత్తమున విశ్వకర్మ చే మును విచిత్ర
రచనానిరూఢనిర్మాణమై కామగామిని యనఁ గామదోహిని యనంగఁ
గామరూపిణి యనఁగాఁ బెక్కువినుతుల వెలసినసభయందు వేలువేల
యుచితంబుగాఁ బెట్టియున్న పీఠములలో నున్న తాసనము దా నొంది విష్ణుఁ

తే. డబ్జజాదుల నందఱి నానుపూర్వి, నుండ నియమింప నొప్పెఁ జేరోలగంబు
యక్షగంధర్వసిద్ధవిద్యాధరోర, గాదులును వచ్చి కొలిచి రయ్యాదిదేవు. 13

---

1 మీరు. 2 పూరితంబగు. 3 కామత్రత.

తే. ఆఱడను భూమిదేవి యార్తియమైన, మూర్తి ధరియించి యెంతయు నార్తిదోఁప
నచటి కేతెంచె నిఖిలసురాళిచూడ్కు,గములునంతంతఁదనమీఁదఁగడలుకొనఁగ.

క. అక్కాంత డప్పి గని కడు, వెక్కసపడి పలుకుసభ్యవితతులపలుకుల్
దిక్కూలంకషనినదం, బక్కజమై యెసఁగె వెన్నుఁ డాకర్ణింపన్. 14

వ. అంత వాయుదేవుం డక్కలకలం బంతయుఁ గేలెత్తి వారించి వసుంధరం జూచి నీయాగమనకార్యం బంతయు విన్నపంబు సేయుమనినం గృతాంజలియై యాజగద్ధారిణి యుదారధీరస్వరంబున నిట్లనియె. 15

**ప్రజాభారపీడితయైన భూదేవి తనమనఃక్లేశంబు విష్ణున కెఱింగించుట.**

క. ఈపురుషోత్తమదేవుఁడు, నీపరమేష్ఠియును వేల్పు లిందఱు వినఁగా
నాపాటెల్లం దగ వి, జ్ఞాపన మొనరింతు వినుఁడు సభ్యులు గరుణన్. 16

వ. ఏను జగత్కర్తచేతం జరాచరభూతధారణం బధికారంబుగాఁ బ్రతిష్ఠితనై యుండుదు నిట్లుండ నేకార్ణవకాలంబున విష్ణుకర్ణస్రోతస్సులవలన నుద్భవించి యిద్దఱు దైత్యులు తపంబునకుం దొడంగి కాష్ఠకుడ్యసదృశులై నిశ్చలం బగునిలుకడం బెద్దగాలం బున్న యంత. 17

క. వారలదేహముల నవ, ద్వారంబులఁ జొచ్చి భూరివాయువు నాడీ
పూరణము సేయ నాశ్చ, ర్యారంభతఁ [1]బొదలి పెరిగె నఖిలాంగములున్. 18

వ. ఇట్లు పెరిగి దిశలు నాకసంబుం దారద్యైన యయ్యసురులకడకు బిసరుహాసనుండు వచ్చి కరంబున నిరువుర నంటి చూచి యొక్కనియొడలు మృదువును వేఱొక్కని[2]మేను కఠినంబును నైనం దదనురూపంబుగా వారికి మధుండునుం గైటభుండు నను నామంబు లొనరించె ననంతరంబ వారు. 19

క. తనువుల వ్రేఁగున [3]మదముం, గొని నీళులనడుమ నిద్రఁగూరియొరగి యు
న్న నగోచర మగుకాలము, సనుటయుఁ దెలివొంది పటుభుజాదర్పమునన్. 20

మ. తమతోడం బెనఁగంగ నోపెడు సముద్యత్సత్త్వవంతుండు వి
క్రమదుర్దాంతుఁడు గల్గునొక్కొ యని యాకాంక్షన్ సమస్తార్ణవో
ఘములన్ రోయుచు నేఁగుదేరఁ గని [4]యాకంపించి యాశౌరి నా
భిమహాపద్మమునొచ్చి బ్రహ్మ యడఁగెన్ భీతిప్రకర్షంబునన్. 21

క. ఆయవసరమున నెంతయు, నాయతమై యెదురు నడచె నసురరిపుఁడు దై
తేయులుఁ బ్రమోదవితత, వ్యాయతబాహులయి తాఁకి రవీ్వరవరున్. 22

వ. వారలతోడ నద్దేవునకు ననేకదివ్యాబ్దసహస్రం బగుకాలం బద్భుతంబైన సమరంబు ప్రవర్తిల్లె నమ్మధుకైటభు[5]లొక్కించుకయు డప్పిం బొందక ఖేదరహితుండై యున్న వెన్నునివిధంబుఁ జూచి యచ్చెరువు నొంది తద్భుజావిస్ఫురణంబునకుం దప్పిపోవం దమకు శక్యంబుగామియు నెఱింగి యతనితోడ. 23

తే. మెచ్చితిమి నేము నీచేతఁ జచ్చుటయును,మాకు లెస్సయై తోఁచె నెమ్మనములందు

1 బొదవి; బొదవి. 2 యొడలు. 3 మధుళ్ళం; మధుళ్ళు. 4 యుత్కంపించి పద్మాక్షు. 5 లొక్కింతయు.

గమలనాభ చంపుము సలిలములు లేని,చోట నాపుఁడు నాదైత్యసూదనుండు.

చ. ఇరువురఁ జంకలం దిఱికి యేపెసలారఁగ బాహుపీడన
స్ఫురణ నొగిల్చి పెల్చఁ దెగఁజూచి జలంబులలోనవైచినం
దరళతరంగజాలములతాఁకునఁ ద త్తనుయుగ్మకంబునం
[1]దొరఁగుచుఁ జేర్చి క్రొమ్మెదడు తోరపుఁదెట్టువగట్టె నయ్యెడన్. 25

క. మేదస్సు పయిఁ [2]బొదువుటయు, మేదినియన నాఁటఁగోలె మెచ్చగుపే రు
త్పాదించె నాకు నచ్యుతుఁ, డాదరమున నర్థవేదు లభినందింపన్. 26

చ. పిదప వరాహదేహమునఁ బేర్చినపంట [3]నొకంట నన్ను ని
య్యుదధిజలంబులో మునిఁగియుండఁగ నెత్తెఁ ద్రివిక్రమూర్తియై
పదమున నాకలంతయును బ్రాభవమొప్పఁగ విక్రమించె న
భ్యుదయవిధాయి నాయెడఁ బ్రభుండు ముకుందుఁడు సర్వకాలమున్. 27

తే. శంఖకౌమోదకీచక్రచారుహస్తు, నతవిధేయు [4]మన్నాథు ననాథనాథు
విష్ణుఁ బ్రభవిష్ణు జగదేకవిభునిఁ జెంది,యున్న దాన దిక్కరయనాకొరుఁడుగలఁడె.

క. గురుఁ డగ్ని సువర్ణమునకు, గురుఁ డర్కుఁడు తేజములకు గురుఁడెల్ల నిశా
కరుఁ డఖిలతారకములకు, గురుఁ డెల్లవిధంబులను ముకుందుఁడు నాకున్. 29

క. సకలచరాచరభేద, ప్రకటిత యగుసృష్టి యేను [5]భరియింపు ప్రతి
ష్ఠకుఁ గతము వాసుదేవుఁడు, నొకఁడున్నాధారశక్తి నొసఁగుటఁ గాదే. 30

వ. జామదగ్న్యుఁడు సర్వక్షత్రంబును నిశ్శేషంబుగా వధియించి రుధిరమాంసదు
ర్గంధదూషితయుఁ బరమవికీర్ణకేశయునై రజస్వలయుంబోలె నున్న నన్నుం గశ్య
పునకు నధ్వరదక్షిణగా నొసంగిన నమ్మహాత్ము నాశ్రయించి. 31

తే. పతులు వోలియుట విధవనై పాడువాఱి, యున్నదాన నేనేఁటి నోర్వ నింక
నోపు దీవు నన్నరయంగ నోపు భర్త, నిమ్ము కరుణింపవే మునిసింద్ర యనిన. 32

క. మునినాథుఁ డట్లు గాకని, మనువునకిచ్చె నను నధికమహిమాన్వితుఁ డా
జనపతియు నాత్మవంశ్యులఁ, బనిచెం బరిపాటితోడఁ బరిపాలింపన్. 33

వ. మహాకులీనులు [6]ధీరులు మునిజనసమ్మతాచారులు శూరులు నైనయాంజగదేకపతు
లచేత ననుభూతనైతి వారు [7]నాకుఁగా బ్రతికి నాయందు కాల[8]వశత నొందిరి
మీ రెఱుంగనికని [9]లే దిప్పుడు రాజకులంబు కొలదికి మిగిలి నాకు భరియింపం
గొలది గాకున్నది భారవహనక్లేశంబునం గృశియించి యున్నదాన నొక్కింత నా
మోపు వెలితిచేసిన బ్రతుకుదు నిష్విధం బిష్విష్ణుదేవుండు దలకొనియె నేని
నిర్వహించు నితం డూరకయున్న నది మదీయభాగ్యం జేమిసేయవచ్చు నిచ్చటి
పెద్ద లీదుష్కరంపుఁగార్యం బనివార్యంబుగా సంఘటింపం బ్రయత్నంబు సేయ

1 దొరుచుచు. 2 బొదవు. 3 నొకంట. 4 నిమన్నాథు నాదిదేవు. 5 భారాకృతనిష్ఠకు. 6 నధికులు; ఉదీర్ణులు.
7 నాకా. 8 వశంబు. 9 లేదు ఇప్పుడు.

వలయు ననిన భూదేవివాక్యంబులకుఁ దత్సభాసదు లందఱు (దమలో) విచా
రించి నిశ్చయించి విరించి కిట్లనిరి. 34

క. ఈదేవి యిట్లు దుఃఖిత, యై దూఱఁగ నూరకుండ నగునే [1]పున కీ
వాదిభవుండవు భవన, ప్రాదుర్భావంబు నీకుఁ బని యట్లగుటన్. 35

సీ. వాసుదేవుఁడుమహేశ్వరుఁడు విశాఖుఁడు వాసవుం డంబుధీశ్వరుఁడుయముఁడు
ధనదుండుచంద్రుండునవసుండుపవమానుఁ డనలుండుసురమంత్రియసురగురుఁడు
విశ్వులు రుద్రు లశ్వినులు సాధ్యులు యక్షగంధర్వరాక్షసగరుడభుజగ
కిన్నరప్రముఖులు గిరిసరిజ్జలధులు ననఁ బేరుకొన్న వీరంతవట్టు [లందు

తే. వారఁదమతనుయంశముల్ వసుధమీఁద, [2]నతులభూసురక్షత్రియాన్వయము
యోనిజులు నయోనిజులు గా నుద్భవింపఁ, జేసి భూభారతరణంబు సేయవలయు.

క. నాపుఁడు మేలగు నిట్టులు, గావించుట లెస్స యని తగం బలికి జగ
ద్భావనుఁడు పద్మభవుఁడు సు, రావళితో మఱియు నిట్టు లనియెం బ్రీతిన్. 37

## బ్రహ్మనిదేశంబున సముద్రుండు శంతనుండై పుట్టిన ప్రకారము.

క. విను మేను తొల్లి సాయం, తనసమయమునందు వసధితటమునఁ బ్రజా
ఘనుఁ డగుకశ్యపమునితో, ననుపమతత్త్వార్థగోష్ఠి నాసక్తుఁడనై. 38

సీ. ఉన్నంతఁ జంద్రోదయోద్దామదర్పుఁడై యాసరిద్విభుఁడు గంగాసమాగ
మంబునఁ బొంగారి యంబరచుంబిచంచద్వీచితతితోడ సరభసముగ
నేతెంచి మాయున్నయెడ నిండఁ దొట్టియంతటఁబోక మమ్మును దడుపుటయును
నేను నవ్వుచుఁ దగునే యిట్లు శాంతుఁడ వగుమని పలికిన నాక్షణంబ

తే. శాంతుఁడై తనుత్వము నొందిచారువేష, వస్త్రుఁడును నూత్నకంకణోజ్జ్వలతరంగ
భుజుఁడు ముక్తామణిస్తోమభూషితుండు,నగుచు రాజన్య[3]వలెనుసొంపారనిలిచె.

వ. అవ్విధంబాలోకించియేనుభావియగుదేవకార్యంబు వీక్షించుటంజేసియతనితోడ.

క. రాజోచితజృంభణమున, రాజాకృతితోడ సింధురాజ కడఁగి యీ
రాజసము నీవుసేసితి, రాజై యటుగాన యుర్విఁ బ్రభవింపఁ దగున్. 41

వ. శాంతుండ వగుమని యేను పలికినం దనుత్వంబు నొందితివి గావున శంతనుం డనం
బరగెద వీగంగయు నిప్పు డెట్లట్ల నీకు భార్య యయ్యెడు ననినం దలంకి సము
ద్రుండు గంగాసమేతంబుగా (సాకారుండై) నాకుం బ్రణామంబు సేసి. 42

ఉ. పర్వపుఁగాలముల్ జలదపఙ్క్తులచేఁ బవనంబు రేఁగి యం
తర్వలనంబు నేఁతయు సుధాకరదర్శనము న్మదూర్ములం
బర్వఁగఁజేసె నాకు నిది పన్నుగ నైజము గాని యేమియుఁ
గర్వము గాదు శాప మొసఁగం దగునే జగదీశ దీనికిన్. 43

వ. ప్రసన్నుండ వగుమనిన నే నతనిం జూచి లోకహితార్థంబుగా నూహించి చేసిన
కార్యం బహోహంబు నొంద నేర దీవు పరమపవిత్రం బగుభరతవంశంబున జని

1 పునకుఁ ఆది. 2 నఖిలభూమిసురక్షత్రియాన్వయముల. 3 కరణి.

యించి యీజాహ్నవియందు వసిష్ఠశాపదగ్ధులై వచ్చినవసువుల నుత్పాదించి
మఱియు సత్యవతి యనుపుణ్యవతియందు వంశకరు లగుకొడుకుల నిరువురం
గని క్రమ్మఱ నిజప్రకృతిం బొందఁగలవాఁడ వని విషాదంబు మాన్చితి నట్టిశంత
నునకుం బుత్రుం డైనవిచిత్రవీర్యునకు ధృతరాష్ట్రపాండుభూపతు లుద్భవిం
చెదరు వారిలోన. 44

తే. పెద్దవానికి నూర్వురుఁ జిన్నవాని, కేవురును బుట్టుదురు సుతు లిద్ధతేజు
లట్టి యిరుదెఱంగులకు రాజ్యాభిలాష,కలితమై పేర్చు నొకమహాకలహ మపుడు.

క. ఘోరయుగాంతాకృతి యగు, నారణమున నుర్విఁ గలజనాధిపు లెల్లన్
వారికిఁ దోడై వచ్చి మ,హారోషత మ్రగ్గి పోదు రన్యోన్యహతిన్. 46

ఉ. పీనుఁగుపెంటలై యొకటి పేరును నెందును లేక యుండున
[1]ట్లేనుఁగులున్ హయంబులు సమిద్ధజనావళియుం బడంగ ని
ర్మానుషరాష్ట్రదుర్గనగరప్రజయై తనభారమంతయున్
మాని సుఖించు నివ్వసుధ మానుఁ దృతీయయుగంబు నంతటన్. 47

వ. కావునం గలహశీలుం డగుకలియంశంబు ధృతరాష్ట్రకళత్రంబునందును సర్వప్రేర
కుం డైనకృతాంతునంశంబువాఁడు పాండురాజపత్నియందును జనించుఁ దక్కిన
వారియంశంబులు నుచితస్థానంబులం బ్రభవించు నని పలికినం బరమేష్ఠివచను
నకు సర్వదివిజసమాజంబును నభినందించి యిట్లున్నసమయంబున. 48

### నారదుండు విష్ణునితోఁ గాలనేమి కంసుండై పుట్టిన తెఱంగెఱింగించుట.

శా. త్రైలోక్యాతిథియై విశృంఖలవిచిత్రప్రౌఢి నెల్లప్పుడుం
గేళిం గ్రుమ్మరుయోగసిద్ధుఁ డఖిలక్షేమంకరప్రజ్ఞుఁడున్
మీలన్మూర్తి వికాసనిర్జితశరన్మేఘుం డమోఘార్థవా
గ్జాలుం డబ్జజసూతి యైనముని వేడ్కన్ వచ్చె నచ్చోటికిన్. 49

క. వచ్చి సభయెల్లఁ దనదెస, మెచ్చి కనుంగొనఁగ హరిసమీపంబునఁ బెం
పచ్చుగ నాసీనుండై, యిచ్చ యొఱఁగి వినయసముపహితవైదగ్ధిన్. 50

సీ. మందారతరుపుష్పమంజరీమండితమస్తకయై యొప్పుమహితవీణ
ప్రసరించి త్రిస్థానబంధురస్థితిభేదములతోడ షడ్జంబు మొదలుగాఁగ
సప్తస్వరంబులు సారణావధి నభివ్యక్తమూర్ఛనలతో నతిశయిల్ల
వాయించి [2]మధుర దివ్యధ్వని మెఱయఁ జిత్రప్రబంధోజ్జ్వలతానరచనఁ

తే. బూర్వభువనలక్షణము లాభోగములుగ, నద్భుతావతారంబు లింపారఁ బాడి
యఖిలలోకశరణ్యు దేవాదిదేవు, విష్ణు నలరించె సభ్యులు వేడ్క నలర. 51

వ. తదనంతరంబ భక్తిప్రియపూర్వకంబుగా నద్దేవముని యద్దేవునకుం బ్రాంజలియై
యిట్లనియె. 52

క. మతిమంతుల కాద్యుఁడ వూ, ర్జితశక్తిసమన్వితులకు శ్రేష్ఠుఁడవు మహా

1 ట్లేమగులున్. 2 కలిత.

ధృతియుతులకుఁ బ్రవరుఁడ వ, చ్యుత నీయవి గావె సృష్టియును యోగంబున్.

వ. కావున నిప్పుడు సకలక్షత్త్రియోపసంహరణార్థంబు దివిజు లిందఱుం గావింపం బూనినయంశావతారవ్యవసాయంబు భవత్పరిగ్రహంబు లేకున్న నింతయు నిష్ఫలం బది యెట్లనిన. 54

మ. ధరపై నీవు నిజాంశ మొక్కటి సముత్పాదించి దేవాంశజో
త్కరముం బాలనసేయఁ జేర్మి యెసఁగంగా వార లేపారి నీ
పరమోత్సాహముచే సనాథులయి తీర్పంజాలి యుండుం గ్రియా
భర మెల్లం బెఱనాఁడు గల్గునె తలంపం బ్రౌఢి యెవ్వారికిన్. 55

వ. అది యట్లుండె నీపార్థివక్షయకరణం బొక్కటియ కాదు దేవాంశజులకు నసాధ్యం బైనకార్యం[1]బు మఱియునొక్కటి గల దదియు తలంచి కాదే యేను సత్వరుండనై దేవరం దలఁపింప వచ్చితి నవ్విధంబు విన్నవించెద నవధరింపుము. 56

తే. తారకామయం బను పేరిదారుణంపుఁ, బోర నీపరాక్రమమునఁ బొలిసినట్టి
యసురలిప్పుడు మర్త్యంబునందుఁ బుట్టి, వాలి క్రతుహంతలై యున్నవారు దేవ.

సీ. రఘురామునకడిమిచే రావణుం డనిలోన మడిసినపిమ్మటఁ గడిఁదివీరుఁ
డమ్మహాసురునిమేనల్లుఁడు లవణుండు మధుదైత్యతనయుఁ డున్మార్గబలుఁడు
యమునాతటంబు ఘోరారణ్యమున నుండి బాధ సేయంగఁ దపస్వు లెఱిఁగి
యెఱిఁగించుటయు త్రిదశేంద్రవంద్యుఁడు తనయనుజు శత్రుఘ్నునిఁ బనిచె నతఁడు

తే. నరిగి శత్రునిఁ దెగటార్చి యడవియెల్ల, బయలుగాఁ జేసి యధికసంపన్నుఁ డగుట
[2]నొక్కనగరు నిర్మించె ననూనవిభవ, సారసంపన్నబహుజనోచ్ఛ్రయము లలర.

వ. అదియును మధువనంబునందు నిర్మిత యగుటం జేసి మధురయను పేరం బ్రసిద్ధయై సమృద్ధజనపదసమన్వితయుఁ బ్రకటోద్యానతటాకగోపురవిలసితయుఁ బ్రశస్తబహుభోగభూమియునై నాటంగోలె నెన్నండును శూన్యంబుగాక నృపపరంపరాపరిపాలనంబునం బెంపుమిగిలె నిప్పు డప్పురంబున. 59

తే. కంసుఁ [3]డనుపేరితో నాఁటికాలనేమి, భోజవంశోద్భవుం డగుభూవరుండు
నుగ్రసేనునకు జనించి యున్నవాఁడు, పూర్వదుర్వాసనాపరిస్ఫూర్తితోడ. 60

శా. రాజై యుండియు నెందు రాజగుణముల్ రాజిల్లు టొల్లండు స
త్పూజాయోగ్యత గల్గుబంధుతతికిం బొందీఁడు ఘోరాజులన్
రాజశ్రేణికి నెందు నోర్వభరమై భ్రాజిష్ణుతం గ్రాలుత
త్తేజం బాసురమై తనర్చుటకు నుద్వేగించెఁ ద్రైలోక్యమున్. 61

క. అతఁడు తనతండ్రిఁ జెఱనిడి, యతులితసామ్రాజ్యలక్ష్మి యంతయుఁ గొని యు
ద్ధతభటవివిధాసురసే, వితుఁడై యున్నాఁడు నీచవృత్తిని నింకన్ 62

వ. మఱియు హయగ్రీవుండు హయరూపధరుం డైనకేశియై జనియించె బలిపుత్త్రుం డగునరిష్టుండు వృషభాకృతి యగునరిష్టుండై ప్రభవించె ఖరుండు ఖరకా

---

1 బది యు. 2 నగర మొక్కటి నిర్మించె నగరవిభవ. 3 డనఁజనుపేరితోఁ గాల.

యుం డగు ధేనుకుండై పుట్టె లంబుండు ప్రలంబుండై పొడమె [1]నిశుంభుండు కువలయాపీడం బనుకుంభియై కలిగె వరాహకిశోరులు చాణూరముష్టికు లనుమల్లులై యుద్భవిల్లి రి వీరెల్లనుఁ గాలనేమిసహచరులు కంసభృత్యులై కాళిందీపరిసరంబున బృందావనంబున భాండీరకవటప్రాంతంబునఁ దాలగహనంబున మధురాపురంబునం జరింతురు మయుండునుం దారుండు ననుదానవులు ప్రాగ్జ్యోతిషంబున మురాసురునినందనులై నరకాసురునకు సహాయంబు నొనర్చెద రిట్లు గూడినయాదుకాత్ములకు భవదీయగుణకథనంబులందు విద్వేషంబును భవత్ప్రిభావంబుల దెస నసూయయు నీవారైనవారలకుఁబీడనం బొనర్చుటయు నైసర్గికంబులై యుండు. 63

క. కావున నీవవతార, శ్రీ వెలయఁగ మర్త్యమున వసించి యఖిలదై
త్యావళిఁ ద్రుంపుము ధాత్రీ, దేవీభర ముడుపి నిలుపు దేవాంశజులన్. 64

సీ. అనుటయు దేవుఁ డిట్లను నీవు చెప్పినయీదుష్టతతి జన్మహేతువులును
వీరలు చేయుదుర్విగ్రహంబులు లెస్సగా నెఱుంగుదు వీరుగాక మఱియు
నధికరౌద్రులు గాలయవనజరాసంధశిశుపాలకౌశికచిత్రసేను
లాదిగాఁ జెలుతురు మేదిని నిండఁ బోరిగొనువాఁడ నబ్భరతకులము
తే. పోరితంబును ఘటియించి భూమిదేవిఁ, బ్రీతిఁ గానించుపనియు నాచేఁతిదింక
నొకటిగలదు నాకెయ్యెడ నుద్భవింపఁ, దగినయెడ గల్గునోయది దడవవలయు.

వ. అనిపలికి లోకపితామహుం జూచి. 66

క. భూతములభవాభవముల, కీతఁ డధిష్ఠాత గాన యితఁ డెమ్మెయి సం
భూతికి ననుఁ బనిచెఁ బరమ, హేతువు దా నెఱిఁగి యదియ యేఁగ్రైకొంగున్.

వ. అనినం బద్మగర్భుం డాభువనగర్భున కిట్లనియె. 68

**బ్రహ్మదేవుఁడు విష్ణునితోఁ గశ్యపుండు వసుదేవుండై జనియించిన తెఱంగు సెప్పుట.**

సీ. విను తొల్లి కశ్యపమునివరుఁ డబ్ధీంద్రు యజ్ఞధేనువులఁ బెక్కడఁచికొనిన
నతఁ డేఁగుదెంచి నన్నానమ్రుఁడై కని యవ్విధం బెఱిఁగించి యార్తితోడ
జగదీశ నాసొమ్ము మగుడ నిచ్చెద నన్న ననుమతింపర యమ్మహాత్ముభార్య
లదితియు సురభియు నధ్వరంబులఁ గామదోహినులవి నాకుఁ దోయనిధుల
తే. నన్నిటనుఁ దమతేజంబు లాత్మరక్ష, సేయఁ జరియించు నాతపస్సిద్ధుఁ డొకఁడ
దక్క నొరుచేతఁ జిక్కవు దానవలచి, నట్ల మొదవులపాఁడెల్ల ననుభవించె. 69

వ. ఇంకనైనను విడువం దగదె యది యట్లుండె. 70

ఉ. ఎంతటివారినైన నొకయించుక ధర్మువు దప్పిరేని శా
సింతురు గాదె సద్విభులు చిత్తమునం దిడిచూడు మంతవా
రింతకుఁ జొచ్చిరేని తెఱఁ [2]గెయ్యది యెక్కడిలోకసేతు వ
త్యంతపుఁబుణ్యమింతయును నారసి చేయుదు నీకు నీశ్వరా. 71

---
1 రిష్టుండు. 2 గక్కడి దయ్యెడి.

క. నావిని కశ్యపమునిదెస, నావిర్భూతమయి పేర్చె నస్మన్మతిఁ గో
పావేశము భావియయిన, దేవహితంబును దలంచితిం దెల్లముగాన్. 72

వ. అవి రెండునుం గారణంబులుగా నపుడు వరుణుం జూచి. 73

క. ఏయాత్మతోడ గోవుల, నాయనహరియించె నట్టియాత్మయ కొని సు
శ్రీయుతుఁ డుర్విస్థలి న, త్యాయతమతి గోపవర్యుఁడై జనియించున్. 74

తే. అతనిభార్య లిద్దఱుఁ దోన యరుగువారు, తప్ప దీతప్పునకుఁ దగుదండ మేను
నిశ్చయించితి [1]ననిన నప్పశ్చిమాధి, పతియుఁ గ్రమ్మఱఁ జనియె గోవితతిఁ బడసి.

వ. ఇట్లు నాచేత శప్తుండైన కశ్యపమునీంద్రుండు వసుదేవుండన నుద్భవించి కం
సుగోవులకు నధికారియయ్యె నతనిపత్నులు దేవకియు రోహిణియునై పుట్టిరయ్యి
ద్దఱువనితలయందును నీవు నీతేజంబు రెండంశంబులుగా విభాగించి యవతారం
బొనర్చి యదువంశంబుఁ బనుపడ జన్మంబు నొందింపు మవ్వరుణుగోవులుఁ దారై
పాడమినగోవ్రజంబు లనేకంబులం బరిపాలించుచు నాత్మీయబాల్యంబు ప్రకట
కేలీశౌల్యంబు నొందింపంగలవాఁడవు. 76

శా. నీలస్నిగ్ధవిలోలకుంతలము లున్నిద్రోరుబర్హిస్ఫుర
చ్చూళంబుల్ వనమాలికాలలితవక్షోభాగముం గాంతిమ
చ్చేలాందోళనచారుకక్షమును నై శ్రీనాథ నీబాలగో
పాలాకారము చింత్య మయ్యెడు భువిన్ భవ్యాత్మకశ్రేణికిన్. 77

వ. అని యిట్లు నీరజాసనుండు నిరూపించినకార్యంబునం బ్రమోదంబు నొంది
గోవిందుం డంతఁ బీడ్కొలిపి నిజస్థానం బగుదుగ్ధాబ్ధియుత్తరంబునకుం జనియెం
దదనంతరంబ. 78

**నారదుఁడు కంసునితో విష్ణుమూర్తి కృష్ణుండయి పుట్టఁగలవిధం బెఱిఁగించుట.**

క. నారదుఁడు మధుర కరిగి యు, దారుం డగునుగ్రసేనతనయునిసదన
ద్వారమున నిలిచి తత్ప్రతి, హారులు దోడుకొనిపోవ నటఁబోవుటయున్. 79

ఆ. ఎదురువచ్చి కంసుఁ డెంతయు నమ్రుఁడై, యుజ్జ్వలాసనమున నునిచి వరుస
నర్ఘ్యపాద్యపూర్వమగుపూజ యొనరించి,ముదితుఁ జేయుటయును మునివరుండు.

వ. అతనివదనంబునం జూడ్కి నిలిపి తదీయులు విన నిట్లనియె. 81

మ. విను భాగీరథి లోనుగా ననఘ యుర్వింగల్గుతీర్థంబు లె
ల్లను నేనాడుచు దేవభూములకు నుల్లాసంబుతో నేఁగి సొం
పొనరన్ సూర్యసఖంబునాఁ బరగుమేరూత్తుంగశృంగంబుపైఁ
గనుఁగొంటిం బరమేష్ఠిఁ దొట్టి సురసంఘం బేకతం బుండఁగన్. 82

క. ఇట్టిపరస్పరమంత్రం, బెట్టిదో యని యచట నిలిచి తేమనిచెప్పం
బెట్టిద మగునినుఁ జంపుట, కిట్టుల మగువెరవు వెదకు దేర్పడ వింటిన్. 83

వ. మీపెదతండ్రికూఁతు రైనదేవకీదేవి కయ్యెడుగర్భంబులో నెనిమిది యగు

1 ప్రీతుఁడై వల్క.

చూలు నీకు మృత్యుహేతువు గాఁగలయది నిజం బిట్లు జనియించుపురుషుండు.
తే. దేవతల కెల్ల శరణంబు దేవపూజ్యుఁ, డఖిలమునకు నాధార మనంతకీర్తి
యాత్మభవుఁడు సమస్తలోకాత్ముఁ డాతఁ, డెవ్వఁడో చెప్ప నొయ్యన నెఱిఁగెదీవు.
క. నీయొపినగతిఁ భ్రాణా, పాయప్రతివిధు లొనర్పు మర్థ మఖిలముఁ
జేయుము పాత్రత్యాగం, బాయతభోగములు సలుపు మకలంకుఁడవై. 86
వ. ఇది యనంతరకర్తవ్యంబు నీమీఁదినెయ్యంబున నింతయు నెఱింగింప వచ్చితిం
బోయెద నని వీడ్కొని యమ్మహాముని నిజేచ్ఛం జనియెఁ గంసుండు నిజభృత్య
జనంబులదెస చూచి పెలుచ నవ్వి. 87
మ. చతురుం డంచు నిలింపసంయమి దెసన్ సన్నేహ[1]మయ్యుండఁగా
మతి మున్నెప్పుడుఁ గూడఁడయ్యె నకటా మాబోఁటిసభ్యార్థ్యులం
దతిహాస్యంబుగ నిట్లు వల్కఁదగునే యబ్జాసనుం డొట్టి యే
గతి నేవేల్పుల నేను గైకొనమి నిక్కం బాత్మఁ గానం డొకో. 88
తే. మేలుకంటి నిద్రించితి మెలఁగుచుంటి, నొడ లెఱుంగకుండితి నెట్టు లున్ననైనఁ
గదిసి నాకుఁ గీడొనరింపఁగలుగువాని, నెఱుఁగ నిమ్మూఁడుజగముల నింతనిజము.
చ. కినిసితినేని [2]నిద్ధరణిఁ గీడ్వడఁ ద్రొక్కుదు [3]నంఘ్రులన్ దివం
బును దిశలుం బగుల్తు దృఢముష్టిహతిం బటుహుంకృతిన్ హుతా
శనపవనార్కశీతకరసంచరణంబులు నిల్వరింతు నా
పెనుపు గలంగునే గిరులు ఛేదిలినన్ జలరాసు లింకినన్. 90
వ. అదియట్లుండె మఱియు నొకటి సెప్పెద. 91
చ. కలపనగంప యీతపసి కాలును నోరును బాదుగాన కె
వ్వలనఁ బరిభ్రమించుచు నపాయపుఁబ్రేలరిమాఁట లాడి ధీ
రుల నదిక్కైన నూరక విరోధ మొనర్చుచునుండు రాజులం
బెలుచన రేఁచి తిచ్చి తలపెట్టు వినోదపుఁదీఁటవోవఁగాన్. 92
వ. అది యట్టిద యైననే మిప్పుడు మనయరిష్టకేశిప్రలంబధేనుకపూతనాకాళియూ
హిప్రభృతులకుం జెప్పునది నారదుండు యదుకులంబువలన మన కపాయంబు
గలదని చెప్పెం గావున నెల్లయెడల నస్మత్ప్రతిదూషకుల వెదకి ప్రహరింపవలయు
గర్భస్థులగతియు నరసి యుండుట లెస్స మీరును విగతఖేదులరై యభి
మతభోగంబుల ననురాగంబు నొందుండు నన్నుం జెందినవారికి నేవెఱపులు
నెక్కడివి యని పలికి యభ్యంతర[4]భవనంబున కరిగి యాప్తజనంబులం బిలిచి
యేకాంతంబున. 93
సీ. వినుఁడు నేఁడాదిగా మనదేవకీదేవి కుచితంపుఁగాపుగా నువిదపిండు
నునిచి యవ్వసుదేవుఁ డుండెడువిధమును నరయుచు నయ్యింతి యంటకుండ
లాడెడువరుసలు నాధానసమయంబు మొదలుగా గర్భంబుమోచునెలలు

1 మైత్రుండ వౌ. 2 యుద్ధరణి. 3 గంధర్వులకు. 4 మందిరంబున.

నెఱిఁగి ప్రసూతియయ్యెడు కాలమును నాకు నెఱిఁగించునది భర్తృహితము గోరు
తే. వారు రేయును బగలును వంచనయును, నలసతయు లేక యిప్పని యాచరింపుఁ
డిట్టునేఁతకు గారణం బిట్టిదగుట, దెలియకుండంగ వలయు నెవ్వలన నొరుఁడు.
తే. మంత్రముల నౌషధముల నమానుషంపుఁ
జందముల నోపి యుద్యోగ మెందుఁ జేయు
నట్టివారికి ననుకూలమై ఫలంబు
నెఱపుఁ జూడుఁడు దైవంబు నిక్కమింత. 95
వ. అని యిట్లు కంసుండు దేవకీగర్భధ్వంసంబునందు నిశ్చింతుండై విచారవిహ్వలం
బగుహృదయంబుతో నుండె నట బ్రహ్మసూనుండు విష్ణుకడకుం జని. 96
క. తానుగ్రసేనుసూనుని, మానసము గలంచినట్టిమతమును నతఁడుర్గ
బూని యొనరింపఁ జూచిన, యానీచక్రియయుఁ జెప్పె నవ్విభుతోడన్. 97
క. చెప్పి తనయిచ్చ నరిగిన, నప్పరమేశ్వరుఁడు గర్భహననవిధంబుల్
దప్పించి తనకు జననం, బొప్పుగ సిద్ధించుచంద మూహించునెడన్. 98

**విష్ణుఁడు యోగమాయను యశోదకుఁ గూఁతురై పుట్ట నియమించుట.**

వ. స్వర్గలోకంబునందును మర్త్యభువనంబునందును గలవెరవు లన్నియు వెదకి య
ద్దేవుచిత్తం బాపాతాళంబును నన్వేషించిన నచ్చటం దొల్లి కాలనేమిపుత్త్రులు ష
డ్గర్భు లనువారు వారిజాసను నుద్దేశించి దేవాది[1]చతుర్విధభూతంబులవలనం
జావు లేకుండం బడయుటకుం దపంబు సేయం దొడంగిన నలిగి హిరణ్యకశిపుండు
కులశ్రేష్ఠుండ నైననన్నుఁ బరిత్యజించి యొరునియోఁగియ యాసపడితిరి గావున
మీకుం బేరువెట్టి పెనిచినతండ్రిచేతన చావంగలవారని యధోగతులం జేయు
టయు సలిలమగ్నులై యుండె నవ్విధం బెఱింగి విహంగమగమనుండు. 99
చ. చనఁ దనయోగనిద్ర సురశత్రులయాత్మల నెందఁ బంచ న
త్యనుపమకాలరూప యగునాయమ కిట్లను నీవు వేగ నా
పనుపొనరించితేని నవపద్మనిభానన మెచ్చి యిచ్చెదన్
మునివిబుధేంద్రవిస్మయసముద్భవకారిణి నైనయున్నతిన్. 100
వ. అది యెయ్యదియనిన. 101
సీ. అతివ యీషడ్గర్భు లనుదానవులఁ గ్రమంబునఁ గొనిపోయి సంపూర్ణపుణ్య
యగుదేవకీదేవియందు గర్భములుగా నావహింపఁగఁ గంసుఁ డదయహృదయుఁ
దందఱం బుట్టినయప్పుడ చంప నేడవుచూలు నాయంశ మవ్వారాంగి
యుదరంబు నెలకొన్న నొయ్యన నేడవునెల రోహిణీగర్భ మెలయఁ జేయు
తే. మదియ నాకగ్రజుండయి యవతరించు, గర్భసంకర్షణమున సంకర్షణుఁడనఁ
గంసభయమున నింతికి గర్భపాత, మయ్యె ననుజనవాదంబు నపుడు గలుగు.
వ. తదనంతరంబ యష్టమగర్భంబై వసుదేవుదేవియుదరంబున నేను నిలిచెద నంద

1 చతుర్భూతంబుల.

నామధేయం డగుకంసగోపతిభామిని యైనయశోదకడుపుననీదగు తేజంబు నెలవు
కొన నిద్దఱమును సమకాలంబ యష్టమ్యవసానంబున నవమీముఖంబున
నర్ధరాత్రసమయంబునందు జనియింతము మనకుం బరస్పరవ్యత్యాసంబు సంభ
వించినం గంసుం డెఱుంగమింజేసి నిన్ను శిలాతలంబున వ్రేయం బూన్చిన నీవు
వంచించి గగనంబునకు నెగసి మత్ప్రసాదంబున మహానుభావ వయ్యెద వవ్వి
శేషంబునం జేసి. 103

సీ. నామేనితోఁ దుల్యమై మేను నవమేఘకాంతి నొప్పారఁ సంకర్షణునకు
నెన యైనవదనపూర్ణేందుండు శోభిల్ల నెనిమిది బాహువు లెసఁగి శార్ఙ్గ
చక్రగదాఖడ్గజలరుహమధుపాత్రముసలశూలముల నుల్లసితములుగ
నుజ్జ్వలహారకేయూరాదిదివ్యభూషణగంధమాల్యవిస్తారలీల

తే. నీలకౌశేయవసనవై నిఖిలసిద్ధ, గణము పూజింప దివికేఁగఁ గలవు నిన్ను
నెదురువచ్చి తోడ్కొనిపోయి యింద్రుఁడెలమి, నాదిశక్కిగ నభిషేకమాచరించు.

వ. నీవు నాకు నక్కౌశికునకుం జెలియలవై [1]కౌశికి యనుపేరం బ్రసిద్ధివహించి
వింధ్యాచలంబు నివాసంబుగా నుండి శుంభనిశుంభులను దైత్యుల వధియించి
లోకహితం బొనర్చెదవు శ్రీయు ధృతియుఁ గాంతియు హ్రీయు విద్యయు సన్న
తియు మతియు సంధ్యయు రాత్రియుఁ బ్రభయుఁ గాంతియు నిద్రయుఁ గాలరా
త్రియు ననునామంబులు నీకు వాచకంబులుగా మహామునులుం గీర్తింతు
రార్తులై కొలుచువారికి దారిద్ర్యబంధనవధప్రముఖంబు లగుగురుదుఃఖంబు
లపనయించి యాయురారోగ్యధనధాన్యపశుపుత్రభృత్యాదికంబు లగుకల్యా
ణంబులు గరుణింపు మేనును గంసధ్వంసంబు గోరి యతనిగోవులం గాచుచు వినో
దంబుగాఁ గొంతకాలంబు నడపెద ననియానతిచ్చిన నద్దేవి యక్కార్యంబున
కియ్యకొనియె నచ్యుతుండు నచ్చోటన యంతర్హితుం డయ్యె నంత నిక్కడ.

తే. యోగనిద్రాప్రభావసంయోజనమున, నొలయుషడ్గర్భలనుగర్భములుగఁదాల్చె
ధీరతమ యగువసుదేవుదేవి దనకుఁ, దవులు దేహదుఃఖం బెల్ల నవధిఁ బోవ. 106

చ. అరసి ప్రసూతకాలమునయప్పుడు దక్కు లెఱింగి చెప్పఁగాఁ
గరుణ యొకింతలేక యొఱగందుల దేవకిగన్న యార్వురం
బరుషవిశాలఘోరశిలపైఁ గడకాళులు వట్టి వ్రేసి యా
సురముగఁ జంపెఁ గంసుఁ డురుశోణితము ల్చెదరంగఁ జెచ్చెరన్. 107

వ. సప్తమగర్భంబు సప్తమం బగుమాసంబున విష్ణునియోగనిద్రచేత సంకర్షించు
కొని పోవంబడి గోకులస్థిత యైనరోహిణియుదరంబు నొందె నివ్విధంబున గర్భ
శోభనంబు సంప్రాప్తంబై. 108

**రోహిణీదేవిగర్భంబుననుండి బలరాముం డవతారంబు నొందుట.**

క. నెలలన్నియు నిండఁగ న, న్నెలఁతకు జనియించె నిండునెలపున్నమకుఁ

1 కాళి.

నెలకొని యుదయించుపగిది, నెలమిఁగొడుకు సకలకువలయేచ్ఛాకరుఁడై. 109
వ. ఇట్లు పూర్వవిహితనామధేయుం డగుసంకర్షణుజన్మానంతరంబ. 110
క. దేవకియష్టమగర్భము, దేవోత్తముఁడైనవిష్ణుదేవునియంశం
బావిష్కృత మయ్యె నఖిల, దేవహితార్థంబు దీప్తదివ్యవిభూతిన్. 111
క. పదునాలుగుజగములు దన, యుదరంబున నునిచికొన్నయుదితమహిమునే
ర్పొదవంగఁదాల్చె గృశమగు, నుదరంబున నువిద భాగ్యయోగముపేర్మిన్. 112
సీ. పొక్కిట నెత్తమ్మి పొలుచునియ్యమపట్టి కనువిధంబునఁ దనరారె నాభి
హరినీలవర్ణుఁ డీహరిణాక్షిసుతుఁ డనుచాడ్పున నలుపెక్కెఁ జన్నుమొనలు
ధవళాబ్జనిభము లీతరుణిపుత్త్రునికన్ను లనులీలఁ గడుఁ దెలుపారెఁ జూడ్కు
లధికనిద్రాళుఁ డీయబల[1]తనూజుఁ డన్భాతిఁ జెయ్వుల జడభావ మొందెఁ
ఆ. దనువు వెలుఁగుచారెఁ దగిలెఁగోర్కులుకొను, వొదవె వళులువిరిసెనొదవెఁజెమట
లినసమానగర్భజనితశ్రమసమీర, ణమ్ము లమరె వికచనలినముఖికి. 113
క. ఏదివసం బాదిగ ని, ట్లాదేవకి దాల్చె గర్భ మదియ మొదలుగా
మోదమున నందపత్ని య, శోదాదేవియును లీలఁ జూలు ధరించెన్. 114
వ. [2]అంత నిక్కడ దశమమాసంబునందు. 115

### దేవకీదేవిగర్భంబుననుండి శ్రీకృష్ణం డవతరించుట.

మ. మహితశ్రావణమేచకాష్టమి నిశామధ్యంబునం బ్రస్ఫుర
ద్గ్రిహముల్ స్వోచ్చగృహంబులం దోయిదు విభ్రాజిల్లఁ [4]బుత్త్రుఁగా యదూ
ద్వహుఁ బుణ్యాంగన గాంచె విశ్వజగదాధారోదయుం ధర్మని
ర్వహణారంభధురీణు నిత్యవిభుతావర్ధిష్ణునిం గృష్ణునిన్. 116
వ. ఆదేవుదివ్యావతారంబున సకలచరాచరంబులుం బ్రమోదభరంబు నొందె మంద
సమీరుండు సమీరితసౌరభసుఖస్పర్శుండై చరించెఁ దాపసాగ్నిహోత్త్రంబులు
ప్రదక్షిణజ్వాలాజాలంబులై వర్తిల్లె సాగరంబులు సమ్మదసంభ్రమంబులం బొదలె
దిశలు ప్రకాశంబు లయ్యె నంబరచరంబు లగు తేజంబులు తేజో[5]తిశయంబున
మెఱసె నంతర్ధానగతులై యాదిత్యులు మోదంబునఁ గుసుమవర్షంబులు గురి
యించుచు ననేకవాక్యంబుల నమ్మహాప్రభావుం బ్రస్తుతించిరి దివ్యంబు లగు వాది
త్రంబులు ప్రదీప్తధ్వనులం జెలంగె గంధర్వగానంబులు నప్సరోనర్తనంబులుం
బ్రవర్తిల్లెఁ బాతాళవాసు లగువాసుకిప్రముఖు లుల్లాసభాసితులై రిట్టి[6]వై జజన
సంప్రమోదసంకులంబునందు. 117
ఉ. కావలివారిఁ దొట్టి పురిఁ గల్గుజనంబులలోన గాఢని
ద్రావివశత్వ మొందనివిధంబున వాఁ డొకరుండు లేఁడు ల
క్ష్మీవరుమాయఁ జేసి గతచేతసులై నటు లుండి రయ్యెడన్
దేవకియుం బ్రభుండు వసుదేవుఁడుఁ దక్కఁగ నెల్లవారలున్. 118

1 నూమండన భామచియ్వుల. 2 తదనంతరంబ. 3 కదు. 4 గా నయ్యదూ. 5 విశేషంబున. 6 ధువన.

క. ఆవృష్ణివీరుఁ డాత్మజు, నావిర్భావము నెఱింగి యంతర్గృహమున్
వేవేగఁ జొచ్చి నడురే, యావనజాక్షుండు వొడిచిన ట్లుండంగాన్. 119
మ. నెఱులై యొప్పువినీలకేశములు నున్నిద్రాననాబ్జంబు నే
ర్పఱ నూత్నాంబుదతుల్యకాంతియును నై దివ్యప్రభావంబునం
గఱయున్ మాఁగును లేక పుట్టినశుభాంగం బద్భుతాపాదియై
నెఱయం గన్నులు విచ్చిచూచుతనయున్ వీక్షించి మోదంబునన్. 120
తే. పాపకర్ముఁడు కంసుఁ డీపట్టిఁ బట్టి, యెగ్గుసేయంగ నకట యేనెట్లు సూతు
నెవ్వరును గానకుండంగ నిపుడ కొనుచు, నరిగి యొండుచోట డాఁచెదనని తలంచి.
సీ. ఏవేదనయు [1]నొంద కింపారఁ బుత్త్రునిఁ గని యుంక [2]నెట్లొకో కర్జ మనుచు
నివ్వెఱపడి యున్ననిజపత్ని కపిథం బల్లన యొఱఁగించి యవ్వరాంగి
తొడలపైఁ గల్పాంతతోయధివటపత్త్రతలమునం దున్నచందమున నున్న
శిశువు నొయ్యన యెత్తి చేతుల నల్లనఁ బొదివి చెచ్చెర నంతిపురము వెడలి
తే. నందగోపునింటికిఁ జని నవ్యసూతి
యయ్యశోదయు విష్ణుమాయావిమోహ
యగుట నొం డెఱుంగక యున్కి నాతఁ డచటఁ
గొడుకుఁ బెట్టి యాయమగన్నకూఁతుఁ గొనుచు. 122
వ. మగుడఁ జనుదెంచి దేవకీదేవితల్పంబున [3]నిడి తాన పోయి తత్ప్రసవసూతంబు
కంసునకుం జెప్పిన. 123
మ. తలయుం జీరయు వీడ సంభ్రమముతో దైవోపఘాతంబునం
గలఁకం గుళ్లుచుఁ బాలుతెంచి వెస నాకంసుండు తత్సూతికా
నిలయద్వారమునందు నిల్చి శిశువుం దే తెమ్ము తెమ్మంచు నా
కులుఁడై పల్కఁగఁ గృష్ణమాతయును సంక్షోభార్తయై యర్థిఱిన్. 124

కంసుండు యశోదకుఁ గూఁతురై పుట్టినయోగమాయుం జంపంబూనుట.

క [4]అన్నా యలుగకుమీ నా, కన్నది యిదె యాఁడుబిడ్డ గావున దీని
న్నిన్నొకటిసేయఁ గలదే, కన్నియ యతిలోకపురుషకారసమగ్రున్. 125
ఆ. మొదలఁ బెక్కుగర్భములు నీబ్రదుకుఁగోరి, వరుస [5]నొప్పింప నే మగవార లైన
నుదుగవయ్య యాగ్రహమునాయెడఁ బ్రసాద, దృష్టిపరఁగింపవే జగద్వినుతవిభవ.
వ. అని [6]ప్రార్థించిన నచ్చటివనిత లొక్కపెట్ట హాహాకారంబు లొనర్ప నభ్యంతరంబు
సొచ్చి యచ్చెడుగం డప్పాప నెప్పటికాతితో నడుచుటకై [7]పూని యెత్తినమాత్రనఁ
బ్రిదిలి చదలికెగసి యయ్యగ్గలి యద్భుతాకారయై యందుండి. 127
క. తనచేతిపానపాత్రం, బున [8]నొలికెడి దివ్యమధువు ముదమున నాస్వా
దన మొనరించి మదోద్ధత, నినదంబునఁ బెలుచ నవ్వి నిష్ఠురభంగిన్. 128

1 లేక యుం. 2 నెట్లకో. 3 నునిచి. 4 అన్నన్నయలుగకుము. 5 నొప్పించ. 6 ప్రార్థింప. 7 బూఁది.
8 నలికెడు.

వ. భయవిస్మయ[1]ంబులు మనంబునం బెనంగొనం గనుంగొను భోజపతి నుద్దేశించి.

ఉ. ఓరి దురాత్మ నన్ను నిటు లుగ్రతఁ బట్టి శిలాతలంబుపైఁ
[2]బోరన వ్రేసి చంప నిటఁ బూనినతప్పున కేను నిన్ను నే
దారుణశస్త్రుఁ డాహవవిదారితుఁ జేయఁగ మృత్యుమూర్తినై
క్రూరతఁ బ్రాణముల్ రుధిరకుల్యయుఁ గ్రోలుదు నొక్కపూఁపునన్. 130

క. ఇంకేమి త్రుళ్ళఁగల విదె, యింకె నహంకారపంక మెల్ల ననుచు ని
శ్శంకత నద్దేవి చనియె, సంకులమై తన్ను సిద్ధసంఘము గొలువన్. 131

వ. ఇక్కడఁ గంసుండును దేవకీదేవికిం గృతాంజలియై యిట్లనియె. 132

ఉ. ఏనిటు ప్రాణరక్షకయి యెంతయుఁ బాపము నేసి గర్భసం
తానవిఘాతినై నిను సుదంచితశోకపయోధి ముంచితిం
బూనినమత్కృతం బఖిలమున్ వృథ యయ్యె విధాతచెయ్దియె
వ్వానికి మాన్పఁగా నకట వచ్చునె మానుష[3]తుచ్ఛయత్నతన్. 133

క. విను చంపఁ జెఱుప మనుపను, ఘనసార మగు కాల మొకఁడ కర్త మనుష్యుం
డు నిమిత్తమాత్ర మింతియ, యనయమ్మును గాల[4]పాక మైన క్రియలకున్. 134

తే. కాన నింతయుఁ దలపోసి మాను మింక, నఖిలదుఃఖచింతామయం బైన కలఁక
యేను గాలుగేలును బట్టి [5]యిదె వినీతి, వేఁడికొనియెదఁ బరమపవిత్రచరిత.

వ. అనిన నద్దేవి యశ్రుపూర్ణనయనయై తండ్రి యిట్టిశోకంబు [6]నా కనుభవింపను
మద్గర్భంబులకు [7]నిట్టిపోకలం బోవను మున్న కడకట్టిన తెఱంగు నీ వేమి సేయు
దని యుచితంబుగాఁ బలికెఁ గంసుండును నిజగృహంబున [8]కరిగె నంత నాప్రొద్ద
వసుదేవుండు. 136

క. ముద మెసఁగ నందగోపుని, సదనంబున కేఁగి పుత్త్రజననంబున స
మ్మదభరితుఁ డైనయతనిని, హృదయప్రియసుహృదుఁ గాంచి యిట్లనియెఁ దగన్.

మ. సుతు [9]సత్యద్భుతలక్షణాన్వితునిఁ దేజోభాసితుం గంటి వీ
వతిధన్యుండవు భామినీసహిత మీయాత్మోద్భవుం గొంచు ధీ
యుత మీచోటగుగోకులంబునకుఁ బొమ్మున్నాఁడు వ్రేపల్లె నా
సుతుఁ డారోహిణి గన్నవాఁడును భవత్సూనుండ కాఁ జూడుమీ. 138

ఆ. వాఁడు పెద్దవాఁడు వీఁడు రెండవపట్టి, యనుతలంపుతోడ ననఘ నీవ
పెనుపుమడవిలోనఁ బెక్కపాయంబులు, గలుగు నేమఱమియు వలయుఁ జుమ్ము.

ఉ. పుట్టఁగఁ బుట్టఁగాఁ దునిమెఁ బుత్త్రుల దేవకి గన్నయందఱం
గట్టిఁడిపాపజాతి యగుకంసుఁడు తద్వ్యధ చిత్తమున్ వగం
బెట్టెడు రోహిణీకలితపిండ మొకండును దప్ప వీని నే
వెట్టయినన్ మహాత్మ భరియింపుము దీవనఁ బొందు మెంతయున్. 140

1 విహ్వలుండై. 2 భోరన వ్రేసిచంపనని పూనితి నిన్ను వధించుశత్రునీ, తోరముగాఁగఁబట్టి, భవదూరితు 3 యత్నతుచ్ఛలిక. 4 పక్వ. 5 యిదియువినతి. 6 తనకు న. 7 నిన్నిపోకలం. 8 కుంజనియె నంతప్రొద్ద. 9 నత్యంతను.

వ. ఇంక శిశుఘాతిని యగుపూతనకుఁ గంసుపనుపున శిశుహింసాన్వేషణంబ పనియై
యుండు నీవిప్రార్ధ యిచ్చోటువాసి చని వేగకయున్న మంద సొరవలయుం గులా
యలీనంబులగుపక్షులు వేగుటెలుంగులు సూపెడుఁ బ్రాగ్దిశాభాగంబునఁ బ్రారబ్ధ
ప్రభాకరధ్వజవికాసంబగుచుఁ జనుదెంచె నీకు నిష్ఫూరంబునం గరప్రదానం బొన
రింప వచ్చినపనియును సంపన్నం బయ్యెఁ దడయవలవ దనిన నట్లకాక యని యగ్గో
పముఖ్యుండు. 141

తే. పురిటిపాపనిఁదొట్లలోఁ బొందుగాఁగఁ, బెట్టిమోపించుకొనితాను బ్రియసతియును
మేటిగుజ్జులఁ గట్టినపాటు[1] బండి, యెక్కి శీఘ్రంబ మందకు నేఁగె నెలమి. 142

**నందుఁడు మధురాపురంబుననుండి వసుదేవునాజ్ఞచే వ్రేపల్లెకు వచ్చుట.**

వ. ఇట్లు చని పుష్పితఫలితానేకతరుషండమండితం బగుకాళిందీతటంబుననలుదెసలం
బొడవుగా నమర్చిన బలితంపుములువెలుంగులంగరంబుజతనంబులై యొప్పు[2] పెను
దొడ్లం గ్రమంబునం బ్రమోదంబున వేఁకువం బోఁకుమేసి వచ్చి రోమంథనవదనం
బులు విహితశయనలై సుఖయించు కదుపులలోనఁ [3]బేరుపేరం బిలువం బంచ
తిల్లుచు నుల్లసితహుంకారంబు లగువదనంబులతో నున్ముఖలగుతల్లులకు నభిము
ఖంబులై హర్షప్రతినినదంబులు వొదలం బొదులనుండి యొండొంటి[4]దాఁటుకొని
కలయు బాలవత్సంబుల[5]యుత్సవసంచారంబులవలన వెదయావుల వెనుకం దగిలి
యొండొంటిం జేరనీక బలియు[6]అంకెలం బొదివి కాలద్రవ్విక్రో డాడుచుఁ బొగరు
మిగిలి[7]కఱకెక్కిన మెడలునువలుదమూఁపురంబులును వెడఁదవీఁపులును దోరంపు
గంగడోళ్లునునై క్రాలువృషభంబులదర్పవికారంబువలనను మొదవులనోరినురువు
లుం బెయ్యలరేణంబులుంబాలకుండలమసులునుంబమయొడళులకు[8]నెడపడని తో
డపులుగాఁ బిదికి యురుద్రాళ్లు[9]ం దలుగులు తలమొలలంజుట్టియిట్టునట్టునుంగల
యం బొఱి క్రేపుల నేర్పఱించువారును వల్లియలు వైచి కోడెలం బట్టి పెనఁచి
[10]కారూళ్లజట్టికారులకువశంబు సేయుబరవసం బెనంగఁ గ్రుమ్మరువారును జూఁడుఁ
గొడుపులును వాదోళ్లు ముకుబంతులు మొదలుగాఁ గలసాధనంబులు గొని
వచ్చి తెవులుగొంటులఁ జికిత్సించువారును క్రేపులం గొననియావులందొలఁగం
గట్టి పిల్లవెట్టియు మందులుసల్లియుం జాలదుఃఖపడి చేఁ పెఱుంగించువారును
మఱియుఁ బెక్కువిధంబులఁ దమతమకై యెడపడనికొవటిమోఁపులకతనం గంది
కాయలుగాచి వంగినవలుదమూఁపులును ముదుకవెన్న లంటికొనుట మెదుక
గొని మొదుకనయి పిడిచినం బోల[11]వలచుచుంచుతలలునుబసులకొమ్ముల[12]తాఁ
కుల నడవిక్రంప[13]యేట్లమన్నియ మ్రుచ్చులపోట్ల బెరసినగంట్లంగఱకెక్కినయవ
యవంబులు నెఱ్ఱసెరలతోడికపిలకన్నులవెడంగుఁజూపులును బెడిదంబు లగు
కారెలుంగులుం గలిగి యెల్లయెడలనుం ద్రుళ్లు గొల్లలపెల్లువలనను జను

1 బండి. 2 దేను. 3 బేర్వేఱ. 4 దాటుగొని. 5 యుపవన. 6 రవదల నందంద తోలి. 7 కరుకెక్కిన.
8 నేరవి. 9 రులుం బలుపులునుం డల. 10 కాలుర్లంజుట్టికారును. 11 వలచుఁజుంచుదల. 12 త్రాఁడుల. 13 లంట్ల.

కట్టులుగట్టి భుజమూలంబుల జిగిసొంపులం గలసి మెఱసి నెఱయం జిలుమూరు
నిత్తడికడియంబులుం గంచుటుంగరమ్ములు సమరం గొమరారు నాఁచుదీఁగలు
గలయం బ్రాఁకినం బోలుచు కెందామరలం దెగడుచేతులం గడవలవాతులు
పదిలంబులుగా[1]నూఁది చెదరినచికిచికివెండ్రుకలు [2]పొదువుటం జిఱుమొగులు
మొలకలు బలసినకొఱనెలలకుం బోటియగునెన్నుదురుల నున్న చెమటలు దురం
గలింప గరువంపుడప్పి యొప్పు నిదురయూర్పులుం దమలో [3]బెరసి యాడుమాట
లతమకంబున నిసుమడియై నిగుడ[4]వడవడవడంకుచున్న చన్నుగవలునువ్రేఁగుపడు
పిఱుందులుం బోలయుచూడ్కులునై యొక్కొక్కతో యంబునంగూడి సరి
త్తోయంబులం దెచ్చుజలవాహికలును గాంచనకంకణఝణఝణత్కారంబులం
గంఠసూత్రవళనంబుల బాహులతాందోళనంబులం బయోధరసంఘర్షణంబుల
శ్రోణిసన్నహనంబుల మృదుగీతమాధుర్యంబుల మనోహరంబు లగుదధిమథన
వ్యాపారంబులం (జాలఁ)బారీణ లగుబాలికలును ఘృతతక్రవిక్రయంబు గృహ
సమ్మార్జనంబు శిశుసమాశ్వాసనంబు బాలకభృత్యకభుక్తిప్రదానంబు మొదలయి
నపనులం జిడిముడి[5]పాటు పొలయ మెలంగుగరిష్ఠకుటుంబినులును నైనగోపికల
యుదాత్తచేష్టితంబులవలనను సర్వప్రకారసుభగంబయి నవతృణచ్ఛన్నకుటీ
కవాటంబులును నర్గళాలతుటితవాస్తుసీమంబులును విశంకటశకటనికటార్పిత మం
చకంబు నాజ్యపచనసుగంధియును[6]దవ్యమానదుగ్ధచూత్కారముఖరంబునునచ్ఛ
కకబళవిగళితమస్తుసిక్తకరీషస్థలంబును దధిబిందుసుందరవేదికంబును నైనయమ్మ
హాఘోషంబు బ్రవేశించి. 143

తే. వృద్ధు లగుగోపముఖ్యులు వేడ్కఁ దన్ను, నెదురుకొనియభినందింపనింపుమిగులఁ
దాను నందఱ నధికహృద్యముగఁ బలికి, యాదరించుచు వారుఁ దో నరుగుదేర.

వ. నిజసదనంబునకుం జని వృద్ధగోపికలు పుత్రసమన్విత యగుయశోదకు నొనర్చునవ
సూతికామంగళం బంతరంగంబు హర్షోత్తరంగంబు గావింప బాలార్కసన్నిభుం
డగుకుమారు రోహిణి యెదుర్కొనిన నద్దేవికి సభక్తికంబుగా సంభావనంబుగా
వించి భావం బలరం బూర్వప్రకారంబున నుండె నిట్లు కృష్ణుండు గోకులంబున
గోపికాపర్వంబై యత్యద్భుతం బగుప్రభావం బపరిభావ్యంబుగా నుండునంతం
గొన్ని దినంబు లరిగిన. 145

క. మునుకంసునిపనుపున గ, ర్భనిపాతము శిశువధంబపనిగా నెప్పో
టను దిరుగుదనుజనివహం, బున కగ్రణి దురితచరిత పూతన యనఁగన్. 146

వ. ఘోరాకార యగునిశాచరి నిశాసమయంబున నర్భకులవెదకుచుం జనుదెంచి
నందగోపశకటంబుక్రిందం దగుతల్పంబున నుత్తానశాయియై యున్న వెన్నునియం
తికంబున నంతంత నిలిచి. 147

1 బూదెదరటిన. 2 లొదవు. 3 నిముచ్చుట. 4 వెడంద. 5 పడి తెలయు. 6 మధ్యమానోద్గత ఘూత్కారముఖ
రంబును.

క. ఆమూర్తి యట్టితేజం, బామహిమ నిజాంతరంగ మద్భుతభీతి
వ్యామోహితంబు సేయం, గా మెత్తనఁ గొంతసేపు కనుఁగొని యలుకన్. 148
క. వీఁ డెల్లబోఁటిబాలుఁడు, గాఁ డాకంసునకుఁ గీడుగావించుటకై
పోఁడిమి యొసఁగ జనించిన, వాఁడ యగును వీనిఁ దునిమివైచెద నంచున్. 149
సీ. పండ్లులు గొఱుకుచుఁ బవరి హుమ్మని మిడిగ్రుడ్లనిప్పు[1]లు గ్రుమ్మరిలఁగ
నదరెడుకటములు నాకుంచితము లగుబొమలును నుదిటిపైఁ బొడముచెమట
[2]మెఱుఁగుకోఱలుఁ జేర్చి యొఱమంట లందందఁ జల్లెడుబహుళనిశ్శ్వాసములును
నాగ్రహంబునఁ [3]బొరి నాకంపితము లగుకరములునై భయంకరముగాఁగ
తే. జనని[4]పాదిఁగిట నున్నబాలునిఁ గడంకి, నెత్తికొని ఱొమ్ముపై నిడి యొత్తి[5]పిడపుఁ
జన్ను మొనలు తదాననాబ్జముననదిమె, నదుముటయుఁ బోషఁడార్తుఁడై నట్లపోలె

**శ్రీకృష్ణుఁడు పూతనప్రాణంబులు స్తనదుగ్ధంబులతోడంగొని చంపుట.**

ఉ. ఎత్తిలి కావుకావు రననేడ్చి తదీయపయోధరాగ్రముల్
కుత్తుకదాఁకఁ బెట్టికొని క్రోలెఁ గ్రమంబునఁ జన్నుఁబాలతో
నెత్తురు మున్నుగాఁగ గణనీయములై చనుపట్ధాతువుల్
పొత్తుగఁ బ్రాణము ల్చెనఁటిబొందియ త్రిక్కఁగ నొక్క వ్రేల్మిడిన్. 151
క. రక్కసికిని దా నెక్కుడు, రక్కసియై కృష్ణుఁ డిట్లు క్రౌర్యావేశం
బక్కజముగఁ బసరింపఁగ, నక్కుటిలాచారి గెడసె హాయనుచు ఘోవిన్.
తే. అధికవిస్వరం బైనయయ్యార్తనాద, మునకు మందలోపలఁ గలజనము లెల్ల
మేలుకొని రటమున్న యబ్బాలునేడ్పు, విని యశోదయు మేల్కని విహ్వలించి.
వ. తన ముందట మును ప్రసుప్తుం డైననందనుం గానక నందగోపునిం బిలిచిన
నతండు నాలోనన యుదరిపడి తెలిసి పఱతెంచె ని ట్లెల్లవారు[6]నుంజను దెంచి శక
టాంగమాత్రంబు లగుగ్రుడ్లు దిరుగంబడి వికృతంబులై మెఱవ నతిమాత్ర
దైర్ఘ్యంబు లగుపాణిపాదంబులు విరియం బడి యొడలు పగిలి యెమ్ములు నలిసి
చర్మంబు ప్రోవై యున్నయన్నిశాచరిచందంబునకు నాశ్చర్యంబును భయంబు
నుం బొంది తదుత్సంగంబునఁ బతంగుభంగి నెసంగు కృష్ణునిం గాంచి రప్పుడు.
తే. అకట నేఁజెల్ల నేఁజెల్ల హాకుమార, హాతనూభవ హావత్స యనుచు నార్తిఁ
దల్లియునుదండ్రియునువచ్చితనుజుఁబొదివి,రమ్మృగేక్షణబాష్పాకులాక్షియగుచు.
వ. బాలుని గ్రుచ్చియెత్తి యురంబున నదిమికొనిన నందుండు నయ్యిందువదన నిది
యేమి యీరక్కసి యెక్కడ నుండి వచ్చె నిచ్చిలుతవాని నీచందంబు సేయుట
యెల్ల నీవేల యేమఱితనిన నయ్యబల యతనితోడ. 156
తే. కడుపునిండఁగఁ జన్నిచ్చి కొడుకు నిద్ర, వోవ దీవియ మండంగఁ బ్రొద్దువోవు
నంతదాఁక మేల్కనియుండి యలసి కన్నొ, కింతమూసితి నాలస్య మేది యిందు.

1 రాల్కటదరఁగ. 2 మెఱుచు. 3 జొచ్చి యా. 4 పాదిలట. 5 పిడత 6 నేతెంచిచూచి.

క. ఈపాపజాతి రక్కసి, యేపగిదిఁ గడంగి యిచటి కేతెంచెనొ యీ
పాపం డెమ్మెయి నెట్లయి, [1]ప్రోపఱిరొ నిదేమిమాయ పుట్టెనొ యెఱుఁగన్. 158

ఉ. కానకకన్నపట్టి యిటు కట్టెఁడిరక్కసి[2]వాతఁ జిక్కియుం
దానొకకీడు నొందక ముదంబున నాకిదె చేరె నిక్కువం
బేనలినాక్షుకిం గలదె యిట్టితపంబునపేర్మి చంద్రబిం
బాననుఁ డింక వీఁడు పరమాయురుపేతుఁడ యెల్లభంగులన్. 159

వ. అనిరొ నంత నఖిలగోపాలకులు నయ్యపాయంబు దప్పినయొప్పిదంబు వేనవేలు భంగులం గొనియాడి యాడాకినీకళేబరంబు దొలంగం దిగిచిరి నందుం డానంద వికసితాననుండై సూనుం దా నెత్తికొని గోకరిషమిశ్రితం బగుభూరజంబు పరగంగావిరక్షాతిలకంబుఁ బెట్టి. 160

సీ. శ్రీనాయకుండు రక్షించు నీముందర వేధ రక్షించు నీ[3]వెనుకదిక్కు-
వరుస నీదక్షిణవామభాగంబులు రక్షింతు రవ్విరూపాక్షగుహులు
నీమీఁదు దిగువయు [4]నీరజాహితుఁడు వాసుకియు రక్షింతురు [5]ప్రకటకరుణ
దిక్కులు గాడ్పు సీతక్కినచోటులు రక్షింతు రెప్పుడు నక్షతముగ
తే. స్వస్తి గావించు నీకు వృషధ్వజుం డ, నాకులైశ్వర్యశాలి పినాకపాణి
నిత్య[6]శివ లగుగోవులు నియతపుణ్య, లైనభూమియు నిను నెల్లయందుఁ బ్రోచు.

వ. అని యిట్లు బాలరక్షణార్థంబు పూర్వమునికల్పితంబు లగుమంత్రంబులు జపియించి ప్రయత్నంబునఁ గుమారు నరసికొని యుండ నమ్మహాసత్త్వుండును మహాత్త్వదీప్తుండై వర్ధిల్లుచున్నంత. 162

సీ. వసుదేవుపనుపున వసుమతీదేవుండు గురువృత్తియుతుఁడు గర్గుండు నాఁగఁ
జనుదెంచి రోహిణీతనయునకును యశోదాతనూభవునకుఁ దగఁ గ్రమమున
జాతకర్మోత్తమసంస్కార మనురూపవిధ్యుపేతముగఁ గావించి వారి
కభిధానములు రాముఁ డనియుఁ గృష్ణుం డనియును మహనీయగుణోచితంబు
తే. లై ప్రసిద్ధత నొందెడునట్లుగా నొ, నర్చి తన రాకపోకలు నరుల కొరుల
కెఱుఁగ రాకుండునట్లుగా నేఁగెనవ్వి, ధంబునకు నందగోపుఁ డెంతయును బొంగి.

క. భూసురులం బిలిపించి మ, హోసరసము లైనయంచితాన్నములు సము
ల్లాసమున నొసఁగి గోవులు, వాసస్సులు నిచ్చి యుత్సవము సేసి తగన్. 164

వ. గోకులంబునం గలచుట్టంబుల కెల్లం గట్టనిచ్చి గోవులఁ బూజించి గోవాటం బలంకరించె నిట్టికల్యాణంబున సంతసిల్లి. 165

ఆ. గొడ్డువీఁగి కనియెఁ గొడుకు నెంతయుమూర్తి, మంతు నెలఁతలందు మహితభాగ్య
యొక్కతియ యశోద యుర్వి[7]పై ననుచు వ్రే, పల్లెఁ బొగడి రెల్లపడఁతుకలును.

1 పోవఁడియనొయేమొ. 2 చేత. 3 వెనక. 4 నీరజ. 5 ప్రకట. 6 సిద్ధురొ. 7 యూదనుచు.

శా. సిద్ధంబై తనరారుమూర్తిగరిమన్ శ్రీమంతుఁడై దీప్తిచే
సిద్ధార్కప్రతిమానుఁడైనతనయుం డిట్లబ్బె [1]వీఁడెంతయున్
వృద్ధశ్రీయభివృద్ధిఁ బొందెడ ననుచున్ వేవేలచందంబులన్
సిద్ధాత్ముం డగునందగోపు వినుతించెన్ గోపకవ్రాతముల్. 167

వ. అక్కడఁ గంసుండు పూతనపోయినపోకలు నిజాప్తులగు దనుజులచేత విని నందగోపతనయు[2]దెస ధిక్కరించి మున్ను కౌశికాదేవిచేతిపరిభూతివలన మొక్కవోయి [3]లజ్జించి యున్నవాఁడు గావున సాహసోత్సాహంబు దక్కి (శకటాసురుం డాదిగా) రక్కసులఁ బెక్కండ్ర నక్కుమారుదిక్కునఁ గీడుగావింపఁ బనిచె నట్లు పనుపువడినవారిలో శకటుం డనువాఁడు నందగోపునిప్రియశకటంబు నావేశించి తనమాయ నెదిరికి భావింపరాక యుండె నంత నొక్కనాఁడు. 168

ఉ. పాపని నిద్రవుచ్చి తగుపాన్పునఁ దచ్ఛకటంబుక్రిందఁ దాఁ
దీపెసలార నుంచి సుదతీతిలకంబు యశోద వేడుకన్
గోపసతీసమేతయయి గోఁతి సమీపగయై తనర్చున
య్యాపగ నీళులాడుటకునై చనియెం ద్వరమాణచిత్తయై. 169

క. ఒక్కింతవడికి నర్భకుఁ, డిక్కడ మేలుకని యొద్ద నెవ్వారును లే
కెక్కుడగుశిశుత్వము మై, నెక్కొనుచాపలము లెల్ల నెఱసి తలిర్పన్. 170

శా. నోరం జేతులు రెండు గ్రుక్కికొనుచున్ నోమెల్లబాష్పాంజన
స్మేరంబై తిలకింప నేడ్చుచుఁ [4]బొరిన్ మీఁజేతులం గన్ను [5]లిం
పారం దోముచు చేవఁబూని పిఱుఁదొయ్యస్సీఁది కల్లార్చుచున్
శ్రీరమ్యాంఘ్రియుగంబు [6]గింజికొనుచుం జెల్వంబు రెట్టింపఁగాన్. 171

క. తనమాయాజాలంబుల, మునిఁగి సకలలోకములును ముగ్ధంబులుగాఁ
దనరెడుప్రౌఢుఁడు లోకము, తనమాగ్ధ్యంబునకుఁ బ్రముదితం బగుచుండన్.

### శ్రీకృష్ణుఁడు శకటాసురుని సంహరించుట.

వ. అట్లుండి యచ్చట. 173

సీ. ఒకదిక్కు దోరగల్లొఱగి పైఁబడుదునో తొలఁగి కమ్ములు మ్రోయ నిలచలింపఁ
దొడరి వే పఱతెంచి త్రొక్కుదునో పలుగాఁడి లోనైనయంగముల నొకట
నెడలించి మీఁదట నెసఁగెడుపరపెల్లఁ బడఁద్రోచి యడఁతునో పడుచు నేమి
వెరవున వధియింప దొరకొను నాకిది యవసరం బని తనయాత్మఁ దలఁచు

ఆ. శకటుతలఁ బెఱింగి చయ్యన నాలోనఁ, జరణ మొకటి లీలఁ జాఁచి తాఁచెఁ
దత్క్షణంబ బండి తలకెడవై పాసి, యవుల సంధు లెడలి యవనిఁ జెదర. 174

వ. అంత. 175

తే. వేగ సుస్నాతయై తగ వెలఁది యయ్య, శోద యాగోపికలను నచ్చోన డించి
సరసహార్దగతిఁ [7]జేఁపెడు చన్ను లదిమి, కొనుచు వత్సంబుఁ దలఁచినగోవుఁబోలె.

---

1 వింత. 2 తలప. 3 లజ్జించుచున్న. 4 బొరి పీ. 5 లేపారం. 6 గుంజ. 7 జేవుడు.

వ. అతిత్వరితగతి నేతెంచి విపర్యస్తం బైనశకటంబు నంతంతం గని హాయనుచుం బఱతెంచి పుత్త్రు నెత్తి యుదరంబున నదిమికొని. 177

ఉ. నిన్నిటు పాఱవైచి తగ [1]నిద్దురవోయెడుఁ బాపఁడంచు నే
మిన్నక [2]నీళ్లనాట యను మిత్తికి నేఁటికిఁ బోయితి న్నిజం
బన్న కుమార యింకిపుడ యర్థిభవజ్జనకుండు వచ్చి న
న్నెన్ని దెఱంగులం బఱుపఁ డింతయుఁ జూచి తనర్చునల్కతోన్. 178

క. ఈమెయి శకటం బెడలుట, కేమిగతము దీని నెవ్వ రెఱుఁగుదురు విభుం
డేమి యది యనిన నుత్తర, మేమని నేనిత్తు నింద యిడుదురు నాకున్. 179

వ. అనితలంకుచు నంకతలంబునఁ గొడుకు నిడి చన్నిచ్చుసమయంబున. 180

సీ. పరిమితపలితైకభాసురం బగు కేశసంచయం బారణ్యసంచరమునఁ
[3]దురువులరాలు కేసరముల నత్యంతధూసరంబై కడుమాసరముగ
గోఖురోద్ధతరేణుకుంఠితం బగుమోము చెమటబొట్టులఁ జాలఁ జెన్నుమిగులఁ
గట్టినచెంగావికాసె లేఁజిగురులజిగి నూని తను వతిస్నిగ్ధకాంతి

తే. నలరఁ గర్కశగ్రంథిలయష్టిచేతఁ, బట్టి గోపాలపరివారబహువిధోక్తు
లెలసి చెలఁగంగఁ గదుపులవలననుండి, వచ్చె నందగోపుఁడు నిజావాసమునకు.

వ. వచ్చి విస్రస్తచక్రంబును విభగ్నాక్షంబును విభిన్నభాండంబును నైనశకటంబు గనుంగొని తదీయాంకతలంబునంద తనయు నెప్పుడు సునిచి యుండుంగావున.

తే. తలఁకి యుల్లంబురుఝల్లనఁ దనువు వడఁక, నకటబాలకుఁ డిప్పు డేమయ్యెనొక్కొ
[4]బండి యఱవఱలై యిట్లు పడ్డదేమి, మూఁడెనో యంచు నరిగి సమ్ముఖమునందు.

మ. స్తనదుగ్ధామృత మారగించుచుఁ బొరిం జారుస్మితోల్లాస మా
ననబింబంబు నలంకరింప వికసన్నాళీకపత్త్రాభలో
చనదీప్తుల్ జననీముఖేందువుపయిన్ సంప్రీతిఁ బర్వంగ నొ
ప్పునిజాభీప్సితకల్పశాఖిఁ గనియెం బుత్త్రుం [5]బవిత్రోదయున్. 184

క. కని గుండె నిమిరికొనుచును, నను రాగముతోడ నంతనంతఁ దనకుటుం
బిని నిదియేమి శకట మి, ట్లన[6]యంబును విషమవృత్త మయినది యిచటన్.

తే. బల్లిదంపు[7]టాఁబోతులు పెల్లురేఁగి
తొడరి త్రోచి త్రొక్కెనో మహోద్ధురసమీర
హతియు [8]నిచ్చోటఁ గలిగెనో యదియు నింత
సేయ[9]ఁగాదు నిజం బేమి చెపుము దీని. 186

వ. అని వెండియు. 187

క. అది యెట్లైనను గాని, మ్మిదె నాపుత్త్రునకు సేమ మింక నఖిల మ
భ్యుదయమ యనఁగాఁ గడుగ, ద్గదిక నెలుఁగుదగు లువడఁగఁ దద్భామినియున్.

---

1 నిద్రపుచుండెదరు. 2 యుండి నీళ్లకున 3 దరువులు. 4 బండి. 5 బవిత్రోద్భవుడ. 6 యాము విపరీత,
7 టంబోతులు. 8 లేదు కల్గినయేని. 9 నేరదు.

వ. అతని నాలోకించి నావలనం దప్పు సాలఁ గలదు మీరు సహింపవలయు నే
నిప్పాపని నెప్పటియట్ల యీ[1]బండి క్రింద మంచంబున [2]నిదుర పుచ్చి యేఁగు కుఱం
గలిగావునం గ్రమ్మఱం జనువెంతు నని జలావగాహనంబున కరిగి మగుడునప్పటి
కిది [3]యిట్లై యున్నయది మనభాగ్యంబునం గుమారు నీబారి గడచె ననునెడం
గొందఱు బాలు రచటికి వచ్చి యిట్లనిరి. 189

క. ఏమిచట నాడుచుండం, గా మీకృష్ణుండు [4]తనదుకాలు గడఁకతో
నీమీఁది కెత్తి చాఁచిన, నీమెయిఁ దలకెడవువడియె నిబ్బండి వెసన్. 190

క. ఇది యేమిదైవికమొ మీ, మదిలోఁ దెలిసికొనుఁడనిన మగువయుఁ బతియున్
బొదలెడువిస్మయము మనో, ముదముం [5]దళుకొత్తఁ గొడుకు ముద్దాడి తగన్.

వ. అచ్చోటిభూరజంబు పుచ్చి పిడిచి వైచి తూఁపాడిచిరి విశేషించి నందుండు బ్రం
దారకుల కెల్ల వందనంబు సేసి నందునునకు నభయప్రదులుగా నభ్యర్థించె నాలో
నన యెల్లవారును వచ్చి యచ్చెరువునొందుచు నబ్బాలు నభినందించి రాగోపము
ఖ్యుండు శకటంబు క్రమ్మఱ సంఘటితంబు గావించి సుఖంబున నుండె నంతఁ
గ్రమంబున. 192

## శ్రీకృష్ణమూర్తి బాలక్రీడాభివర్ణనము.

సీ. పాలుపారఁగా బోరగిలి పాన్పు నాల్గుమూలల[6]కును వచ్చును మెలఁగి మెలఁగి
లలిఁ గపోలంబులు గిలిగిలింతలు పుచ్చి నవ్వింపఁ గలకల నవ్వునవ్వు
ముద్దులు [7]దొలఁకాడ మ్రోఁకాలఁ గేలను దడవుచు నెందును దారితారి
నిలుచుండఁ బెట్టి యంగుళు లూఁత సూపఁగాఁ బ్రీతిఁ దప్పడుగులు పెట్టి పెట్టి
తే. యన్నఁగంటిఁ దండ్రినిఁగంటి నయ్యఁగంటి,నిందు రావయ్య విందుల విందవనుచు
నర్థిఁ దనుఁ బిలువఁగ [8]నడయాడియాడి, యుల్లసిల్లెఁ గృష్ణుఁడు శైశవోత్సవముల.

ఉ. ఎవ్వరు గన్న నెత్తికొని యెంతయు వేడుక ముద్దులాడఁగా
నెవ్వలఁ బాఱిపాఱి [9]తరళేక్షణ దీధితు లొప్ప [10]నొప్పనై
మువ్వలు గంటలు న్మొరయ ముందటికూఁకటి రావిరేకతో
నవ్వనజాక్షుఁ డాడుఁ జెలువర్మిలిఁ బెంచు జనంబు చూడ్కికిన్. 194

తే. మన్ను రొంపియుఁ బెండయు[11]మసలు వట్టి, పాంసునం గ్రీడఁదన మేను భాసురముగ
హరి యనేకధాతుచ్ఛటావ్యక్తమైన, శైలకుంజరకలభంబుఁ[12]బోలె నొప్పె.

క. చాలఁ[13]గ నిచ్చలు వెన్నయుఁ, బాలుఁ గుడకలఁగొని తల్లి పట్టికి సెలవిన్
వ్రేలిడి యింతింతియకాఁ, గ్రోలించును వెరవుతోడ రుచి[14]గొలుపు క్రియన్.

తే. ముదముతోఁ గడుపునకుఁ [15]బెట్టి మూతిజిడ్డు
మోమునను మేనఁ జమరి యమ్ముదిత యక్కు

1 బండి. 2 నిద్ర. 3 యిట్టులయ్యున్నది. 4 లేచి. 5 దళుకొలుపఁ. 6 యందును గలయ 7 దులు. 8 నడ
చాడి. 9 ధవళేక్షణ. 10 ఁప్రొప్పమై. 11 పంకటు. 12 బోలియొప్పె. 13 దరిదల్ల. 14 గొల్పు. 15 బోసి.

గలయ నివిరి యేనుఁగుదిన్న వెలఁగపండు
నాఁగ నొప్పుఁ గృష్ణుఁడు [1]సాశ్రునయనుఁ డగుచు. 197

మ. తను నాప్యాయితుఁ జేసి దేవి గృహకృత్యంబు ల్పొనర్పం దొడం
గినతల్లిం గినుమాడి తప్పడుగులం గ్రీడారతిం బోయి యం
గనలన్ వెన్నలు వేడఁ బెర్వదరువంగా నెంతయేఁ బెట్టినం
దనియం డింపుగ బ్రుంగు మానఁ డొకటం దావారిఁ [2]గారించుచున్. 198

క. తరిద్రాడు గేలుకవ్వము, దిరుగకయుండంగ బట్టు దెమ్మని తిగుచున్
బోరిఁబోరి ననయంబును ముడి, విరియ వలువచెరఁగు వట్టి వ్రేతల [3]సీడ్చున్.

తే. వెన్న వెట్టెద[4]నూడుమూయన్న [5]యన్న, మువ్వలును మొలగంటలు[6]మొరయనాడు
నచ్యుతుఁడు గోపికలు దమయాత్మబ్రమసి, పెరుపుదరువనుమఱచిసంప్రీతిఁజూడ.

క. ఏనికకొదమకరంబున, మూసుగ వెలిదమ్మిమొగడనూడ్కిఁ [7]బొలుచు న
ద్దానవరిపుచేతం బోలు, పై నవనీతంపుఁగబళ మనుపమకేళిన్. 201

క. సురలు దరువఁగ సుధాశీ, కరములు [8]మెయిఁ జిలుకునట్టికల్యాణం బా
పురుషోత్తమునకు [9]నొదవున్, దరుణీనిర్మథనలగ్నదధిబిందువులన్. 202

ఉ. పాపనిఁ బట్టరమ్మ యని బాధల కోర్వక తెచ్చి తన్వొసన్
గోపిక లయ్యశోదకును గుప్పన నొప్పనసేయఁ జేయ నా
గోపిక యందునందుఁ జని గోకుల మిల్లిలు దప్పకుండ ల
క్ష్మీపతి గ్రుమ్మరుం గడియసేఁపున రేపున నిట్లనిచ్చలున్. 203

వ. ఇవ్విధంబునం గ్రమక్రమప్రవర్ధమానుండయి తానును బలిదేవుండును బెక్కం
డ్రు బాలురు గేళీలాలసులై తన్నుం బొదివికొని తిరుగ బల్లిదుండై వ్రేపల్లె
నెల్లెడలం గ్రీడించునప్పుడు. 204

చ. పసఁటులఁజట్లమూఁతియిడి పాలును నేయియుఁ బుక్కిలించియుం
దొనుకుచు దోయిలించి కరతోయరుహంబులఁ జల్లి మంటిలో
నెనయఁగఁ ద్రొక్కిత్రొక్కి ధవళేక్షణరోచు లెలర్ప నాఁడు నె
వ్వనికిని మాన్పరాక యదువంశకుమారుఁ డుదారచేష్టలన్. 205

క. తరువం బెట్టినచట్టుల, పెరుగులు మును గిలుకరించి పెట్టినవెన్నల్
[10]నురుపు లెసఁగంగ గ్రోలియు, నురలంద్రోచియును జూపుచుండును గ్రీడల్.

శా. క్షీరాంభోధిమథించి తాను గృపతో గీర్వాణకోటిన్ సుధా
పూరప్రీతగఁ జేసినట్టి చెలువంబుం జూపున ట్టింపుగా
నారం గాఁగినపాలమీఁగడలు హస్తాబ్జంబులం గేలి లీ
లారమ్యంబుగఁ దోడిబాలురకు నెల్లం బెట్టి తానుం గొనున్. 207

1 దారు. 2 వారించుటల్. 3 నెందున్. 4 కూను. 5 గార్ల. 6 మ్రోయ. 7 నమరు. 8 వయి 9 నొవ్వున్
10 యురుళ్ళ.

తే. ఓలిఁ గట్టిన[1]యుట్లకు నుఱికి పెద్ద, బానలం దున్న వెన్నలు [2]బావికొనుచు
[3]నుట్టులను వ్రచ్చి బాన[4]లనురలఁ ద్రోచి, [5]సురుగుఁజెలికాండ్ర కెల్లనుఁజూఱ[6]విడిచి.
సీ. [7]కడవలపాలు సగము గలయం ద్రావి నీళులు దెచ్చి యన్నిటను నినుచుఁ
బెరువంతయును[8]గ్రోలి పిదపబానలయందు సంపూర్ణముగఁ బ్రాఁచిచల్ల లునుచు
నేతులు గొనిపోయి నెఱయ [9]నిప్పులఁ బోసి పెనుమంటలొండొండఁ దనరఁజేయుఁ
బెరువులోఁ బాలును బెరువు వెన్నను వెన్న చల్లను జల్ల యాజ్యమునఁ గలపుఁ
తే. [10]దలుగులూడ్చి పెయ్యలనెల్లఁ[11]దల్లిచన్ను, గుడువవిడుచుగొన్నిటినలుగడలఁదోలి
నుఱక దామెనకొయ్యలు[12]పెఱికిపాఱ, వైచుఁగావళ్ల [13]యుట్లను వ్రచ్చి త్రెంచు.
ఉ. ఆడఁగఁ దెచ్చి బాలకుల నందఱ నయ్యయియాట నొక్కమై
నోడఁగఁ జేసి యేఁపడఁచి యొక్కని నొక్కని నెక్కుఁ బల్వురం
గూడఁగఁ గూఁకటు ల్ముడిచి కోయని యార్చుచు గాసిసేయు సం
క్రీడల నెంతలావరియు గీడ్పడి చిక్కఁగఁ గృష్ణుఁ డుద్ధతిన్. 210

గోపికలు యశోదతోడ శ్రీకృష్ణుని దుష్టచేష్టితంబుల చెప్పికొనుట.

వ. ఈభంగి వ్రేపల్లెయెల్ల నేలకుంగోలకుం దెచ్చుచున్న యక్కుమారు వారింప నలవి
గాక గోపాలురెల్ల నుల్లంబుల వెక్కసపడి చూచుచుండ గోపికలు [14]గూండఁబడి
యశోదపాలికిం జనుదెంచి. 211
తే. గోఁతి [15]నీవకాగారాబు[16]కొడుకుఁ గంటి, వేముపడుపాటు లరయవ యొట్టిబలియు
రైనఁ దగవు పాటింపరే యకట కృష్ణుఁ, జిన్నవాఁ డని నమ్మియ మిన్నకునికి.
క. కుటిలవు నీవు తనూభవు, నిటుసేయఁగ విడిచి శాత్మ నించుకయును న
క్కటికంబు లేదు వినుమా, యటు నీచెవులార నిట్టు లాత్మజకృతముల్. 213
వ. అనునెడ నొక్క వ్రేత యన్నాతిముందరికి వచ్చి. 214
క. నాయింటం బదిగడవల, [17]నేయి పెరుగుఁ బాలుఁ ద్రావె నేఁడిదె కృష్ణుం
డోయమ్మ కడవ లన్నియుఁ, గే యని బోరగిలఁ ద్రోచి కేరుచు వచ్చెన్. 215
తే. పేదవార మింతటితోన పీడవడితి, మిట్టులైనను మాకింక నేదిబ్రదుకు
మున్ను వోయిననేగికి నెన్నఁ గొలఁది, లేదు నాఁగ వేఱొకగొల్ల లేమ రేఁగి.
చ. అసురయొ కాక నీతనయుఁ డంగన యేఁబదిబానలందుఁ బొ
ల్పెసఁగెడువెన్న యుట్లపయి [18]నేఁ బదిలంబుగ డించి యుండ వె
క్కసముగ మ్రింగె బానలను గ్రమ్మనఁ గూలఁగఁ ద్రోచె నుట్టులు
న్వెస నుఱుమాడె నేమిగతి వ్రేఁగుదు నెక్కడఁజొత్తుఁ జెప్పుమా. 217
వ. అనిపలుక నలుకతోడ గోపిక యొార్తు నర్తించువిధంబునఁ జేతులు సాఁచుచుఁ
గృష్ణజననిం గదిసి యిట్లనియె. 218

1 యుట్టియాకృతికి. 2 దాల్చు. 3 నుట్లకులిదృచ్చి. 4 లు నొరఁగ. 5 జోడు. 6 విడుచు 7 చట్టులపాలెల్ల నరయుఁ ద్రావియు నీళులన్నిఁటఁదెచ్చినిండనించు. 8 ద్రావి. 9 తంపుల. 10 దలుపు. 11 దలులదరులఁ. 12 పెఱికి. 13 నుట్లు దీచివైచు. 14 గూడఁజాతి. 15 నీవొక. 16 కొడుప. 17 నేయును బెరుగులును. 18 నేనుదిరంబుగనుంచి.

ఉ. ఓవరిలోనగొందిదెసనున్నవి యెన్నియొ యెన్నఁ బెద్దభాం
డావళిఁదాళముం దలుపు[1]నావలఁబోఁ బడమీఁటి చొచ్చెమా
యావి భవత్సుతుండు వెసనంతన యేనును బాలుదెంచితిం
ద్రావెను యేమిసేసెనొ ఘృతం బొకబొట్టును లేదు లోపలన్.  219

క. ఏపాలములుఁ బాడయ్యెనొ, యీపల్లెను జిచ్చువెట్టి యేఁగెద మేముం
మాపసులును గలిగిన నట, నేపగిదిని బ్రదుకఁగాదె యిటు చెడుకంటెన్.  220

సీ. అనుచుండ మఱియొక్కయతివ యాగ్రహమున నందుఁ ద్రోచికొం చరుగుదెంచి
యేమని వినియెప విన్నియు నాయింటి సేగి సెప్పఁగఁ జెట్ట లాగఁడేఁడు
నీకొడు కేతెంచి నేఁడు నెలఁత యెన్న బదిపంట్లనేయును బాలుఁ బెరుగు
నొండొంటిఁ గలయంగ నుర్విపై వఱదలుగాఁ జల్లి పసఁటులు [2]కాలఁ గేలఁ

తే. దన్నియును బ్రేసియును వెసఁబిన్న పెంచి, కలుగఁజేసిపాయసముగూరలును గాడు
పడుచులకుఁ బెట్టి దొంతులు పగుల నడిచి, నడరిపెయ్యల నన్నింటి గుడువవిడిచె.

తే. పూసద్రాడు దుయ్యను లేదు [3]పొలఁతి మెడకుఁ, బెరుపు[4]పాలింట నేడ్చినబిడ్డకైన
మిడువ లే దెల్లబాములఁ జెడితి మొల్లఁ, బోయితిమి [5]ప్రాలుగలపట్టి పుట్టఁబట్టి.

వ. అనియె నట్టియెడ నొర్తు పెలుచనియెలుంగున.  223

చ. కలయఁగఁ బాలు[6]పిండి పులకండము వెన్నయుఁ బెట్టి యట్టులై
యలవడవండితిం బతియు నాత్మజులుం బ్రియపడ్డ నాలుగే
నలుగులదొంతి దించి యవి యన్నియు నుగ్గలి సీతమూజుఁ డొ
ప్పులువడ మ్రింగెఁ జోద్య మిది బూతము లున్నవిగాక కద్దునన్.  224

క. మగఁ[7]డింక నన్ను సైఁచునె, దిగవిడుచుం జంపుఁ గాక తెల్లము మది న
మ్మిగ పుట్టునె యిది చెప్పిన, మొగమోటన మనువుచుండి మూసితి వబలా.225

తే. అనఁగ వేఱొక్కగొల్లత యమ్మ వినుము, బానలోపల [8]యవపిండి పంచదార
యొదవఁగలపిమూలనుడాఁచియుండవచ్చి, తినియెనంతయుఁ గృష్ణుండు దేవరాన.

క. అంతటఁ బోవఁడు గానెఁడు, సంతసమున బావికొనియె జయ్యనఁ గలకూ
డంతయును విష్ణుమాయ [9]ప, నింతీ యిది శిశువుచేత నిమిడెడుపనియే.  227

ఉ. నావుఁడు నొర్తు నెమ్మొగమునం గడుదైన్యము దోఁప వచ్చి నా
యావులఁ గ్రేపులం గలపి యార్చి వెలార్చినఁ బోయె ఘోరదు
ర్గావలి సొచ్చె నింట మగఁ డాత్మజు లెవ్వరు లేరు ప్రల్లదుం
డీవిధి మమ్ము మన్నిగొనియెం భవదీయసుతుండు గోపికా.  228

ఆ. పుట్టయంత వెన్న ప్రోవుగఁ బేర్చిడి, గడిగి కడిగి యొక్కగనపగాదె
నంతవట్టు మ్రింగె నటసూచి చూడంగ, నొంటి నిట్టిమనుజు లుర్విఁ గలరె.

---

1 నాతలఁబో నటు. 2 గాల. 3 పొమ్ము. 4 పారుగింటికించిన. 5 భామనీ. 6 పిడ్డి. 7 దుఖిని యింక. 8 ఁబిండి యుఁ బంచ. 9 ప్రదంతి యిదిశిశువునం దడంగెడుపనులే.

వ. అని యివ్విధంబున నందఱుఁ గూడి యొక్కట నచ్చేడియమీఁద నధిక్షేపించి.

క. ఎక్కడికేనియుఁ బోయెద, మిక్కుటపుఁబాటుపడఁగ నేమోర్వము నీ
చొక్కపుఁగొడుకును నీవును, నొక్కతలయు నొక్కమూరినుండుఁడు నెమ్మిన్.

వ. అనిన విని యశోదాదేవి వేర్వేఱ వారి [1]ననూనయించి. 232

క. మీనేగు లెల్ల నచ్చెద, వేసరకుఁడు మీరు లేకవేగునె మాకున్
జేసెం జేయఁడు బాలకుఁ, డాసురపుంబనులు నిజము లనియెదరు బలే. 233

క. బొంకాడెడుగతితలె మీ, రింకిటఁ [2]జూచుకొనుఁ డితని నె[3]ట్లడిచెదనో
[4]కింకయును గలఁకయును మది, శంకయుఁ బోవిడిచి చనుఁడు సదనంబులకున్.

వ. అనిన నట్లకాక యని గోపికలు నిజస్థానంబులకుం జనిరి తదనంతరంబ. 235

మ. భువనక్లేశము లెల్ల మాన్ప శిశుతాస్ఫూర్తిం బ్రవర్తిల్లుచున్
వివిధక్రీడలఁ బ్రోడ యైనప్రభువున్ విష్ణుం బ్రవర్ధిష్ణు [5]నా
నవనీతామృతచోరుఁ జూచి యెలమిన్ రాజాస్య యాత్మీయసం
భవతాబుద్ధిఁ బ్రవృద్ధ మైనమమతాబంధంబు సంధిల్లఁగన్. 236

శా. ఏలా యిందును నందుఁ [6]బాఱెదవు నీకే భ్రాంతియే వెన్నలుం
బాలుం బాలక [7]చాలఁ జేఁపె నిదె నాపా[8]లిండ్లు పెన్ సోనలై
పాలొక్కుమ్మడిఁ గ్రమ్ముచున్నయవి నీభావంబునం దృప్తిగాఁ
గ్రోలం జాలవె యింతవట్టకట యీగోనేల చుట్టాలలోన్. 237

తే. తల్లిచనుఁబాలు గ్రుక్కెడుతక్కి[9]నయవి,పుట్టెఁడును నొక్కరూపునభూమిఁబరగు
నొడువు బొంకయ్యెఁ జన్నిత్తుఁదొడలమీఁద, గుండెవట్టియించుకదడవుండవన్న.

క. అని యెత్తుకొని యురంబునఁ, దనియఁగ నదిమికొని చన్ను తన్ముఖమునకున్
ఘనదుగ్ధపిచ్ఛిలంబుగ, మనమలరఁగ నిచ్చుటయుఁ గుమారుఁడు ప్రీతిన్. 239

చ. మును జననీస్తనంబులకు మోపఁగ వ్రేఁగయి యున్నయట్టియ
వ్వినుతపయస్సు లన్నియును వేడుకతోఁ గడుపార నారగిం
చినఁ బ్రియ మంది నందసతి చెక్కులు నక్కును మస్తకంబు మూ
ర్కొనుచును ముద్దులాడి మఱి కొండొకసేఁపునకుం బ్రియంబునన్. 240

వ. అయ్యర్భకు నుద్దేశించి. 241

క. వఱువాత లేచి నీదగు, కొఱగాములు చక్కద్రోచికొనఁ బోయి దినం
బిఱులు పడి చనియె నీపను, లఱజాతివి నిన్ను నేమియన నేర్తు సుతా. 242

క. విడిచిన నెప్పటి చని యా,గడములు సేసెదవు నిన్నుఁ గాచుట మాకుం
గడు వ్రేఁగు దుర్జనుని నిలఁ, దడయక[10]యొఱుకమెయి ద్రోపు తగుమందెందున్.

1 నందఱ ననునయించి. 2 జూచి. 3 ట్లడఁచె. 4 కింకయుఁ గలఁకయు మదిలో. 5 నిన్. 6 బాఱెదవు నీకున్. 7 చాలుచేఁపెనిదె. 8 లిండులన్. 9 నతియుఁ, బుట్టెడు. 10 యనాక్రోశం దగమర్దింతున్.

## యశోదాదేవి శ్రీకృష్ణు నులూఖలబద్ధునిఁ జేయుట.

వ. ఇందుఁ రమ్మని మెత్తనిజంకెతోడిబింకంబునం గొడుకుం గేలుపట్టి యొయ్యన తివిచి
కొనుచుం బోయి పెయ్యదామెనత్రాటం గొని శకటసమీపంబున బలితంబగు
రోల నుదరంబు బంధించి నున్నని నెలగోల చేతం గొని. 244

క. కదలిన మొత్తుదు నెక్కడఁ, గదలెద వటగఁటుదులాఁడ కదలుము యేఁ జా
చెద ననుచుఁ బోయి యిమ్ముల, ముదిత నిజకుటుంబకార్యములఁ దత్పరయై. 245

సీ. ఉన్నంత నచ్యుతుం డుద్దామమగుతన సత్వంబు గోపాలజాతమునకు
నెఱిఁగింపఁ దలఁచి యొక్కింత నేఁపునకు నిజోదరంబున దామయుతనిబంధ
మగునులూఖలము రయమునఁ బెనంగ నాకర్షించుకొని మందగవని కెలని
జమిలిమద్దులలోన సంరంభమునఁ దవిలించి తాఁ దగులక లీల రెంటి

తే. నడుముగడచి నీల్గుటఁయును బుడమి వగులఁ, బెల్లగిలికూలెఁదరువులుగొల్ల లెల్ల
గూడఁబడి రప్డు కొందఱు గోపసతులు, సూచి క్రమ్మనఁ బాఱి యశోదతోడ.

ఉ. ఎక్కడిబిడ్డ నీకు నిటు లెంతయుఁ గట్టిఁడి వేయుగంబులం
బోక్కుడుటోటికిన్ బలియుఁ బుత్రునిఁ ద్రాళులఁ గట్టునాఁడువా
రక్కట గల్గ రట్లనఁగ నాఁడివోయెఁ గుమారుఁ డేపునన్
మిక్కుట మైనమ్రాఁకు లవె మీఁదఁబడ న్వడిఁ దాఁ బెనంగెడున్. 247

క. నేరుపుగలననుచు నహం, కారంబున మిడిసిపడితి గ్రమ్మనఁ జని బం
గారముఁబోలెడుకొడుకున, కేరూపుననైనఁ బాపు మీసంకటమున్. 248

మ. అనినం దల్లడ మంది మేను విరియన్ హాయంచు గోపాలభా
మిని విస్రస్తములై పటాంచలము ధమ్మిల్లంబుఁ దూలంగ లో
చనపద్మంబుల బాష్పధార లెసఁగన్ సంభ్రాంతిఁ బాదద్వయం
బును దొట్రిల్లఁగఁ బాఱె గోపికలు నుద్భ్రాంతాత్మలై తోఁ జనన్. 249

వ. నందగోపాదులు నటమున్న కదిసి రిట్లరిగి యందఱు నున్మూలితయమళార్జునమ
ధ్యంబున మేఘద్వయమధ్యవిద్యోతి యగుశీతాంశుండునుంబోలె నాలోలలోచ
నంబున సుధాసేచనరోచు లడర మందస్మితసుందరవదనమండలంబున నగ్రిమచూ
డామండనంబు వోలయం బొలుపారుకుమారునిం గని రంత నాగోపగ్రామణి
కొడుకుకడుపునం బెనఁచిన[1]కట్టొయ్యన నూడ్చి యెత్తుకొని యిదియేమిచందం
బీబాలునుదరంబు ఱోలనిక్కోలకట్టి తింతదవ్వీట్టులీడ్చె నిమ్మహీరుహంబు లెప్పగిదిం
గూలె నని తద్బంధననిమిత్తంబు నిజకళత్రంబువలన విని పుత్రుసత్వంబునకు
హర్షవిస్మయంబు లతిశయిల్ల నుండె గోపవృద్ధు లచ్చెరువునొంది తమలోన 250

మ. అతిశాతంబును వజ్రపాతమును హస్త్యాఘాతమున్ వాహినీ
వితతస్రోతము హేతువుల్ తరుతతి న్విభ్రంశ మొందింప న

1 వన్ని మః నొయ్యనయూఁడ్చి.

ట్టి తెఱం గేమియు లేక [1]యర్భకునికృష్టిం గాలె నీయున్నత
క్షితిజాతంబులు దీనికం టెఁ గలవే చింతింప నుత్పాతముల్. 251

వ. మున్నును శిశుఘాతిని యైనపూతన నిపాతంబు నొందె మహాశకటం బద్భుతవిఘ
టనంబునం బొలిసె నిక్కడ నునికి మన కింక నెంత లెస్సయయ్యెడు నని యా
శంకితచిత్తు లయ్యును మక్కువవలన నచ్చోటు విడువఁ గొనకొననివసనంబుల
తోడ నందగోపసహితులై తమతమనివాసంబులకుం జని రివ్విధంబున. 252

క. గోము మిగుల వ్రేపల్లెను, ధీమంతులు రామవాసుదేవులు బాల్య
శ్రీ మెఱసి యష్టసప్తస, మామహితవయస్కులై సమంచితలీలన్. 253

వ. తమయీడుగోపాలబాలకులం గూడి యాడ వత్ససముదాయపాలనంబుల వి
నోదంబుగాఁ బ్రమోదింపం దొడంగి రమ్మహోత్సవసమయంబున. 254

తే. చిఱుతకూఁకట్లు [2]దూలాడఁ జేతిచల్ది, చిక్కములు సెలగోలలు చెలువుమిగులఁ
గిఱ్ఱుచెప్పులు దొడి నున్నగఱ్ఱితడుపు, లెలమిలోఁ గట్టి చేరువ పొలములందు.

చ. వృకములఁ దోలి యార్చుచును వేడుకఁ బాడుచుఁ గూఁకలిచ్చుచుం
బ్రకటమహీరుహాగ్రములు ప్రాఁకుచు జున్నులు రేఁచి తేనె గో
పకులకుఁ బోయుచున్ మధురభక్తము సేకళులారగించుచున్
సకలమనోజ్ఞ ఖేలనరసంబునఁ దేలిరి బాలయాదవుల్. 256

వ. అని వైశంపాయనుండు జనమేజయునకుఁ గృష్ణశైశవచరితంబు కర్ణరసాయనంబు
గావించిన దివ్విధం బఖిలంబును సుఖశ్రవం బగువచోవిభవంబున. 257

మ. కమలాదివ్యనివాసవక్ష కమలాక్షా సంతతోత్ఫుల్లహృ
త్కమలామోద కళా[3]వివేక జితలోకా సర్వధారేయ దోః
కమలాంగీకృతదానకల్ప శుభసంకల్పా విపక్షా[4]వళి
కమలాపాయద ఖడ్గనీరద సమీరా కప్రీతిమన్నారదా. 258

క. గుజ్జరిదట్టవిభాళసు, హృజ్జీవనదాయి హార్దహేలాభుజసం
పజ్జితధనసంపూజిత, సజ్జనసందోహధర్మ సాధకదేహా. 259

మాలిని. యవననృపబలాబ్ధివ్యాపిఖడ్గౌర్వవేగా
జవనహయఖురాగ్ర[5]చ్ఛాదిభూమ్యంతభాగా
భవన[6]భరితలక్ష్మీబద్ధనిత్యానురాగా
భువనయుగహితైకస్ఫూర్తిమత్త్యాగభోగా. 260

గద్య. ఇది శ్రీశంకరస్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానందసౌందర్యధుర్య
శ్రీసూర్యసుకవిసంభవ శంభుదాసలక్షణాభిధేయ యెఱ్ఱయనామధేయ ప్రణీ
తం బైనహరివంశంబున బూర్వభాగంబునందుఁ బంచమాశ్వాసము.

1 యర్భకవినికృష్టిం. 2 దూఁగూడ. 3 వివేక. 4 వశీ. 5 చ్ఛాత. 6 భరిత.

# పూర్వభాగము - షష్ఠాశ్వాసము.



కనకవిప్రబంధా
నేకముఖవినిర్గతాత్మహితకీర్తిసుధా
నేకధవళాయమానమ
హాకమలభవాండధామ యన్నమవేమా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పనట్టివర్తనంబులం గొంతకాలంబు నడపి యమ్మహాప్రభావుం డగువాసుదేవుండు విదితనిజసద్భావుం డగుబలదేవున కిట్లనియె. 2

క. అనఘు విను మొకటి చెప్పెద, నెనయంగ మనపుట్టిబుద్ధియెఱుంగుట మొద లి
వ్వనము నివాసం బైనది, మనవారికి నింక [1]నిచోటు మంచిది యగునే. 3

వ. పెద్దకాలం బొక్కచోట నునికి వారలకుం బ్రశస్తంబు కాదు దీనన చేసి యిప్పుడు.

సీ. ఎరువుతిప్పలుగొని యెల్లమందలు గొనుజెక్కె మేపుడుజోటు ద్రొక్కువడియెఁ
దరు లోలి దప్పక నఱుకంగఁజెక్కె జొంపము లేది జాడలువడియెఁ బొదలు
మడువులు పసులకాళ్లఁడిఁ బుచ్చె [2]దొరుగండిప్రంతలు పెనురొంపిప్రంతలయ్యెఁ
బూరిపంటలు చెడిపోయె [3]రాయిడిఁ గ్రంపలోనుగా దవ్వులఁ గాని [4]లేదు

తే. పులుఁగుపూరెడుపోఁడిపొలములందు, మెలఁగి వెదకినఁ బుట్టదు మేకములఁగె
గూరగాయకట్టియ విప్పికొనఁగ వలసి, యునికి ప్రేపల్లె వీడుబట్టునకు దొరఁగె.

వ. కావున మన మింక నిచ్చోట వసియించుట దుఃఖావహంబు బృందావనంబు బృందారకవనసుందరం బైనకాననంబు గల దందు గోవర్ధననామధేయంబునం బరఁగి (యథార్థనామధేయం బగు) భూమీధరంబున శాంతిసౌఖ్యంబున బ్రఖ్యాతినొం దినిఖిలవనమండనం బయి యఖండశాఖామండలంబున నుత్కటం బగు[5]వటం బన విందు మయ్యరణ్యంబునడుమ నమరభువనంబున నమరునమరనదియునుంబోలెఁ గాళిందియొప్పారు నవధూతసారం బైనయిక్కాంతారంబు విడిచిపోయి యన్నె లవున సుఖియింతము మనపల్లెలోనిముదుసళ్లు మచ్చిగపేర్మి నిచ్చోటు విడువం జాలకున్న వా రొక్కకారణంబు గలిగించెద నట్లు నూడు మని పలికి యొక్కింత సే పూరకున్న యెడ. 6

మ. జలజాతేక్షణు సర్వగాత్రముల సంజాతంబులై పెల్లుగాఁ
బులులో సింగములో పిశాచములో నాఁ జొంగారి యొక్కుమ్మడిన్

[1] విచటు. [2] పెదకొడ్డిగ్రంతలు. [3] గాయులు. [4] లేళ్ళు. [5] వటంబును.

బలవత్తీవ్రవృకంబు లెల్లపొలముల్ వ్యాపించె గోపాలకా
కులగోవత్సభయంకరంబు లగుచుం గోపప్రదీప్తాకృతిన్. 7

వ. ఇట్లు పుట్టినయాక్రూరసత్త్వంబు లదిమొదలుగాఁ దొడంగి. 8

క. పదియును బదియేనును నిరు, వదియును ముప్పదియు దాఁటువడి నిత్యంబుల్
గోదగొని తిరిగి వధింపఁగఁ, గవలఁగాదయ్యె గొల్లగమి [1]కెచ్చోటన్. 9

సీ. నీళ్లుల కేటిలోనికి డిగ్గఁగాఁ బెద్దతఱిపి పెయ్యలఁ బట్టి [2]నుఱిపె నేఁడు
వడిఁగూడి పాలకావళ్లు దేరఁగ మందవాండ్రను బొరిగొని వ్రచ్చె నేఁడు
వేఁకువకడఁ బోయి పోఁకుమేఁపఁగఁ బాడియావులఁ బొదివి చెండాడె నేఁడు
పులికైనఁ జెలఁగి మార్కొలయఁజాలెడు మేటియాఁబోతుఁ గిట్టి యుక్కడఁచె నేఁడు
తే. గొల్లలేపఱినప్పుడు గొఱియకొదమ, [3]నెత్తుకొనిపోవు త్రోఁడేళ్లు కిట్టి నేఁత
లెందు వింటిమె యని పను లెల్లఁ దల్ల, డిల్ల వ్రేపల్లె తద్దయు డిల్లపడియె. 10

వ. మఱియును రాత్రిసమయంబున బెబ్బులులహుంకారంబులును సింహగర్జితంబులు నుగ్రంబై వీతెంచె మహాదేహంబు లగువరాహంబులు సొచ్చి ఘోషణంబు నెల్లఁ జొట్టుం గ్రోడాడఁ దొడంగె నంత గోపప్రవరు లందఱుం గూడఁబడి నందగోపసమేతంబు దమలోన మంతనంబుండి. 11

క. ముందటియుత్పాతములకు, డెందంబుల నొచ్చి యిప్పటికిఁ బాయఁగలే
కిందుండఁగ మన కిష్టా, ఢ్యం [4]దనుకఁగ రానికడిఁది దెప్పర మొందెన్. 12

వ. బృందావనంబు కడు లెస్సచోటని వ్రేపల్లెలోనివారెల్ల నెల్లప్పుడుం జెప్పికొను చుండుదు రందును దుర్గమంబు లగునెలవుల రక్కసులు గలరనియును విందు మేమిసేయుద మెక్కడికిం బోద మీప్రొద్ద కదలవలయు నింక నిక్కడ నొక్కదివసంబొకముహూర్తం బొక్కగడియ యున్నను నంతకంతకు నెంతంత సేగు లగు నని విచారించుసమయంబున నారదుం డేతెంచి నందగోపు నేకాంతంబునకుం దోడ్కొనిపోయి. 13

### నారదుఁడు నందగోపుని బృందావనంబునకుఁ బోఁ బనుచుట.

క. అతనియొనరించువినయం, బతులకరుణ నాదరించి యానందరస
[5]ప్లుతికారిణి యగువాక్య, శ్రుతి నాతని కింపొనర్చుచును నిట్లనియెన్. 14

ఉ. ఈవనభూమి యీవసతి నెంతయుఁ దప్పి వసింపఁబట్టు బృం
దావన మొక్కఁ డక్కడయు దైత్యమయం బట యేమి సేయుదుర్
భూవలయైకగణ్యు నతిపుణ్యుఁ దనూభవు నెట్లు గాతు నం
చీవు దలంచి యున్కి మది నేఁ గని వచ్చితి నిన్నుఁ [6]దేర్పఁగన్.

మ. విను నారాయణుఁ డాదిదేవుఁడు జగద్విఖ్యాతసత్త్వుండు మే
దినికిన్ భారము డింప దైత్యుల [7]విఘాతింపంగఁ గ్రీడార్థమై

1 కచ్చొటన్. 2 నుఱిచె. 3 నెత్తేఁగాక తోడేలకృడిట్టిచేత. 4 దలుకఁగ. 5 ప్లుతి. 6 దీర్పఁగన్. 7 వి బాధింపంగ.

జనియించెఁ భవదీయసూనుఁ డనఁగా సంఘన్నుఁడై కాన మ
ర్త్యునిఁగాఁ జూడకు కృష్ణు రాముఁడును దత్తుల్యుండ యత్యున్నతిన్. 16

వ. వీరిద్దఱు సుద్దామం బగుధామంబున నపరిభావ్యు లగుభవ్యులు పూతన యను
యాతుధాని యామినీసమయంబున విషదిగ్ధనిజస్తనదుగ్ధంబులు గ్రోల్చి కూల్చె
దనని వచ్చి యచ్చిఱుతవానిచేత నిపాతిత యయ్యె శకటరూపధారి యగు
దారుణదైత్యుం డత్యుగ్రకర్మంబు సేయం దలంచి తలంపులోనన వికలుండై
కెడసె నిద్ద ఱసురలు మద్దులై యిమ్ముద్దులపాపనిఁ బాపండని కొలంది యెఱుం
గక పయింబడి నలపుడ మని పూని యున్మూలనంబు నొంది రింక నిమ్మహా
తేజుం డనేకదనుజధ్వంసంబు సేయంగలవాఁ డిది దేవరహస్యంబు నీమీఁదిపక్షం
బునఁ బ్రత్యక్షంబుగాఁ దెలిపితిఁ గలంక నొందక బృందావనంబునకుం జనుము
శోభనం బయ్యెడు నని చెప్పి బ్రహ్మసూనుండు దామోదరునొద్ద కరిగి సవినయ
సందర్శనం బొనరించి. 17

శా. త్రైలోక్యంబు సృజింపఁ బెంప నడఁపన్ దక్షుండవై యింతకున్
మూలంబై యిట నందసూనుఁ డనఁగా ముగ్ధాకృతిన్ లీలమై
బాలత్వంబు నటించునిన్ను మదిలో భావింతు రుద్యన్మతుల్
హేలానిర్దళితారి సర్వమును నీయిచ్ఛావశం బచ్యుతా. 18

క. బృందావనకేళికిన్నై, బృందారకవరద చాలఁ బ్రియపడియెడు నీ
డెందము తడ వింకేటికి, మంద గదల్చికొని చను మమందప్రీతిన్. 19

క. అని మునివరుఁ డాతని వీ, డ్కొనిచనియెఁ దగంగ నందగోపుఁడు దమగో
పనికాయమునకు బృందా, వనగమనవినిశ్చితైకవాక్యతఁ జెప్పెన్. 20

వ. ఇట్లు నారదోపదేశంబున నిర్విశంకమానసుం డగువల్లవముఖ్యుపనుపున సర్వజనం
బులుం బయనంబు సమకట్టుటయును వ్రేపల్లె నెల్లకడల. 21

సీ. [1]బండ్లమెట్టింపుపై బరువులెక్కింపుమీ దళ్లను బూన్పు కావళ్ల సునుపు
పదిలంబుగా నేతిపనఁటులు క్రొత్తగోనెల బియ్యములుపట్టు నివరివడ్లు
నోడపెరుగుపాలు నొనరంగఁ బోసి చాఁపలు మంచములు మీఁద బలియఁ గప్పు
దామెనలును వల్లెత్రాళ్లును దలుగులు [2]గవ్వము ల్గొడవలి కత్తిసూఁదుఁ
తే. గొడుపు[3]వాదోళ్లు మొదలుగాఁ గెడకయుండ,వలయుము ల్లెల్లఁ దెమ్ము గందలపుటెడ్ల
నాయితము సేయుముదుసళ్ల నాఁడువారి,గంపమోపులు ముందరఁ గదలుమనుము.

వ. అని మఱియుఁ బెక్కుభంగులయెలుంగుల నొక్కకోలాహలం బెసంగ మంద
యంతయు నొక్కపెట్ట కదలి లావుమానిసులు కదుపులం గొని ముందరం
బోవఁ బిఱుంద బండ్లును బండ్లజాడం దక్కినప్రజయును నడుమం దరుణతరుణీ
జనంబు లొండొరులతోడిమేలంపుటాలాపంబులం బ్రమోదకరంబు లగువినో
దంబుల నడటుమీఱి కడచి చనం బంగ్వంధజరఠప్రముఖులు గ్రుస్సి యోలాను

1 బండులుగట్టిపై. 2 గప్పాలుగొడ్డలి. 3 వాడ.

పడ నెడనెడం గావలిరై తగువారు నడపింప నవ్విధంబునం జని బృందావనంబు ప్రవేశించి యుచితప్రదేశంబుల నివేశంబులుగా నిరూపించి గోపాలముఖ్యులు నిలువ నాక్షణంబ. 23

క. ఒకయామడ పఱపిది యని, సకలజనము చూడ నర్ధచంద్రాకృతిరై
శకటావళి విడియఁగఁ గడు, వికటస్థితి నెల్లవారు విడిసిరి గలయన్. 24

వ. అంత. 25

చ. [1]గుడిసెలు వన్నియుం ఘననికుంజము లిండ్లుగాఁగఁ జొచ్చియుం
బెడఁగగుజొంపము ల్గలిగి పేర్చినమ్రాఁకులక్రింద నుండియుం
గడఁక యెలర్ప [2]దొడ్లకును గ్రంపలు వైచియు నొక్కనాఁటిలో
నడరఁగఁ బ్రాఁతకాఁపులయి రక్కడ గోపకుటుంబు లందఱున్. 26

శా. శృంగారంబులు నేసి గోపికలు భాసిల్లంగ గోపాలు రు
త్తుంగాంగంబులతోడ నెల్లకడలం దుళ్లింగ గోబృందముల్
మాంగల్యాకృతిఁ గ్రాల నెంతయును సామగ్ర్యంబునం బంధు లు
ప్పొంగం గాంగసముజ్జ్వలోత్సవములం బొంగారె నానాఁటికిన్. 27

క. క్షేమంకరుఁడై హరి దము, నేమఱక ప్రయోజనంబు లెల్ల నడపఁగా
శ్రీమంతు లైరి మిగులఁగ, నామందం గలుగుగోపు లందఱు దోడ్తోన్. 28

క. వేసవియందును సులభము, ఘాసము గోవులకు నీరు కడుఁ బెల్లొదవన్
వాసవుఁడు గురియుఁ దఱితో, వాసవుతోఁబుట్టు వున్న వాసతోణిన్. 29

క. క్రేపులు వర్ధిల్లఁగఁ గడు, నేపెసఁగఁగ మొదవు లీను నేఁటేట వృష
వ్యాపారం బవ్యాహత, మై పరగుం గృష్ణదేవు నాదరమహిమన్. 30

వ. ఇట్లు బలదేవసహితుండై మహితప్రీతిం బ్రవర్తిల్లు నయ్యదుకుమారుండు క్రమంబునం ద్రయోదశవర్షవయస్కుం డయ్యె నంత నొక్కతఱి వసంతసమయావసానం బగుటయు. 31

## గ్రీష్మకాలాభివర్ణనము.

శా. వాసంతీకుసుమావతంసకము లుద్భాసించి గోపాంగనల్
శ్రీసంపన్నము లైనపాటలములన్ సీమంతసీమ ల్గలిం
గై సేయం దగి ఫుల్లమల్లికలికాగర్వాంధమై పర్వె స
ద్వాసహార్యోద్ధతి యయ్యె ఘర్మసమయం బారంభసంసేవ్యమై. 32

క. మడువులనీ రింకించుచు, నెడపడఁ జేయుచుఁ బ్రవాహ మెట్టిది యైనన్
వడ యొయ్యనఁ జేర్చుచును, గ్గడువయ్యె నిదాఘుబలము క్రమయోగమునన్.

మ. హరి యంభోనిధిసొచ్చె శంభుఁడు తుషారాద్రీంద్రముం బ్రాఁకె వా
గ్వరుఁ డుద్యన్నకరండదుర్దినసమగ్రం బైనయుత్ఫలపం

1 గుడుసులు. 2 దొడ్డులకు.

కరుహంబుఁ భజియించె దీనిమును గల్గం గాంచియే కాక యు
ర్వరి నిం కేల సహించు గ్రీష్మమనఁగా వర్ధిల్లెఁ దాపోద్ధతుల్. 34

సీ. వనధు లెల్లను గ్రోలి తనియక పెనుపొంది బడబాగ్ని యంతటఁ బ్రబ్బె నొక్కొ
యాగంగఁ గోలఁదిగా కభవుండు[1] గ్రక్కినఁ గరళాగ్నిఁ గ్రమ్మఁ గ్రక్కె నొక్కొ
నీరజాసనునోరు నిండకమున్న కల్పాంతాగ్ని దమకించి యడరె నొక్కొ
సకలసత్వంబు[2]ల సమయించి ఘోరాగ్ని తత్వమొక్కటియ కాఁ దలఁచె నొక్కొ
తే. యగ్నియును మారుతంబు ననాదిమైన, మైత్రి నేఁడ కాఁ జూపంగ మసఁగె నొక్కొ
కాకయిట్టి వేసవియెందుఁగలదె యనుచు, జనులు బెగడొందగాడ్పు లోఁ జుఱచె నెంత.

మ. తమలో రాయిడిగొన్న యున్న తులసద్వంశాంబులుఁ రూపఱుఁ
సమయించుం దమయాశ్రితావళిని నెన్నంగా నిజం బిట్టిభా
వము సూడుం డనునట్లు వేసవి మహావంశాటవుల్ రాసి ద
గ్ధము లయ్యె న్నికట ద్రుమావలులతోఁ గ్రందంగ దావాగ్నులన్. 36

క. తరులెల్ల గ్రల్లవడఁగా, విరళములై వీధులున్నవిధ మొప్పె నహ
స్కరరుచులతోడఁ దలపడి, యరుదుగఁ బోరాడి తుములులై పడిన క్రియన్. 37

మ. జ్వలితారణ్యకధూమముల్ శిఖిశిఖాసక్తిం బటిల్లిలతోఁ
గలయం గ్రమ్ముఘనాళిభంగి నెసఁగంగా నెండమావుల్ దిశా
వలయాపూరజలంబులఁ దోరయఁగా వర్షాగమస్ఫూర్తియై
వెలసెఁ గ్రీష్మము తీవ్రతాపము కడుఁ భిన్నప్రకారంబుగాన్. 38

తే. పక్వఫలములఁ గ్రాలుకింపాకలతల, బెరసి వేసవి చే పడ్డ తరువులెల్ల
దావదహనసంయుక్తిఁ దప్పె నవియు, నలఁగి దావాగ్ని నొదివినయట్ల యుండె.

శా. గోపూర్ణ ప్రవదుగ్ధపానవిధులుఁ గోవర్ధనాంతర్స్ఫుర
ద్వ్యాపారంబులు గోపతిప్రియసుతావాః కేళిలీలాస్ఫుర
ద్గోపీపీనకుచోపగూహనములుఁ గోవిందసాంగత్యముఁ
గోపశ్రేణికిఁ బాసెఁ దాపభయముఁ ఘోరంబుఘుర్మంబునన్. 40

వ. ఇట్టి నిదాఘకాలం బతిక్రాంతం బగుకొలంది నొక్కకారణంబున. 41

క. హరి పరిపాలన సేయఁగఁ, బరమోత్సుకవృత్తి నున్న పశుకోటికి ని
ర్భరవిస్మయావహములై, యురుతరముగ నుద్భవించె నుపసర్గంబుల్. 42

వ. అమ్మహాదోషంబువలన. 43

చ. వడఁకుచు రోమకోటినిలువంబడి మేనులు దూలఁ గన్నులం
దుడుగక బాష్పముల్ వడియుచుండఁ దలల్ దిగవైచి నోరదే
గుడు దొరుఁగంగ నెంతయును గ్రుస్సి ఖురంబులు ద్రెస్సి పుర్వులుం
గడుపునఁ గారఁ దద్దయును గాఱియఁబొందె వ్రజంబునం బసుల్. 44

---

1 మ్రింగిన. 2 ఱ జాలించి.

క. కడలును నెత్తురుఁ బొఱలం, దొడఁగెం గొన్ని యతిసారదుస్తరబాధన్
బడి ప్రేవులు సిక్కఁ దునిసి, పడకుండునె యనఁగ నెత్తువడ నెల్లెడలన్. 45

ఆ. నరిడె తిప్పు కప్పనావురు గడుపులు, హృదరుదిక్క యనఁగ నదరి మఱియుఁ
దెవుళు లెన్ని యేనిఁ దవిలియెంతయుమహో, గ్రంబులయ్యెఁ బశుగణంబునందు.

వ. అంతయు నుపలక్షించి వయోవృద్ధు లగుగోపాలురు మంత్రంబుల నౌషధంబుల నగ్నికర్మాదులం దత్ప్రతీకారం బుపక్రమించి యవియన్నియు నిష్ఫలంబులయినం జేష్టలు దక్కి నిలిచిరి యమునాతీరకాననంబులం జరియించుప్రాణులు మృగ పక్షిసర్పాదులు సూక్ష్మజంతువులులోనుగా వివిధవ్యాధిపీడితంబులై మృతకల్పం బులు నగుచువచ్చె నట్లు దొడఁగినయుపద్రవంబు లంత నిలువక గోపప్రకరం బులయందునుం బ్రవేశించిన. 47

సీ. జ్వరవేగమునఁ దూలి పొరలిరి కొందఱు సందుసందులు సొచ్చి చదిసి పడిరి
కొందఱు వెస రోమకూపంబు లన్నియు నవిసి నెత్తురుగాఱ నవయవములు
చీములు గట్టంగ శీర్ణంబులై దంతములు గదలంగ నెమ్ములు నొగులఁగఁ
గంఠజిహ్వాధరఘ్రాణకర్ణంబులు పొక్కులై యేర్పగ నొక్కఁడైన

ఆ. ద్రావఁ దడవ లేక తలచీర యెఱుఁగక, యార్తులైరి కొంద ఱంతవట్టు
గోపమందిరములు కుష్ఠదుర్గంధము, యంబు లయ్యె వికృతి యగ్గలింప.

క. నరగోమృగనివహంబులఁ, గరుణము లగురోగ వేగకలితాక్రోశ
స్వరములు పెక్కయ్యె దిగం, తరముల నెచ్చోట యమునదరివిపినములన్. 49

వ. యశోదానందగోపులుం గ్రమంబున రోగార్తి నొందిరి రోహిణియును దదవస్థ నొందె నట్లు జననీజనకులు లోనుగా సకలబంధువు లధికక్లేశంబులం దూలుట యాలోకించి బాలుండయ్యును మహాబుద్ధిశీలుండు గావున దామోదరుండు రామునితో విచారించి యయ్యుపసర్గంబునకుఁ బ్రతీకారం బన్నెలవువిడిచి పోవుట దక్క నొండు లేదని క్రోశమాత్రం బంతరంబుగాఁ గతిపయగోగణం బులం గొనుచుం జని యిమ్ముల నిలిచె నతనిమతం బెఱింగి మఱియునుం గొందఱు గోపాలకు లచ్చోటికి యరిగి యరోగులై రట్టియెడరునందు. 50

తే. ఏను జుట్టంపుజనులును నెందువోదు, మిచ్చటన యుండఁగా నేమి వచ్చెనేని
ననుభవింతుము గాకని చనక నిలిచె, నందగోపుఁడు దానును సుందరియును. 51

క. తల్లియుఁ దండ్రియు నిమ్మెయి, నిల్లువెడల కధికరోగహృతచేతసులై
తల్లడిలుతఱిని గృష్ణుఁడు, ఫుల్లవడి తలంకుచుండె బుద్ధిని నచటన్. 52

వ. ఇట్లు బలదేవకేశవులు బలిష్ఠు లయ్యు నయ్యుపద్రవప్రతీకారంబునం దసమర్థులై యుండ నాప్రేపల్లెయందు విదేహదేశాగతుం డై యున్నగోపవృద్ధుం డొక్క రుండు గోపముఖ్యుల నెల్లం గూడం బిలిచి వారితోడ. 53

సీ. పశుసమాశ్రయమున బ్రతుకుచున్నారముమనముదత్పశుసంఘమునకుఁ బ్రభుఁడు
వృషకేతనుం డగువిషకంఠుఁ డద్వయుఁ డటుగాన సద్భక్తి నమ్మహాత్ము

నర్చింపఁగా శాంతి యగు నెల్లవిధముల వేదపారగు లైనవిప్రవరులఁ
బిలిపించి శాస్త్రసంభృతయుక్తి కల్పితమార్గంబుతో దేవమందిరమునఁ
తే. దొడఁగుఁడీయనుష్ఠానంబు జడత యుడిగి, యనినఁ గులవృద్ధుమాఁటకునాత్మలందుఁ
దద్ద విశ్వాస మొలయంగఁ దక్షణంబ, గోపు లెల్లను దగువస్తుకోటిఁ గూర్చి.

**గోపాలకులు రోగశాంతికై శివపూజావ్రతంబుఁ సలుపుట**

వ. శివభక్తియుక్తియుఁ దదీయతంత్రజ్ఞానంబును సదాచారధుర్యతియుం గలయార్య
ద్విజోత్తములఁ బ్రార్థించి తెచ్చి తత్క్రియానిర్వాహకంబునకు నియోగించిన
నమ్మహాత్ములు విహితోపవాసనియమసమాహితులై తత్సమీపస్థితం బగుసిద్ధస్థా
నంబునందు. 55

తే. ఋత్విగాచార్యతతి వరియించి కుండ, మండలోద్దారపూర్వకమహితతంత్ర
మతిశయిల్లఁగ ద్రవ్యంబులందు శుద్ధి, వెలయ నధివాసనాదులు దొలుతఁ జేసి.

సీ. పంచామృతంబులఁ బంచగవ్యంబుల విమలోదకంబులఁ గ్రమముతోడ
నభిషేక మొనరించి యఖిలేశ్వరుని సమంచితగంధసమితి నర్చితునిఁ జేసి
భూరిసౌరభచారుపుష్పదామంబులఁ బూజించి బహువిధస్ఫురితధూప
తతి యిచ్చి కపిలాఘృతప్లుతవర్తికారమ్యదీపముల నారతు లమర్చి
ఆ. భక్ష్యభోజ్యలేహ్యపానీయబహుళనై, వేద్యములు ఘటించి హృద్యలీలఁ
బగలు రేలు నట్లు పరిచర్య నడపుచుఁ, గొలిచి రేడుదివసములు క్రమమున. 57

క. తగ నిప్పగిదిని దప్పన, నగజాస్కందులను వృషభనందీశుల స
ర్వగణాధ్యక్షువినాయకుఁ, బ్రగుణార్చనములభజించి భావించి రెదన్. 58

తే. ఉత్తమం బగుశివమూర్తియుత్తమాంగ, మున నతిస్థూలఘృతధార లనవరతము
దొరుఁగుచుండెను మూఁడునధ్వరదినంబు, లన్నిటను విప్రవిహితప్రయత్ననిష్ఠ.

వ. అగ్నిప్రతిష్ఠగావించిఋత్విజులు వాగీశ్వరసంభూతం బగుశివాలయంబునందు శివ
సంహితామంత్రంబుల నాజ్యపాయసాపూపప్రముఖంబుల హోమించి రయ్యె
యువిధంబున నెల్లవారును మృత్యుపరిహారకంబు లగుమంత్రజపంబులు నుపద్ర
వశమనకారు లగుమహాదేవమంత్రస్తోత్రపఠనంబులు శాంతిప్రదంబు లగుకల్యా
ణధ్యానంబులు ననుష్ఠించుచుండిరి పరమేశ్వరుముందరఁ గొందఱు భ్రూవిక్షేపం
బుల నక్షివివర్తనంబులఁ జరణతాళంబుల హస్తవిన్యాసంబుల నతిమనోహరం
బును గుతూహలావహంబును నగుభక్త్యావేశనర్తనంబు ప్రవర్తించి ప్రదక్షిణ
ప్రణామాదు లొనరించి రిట్లుండ నేడవునాఁటిమధ్యాహ్నసమయంబునందు. 60

శా. ఆవిప్రావళిలోన వేదముల వేదాంగంబులం గోవిదుం
డై వర్తిల్లుమహాద్విజుం డొకఁడు భూతావేశముం బొంది తీ

ప్రావష్టంభముతోడ నొత్తిలి మహాహాసంబు గావించుచున్
దేవోద్గీతి యెలర్పఁ బాడుచును నర్తించెం గఠోరంబుగన్. 61

తే. అతనిఁ జూచి యచ్చటివిప్రు లంతవట్టు, వారు నిదియేమియో యని భూరివిస్మ
యంబుఁ బొందంగ నృత్తగీతావసాన, మున నతం డిట్టులను సభ్యజనముతోడ.

**శంఖకర్ణుం డనుభూతంబు గోపాలకులకుఁ గలిగినరోగంబునకుఁ గారణం బెఱింగించుట.**

వ. ఏను సర్వజగద్గురుం డగుచంద్రశేఖరుం డానతిచ్చి [1]వృత్తాంతం దదీయశాసనంబు
శిరంబున ధరియించి కైలాసశైలంబుననుండి మీపాలి కిప్పు డిట్లు సనుదెంచితి
గోకులంబునందు గోవులకు గోపాలురకుం దక్కినప్రాణులకువర్తిల్లుచున్న యార్తి
తెఱం గనుసంధించి మీరు పరమభక్తియుక్తిం బ్రయోగించునీయనుష్ఠానంబు
నందలిసౌష్ఠవంబునకుం బ్రసన్నుండై యమ్మహాదేవుండు నన్ను నాలోకించి. 63

ఆ. శంఖకర్ణ నీవు సయ్యనఁ గాళింది, తటమునందు రోగతాపభరముఁ
జెంది పొరలుచున్న జీవుల కెల్లను, హిత మొనర్చు [2]పొంటె నేఁగు మెలమి. 64

వ. అస్మత్పూజాతత్పరు లయినబ్రాహ్మణోత్తములలోన నొక్కనియం దావేశించి
యిట్లని చెప్పుము. 65

సీ. ఘనుఁడు విరోచనతనయుఁడు బలికంటెఁ బూర్వజుం డాహవగర్వయుతుఁడు
గలఁడు దైత్యుఁడు గాలకలియన ద్వాపరాంతమున దానవులెల్ల ధరణిబాధ
కుద్భవింపఁగఁ దాను నొకకపిత్థద్రుమమై విషోత్కటవిటపాళి యెసఁగ
యమున దక్షిణపుఁదీరమున జనించినాఁ డద్దురాత్మునిబంటు లైనయసురు
తే. లందఱును విషకంటకవ్యాప్తవృక్ష, కోటియై దానిచుట్టునుఁ గొలఁదిమిగులఁ
బెరిగినారు తద్భార్య లేడ్వురు సహస్ర, పుత్రవతు లైనగోవులై పొదలినారు.66

వ. ఆగోవులఁ గాచువారు లేక తమయిచ్చం గాఁపసులై తిరుగుచుఁ బ్రాణులవధి
యించు నవ్వేలఁగమ్రాను పుట్టినపండ్రెండేండ్లకుఁ బూచి పువ్వులువాడమినప్పుడ
ఫలియించుఁ దత్ఫలంబు లయ్యాసురంబగుపశుగణంబు భక్షించుచుండునని
కల దిప్పు డవ్విధం బంతయు సంపన్నం బై నయది. 67

ఉ. ఆవిషవృక్షగంధము రయం బెసకం బయిఁ బొలుతేర నా
నావిధరోగబాధలు జనంబులకున్ జనియించె నిత్తఱిన్
గోవులు గోపులుం దెవులుగొంటకుఁ గారణ మవ్విధంబు త
ద్భావితమై సరిజ్జలముఁ బ్రస్ఫుటదోషముఁ బొందె నెంతయున్. 68

వ. దీనిం బరిహరించి దూరం బరిగినవారి కారోగ్యం బగు ప్రేపల్లె తత్సమీపం
బున నున్నకతంబున నింత పుట్టె నందగోపసూనుం డగుకృష్ణుండును బలదేవుం

1 వృత్తాంతంబు. 2 కాళ్ళు.

డునుం దాను నవ్విషభూజంబు భంజింప నోపు నతం డప్పుని కియ్యకొనిన నందఱు బ్రతుకుదు రని పరమేశ్వరుం డనుగ్రహించె నేను బోయెద నని పలికి భూతంబు విడిచి పోయిన. 69

క. ధరణీదేవుఁడు తెలివిం, బొరసె నఖిలభూమిసురులు బొంగుచు భూతే
శ్వరు వినుతించి సమాప్తిం, జిరి తత్క్రియ గోపవరులు చె న్నెసలారన్ 70

వ. రామకృష్ణుల రావించి యవ్విధం బెఱింగించిన సద్గుణగరిష్ఠులు బలిష్ఠులుగావున నిశ్చితంబు లగునంతఃకరణంబులతో నందఱుం గలయం గనుంగొని. 71

తే. దేవదేవునిశాసనం బివ్విధంబు, తల్లిదండ్రులు గులమును నెల్లవారు
బ్రతుకు తెరువిది సద్యశఃప్రదమునట్టి, యింతకంటెను మేలు మా కెన్నఁడొదవు.

వ. అని రపుడు కృష్ణుండు వారితోడ. 73

శా. అంభోధిం బ్రభవించి విశ్వమును సంహారంబు నొందింప సం
రంభోజ్జృంభిత మైనయాద్యవిషముల్ రౌద్రప్రభావంబుతో
శంభుం డెట్లుపసంహరించె విషవృక్షస్ఫూర్తియుం గీర్తితా
రంభప్రోషిత నట్లు యే నుడిపెదన్ రాగిల్లుఁ డీరందఱున్. 74

వ. అని పలికి యమ్మహాబ్రాహ్మణవర్గంబునకు నమస్కరించి శంకరునకు సాష్టాంగ దండప్రణామం బాచరించి శివాలయంబునకు బ్రదక్షిణించి దేవకీసూనుండు రోహిణేయుదిక్కు చూచిన నతండును నట్లచేసి యతనితో నేకకార్యుండై కడంగె నయ్యిరువురుఁ గట్టాయితంబై చేతులం గత్తులు గుదియలు గొడ్డండ్లునుం గొని యాయతం బగునవ్విషవనంబున నడచిన. 75

మ. హరపూజాసుకృతంబు పేర్మి వెసఁ బ్రాప్తారోగ్యులై గోపకుల్
పరమోత్సాహముతోడ బాహుబల మొప్పన్ సింహనాదంబు లం
బరభూమ్యంతరపూరకంబులుగఁ దత్పార్శ్వంబులన్ ముందటం
ద్వరితాక్రాంతి యెలర్పఁగా నడచి సద్యత్సాధనోపేతులై. 76

వ. బ్రాహ్మణపుంగవులునుం గోపాలసహితులై కుతూహలంబున వారిపిఱుందనయరిగి రిట్లు [1]సని కృష్ణుం డక్కడవి మునుకొని కొంతదవ్వు గడచి. 77

క. జనులకు నతిదుస్సహ మగు, ఘనుగంపుఁ గఠోరకటుకషీపణరూపం
బున నెదురుగాలిఁ బైకొని, చనుదేరఁగ దానిబడిన చని యయ్యవులన్. 78

సీ. పాతాళమున నున్న ఫణిరాజుకోఱలపసయెల్ల రూపమై యొసఁగె ననఁగఁ
గాలకూటానలగర్వంబు సర్వంబు ప్రచ్ఛన్నతనులీలఁ బ్రబలె ననఁగ
[2]నరకాగ్ని శతముల పరుసదనం బంతయును నొక్కచోఁ గూడి తనరె ననఁగ
నాభిచారకవిధియాభిజాత్యము సకలము మూర్తిమంతమై యమరె ననఁగ

1 నిదకుదుం గొంత. 2 ఉరగాగ్ని.

తే. నధికవికృతమై యౌన్నత్య మంబరంబు, దాఁకి ప్రాకుల నంతటఁ దన్ను గాన
రాఁ బ్రభూతవిస్తారమై క్రాలుకపట, కటుకపిత్థభూజాతంబు గాంచె నతఁడు. 79

**శ్రీకృష్ణుఁడు విషమయం బగుకపిత్థవృక్షము నున్మూలించుట.**

వ. ఇట్లు దూరంబునం గని దానిచేరువకుం బోవ నతిసంకటంబై యున్నను మాయా
మయం బగువనంబు గనపగొడ్డండ్ల నెఱగత్తుల నఱకి పడవైచుచుం దెరువు
గావించుకొని కదియునంత. 80

మ. తరుమూర్తిం గలభర్తఁ జేరి తమవత్సశ్రేణియుం దాఁపఁ బ
త్పరిపక్వార్ద్రఫలోపజీవనమునన్ దర్పించి యున్నట్టియు
ధురగోరూపనిశాచరీసమితి తద్గోపావలిం గాంచి చె
చ్చెర నొక్కుమ్మడి రోసి పాసి ఖరదృష్టిం జూచుచుండుం బోరిన్. 81

వ. యదుకుమారుండును ముప్పదిబారలపఱపైనబంధురస్కంధంబును సందర్భపరిణా
హరూపం బగుదేహంబున నపరిమేయం బగుసముచ్ఛ్రయంబున నతిభయంకరం
బై యున్న యన్నగంబు దప్పక చూచి మహాకుంభప్రమాణంబు లగుతత్ఫలంబులు
గనుంగొని యివియకావె నిజదుర్గంధి యగుగంధవహువలన నస్మద్బంధుబాధ
గావించినయవి వీనిం దొలుత రూపడంచి మఱినా చేయంగఁబూనినపనియం
తయుం జేసెద నని బలదేవుండునుం దానునుం గూడి కడంగి. 82

చ. క్రమమునఁ బిందెలుం బసరుఁగాయలును న్మఱిదోరబండులుం
గమిచినపండులుం గెలలు గట్టి తదున్నతశాఖ లన్నియుం
దమమయమై తలిర్పఁగ నతండును బాహులు సాఁచి హస్తగ
మ్యము లగువాని నెల్ల నలియన్ భువివైచుచు వచ్చెఁ దోడుతోన్. 83

సీ. ఆర్చుచు గోపాలు రందఱు నందంద బడియలరాలను బడఁగవైచి
కొన్ని దవ్వులవానిఁ గొమరార వానినకొని ధాత్రిఁ దొరఁగించి కొన్ని కీల
[1]నిక్కి పెళ్లని కొమ్మ లుక్కనవిఱుగంగఁ దిగిచి ధారుణిఁ ద్రోచి పగులఁ ద్రోసి
కొన్ని యివ్విధమున నన్నింటి రాల్పంగ నిష్ఫలం బయ్యె నన్నీచతరువు

తే. ఫలనిపాతహతం బగుబహుళరవము, చటులశాఖావిభంజనజనితరవము
సమదగోపాలనివహగర్జారవంబుఁ, గలసి గగనంబు శబ్దాత్మకంబుఁ జేసె. 84

వ. అయ్యపూర్వనినదంబునకుంగనలియయ్యసురకొడుకులు గోరూపు లగుతల్లులకడ
నున్న పొగరుగోడెలు వేలసంఖ్యలు చెలంగి నలిరేఁగి ఖురశృంగవాలదంతప్రహ
రణంబులై పొదివినం జెదరి నిలువ నోర్వక గోపాలురు పలాయనంబు నొందిరి
నందగోపనందనుండు నగుచు వాని నొండొంట యొడిసి కడకాళ్లు వట్టి విసిరి
మ్రానికొమ్ములఁ దగిలిచి యొగిల్చియు వాని నిట్టునట్టుదిగిచిపడునట్లుగా వైచియు
నొండొంటితో నడిచియు నేలతోఁ బ్రేసియు బహుప్రకారంబు లగువధంబులనిరవ

1 భ్రష్టవఁ గొమ్మలు గ్రక్కున.

శేషంబు గావించె నమ్మాయారూపంబు లాత్మరూపంబులతోనపడియు దాన
వాకారంబులం గూలంబడియు నన్నెలయంతయు శవసంకీర్ణంబును రుధిరపూర్ణం
బును గావించె నివ్విధంబున. 85

క. పిశితాశను లని మును గడు, విశదంబుగ నా ప్రఘణితి వినియున్కిఁ గ్రియా
కుశలుఁడు హరి తత్పశుగణ, విశసన మఖిలమును వీరవృత్తి నొనర్చెన్. 86

వ. అంత. 87

చ. కొడుకులపాటు సూచి కడుఁగోప మెలర్పఁగఁ దల్లు లొక్కయు
మ్మడి వనజాయతేక్షణుని మట్టఁ దలంచి మహోగ్రహుంకృతుల్
వడిగొనఁ గొమ్ము లొడ్డుకొని వాతులు విచ్చి ఖురాగ్రపాతనం
బుసమిఁ బగుల్చుచు న్నిగుడి భోరన ఘోరవుపీఁకఁ దాఁకినన్. 88

చ. ఉఱికి తొలంగ దాఁటయును నూరక తోఁకలు పట్టి దవ్వగాఁ
బఱపియుఁ గొమ్ము లూడి పెడఁబాయఁగఁ ద్రోచియుఁ గేల లీలమైఁ
జఱచి కలంగఁ జేసియును జంపఁగ నొల్లక గోస్వరూపతన్
దొఱఁగినరాక్షసాంగనలఁ దోలె నతండు నిమేషమాత్రలోన్ 89

వ. అవియును గ్రీడాన ర్తనప్రవ ర్తియుంబోలెఁ జెలంగియాడు కృష్ణునిపరాక్రమం
బునకు భయంపడి మేనులు గలంగి వాపోవుచుఁ దోఁక లెత్తి మెడలు మలంచి
మలంచి చూచుచు నంభారవంబుల నొఱలుచుఁ బఱచి దూరం బగుకాంతా
రంబు దూఱి కాడువడి పోయె నంత. 90

శా. పాదంబుల్ నుఱుమాడి యుద్ధతవిరూపస్కంధముల్ ద్రచ్చి రూ
పేదం బండులు డుల్చి బాహువులయ స్లోపారు[1]శాఖాలి సం
ఛేదక్రీడ నడంచి మ స్తకతతుల్ శీఘ్రంబ ఖండించి యి
ట్లా దేవేశుఁడు రూపుమాపెఁ దరురూపాఘౌలదైత్యౌఘమున్. 91

వ. తదనంతరంబ నిర్భయులై కూడినగోపబాలురుం దానును రామసహాయం బతి
భీమంబుగా నమ్మహాద్రుమంబు నుపాంతంబున నున్నవిషకంటకవృక్షంబులు తద్వ
ల్లీగుల్మజాలంబులుం బిలుకుమారం దునుమాడి యవియును గోవత్సశవంబులుం
గూడఁ బ్రోవులు సేయించి కపిత్థతరుశకలంబులు దర్త్తలంబునం గూడవైపించి
యంతటం గలయం గనలునగ్నులు దగిల్చిన. 92

చ. గొనకొని పేర్చి నాలుకలు గోయుచు ఘర్మవిశేషతీవ్రతం
బొనరుసమీరసఖ్యమును భూరితరంబుగ సంభవించినన్
గనలుచుఁ బావకుం డడరి కాల్చె మహార్తములోన నమ్మహా
దనుజకళేబరద్రుమవితానములన్ వెస నుగ్గునూచు గాన్. 93

వ. అంత. 94

---

1 శాఖాతతిన్.

క. కురిసె సురపుష్పవర్షము, హరిపై నప్సరస లాడి రాతోద్యంబుల్
మొరసె సుఖస్పర్శంబై, బెరసెం బవనంబు దెసలు [1]వెలసెం గలయన్. 95

వ. ఇట్లు విజయోల్లాసభాసి యైనవాసుదేవు నవ్వసుమతీదేవులును వల్లవప్రముఖులు నుం బ్రభూతభాషలం గీర్తించిరి రోగార్తి ముక్తంబై తత్క్షణంబ బృందావనం బును భువనపావనం బగుభావనంబునం బరగుటకు నర్హం బయ్యె నాసమయంబున.

శ్రీకృష్ణుఁడు గోపాలురతో యమునయందు జలక్రీడసలుపుట.

మ. చెమటం దొప్పఁగఁదోఁగి భస్మకణికాస్ఫీతోత్తమాంగంబులన్
సుమహాన్నిశ్వసితాకులాననములన్ శోభిల్లుమేను ల్మహా
శ్రమవేగంబునఁ దూఁగ నందఱు విహారాపేక్షులై డిగ్గి ర
య్యమునాభూమికి వెండి వెల్లిసుక వేల్లె యున్నమార్గంబునన్. 97

తే. పౌరుషము మెచ్చి ముదమునిండారనగుచుఁ, గౌఁగిలింపంగ నేతెంచుకరణినొప్పెఁ
బ్రకటఫేనయై కడలచే బారసాఁచి, హరికి నభిముఖంబుగఁ బొంగుధరణికన్య.

మ. గురుగోత్రాధరవప్రభూములు వడిం గోడాడి [2]యందంద చం
డరసోద్దర్ప మెలర్ప యూథముల వెంటం గొంచుఁ గ్రీడార్థియై
యరుదార న్మదఖేదభారమున నొయ్యం జొచ్చువన్యద్విపేం
ద్రరుచిం బొల్చె జలౌఘమున్ దఱియునాదోశ్శాలి గోపాలితోన్. 99

వ. ఇట్లు సొచ్చి యమ్మహావాహినియందు. 100

సీ. ఒండొండ యిద్దరినుండి యద్దరిదాఁక నేపారుపురుడున నీఁదియీఁది
మునిఁగి లోలోనన చని దవ్వుదవ్వుల ననువున నెగసి పెల్లార్చి యార్చి
కడగానరాని పెన్మడుపులఁ [3]బఱతెంచి యుఱికి వే కడుఁదేలి మెఱసిమెఱసి
యొండొరుఁ బేర్కొని యోలయోలని రేఁచి యదటున జల్లుబోరాడియాడి

ఆ. వాద్యభంగి జలము వాయించివాయించి, పాడిపాడి కెరలి యాడియాడి
తనిసి మూఁడుజాలతఱి ప్రొద్దొకించుక, చల్లవడిన నల్లనల్ల వెడలి. 101

వ. గోపాలురు కృష్ణపాలనంబు గనినవారు గావున భావంబు లలరఁ బరిధానాదుల నలంకృతులై మనోజ్ఞవేషంబులతో నిలిచి రయ్యదుకుమారు లిద్దఱు నటమున్న తల్లులు పుత్తెరఁ బరిచారకులచేత నుపనీతంబు లైనధౌతాంబరప్రముఖపరిష్కారంబులు గైకొని రప్పుడు పుత్రునివిచిత్రవిక్రమోత్సవంబునకు నానందించి నందుం డాయత్తంబు సేయించినచతుర్విధాన్నంబులుగొని గోపకుటుంబినులును దారకదారికాసహితంబుగాఁ జనుదెంచినం దత్ప్రియత్నంబున. 102

తే. సముచితప్రదేశంబున జలజనాభుఁ, డగ్రజుం డగ్రపాత్రంబునందు నిలువఁ
దాను బెద్దలుఁ జెలికాండ్రుఁ దగఁగనార, గించితాంబూలములుగొని మించిరోలమి.

1 తెలుఁగగ. 2 యుద్దండ. 3 నడుగుకు నుఱికి వేఁదలచ్చు.

వ. కొండొకసేపు విశ్రమంబు నొంది తదనంతరంబ సముత్థితుండై కదలి లోకత్రేమకరంబు లగుశకునంబులు గనుంగొనుచుఁ దద్జ్ఞులవివిధం బభినందింపఁ జనుదెంచె నప్పు డొండొరులం గౌఁగిలించుచుఁ బరువులు వెట్టుచుఁ దారుచు నెలుంగెత్తి నవ్వుచుం బాడుచు వేణువీణాధ్వనిమిశ్రంబుగాఁ బటుపటహధ్వనివాద్యవాదనంబు లొనర్చుచు గోపాలు రాలోకనీయంబు లగుసమ్మోదసంభ్రమంబుల నొప్పి యప్పురుషోత్తముముందరం బిఱుందనుం బార్శ్వంబులను దత్పౌరుషంబు ప్రశంసించుచు [1]బెరసి రిట్లు వచ్చి యంత సాయాహ్నసమయంబున వ్రేపల్లె సొచ్చి తమయిచ్చ నుండిరి విప్రవరులు గోపవృద్ధులవలన సమర్చనంబు నొంది నిజస్థానంబులకుం జనిరి వాసుదేవుండు జననీజనకవాత్సల్యంబునఁ బరమోత్సవంబు గని వత్ససంచరణతత్పరం బగుతనపూర్వక్రీడనంబున విలసిల్లుచుండె నంత. 104

మ. విషవృక్షంబు జయించి తాపభరముల్ వే పాపి వ్రేపల్లెక
ల్మషము ల్మాన్చినకృష్ణుతోఁ దనకు సామ్యం బొసఁగ్గట్లు దు
ర్విషహగ్రీష్మ మడంచి విశ్వము నిరుద్వేగంబు గావించుచున్
సుషమం బయ్యె నభస్యమాసము పరిస్ఫూర్జద్ఘనశ్యామమై. 105

ఉ. చాతకవందిబృందములు సంస్తుతి సేయ విశాలబర్హిబ
ర్హాతపవారణంబు లెలరారఁగఁ బర్వతభద్రపీఠముల్
ప్రీతి నుపాశ్రయించి జలభృద్ధరణీవిభు లాక్రమించి రు
ద్యోతిసురేంద్రచాపనవతోరణశోభితభూమిభాగమున్. 106

క. రాయంచలగుండె[2]బెదరు, మాయామంత్రము విముక్తమానచ్యుతి క
త్యాయతమయూరకర్ణర, సాయన మనఁ బ్రథమజలధరారవ మెసఁగెన్. 107

క. దినపతియు నిశావిభుఁడును, దనతననామము నిరర్థతం బొందిన సి
గ్గునఁ బొడసూపరొ [3]యనఁగా, దిననిశ లొక్కటిగ మేఘతిమిరమ యయ్యెన్.

క. లలితగగనరంగంబున, నలయక క్రొమ్మెఱుఁగు [4]గొండ్లియై యాడెడుచో
నలవడిరయ మొగులు వెరలును, బోలు పగువడగండ్లగములపుష్పాంజలులున్. 109

క. జలధారలు మదధారలు, జలధరములు పావడములు [5]చండానిలవి
హ్వాలగహ్వరరవములు గర్జలుగా గిరు లమరె సమదసామజసమతన్. 110

తే. ఘనరసోపయోగంబునఁ గ్రమ్మఱంగఁ
బడసెఁ బ్రాయంబు దగదె యబ్బంగి యనఁగ
హరితతృణలతారుణకోమలాంగి యగుచుఁ
[6]బృథ్వి యొంతయుఁ గ్రొత్తయొప్పిదము నొందె. 111

1 పొరసి. 2 చెదరు. 3 నాఁగా. 4 తెఁలియై. 5 నరగునరాయం, దలవికాష్వల. 6 బృథివి.

శా. ధారాపూరకఘోరవృష్టిఁ గమలధ్వంసంబు పాటిల్లినం
జేరం జోటొక టెందుఁ గానక భ్రమం [1]జెయ్వేదుభృంగావళిన్
గారా మారఁగ నుద్ధరించెఁ బొగడంగా నొప్పదే నాఁగ నొ
ప్పారెం బ్రస్ఫుటకందళీకుటజనీపామోదికాంతారముల్. 112

క. ధరణీరజ మడఁచియు జల, ధరకాలము దెసలు గగనతలము దలముగా
[2]సరజమ్ములు గావించెం, బరిణత[3]కేతకిరజోత్థపవనోద్ధతులన్. 113

క. రేయును బవలును మెఱయుచు, మ్రోయుఘనావళులకలిమి ముద్దియలు దముం
బాయక యుండఁగఁ బరిరం, భాయతభోగరుచు లమరె నాత్మేశులకున్. 114

క. కుటజకుసుమవాసితలై, యటవులు నవమాలతీలతాంతపరిమళో
త్కటలై నగరీవనికలు, పటుతాప మొనర్చెఁ బాంథపఙ్క్తుల కెదలన్. 115

శా. చండాపాతములం దటద్రుమము లుచ్చాటించి శుండాలికా
గండూషారవరమ్యతోయ లగుచున్ గాఢాంతరావర్తముల్
డిండీరాంతరవీచులం బెనుప నుడ్డీనించెఁ గూలంకషల్
మండూకీపరిగీయమానవిలసన్మాహాత్మ్యలై యెల్లెడన్. 116

వ. ఇట్టివర్షాగమంబునఁ గృష్ణుండు బలభద్రసహితుండై గోపాలనకేళీవినోదంబు
లం దగిలి. 117

ఉ. క్రాలెడుపచ్చఁబట్టు నునుఁగచ్చలు క్రొమ్మెఱుఁగై చలింప ను
న్మీలితబర్హదామము సమిద్ధమహేంద్రశరాసనంబుగా
మేలగువేణువాద్యరవమిశ్రితగీతము గర్జచందమై
నేలకు డిగ్గనొక్కొ దివినీలఘనం బననొప్పెఁ గానలన్. 118

క. వనకుసుమవిభూషిత మగు, వనజాక్షునితనువు మెఱసె వనవిటపివిమ
ర్దనలగ్నలతాంతం బగు, వనవారణవిభునుదగ్రవపువును బోలెన్. 119

సీ. ఆసమయంబున నట విదేహక్షితిమండలంబునయందు మహితచరితుఁ
డమితగోధనము ధనాభివృద్ధియుఁ గలవాఁడు గుంభకుఁ డనువల్లవుండు
ఘనుఁడు యశోదకు ననుజుండు ధార్మికుఁ డర్థుల కనిశంబు నాజ్యదుగ్ధ
దధితక్రదానంబు తాత్పర్యమునఁ జేయు నతనిభామిని ధర్మదాహ్వయమునఁ

తే. బరగు నన్వర్థనామయై భవ్యశీలు, రట్టిదంపతులకుఁ బుత్త్రుఁ డధికుఁ డొకఁడు
గలిగె శ్రీధాముఁ డన నొకకన్య నీళ,యనఁగ జనియించి గారాము దనరఁ బెరిగె.

వ. ఇట్లు పెరిగి త్రైలోక్యరత్నం బిది యనువర్ణనలకుం దగినవరవర్ణినీతిలకం బై
యున్న యన్నాతి ననేకగోపాలకుమారు లడిగి యడిగి నిలిచి రట్టియెడ. 121

తే. తారకామయరణమున వారిజాక్షు, కడిమి నిహతులై యేడ్వురు కాలనేమి
కొడుకు లాపగ మనసున [4]నిడి పొడమిరి,కడిఁదియాఁబోతులై కుంభకవ్రజమున.

1 జెయ్వేటు. 2 నిరతంబులు. 3 కేతకివనోత్థ. 4 నిడుకొఱడిని.

### కాలనేమిపుత్త్రులేడ్వురు కుంభకునింట వృషభంబులై పుట్టుట.

వ. ఇట్లుజనియించి. 123

క. పోరానిచుట్ట మితనికి, శౌరి యిచటి కెల్లభంగిఁ జనుదెంచుఁ జలం
బార నతని వధియింపఁగ, నేరూపున నైన మాకు నిచ్చట నొదవున్. 124

వ. అని తదాగమనకారణంబు లగునుపాయంబులు చింతించి యఖిలజనబాధకంబు
నకుం దొడంగి. 125

సీ. ఎదిరినపోతుల నెవ్వానినైన నవారణ నోడించి వలియఁదోలు
నిలిచినఁ జంపు మందల నెందుఁ దిరిగి క్రేపుల మొదవుల జావఁబొడుచుఁ బట్ట
నడపను వచ్చిన నదటునఁ జింకఱిగొని యొట్టిబలియురఁ గొనక కవియు
నీటిలోఁ [1]దఱిసినపాఠీనములగతి వెలుఁగులు సొచ్చి యూవలికిఁ బోవు
తే. గోడ లగళులు వెసదాఁటుఁ గ్రీడవోలె, రేలుఁ బగళులుఁ దిరుగుచుఁ జేలపంట
లోకఁడు లేకుండ మేయుఁగాపున్న వారి, నుఱికిపారిగోనుగడిదిమృత్యువులుబోలె.

వ అంత నవ్విదేహదేశంబునఁ గలకృషీవలు లెల్లం గూడి రాజుపాలికిం బోయి
చక్కఁ జాగిలి మ్రొక్కి లేచి నిలుచుండి చేతులు మొగిడ్చి. 127

తే. కుంభకునిమందఁ బుట్టినగోవృషంబు, లేడు నీభూమిసస్యంబు లెల్లఁ జెఱచె
గావ నలవిగా దెరికి దేవ యిడుమఁ, గడితి మరయఁగ వలయు మాచేటు నీవు.

క. జముఁడైన వచ్చి వానిని, దమియింపఁగలేఁడు నిశ్చితం బేమియుపా
యము గలదో చూడునీభా, వమునం దిటఁ బ్రజలు మీకు వలసిర యేనిన్.

వ. అనిన విని మిథిలేశ్వరుండు కుంభకుఁ రావించి నీసప్తవృషభంబులు భూమియం
తయుం బాడుగా మేసెఁ బ్రజలు నిలువలేమని మొఱపెట్టెదరు నీవు దొరవు
గాని తుచ్ఛుండవు గా వట్లగుట దీనికి నిన్నొం డననేరము వానిం బట్టి కట్టింపు
మొండె నెద్దుపట్టింపు కాకున్న నరణ్యంబులు సొర వెలిపింపుము లావరు లగు
చుట్టలు గలవాఁడవు నీకు సాధ్యంబు గానిది లే దివ్విధం బాలస్యంబునఁ గ్రైకొన
కున్నఁ దప్పక యొప్పమి వచ్చుం జుమ్ము పొమ్మనిన నట్లకాక యని యతండు బల
వంతులఁ బెక్కండ్ర నక్కార్యంబునకు నియోగించుటయు. 130

తే. తల్లియలుమైచి విసివియోదములు ద్రవ్వి, త్రవ్వి వేసఱియురులొగ్గి తగిలివలియఁ
దోలి యోటరి పోనీకదొడ్డి నాఁగి, పొడువ నోడువను నలసతఁ బొంది యోడి.

వ. మఱియును వివిధోపాయంబులం దదీయదమనంబునందు శక్తులు గాక యప్పటి
కారుకోడెలచేతం బోటువడియును మాటువడియును ద్రొక్కువడియును నలి
గులియై లావు సెడి దెసలం దిరిగి కడిమిపెంపు వోనాడి చేతులాఁడక దలంకి
నిలిచిన. 132

1 జొచ్చినపాటన లు గంప.

ఉ. కుంభకుఁ డింక నెయ్యది యొకో వెర వంచుఁ దలంచి యేపునన్
జృంభితవిక్రమోద్ధురతఁ జేరి వృషంబులఁ బట్టి కట్టు సం
రంభ మడంచి నోంచు ననురాగ మెలర్ప నతండు మత్తనూ
సంభవకు న్విభుం డగు నిజం బిదియంచుఁ బ్రతిజ్ఞ చేసినన్. 133

క. ఆతఁడు సాటింపఁగ విని, యేతెంచిరి భూమి గొల్ల లెల్లను వెస నాఁ
బోతులఁ బఱచుట యొకపని, యే తరుణిం గొంద మనుచు నేపు దలిర్పన్.

వ. ఇట్లు మిథిలాపురం బంతయు గోపాలమయంబై యుండె నట్లు గూడినయందఱుం దమలోన. 135

సీ. కొమ్ములు వడి నూఁది కుదియింతుఁ [1]బ్రోపఱ ననువాఁడు పడవైచి యనువుదప్పఁ
బట్టి పెల్కుఱ ముక్కుగుట్టుదు ననువాఁడు గుదియల గుండుల జదియ గుప్పి
యదరంట గడియలో నాఁగి పట్టుదు ననువాఁడును బొదివి గొవ్వలను దిరిగె
మొగదప్ప నందంద మోరలు నుఱుపుదు ననువాఁడునై గొల్ల లచట నచట

తే. మల్లసఱచుచు నార్చుచు మలసి బ్రమరి, పాఱుచును బెక్కుబిరుదులు పలికిపలికి
మెలఁగి యాఁబోతు లుండెడిపాలము లరసి, ఱంకి పట్టుగనుంగొని బింక మెసఁగ.

### శ్రీకృష్ణుఁడు నందాదులతోడ మిథిలాపురంబుననున్న కుంభకునింటికిఁ బోవుట.

వ. సమగ్రసన్నాహం బగుసుత్సాహం బెసంగ నున్నంత గుంభకుండు మున్ను పని చినమానుసులు సని నందగోపునకు సప్తవృషభవృత్తాంతంబు నెఱింగింప నతండు బాహుసత్త్వోదారు లగుకుమారులం బెక్కండ్రం దోడ్కొని యశోద మున్నుగాఁ జను దేరఁ దండ్రితోడన కృష్ణుండును బలదేవసహితుండై వచ్చె నప్పుడు తద్వ్రజనివాసు లగుజనంబులు. 137

తే. రామలక్ష్మణతుల్యు లీరామకృష్ణు, లలఘుభాగ్యలక్షణమూర్తు లరసిచూడ
నాఁటివారల యిప్పు డీమేటివీరు, లైరి గాకని వెఱఁగంది రాత్మలందు. 138

వ. కుంభకుండు నందగోపునకు నెదురువచ్చి తోడ్కొని పోయి సముచితాసనవిన్యాసప్రభృతు లగుసంభావనలం బ్రీతులం జేసె నయ్యశోదయు ధర్మదచేత సత్కృత యయ్యె శ్రీధాముండు కృష్ణుం గౌఁగిలించుకొని యతనికిం దదగ్రజునకుఁ దాన తెచ్చి యాసనంబు లమర్చె నయ్యందఱుం దన్మందిరంబున సరసపాయసఘృతబహుళం బగునాహారంబునం దృప్తి నొంది యిష్టగోష్ఠి నుండి రాత్రియందు. 139

మ. హరి యేతెంచు టెఱింగి కట్టలుకతో నామాయపోతు ల్వడిన్
ఖురశృంగంబులఁ గుంభకవ్రజములో గోగర్భిణీవత్సశా
క్వరసంఘంబులఁ బెక్కిటిం బొడిచి రక్తంబుల్ భువి న్నింపఁగాఁ
దెరలంబాఱెఁ గలంగి గోవులు గడున్ దీనంబులై రోలుచున్. 140

---

1 బోవడ.

సీ. అంతఁ బోవక యవి యాగోపముఖ్యులోగిటిలోని కుఱికి యక్లేశలీల
అంకెలు వైచుచుఁ గింకఁ [1]గాల్ద్రవ్వుచుఁ జిందుచు నొండెడఁ జెలఁగి చెలఁగి
భాండసంభారంబు పగులించి గోడలు గోడాడి గరుసులు గూలఁ దాఁకి
బండులు విఱుగంగఁ బైదాఁటి పందిళ్లు పడఁద్రోచి తలుపులు పగుల నొత్తి
తే. యాఁడువారును శిశువులు నార్తినొంద, నెక్కడెక్కడ యని వారలెల్లగలయఁ
గూడి త్రుళ్లెడుపరదేశిగొల్లకొమరు, లిందు నందును నొదుఁగంగ నేపు సూపె.

వ. అంతఁ బ్రభాతం బగుటయుఁ గుంభకుండు సకలగోపాలురం గూడఁ బిలువించి కూఁతునకు శృంగారంబు సేయించి తెచ్చి తత్సమీపంబున నునిచి నందగోపసహితుం డయియుండి కృష్ణపురస్సరు లగుతదీయులు నన్యులు విన నిట్లనియె.

ఉ. గోపకుమారులార కనుఁగొంటిరె గోవృషముల్ దిశాగజేం
ద్రోపమము ల్మహాగిరిగుహాశ్రితసింహసమానము ల్కన
త్కోపకృతాంతతుల్యములు దుర్దమముల్ దమియింప [2]వీని మే
మోపక యిట్లు చిక్కితిమి యోగ్యపుయత్నము లెన్ని సేసియున్. 143

క. కేవలగోవృషభంబులు, గా వివి రాక్షసులొ యొండె గంధర్వులో య
తావలిలోనివొ హింసయు, గావింపఁగ బుట్టినవి జగంబున నెందున్. 144

తే. వీని దండింపకున్నను మానవేంద్రుఁ, డలుకతో మమ్ము దండించు ననియెఁ గాన
దలఁకి కూర్చితి నిట్టు లందఱును మీరు, సత్త్వవంతులు విక్రాంతితత్త్వవిదులు.

వ. కావున వీని మర్దింప నోపినవాఁ డొక్కరుండ యిక్కన్నియకరపంకజం బాతనిం బట్టెడువాఁ డని జనకుండు జానకీశుల్కం బగుశంకరశరాసనదమనం బుదాహరించినవిధంబున నిరూపించినకుంభకవాక్యంబు నాఁటిభూపాలురపగిది గోపాలు రందఱు నాకర్ణించి. 146

శా. సీలం జూచుచు మన్మథాస్త్రముల కున్మేషంబులై డెందముల్
సాలం గాతుక మొంద గోవృషములం జర్చించి యాఖిలవా
లాలం ఘోర్వ్యుద్ధతచండదండహతి కత్యాతంకముల్ పైకొనన్
డోలాందోళితచిత్తులైరి మదిఁ దోడ్తో [3]ఁ దెంపు సొంపారగన్. 147

వ. ఇట్లు చిత్రవిన్యస్తదేహులపోలె నిరుత్సాహులై నిశ్చేష్టభావంబునఁ జూచుచున్నవారలం జూచి నందగోపజ్ఞాతి యగుఘోషవంతుం డనుగోపకుండు. 148

శా. ఈయాఁబోతుల నిట్లు బెట్టుగొన నింకేనాటి కీవిక్రమ
వ్యాయామంబులకల్మి చూడుఁ డిదె కన్నారంగ నన్నొక్కనిన్
వేయుం బల్కఁగ నేల నుక్కుముల నుర్విం గూల్తు నన్నింటి జుం
డాయత్తాద్భుతవజ్రపాతమగు గోత్రాభంబులై చేకుఱన్. 149

---

1 గాలిం బ్రువుచు. 2 నేరిలే. 3 భీతులొప్పందగన్.

మ. అని యాస్ఫోటితబాహుఁడై బహుళసింహధ్వానదీప్తాననుం
డును దర్పోద్ధతవిగ్రహుండు నయి యాటోపంబుతోడం గడం
గిన నయ్యుక్షము వీక్షణచ్ఛటల నగ్నిజ్వాల లొక్కుమ్మడిం
గనలం గన్గొని వానిపైఁ గవిసెఁ దీక్ష్ణప్రోథశృంగంబులై. 150

తే. పొదలుఁ బుట్టలుగట్టులుభూరుహములు, నెక్కి కనుఁగొనుఁ జనకోటియెల్లఁ బొగడ
నట్లుగడఁగియాప్రేఁడులావరనుఁ బొడిచెఁ, జిక్కఁ బిడికిటనొకపోతుశిరమునడుము.

శా. ఈతం డేటికి నిమ్మెయిం గడఁగె నిక్లేలొక్కొ యీదుష్టుఁడా
పోతు లోఁబోవఁగనిచ్చునే యనుచు నంభోజాక్షుచిత్తంబు చిం
తాతిక్రాంతము నొందఁగాఁ బొదివి నానాభంగి దోర్విక్రమ
ఖ్యాతిం జూపినఘోషవంతుఁ బొదివెన్ గ్రందంగ నయ్యన్నియున్. 152

తే. పొదివినిడువాలుగొమ్ములఁ బొడిచియెత్తి, ధరణిపైవైచి వెసమెట్టి ఖురపుటములఁ
జిమ్ముటయు దవ్వుగాఁ దూలి సొమ్మవోయి, పడియె నాతఁడు సూపఱు భయమునొంద.

వ. ఇట్లు ఘోషవంతు బెట్టిదంపుటురవడి ధరణిం బెట్టుటయు నయ్యుగ్రపశువులు పక్కునఁ
గలపశుపాలకప్రకరంబుపైకి నడరె. 154

క. కొందఱఁ గొమ్ముల గ్రుచ్చెం, గొందఱ నిలమీఁదఁ బెట్టి గొరిజల మెట్టెన్
గొందఱ [1]దాడల నమలెం, గ్రందుగఁ బెఱజనము లెల్లఁ గనుకనిపఱువన్. 155

వ. అంతయుం జూచి మందహాసవిభాసితాస్యుం డగుచు వాసుదేవుండు బలదేవు
తో నల్లన యిట్లనియె. 156

మ. ఇవి యాఁబోతులు గావు గోవృషములం దీరోష మీదోష వి
ష్ణవ మీసర్వజిఘాంస యీక్రియ నసంభావ్యంబు వమ్మయ్యె నీ
భువిలో నేచినగోపవిక్రమకళాస్ఫూర్తుల్ లుప్తిక్కై త్తి యా
నవు నా కిప్పుడ కాచెదన్ [2]వృషభయవ్యావిద్ధు నిక్కుంభకున్. 157

వ. తొల్లి తారకామయసంగ్రామంబున నాచేత నిహతులైన కాలనేమిపుత్త్రు లేడ్వురు
నీరూపంబులం బుట్టి నాకుఁ గీడు సేయం గోరి తిరిగెదరు రిపువధం బవశ్యకర్త
వ్యంబు బంధురక్షణసుకృతం బొక్కటియుఁ గన్యాకరగ్రహణలాభంబును శోభ
నంబులు గావె శ్రీధాము తోడిసఖ్యంబును నాకు నపేక్షణీయం బిది నాతలంపు
నీవు నిశ్చితుండవై యుండు మని యతం డనుమతింప నాక్షణంబ సన్నద్ధుండై.

### శ్రీకృష్ణుఁడు రాక్షసాంశసంభూతంబు లగు సప్తవృషభంబులఁ జంపుట.

తే. అన్న యిట్లేలసాహసంబనుచునంద, గోపుఁడునుయశోదయునుసంక్షోభమొందఁ
గుంభకుఁడు మెచ్చఁ దక్కినగోపకోటి, సంశయింప ససంభ్రమోత్సాహలీల. 159

1 రాళ్ళల నలిపెన్. 2 వృషభయవ్యావిఘ్ను.

వ. అయ్యుగ్రపశువుల కభిముఖుం డయ్యె నప్పుడు దేవతలు మునులు నంబరతలం బుననుండి యతనివిజయంబు గోరుచుం గనుఁగొనుచుండి ర ట్లసురి యవ్వీరుండు ఘోరంబుగా నదల్చి. 160

క. ఖలులార యింతగాలము, గలఁచితిరి ధరిత్రిఁ బ్రాణిఘస్మరులు పశు
చ్ఛలనాభిన్నవికారులు, పొలిసితి [1]రిఁక మీకు నెందుఁ బోవఁగవచ్చున్. 161

క. నాపిడికిటికడిఁదిపిడుగు, నాపగిదియ పినఁ దగిలి యంతకుఁడైనన్
రూపు సెడకుండఁ జాలునె, యీపాపాత్మకుల మిమ్ము నేల సహింతున్. 162

మ. అని యావిష్కృతతీవ్రముష్టి యగుచున్ హాసోజ్జ్వలాస్యంబునం
గన లొప్పంగఁ గడంగునవ్విభుఁ ద్రిలోకక్షేమనిర్వాహకుం
గని పూర్వం బగువైరబంధమున నుగ్రక్రోధులై ధూర్తగో
దనుజుల్ మార్కొని రొక్కుమ్మడిన యుద్యద్ధర్జతో నేడ్వురున్. 163

(వ. అట్టికొట్లలయందు.) 164

సీ. పొదివిన నందంద మొదుకనియఱచేత వీఁకతో మోరలు వ్రేసివ్రేసి
పిఱువోవ నొండొంప తటెసి కొమ్ములు వట్టి తొడరి నొండొంటిపైఁ ద్రోచిత్రోచి
చెదరిన నవలీలఁ జెనసి యొక్కొక్కటి తెరలఁ దోఁకలు వట్టి త్రిప్పిత్రిప్పి
తిరిగినఁ బోనీక పరిగొని యన్నింటి నదరంటఁ బొదిలోన నాఁగియాఁగి

తే. ముట్టి కందములను గత్తిపెట్టు వెట్టి
వీఁపు లడిచియుఁ దోఁకలు వీఁక నార్చి
[2]వెన్నెముక లన్ని చెఱకుల వ్రేఁగు గాఁగఁ
గడిఁది యాఁబోతుగమి బెట్టుగలఁచి యాఁడె. 165

వ. ఇట్లు చూపఱచూడ్కికి వేడ్కగాఁ గొంతదడవు వినోదించి. 166

శా. నీళాలోకనరోచు లాదరసమున్నిద్రంబులై సిగ్గునం
జాలన్ స్రుక్కుచు నొయ్యనొయ్యఁ దను నాసం జెంది యానందక
ల్లోలవ్యాహతిఁ దూలఁ దత్కుతుకము ల్వారింప నుద్యుక్తుఁడై
యాలోకప్రియుఁ డవ్విరోధులఁ బ్రచండాలోకుఁడై చూచుచున్. 167

ఉ. దిక్కరిహస్తదండసముదీర్ణభుజుండు ప్రగాఢముష్టి నొ
క్కొక్కనిమస్తకం బవియ నొక్కొకపోటు గొనంగఁ గన్నులన్
ముక్కున వాత నెత్తురు సముద్ధురమై చెదరంగ నోలి తో
నొక్కొకపండ కూలి రుసు లొక్కటపోవఁగఁ గాలనేమిజుల్. 168

వ. ఇట్లు మాయావృషభంబు లక్కుమారశార్దూలంబుచేత నాలంబునం గూలిన నఖి లగోపాలురు విస్మయంబునొందిరి నందగోపయశోద లానందంబునం బఱతెంచి నందనుం గౌఁగిలించి దీవించి రప్పుడు కుంభకుండు. 169

1 రిటయింక. 2 వెన్నఁడన్నిం॥ ప్రేలుకలుఁగు.

ఉ. కన్నియచేయి చేతఁ గొని కౌతుకవేషమనోజ్ఞుఁడై నయా
వెన్నునిఁ జేరఁ దెచ్చి యిది వీర భవద్భుజవీర్యశుల్కయై
మిన్నక కాదు నీదయిన మేనమఱందలు నీక చేరె నీ
కన్నెఁ బరిగ్రహింపు మని కాంతకరంబుఁ గరంబుఁ జేర్చినన్. 170

వ. అమ్మహోత్సవం డమ్మహిళారత్నంబు గైకొనియె నప్పు డవ్వైదేహుండు వైదేహీ వరణవిభాసి యగుదాశరథింబోలె నీళాస్వీకరణమహితుం డయినమాధవు ననే కాభరణాంబరాదుల నర్చించి యశోదానందగోపులకుఁ గట్టనిచ్చి తక్కినగోప కుమారులసంభావించె ననంతరంబ నెయ్యం బెసంగ వియ్యంబున కిట్లనియె. 171

ఉ. నీకొడుకు కన్న్రతర్క్య[1]మహనీయభుజావిభవుండు వీనిశౌ
ర్యాకలనంబు పేర్మి మము నస్మదశేషకులాన్వితంబుగా
శోకమువాపి మాన్చె నతిసుస్థిరజీవన మేను గంటి న
స్తోకవిభూతి నెంతయు యశోగరిమంబును బేర్చు నెల్లెడన్. 172

క. వేలు పదివేలు లక్షలు, నీలకు నరణంబుగాఁగ నీయింటికి నే
మేలుగ నిచ్చెద గోవుల, నేలా యివి యనకు మిది యభీష్టము నాకున్. 173

వ. అనిన నతం డతనిం జూచి నాకుం గొలందియిడరానిపసియును నపరిమితమహి ష్యజావికంబులుం గలవు కృష్ణుండు జన్మించినదియాదిగా గోవులు ప్రతిసంవత్స రంబును బ్రసూతలై క్రేపులు పురుడించి వచ్చుఁ బా లెన్ని పితికితి మంతయు ఘృతంబయి పేర్చు నరణ్యంబున గుల్మద్రుమాదులయం దెల్లను బహులం బగు మధువులు సులభంబులై యొదవు నెల్లవారికి నాయురారోగ్యంబును భోగ్య వస్తుసిద్ధియును నవ్యాహతంబులు గొఱంత యెందును లేదు నీయిచ్చినధనం బులు మాకు వచ్చినయవి యని పలికి యాదివసంబు పరమకల్యాణంబుగా నక్కడ నుండి మఱునాఁ డతని వీడ్కొని కదలెఁ గృష్ణుండును నీళాసమన్వి తుండై శ్రీరాముం దనకుఁ బ్రియసఖుంగా నడిగి తోడ్కొని యశోదానంద గోపు లభినందింప మగుడి యాత్మీయదేశంబున కరుగుదెంచి తొల్లింటియట్ల సుఖంబుండె నని చెప్పిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 174

శా. గోపాలత్వముఁ బొంది యవ్విధమునన్ గోవిందుఁ డున్నట్టి స
ద్వ్యాపారంబులు సెప్పఁగా శ్రుతికి నింపై యింత యొప్పారునే
యాపుణ్యాకృతి నాఁటివారలకు నెట్లై యొప్పెనో చూడ్కికిన్
రూపింప న్మదిలోన నిప్పుడును దా రోచిష్ణువై చెందెడున్. 175

మ. భుజయూపంబున గోవృషాఖ్యపశులం బ్రోక్షించి విక్రాంతియన్
యజనంబున్ విబుధప్రమోదకముగా నమ్మేఁ బ్రవర్తించి స

1 భ జనిత్యమహా.

ర్వజగత్పూజ్యత నుల్లసిల్లుచు మనోరాగంబునం గ్రమ్మఱ
నిజదేశంబున కేఁగి యెట్లు నడచెఁ విష్ణుండు విప్రోత్తమా. 176

వ. అని యడిగిన నమ్మహాముని యమ్మహీపతి కిట్లనియె న ట్లరిగి కృష్ణుండు వత్సపరి
పాలనంబునఁ గ్రీడాలోలం బైనబాలచరితంబు పరిణతిం బొందిన యనంతరంబ.

తే. కౌదమతనమున నొప్పారి పిదపగండు, మెఱసిపొదలెడుమృగనాథు తెఱఁగుదోఁప
నభినవస్ఫురదుద్దామయౌవనంబు, నొందె గోపికాదృక్చకోరేందుఁ డగుచు. 178

వ. అట్టి యౌవనవికాసంబునందు. 179

సీ. నెఱుల నున్ననికప్పు దుఱఁగలిగొనఁగూడి పొదలివెండ్రుకలు కొప్పునకు నెయిద
నూఁగారుమీసలతోఁ గాంతి దళుకొత్తుమొగము గన్నులఁ గ్రొత్తజిగి దలిర్ప
నడుము వట్రువగాఁగ వెడఁదయై కఱకెక్కి యొప్పార వెలసి పేరురము దనర
మూఁపులు పొడవులై చాఁపుఁజక్కఁదనంబు గలిగి చేదోయి యగ్గలిక సూప

తే. వెన్ను పఱపయి కంఠంబువిప్పు బెరసి, పిఱుఁదు బెడఁగొంది నడపునొప్పిదమువింత
తెఱఁగు గైకొన గోపాలదేవమూర్తి, యఖిలశోభాకలాపకల్యాణి యయ్యె.

వ. రోహిణీనందనుండును దాదృశసౌందర్యంబునం దిలకించె నయ్యసమానతేజు
లిద్దఱు సవయస్కు లగువల్లవకుమారులతోడం గూడి గోరక్షణక్రీడాతత్పరులై
విహరించి రవ్విహారంబులయందు. 181

చ. నునుపగుపచ్చఁబట్టునఁ గనుంగొన నొప్పగ దిండుగట్టి నూ
తన మగుబర్హిబర్హదృఢదామము నెట్టెము సుట్టి కమ్రకా
ననతరుపుష్పమాలిక దనర్చునురస్స్థలి నుద్ధరించి యిం
పొనరఁగ వేణునాదసరసోత్సుకుఁడై హరి యొప్పె నెల్లెడన్. 182

### శ్రీకృష్ణుండు వామదేవ భరద్వాజు లనుమునులఁ గని సంభావించుట.

వ. ఒక్కనాఁడు యమునాపర్యంతకాంతారంబునం జరియించువాఁ డెదుర నతిమా
త్రవిస్తారోదారంబును నతిశయోన్నతవిస్ఫారంబును నసంక్లిష్టబర్హిదామాభి
రామంబు నపరిభావ్యస్థేమంబునునై వేదంబునుంబోలె ననేకశాఖావలంబిద్విజగ
ణసేవ్యంబును జలధరంబునుంబోలె గగనచ్ఛాదనాభోగంబును శైలంబునుం
బోలె బహుపాదపపరివేష్టితంబును గృహస్థధర్మంబునుంబోలె నిరంతరశ్రాంతజన
సమాశ్రయణీయంబును యోగనియమంబునుంబోలెఁ బవనపరిచయజనితకుండ
ల్యుల్లాసంబును మహాయుగ్యంబునుంబోలె సుస్థితస్కంధానుభూతవివిధయుగా
వర్తనంబును గ్రహాలోకంబునుంబోలె శీతకరచ్ఛాయాప్రభవభౌమజీవాభినందం
బును రసాతలంబునుంబోలె ననర్కాంధకారభరితాభ్యంతరంబును సేనావ్యూ
హంబునుంబోలె బహుళపత్త్రఫలమండలాగ్రశోభితంబును విష్ణువక్షస్స్థలంబునుం
బోలె వనమాలాపరివృతంబును బరబ్రహ్మంబునుంబోలె నారణ్యకోద్గీతమహా

త్మ్యంబును నగుచు వన్యదంతిదంతాఘాతవ్రణితంబును దావదహనజ్వాలావలే
హవిలసితంబును మునిదత్తార్ఘ్య (తోయ) పులకితంబును సిద్ధతరుణీవిలాసచిత్రి
తంబును శబరకపరశుక్రీడాకుట్టితంబును మృగపతికంఠకేసరకండూమసృణితంబును
నగురూపంబుతో సర్వాశ్చర్యనిధానం బైనభాండీరాభిధానవటనాయకంబుఁ గని
తదీయతలంబున నగ్రజుండునుం దానును నాసీనులై తక్కినగోపాలురు నయ్యైవి
ధంబున విహరింప నపరిమితగోనివహంబు నిజేచ్ఛానురూపసంచరణంబున నామో
దింప నాలోకించుచున్నయెడ. 183

సీ. వామదేవుఁడు భరద్వాజుండు ననుమహామునులు తీర్థార్థులై ముదముతోడఁ
జరియించువారు శశ్వన్మహాయక్షునివాసమై యొప్పు నవ్వటము సేరి
తగుప్రణామంబుఁ బ్రదక్షిణంబును జేసి యచ్చట నున్నగోపాలిఁ జూచి
యోపాపలార యీయుత్తమతీర్థంబునకు దిగ్గుతెరు వెద్ది నాగనక్ర
తే. వర్జితం బగురేవు గావలయు మాకుఁ, దీర్థమాడుట కింతయుఁ దెలుపుఁ డనిన
నేనెఱుఁగ వీని నడుగుఁడం చెల్లవారు,నొండొరులఁ జూపి చూపియొండొండ నరిగి.

వ. ఇట్లు (గోపాలురు) నైజం బగుచాపలంబున నవ్విప్రుల నుల్లసంబాడి వార లడి
గినమాటకు సదుత్తరం బీకున్న సమయంబునఁ గమలనాభుఁ డయ్యైన నయ్యు
త్తమాచారులం జేరం జనుదెంచి సవినయంబుగా నిట్లనియె. 185

క. వీరేమియెఱుఁగుదురు మీ, కోరినతెరు వేను[1]జూపి కుశలం బగురే
వీరుచిరాపగలోపల, వే రూపించెదఁ దపస్వివరులార తగన్. 186

వ కర్మానుష్ఠానంబు సెల్లినపిదప నిట విజయంచేయుం డిచె మేలిమిగలమీఁగడ
తోడి పెరుగునం గలపినచల్దివంటకంబు చిక్కంబున నున్నది మఱియును శర్కరా
మిశ్రం బగుపాయసంబు వలసినయంతయుం దెచ్చినారము మీకుఁ బ్రియంబ
యినవిధంబున నారగింప నర్హులరట్లుగాక ధారోష్ణంబు లగుగోక్షీరంబులు వల
సితిరయేని నుపయోగించునది యేను నందనందనుండఁ గృష్ణుఁడనువాఁడ నితండు
మాయన్న బలదేవుం డనంబరగినబలియుం డిప్పసులకదుపు లన్నియు మా
సొమ్ము మత్ప్రార్థనంబు సేయుం డనిన నమ్మహామునులు తదాకారతేజోవిభవం
బుల కద్భుతంబు నొంది యిగ్గోపకులంబునం దిట్టిమూర్తులు గలుగు టెట్లొకో
యని సమాధినిమీలితేక్షణులై క్షణం బుండి. 187

క. తమతపము పేర్మి వారల, సముద్భవముఁ గ్రియయుఁ గని యసంశయభావ
ప్రముదితమతులై యిట్లని, రమలార్థవచోనిరూఢి నవ్విభుతోడన్. 188

## వామదేవభరద్వాజులు శ్రీకృష్ణునెఱింగి స్తుతించుట.

మ. జలజాతోద్భవుఁ డాదిగాఁ బటుమతు ల్సర్వప్రయత్నంబులన్
బలవంతం బగుచూపుసూచియును గానం జాలకున్నట్టిని

1 సూడ గుఱుతుగఁ దగురే.

ష్కలు సూక్ష్మోదయు నాద్యు నచ్యుతు నినుం గన్గొంటి మేమిట్టు లు
జ్జ్వలగోపాకృతి నుండ నెట్టివియొ యస్మద్భాగ్యసంభావనముల్. 189

తే. ఏము చదివినచదువులు నేము విన్న
వినుకులును నేము నడిపెడు వివిధవిధులు
నేఁడు ఫలియించెఁ బరమేశ నీవు కరుణ
యలర నిచ్చటఁ బ్రత్యక్ష మైతి గాన. 190

క. తొలుతఁ గలిగింతు జగముల, నిలుపుదుఁ దదనంతరంబ నిర్భరలీలా
కలనమెయి నడఁతు పిమ్మట, నెలకొని నీమాయ యేమి నేరదు వరదా. 191

సీ. కన్నులు చంద్రభాస్కరులు సరస్వతి రసన పర్వతములు రదనపఙ్క్తి
సత్యలోకంబు మస్తకము వక్షంబు లక్ష్మీదేవి వామదక్షిణభుజములు
గణపతి స్కందులు గరశాఖ లబ్ధులు కుక్షి యంబరము దిక్కులు వివరము
లఖిలదేవతలు గేశావళి పాతాళలోక మంఘ్రితలము లోకవంద్య

తే. విశ్వమూర్తివై యిబ్భంగి వెలుఁగుచుండు, దాగమంబులు రచియించి యధ్వరములు
చేసి చూపి చేయించితి శిష్టజనముఁ, దత్క్రియలకు విధాతవు దాత వీవ. 192

క. పుట్టువుఁ బెళ్లుం గ్రియలును, నెట్టన యేవెరవులందు నిన్నుఁ గదియ వె
ప్పట్టున లోకహితార్థం, బిట్టిదియయ్యుఁ గృపఁ బూను దీయఖిలంబున్. 193

శా. క్రూరుం డైనహిరణ్యనేత్రుఁ డసురశ్రీవీరుఁ డక్షోభ్యుఁడై
వేరూపేదఁగఁ గ్రుంగఁ ద్రొక్కినమహావిశ్వంభరాచక్రమున్
వారాహాకృతి నుద్ధరించి సుచిరావాప్తిం బ్రతిష్ఠింపఁగాఁ
గారుణ్యం బొనరించి తెవ్వనికి శక్యం బిట్లు గ్రీడింపఁగన్. 194

క. మెచ్చి ప్రియభక్తునకునై, వ్రచ్చితి కరనఖరముల హిరణ్యకశిపు న
య్యచ్చెరువగుసింహాకృతి, యిచ్చఁ దలఁచి తలఁచి కొలుతు మేము నిను హరీ.

క. వామనరూపంబున నీ, వామెయి బలివేఁడఁ జనుట యటమీఁద మహో
ద్దామమహిమ యటుచూపుట, దామోదర మాదృశులకుఁ దరమె నుతింపన్.

తే. వేయిచేతులఁ గ్రొవ్వినవీరుఁ ద్రుంప, నుర్వి వ్రేఁగువో నిర్వదియొక్కమాటు
రాచప్రోవుల నుఱుపను రామమూర్తి, వైననినుఁ జెప్పుదురు మును లాదిదేవ.

చ. నిలిపితి సేతు వబ్ధి నవనీతు దశాస్యు సబాంధవంబుగాఁ
గలనమునం బ్రదీప్తపటుకాండములం గడతేర్చి తెల్లవా
రలకు వినంగఁ జెప్ప నభిరామము నీరఘురామజన్మమం
గళగుణవైభవం బలఘుకల్మషపంకవిరోధి మాధవా. 198

క. ఇప్పుడును రెండురూపము, లిప్పగిదిం దాల్చి లోకహితకృత్యములం
దెప్పటిక్రియ నవధానము, తప్పక నీయున్నయొప్పు ధన్యము కృష్ణా. 199

శా. నీపార్శ్వంబుల నెప్పుడుం దగిలి సస్నేహాత్ములై యాదునీ
గోపాలు ర్గడుపుణ్యకృత్యులు భవద్గోపాలనైకాస్పదం
బై పాటింపఁగ నొప్పునివ్వనము భవ్యం బవ్యయానంద యీ
గోపస్త్రీల్ భవదీయఖేలనకళాగుప్తుల్ కృతార్థాత్మికల్. 200

సీ. నినుఁ దనూభవునిఁగాఁ గనినయాదవుఁడును భోజకన్యయుఁ గులభూషణములు
మాతాపితృత్వసమానులై నీదెసఁ [1]గరఁగు గోపుఁడు గోపికయు [2]సుకృతులు
నీకు నుత్తంసమై నెఱపినయాబర్హిబర్హదామము లోకపావనంబు
నీకేలఁ దగిలి శ్రీనిత్యమై తనరు[3]నివ్వేణువు త్రైలోక్యవినుతిపదము

తే. నీయురంబునఁ గ్రాలు[4]నిన్నిబిడవిపిన
పుష్పమాలిక కృతకృత్య భువనవంద్య
వేయునేఁటికి మము నీవు విశ్వరూప
నేఁటనుండి నీవారిఁగా నెమ్మిఁ జూడు. 201

క. అని పలికి తాపసోత్తము, లనుకంపాస్తిమితచిత్తుఁ డై నవ్వుచు న
వ్వనజాక్షుఁడు తమునర్థిం, గనుఁగొన [5]వీడుకొని చనిరి కామితసరణిన్. 202

వ. అని వైశంపాయనసంకీర్తితంబు లైనకృష్ణసంక్రీడనంబు లసంక్లిష్టవిస్పష్టంబు
లగువాక్యంబులం గ్రమంబున. 203

ఉ. త్యాజితశత్రుగర్వ వసుయాజితభూమిసుపర్ణ నిత్యసం
యోజితసత్యధర్మ వినయోర్జితశర్మ సమిద్ధవైభవ
భ్రాజితభవ్యగేహ యపరాజితబాహుయశశ్శశాంక నీ
రాజితలోకమండల విరాజితధీస్థితనాగమండలా. 204

క. [6]అమితభరణనారాయణ, యమలచరిత్రైకరుచిపరాయణ శ్రవణ
శ్రమశీలితనారాయణ, సమదమహోద్దామసైన్య సంతతధన్యా. 205

మాలిని. దమితవిమతగర్వా దారితారాతిదుర్గా
భ్రమితవినుతకీర్తీ ప్రాజ్ఞచేతోనువర్తీ
రమితయువతిచిత్తా రక్షితానాదివృత్తా
శమితసకలదోషా సౌమ్యసంపాదివేషా. 206

గద్యము. ఇది శ్రీశంకరస్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానందసౌందర్య
ధుర్య శ్రీసూర్యసుకవిసంభవ శంభుదాసలక్షణాభిధేయ యెఱ్ఱయ
నామధేయప్రణీతం బయినహరివంశంబునం బూర్వభాగంబునందు షష్ఠా
శ్వాసము.

1 గల్గు. 2 కుసుకులు. 3 నీవేణువు 4 నివిబిడ. 5 వీడ్కొలుపఁజనిరి. 6 అమర.

# పూర్వభాగము - సప్తమాశ్వాసము.



కారికటాక్షధరా
లోకకృతార్థీ! కృతార్థిలోకసకలర
త్నాకరవేలావల్గద
నేకగుణారామ వాహినీవరవేమా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నిక్కడఁ బరమపురుషుండు భాండీరవటోపాంతంబునఁ గొంతదడవు నిజేచ్ఛానురూపంబు లగువినోదంబులం బ్రమోదించి తదనంతరంబ. 2

తే. మేఁతకై పోవుకదుపుల మెయివడినక, ళిందకన్యాతటంబుల నిందునందు
నాడుచును[1] పాడుచును వల్లవాన్వితముగ, నరిగె బలదేవుఁడును దోనయరుగు దేర.

వ. ఇవ్విధంబునఁ గ్రమఖేలనకుశలుండై. 4

సీ. మునివరదత్తార్ఘ్యములఁ గుశాక్షతములఁ దెట్టువల్గట్టినతీరములను
గుండలికన్యకాకుచకుంభకుంకుమక్షాళనఁ గెంపారుసలిలములను
సిద్ధసంయమిసమర్పితసైకతాలింగభూషితాగ్రము లగుపులినములను
శబరకుటుంబినీకబరికావనమాల్యవలితంబులైన శైవాలములను
తే. నచటనచటనొప్పారుప్రోద్ధాబ్జముఖియుఁ, గమ్రమీనేక్షణయు రథాంగస్తనియును
హంసరుచిరానులాపయు నగుచుఁ గ్రాలు, యమునఁ జూచుచు దవ్వుగా నరిగి విభుఁడు.

## శ్రీకృష్ణుఁడు యమునానదియందుఁ గాళియుఁడుండెడు మడువు చూచుట.

వ. అమ్మహానది నొక్కయోజనదీర్ఘంబును నంతియవిస్తీర్ణంబును నతిమాత్రగంభీరంబునునయి దేవదానవాదులకు నభిగమింప నలవిగాక నిరంతరాంతర్గతభుజంగమగరళజ్వాలంబుల జటాలంబు లగుకల్లోలంబులం బొదలి బడబాగ్నికీలాకులంబగు నంబురాశిం బోల్పం బట్టగుటకుఁ దగి యవిరళోద్భూతఫణిఫూత్కారంబుల నుద్ధూతంబులగుధూమజలధరంబులచేత నావృతంబై యుపాంతతృణలతాదహనవిజృంభితుం డగువిషానలునివలన సార్వకాలికంబు దావభయంబు సకలకాననంబులకుం గలిగించుచు లోకాతురం బగువానివిభవంబు భంగిఁ బ్రాణిజాతంబునెవ్వానికి నుపభోగయోగ్యంబు గాక యొండొండ దరులు దాఁకి మ్రోయుకరళ్ళ నఖిలభూతంబులం దర్జించు గర్జాఘోరం బగువిలయపర్జన్యాకారంబు కరణిం గాఱుకొనుచున్న యొక్కమహాహ్రదంబు నాలోకించి (యాత్మగతంబున). 6

---

1 కెలమని.

శా. కాలాకారుఁడు కాళియుం డనుమహాగర్వాండు దర్వీకరుం
డాలోలాగ్నికరాళవక్త్రుఁడు విహంగాధీశసంత్రస్తుఁడై
కాళిందిన్ వసియించు నట్టి పలుకు నిక్కంబు చెప్పుడు న్వీండు నా
ఖేలం బిమ్మడు వద్దురాత్మునెల వుత్ప్రేక్షింప నేభంగులన్. 7

ఉ. రాహుగృహీత మైనయుడు రాజుశరీరముపోలెఁ గిల్బిష
వ్యాహతి నిమ్మహాజలము వైభవమేదిన దిష్ట వీతసం
దేహతఁ జొచ్చి యయ్యురగుతీవ్రమదంబు మెయిన్ వెలార్చి గో
గాహనయోగ్యమై వెలయఁగా నొనరించెద నీప్రదేశమున్. 8

వ. అమ్మహాపన్నగుపరిజనంబు లగుభుజంగంబు లెందునుం గ్రందుకొనం దిరుగుట
సీబృందావనంబునందు నెలవు లెడనెడ నలిదుస్సంచరంబులయి యుండుం గుటి
లాచారు లగుసరీసృపాధములు కొందఱు గోరూపంబుల నస్మదీయులలోనం
గలసి నాకుం గీడొనర్ప రోయుదురు తదీశ్వరుండు నిగృహీతుం డగుట నయ్యం
దఱు విత్రస్తులం గావించుట గావున [1]నింకేల యాలస్యం బెట్లునుం జేయుదు
నిదె కదంబవిటపి యొక్కటి యుత్కటోరగవిషంబున విషాదంబునొంది
యియ్యుత్తమతటినీతటంబున నున్నయది. 9

తే. ఇది మదీయపదస్పర్శపదవి గాంచి, యఖిలలోకనమస్కార్య[2]హారిమహిమ
నూర్జితం బగుగాత యింపొనర దీని, నెక్కి యున్నీట నుఱికెద నక్కజముగ. 10

వ. అనుచుం గుతూహలంబున. 11

ఉ. ఎవ్వరితోడఁ జెప్ప కొకయింతయు మంతనమాడ కేమియో
యివ్విప్రుల[3]ప్రయత్నమితఁ డిప్పు డొనర్చుటకున్ నిమిత్తమం
చవ్వల నాబలప్రభృతు లాత్మఁ దలంప నకంపలీలమై
నవ్వనజాక్షుఁ డాక్షణము యల్లని నవ్వున మోమెలర్పఁగాన్. 12

సీ. తోడి సిక్కగొనఁ బెక్కి మడిసంది నునిచినతలుగులుఁ ద్రాళ్లు దోలఁగవైచి
డాకేలఁ బట్టినధక్కయుఁ జంకఁ దాల్చినవేణువును నన్యుచేతి కిచ్చి
పాలుచుపింఛపుదండ వుచ్చి వెండ్రుకల నొప్పెడుజడగా నల్లిముడి యమర్చి
మొల గచ్చుగట్టిపై మలఁగినపచ్చనినునుగొంగు ద్రిండుగా నులిచి చుట్టి

తే. చెప్పు లూడ్చి కదంబకస్థితతరువుఁ, బ్రాఁకి పెడబొబ్బయిడియార్చియాఁకగొనక
మడువులోనికి నుఱికి యున్మత్తులీల, నెగసెఁ దత్తోయకణములు నింగి వొదువ. 13

తే. మందరాద్రిపాతమున నమందచలన, మొందుజలరాశిమాడ్కిఁ బయోజనాభు
ఘోరలంఘునమునను సంక్షుభిత మయ్యె, నారసాతలాంతరముగ నాహ్రదంబు.

క. విషదూషితులము హరిఁ గ, ల్మషరహితుని నంట వశమె మాకు ననుచు ని
ర్విషయతఁ దొలంగుగతిఁ ద, ద్విషదూర్ములు తీరములకు వెసఁ దోతెంచెన్. 15

క. కాళియమర్దనమునకుం, గాలాకృతిఁ గృష్ణుఁ డుఱుకఁ గన్నొఱఁగి మహా

1 కింకేల. 2 ఘనగరిమ. 3 యిత్రవులక.

వ్యాళములు వెడలఁ బాఱెడు, పోలిక దోఁడయ్యె దరులఁ బొందుతరఁగలున్. 16

వ. ఇత్తెఱంగున నాక్రాంతసలిలుండై యయ్యదుకుమారుండు. 17

ఉ. ఆదివరాహమై తనయుదంచితపోత్ర మమర్చి కల్పవి
చ్ఛేదవివృద్ధతోయ మగుసింధువుఁ జొచ్చి కలంచినట్టియు
న్మాదము పొందె నాఁగ భుజమండలముల్ బసరించి కొంతసేఁ
పాదట నమ్మహాతటినియంబుతతిం గలగుండు వెట్టఁగాన్. 18

తే. అతఁడు కరములఁ దోయ మందందచఱచు, ఘోరనినదంబు నతనిహుంకారరవము
దత్పదాగ్రవాతోత్థితధ్వనియునొక్క, మ్రోఁతయై పేర్చి దిగ్భాగరోధ యయ్యె.

## కాళియుండు శ్రీకృష్ణునిం గఱచి చుట్టుకొనుట.

వ. అట్లు నిజనివాసం బగునజ్జలాశయంబు సంచలితం బగుటకుం గలుషించి. 20

సీ. తనఫణావలి గలంతయు విచ్చి యెత్తిన గగనంబు సర్వంబు గబళితముగఁ
దనమిక్కుటపుఁగోఱ దాడలు దెఱచిన విసపుచి చ్చెండొండ దెసలు ప్రేల్వఁ
దనచూడ్కు లుగ్రంపుఁగినుకతోఁ బర్విన నంబరచరకోటి యార్తి నొందఁగఁ
దనమేను మలఁకలై తనరారి [1]నిగిడిన యమునయంతయుఁ దన్మయత్వ మొందఁ

తే. బొదలుతనపూత్కృతులనెల్లఁ బొగలుగవిసి,యబ్జజాండమూఁదరవెట్టినట్లుగాఁగఁ
గాళకర్కశకాయుండు కాళియుండు, గవిసె గోపాలబాలుపైఁ గసిమసంగి. 21

వ. కవిసి పాదివి యుఱక నెఱఁకు లందంద కఱచి యతని కెయ్యదియుం జేయఁ
దెలిపి యూక యుద్రేకంబునం గట్టి. 22

క. ఆపాదమస్తకంబుగ, నాపురుషోత్తముని దేహ మాభుజగేంద్రుం
డాపూర్ణభోగబంధన, తాం పాయత్తముగఁ జేసెఁ దత్క్షణమాత్రన్. 23

ఉ. పూర్వభవంబునం బ్రబలభోగిమహాస్త్రనిబద్ధుఁడై మహా
గర్వుఁడు వైరిచే రణముఖంబునఁ గొండొకసేఁపు వడ్డయా
దుర్విధి నేఁడు నెమ్మెయిఁ గుతూహల మెత్తియొ తాల్చె నిట్లనన్
సర్వవిభుండు కాళియభుజంగనిబంధన నొప్పె నెంతయున్. 24

తే. సింధుపతిలోనఁ బెనుబాపసెజ్జఁ బెనఁగి, సుప్తిఁ గడునొప్పు దేవాత్ముఁ జోకి యిట్టి
వయ్యెఁగాక యొక్కడిపీడ హరికనంగఁ,బన్నుగానంగ మూర్ఛదాఁ బ్రభునకొప్పె.

ఉ. కాళియుచుట్టలుం జెలులుఁ గాంతలుఁ బుత్రులునైనదుర్గమ
వ్యాళను లెన్ని యన్నియును నప్డు వసంబఱి యున్నశౌరినా
శ్రీలతఁ జుట్టుముట్టి పటుభీషణదంష్ట్రలఁ బ్రస్ఫురద్విష
జ్వాలలు ప్రజ్వరిల్లఁ గఱువంగఁ దొడంగె నశంకఁ గింకతోన్. 26

వ. అట్టిబెట్టిదంపుజందంబు సర్వంబునుం గనుంగొని గోపకుమారు లందఱుం దలఁకి

1 నిగుడంగ.

యచ్చటికి దక్షిణంపుదెసం గ్రోశమాత్రంబున నున్నవ్రేపల్లెకు నతిరయంబునం బఱచి. 27

సీ. నందగోపునికూర్మినందనుం డగుకృష్ణుఁ డడవిలో మముఁ గూడి యాడియాడి
యెవ్వనితోఁ జెప్పఁ డేపున మనయేటఁ బెనుబాము లుండెడు పెద్దమడువు
లోపలి కుఱికి పెల్లుఁ గలంపఁగా నందుఁ గలనాగు లెల్లను గవిసి పొదివి
కఱచుచున్నవి చాలఁ గాలుసేయార్పరాకుండంగఁ బాపఁతేఁ డొడలుసుట్టి

తే. సకట యెచ్చోట నున్నవాఁ డతనితండ్రి, వేగ యెఱిఁగింపరే లావు వెరవుగలుగు
వ్రేలువిడిపింపఁగలయట్టివిధము లెల్లఁ, జేయఁదగు గారె యనివారు గూయుటయును.

వ. వజ్రపాతతుల్యం బగునవ్వాక్యంబు హృదయంబు వగులింప నార్తియు విస్మయంబును శోకంబును ముప్పిరిగొన నప్పుడ యప్పశుపాలపుంగవుం డెక్కడెక్కడ యని యక్కుఱ్ఱ వచ్చినవారు దెరువు వెట్ట నతిత్వరితంబున నరిగె లావరు లగు గొల్ల లెల్లం గైదువులు గొని యతనిం దలకడచి నడచిరి యశోద తల్లడిల్లి యుల్లంబు మూర్ఛలు పైకొన నాక్రందనపరవశ యగుచు వికీర్ణకేశయు విగళితాశ్రుధారాక్లిన్నపిహితమార్గయునై చుట్టపువెలందు లెల్లం దగిలి పొదివికొని పోవం బోయె నాబాలవృద్ధంబుగా వ్రేపల్లెయెల్లం గదలి యిదియేమి యిట్టి దనువారును నిట్టువునే యనువారును గృష్ణుం డెప్పుడుం గొఱతనుఱుకు పిన్నవాఁడునుం బిన్నకొలందులం బోయెడువాఁడుగాఁ డనువారును వొంటిచెయంబు లూహింపఁ గాళియాహియుఁ దద్బాహువులకు లోనగువాఁడ కాని యతని కవమానంబు గలుగ నేరదు సూడుం డనువారునునై పెక్కండ్రు పెక్కువిధంబులం బలుకుచుం జని రిట్లుసని యందఱుం గాళిందీతటంబున నంతంత నిలిచి. 29

చ. అసితఘనావృతుం డయినయర్కునిమాడ్కి మహావిధుంతుదో
ల్లసనవిషణ్ణుఁ డైనమృగలాంఛనుపోల్కి నుదగ్రధూమసం
ప్రసరతిరోహితుం డయినపావకుభంగి భుజంగబంధన
వ్యసనమునొంది యున్నకమలాక్షునిఁ గాంచి విషణ్ణచిత్తతన్. 30

వ. ఎయ్యదియుం జేయరామిని నివ్వెఱపడి చూచుచుండిరి యశోదయుం దత్పతియును హాయని పుడమిం బడి సొమ్మవోయి బంధుప్రయత్నంబునం దెలిసి యుల్లంబుల నుడుకుచుండి రప్పు డాగోపవర్యుం డు తక్కినవారిం జూచి. 31

క. ఈపసిపాపని నిచ్చట, నీపెనుఁబాముసకు నిట్టు లెరసేసినయీ
యాపదకుఁ గొలువుగాఁగల, యీపాటున కేమిపాప మేఁ జేసితినో. 32

శా. రూపంబుల్ బలవిక్రమంబులు మహారూక్షంబులై యెంతయుల్
దీపింపం గలయట్టిపుత్త్రుఁ గనుటల్ దివ్యత్తపశ్శీలుఁ డీ
గోపాలుం డనఁ గీర్తితుండ నగునాగో ఋమ్మెయిల్ వమ్ముగాఁ
బాపాత్మల్ గణుతింప దైవము గడుం బాపోపదయ్యెం జుమీ. 33

ఉ. పూతన కట్లు సేపడియుఁ బోఁడిమి దప్పక పేర్చు టాదిగా
నాతత మైనవీనిబల మద్భుత మీయురగంబు వాత ని
ట్లాతురపడ్డ యిట్టివిధ మారసి యిట్టన రాదు గాని వీఁ
డే తెరు వూఁది నైనఁ దరియింపఁగలం డనుబుద్ధి పుట్టెడున్. 34

తే. ఏనుఁ బుట్టుపుఁ బెద్దలు నింత తెలివి, గలుగుకతన నెట్లైన నీయలఁత వెల్లి
గొంత యీఁదెడ మక్కట కొడుకుఁ జూచి, పనవుతల్లి తల్లడము మాన్పంగవశమె.

కాళియునిచేతఁ జుట్టఁబడిన శ్రీకృష్ణునిఁ జూచి యశోద శోకించుట.

వ. అనుచుండ నయ్యశోదాదేవి కృష్ణుం గనుంగొని. 36

ఉ. వెన్నలు దిన్న తప్పునకు వ్రేతలమెచ్చుగ నాఁడు రోలితో
నిన్నటుగట్టి త్రోచినయనీతి దలంచియొ నేఁడు నన్ను నో
వెన్నుఁడ యిట్లు నొంచెదవు విశ్రుతసత్త్వుఁడ వీవు నీకు నీ
చెన్నఁటిపాఁపపు ర్వొకటి సేయఁగ నోపెనె యేపుసూపవే. 37

శా. నామీఁదం గృప యొప్పుఁ జాలఁ గలవన్నా యేను శోకాగ్నియం
దీమాడ్కిం బడఁగా నుపేక్ష దగునే యీదిక్కు చిర్నవ్వుతో
నీమోమింపుగఁ జూపవే తెఱవవే నేత్రాబ్జముల్ పల్కవే
యామోదంబుగఁ బుత్ర తల్లులకు నిట్లత్యార్తి గావింతురే. 38

తే. అరయ దెసలేక గోధనం బడవిలోనఁ, జెల్లచెద రయ్యె నీవింతసేఁపు గుట్టి
యిట్టు లేమఱఁ బాడియె యీక్షణంబ, వెడలి చనుదెంచి ననుఁ బ్రోవవే కుమార.

క. కడిఁదివిషకంటకాటవి, [1]కడికండలు చేసి నీఱు గావించితి యీ
పాడపాము నీకు నేఁటిది, గొడుకా నీకులము వంతగాఁరు టుడుపవే. 40

చ. అని పలవింప బంధుసతు లందఱు నిట్టిసుపుత్త్రుఁ డింక నే
జననమునందుఁ గల్గు నిటు స్రగ్గుట కోర్వరు లాఁతులైన నె
ట్లనయము నోర్చుఁ గన్నకడు పగ్గలమై వెలకట్ట రానిపెం
పునఁ గలమానికం బొదవి బొగ్గయి పోయెనె యక్కటక్కటా. 41

తే. మువ్వునకు నోమదయ్యనె నుగ్గు యీయ, శోద నందగోపున కుగ్రశోకజలధి
యీఁదఁ గొలఁదిగాదయ్యె నెయెందుఁ బడయ, దయ్యె నేయిట్టిపెన్నిధి యనుఁగుబిడ్డ.

వ. ఇట్లందఱు నన్నివిధంబుల దుఃఖింప గోపాలురుం దమలోనన వగచి యింక శోకిం
పం బనిలేదు మన నిమ్మడుఁగులోనం గృష్ణుఁ డుఱికినయట్ల యుఱికి యిక్కఱకుఁ
బాముతోడ నెఱలావునం బెనంగి కుమారు విడిపింతము గాకున్న నతనితోడిద
లోకంబుగాఁ గాళియకాలాహి యనుకాలునిపాలువడి చిక్కుదము చంద్రవిర
హిత యైనవిభావరివిధంబున భానుహీన యైనగగనవీథిచాడ్పున వృషభంబు

---

1 గడిఖండలు.

వెలిరైనగోవితతి తెఱంగునఁ గృష్ణుండు లేనిద్రేపల్లె కత్తెఱంగున మరలి పోద మి
వియతెం పిట్లు చేయుద మని యుత్సహింప వారలయార్తియు వనజనాభుదుస్థి
తియుం జూచి విష్ణుతేజంబు పెరమూర్తియై యభేదజ్ఞానంబు నిజబుద్ధి నిగూఢం
బుగా నెఱుంగుబలభద్రదేవుండు వాసుదేవుం దలఁపింపఁ దలంచి యొక్కరుం
డునుం దొలంగి నిలిచి గంభీరమధురస్వరంబున నిట్లనియె. 43

ఉ. మానుషభావ మిట్లొకఁడు మాటిడి లోకహితం బొనర్పఁగాఁ
బూనిననీమహామహిమ బుద్ధిఁ దలంపక యిప్పు డిచ్చటన్
దీనికి నింత స్రుక్కిపడి దీనత నొందుట మెచ్చుగాదు నీ
దైనయనుంగులందఱును నార్తిఁ గలంగుట కృష్ణ చూచితే. 44

వ. వీరు నీసత్వం బెఱుంగరు గాన శోకించెదరు జన్మసముచితంబు లగుకర్మంబు
లప్రతిహతంబులుగాఁ జెల్లించెదవు గావున బంధుప్రమోదం బవశ్యకర్తవ్యం
బివ్విషాహిమర్దించి యీదుర్దశ నపనయింపుమనినరౌహిణేయువాక్యంబాకర్ణించి.

శా. ద్వైతభ్రాంతినివృత్తిఁ బొందఁగ నభేదబ్రహ్మబోధంబు సం
భూతం బైన నశేషబంధనములం బోఁద్రోచుసిద్ధాత్మున
ట్లాతం డమ్మెయి నాత్మతత్త్వవిదుఁడై యప్పాపచుట్లల్వీని
ర్ధూతిం బొందఁగ నీల్గి బిట్టు నెగసెం దోయౌఘమధ్యంబునన్. 46

వ. అట్టియుత్సాహంబు నిర్వాహోహంబుగాఁ జేర్చి. 47

ఉ. కాళియభోగిపుంగవు నఖర్వసుదుర్వహగర్వధుర్యతం
గ్రాలెడుమిక్కుటంపుఁబడగ ల్వెస నైదిటి మీఁదికి న్మహా
భీలవిచేష్టమై నుఱికి [1]పెల్చఁ దదీయవిలోలపుచ్ఛముం
గేల నమర్చి నొంపఁ దొడఁగెం బటుపాదనిపాతనంబులన్. 48

మ. యమునావీచి మృదంగవాద్యములు ప్రాయం దీరగోపౌఘహ
ర్షమనోజ్ఞధ్వనితంబు గేయముగఁ జంచత్కాళియవ్యాళభో
గమహారంగతలంబునం బటుగతిం గంజాక్షునిర్మథ్యనా
ట్యము హృద్యాద్భుతభీమమై పరఁగ దివ్యశ్రేణి చూచెన్ దివిన్. 49

మ. వెస దామోదరుపాదఘాతనగతుల్ వేవేలచందంబులం
బ్రసభాటోపముఁ జూపఁ జూప ఫణభృత్కాలచ్ఛటామర్దనం
బసహంబైనశిరోమణుల్ సెదరఁగా నాస్యంబులన్ శోణితం
బెసఁగన్ దంష్ట్రలు నుగ్గుగా గరళవహ్నిజ్వాలముల్ పైపడన్. 50

తే. కలికిఁబెండదాఁకినతోఁగకామభంగి, బాఁపతేనిమే నెంతయు బలము దఱఁగి
స్రుక్కెనింద్రియంబులయేపుడక్కెనూర్పు,లొయ్యనొయ్యనడిందఁ[2]గుట్టుసుఱుదక్క.

వ. ఆసమయంబున. 52

---

1 త్రెం. 2 × కుసురుచిక్క.

క. లయకాలకేళితాండవ, భయంకరుం డైనభర్గుభంగిఁ దనరుకా
ళియమౌళిరంగనటునకు, జయవెట్టిరి సకలలోకచారులుఁ బ్రీతిన్. 53

వ. ఇబ్భంగి నత్యంతదురవస్థం బొందినయద్దందశూకప్రవరుండు వివశం బగుమానసంబు నెట్టకేలకు నూలుకొల్పి గోవిందచరణారవిందంబులక్రింద నట్లున్నయట్ల యుండి భీతివిహ్వలంబు లగుజిహ్వలు దొట్రిల్ల నల్లన దీనస్వరంబున నప్పురుషోత్తమునుద్దేశించి యిట్లనియె. 54

మ. నిను సర్వాధికుఁగా నెఱుంగక కడున్నీచుండనై నీచపుం
గినుక న్నీమహనీయదేహమునకుం గీడిట్లు గావించితిం
జనునా క్రొవ్వున కింతవట్టు త్రిజగజ్జన్మస్థితిధ్వంసముల్
పొనరింపంగఁ బ్రభుండ వీకొలదితప్పుల్ సైఁపు టొప్పుం గృపన్. 55

క. నీవిమ్మెయి దండించుట, దేవా నిర్విషుఁడ నైతిఁ దెలివియు శమముం
భావమున నొలసె నీపను, లేవియునం జేయువాఁడ నేవశ్యుఁడనై. 56

తే. అజసురేంద్రాదులకుఁ జేర నలవిగాని, యుష్మదీయపదాంభోజయుగళి నాదు
తలలు సోఁకుటఁ జరితార్థతముఁడనైతిఁ, గడఁగి నీయాగ్రహమున ననుగ్రహమయ్యె.

తరువోజ. జయ సర్వభూతేశ జయసర్వవరద జయ సర్వరక్షక జయ సరోజాక్ష
జయ జగద్వందిత జయ జగన్నాథ జయ జగద్ధారక జయవిశ్వరూప
జయ కృష్ణగోపాల జయమహాసత్వ జయపూతనాఘాత జయదైత్యదమన
దయనిమ్ము జీవితదానంబు నాకు తగశరణాగతత్రాతవుగావె. 58

చ. అని శరణంబు వేఁడినమహాహివరేణ్యుని సత్యకీర్తనం
బునకుఁ గృపార్ద్రచిత్తుఁడయి పుష్కరలోచనుఁ డాక్షణంబ యా
తని కభయం బొనర్చిన నతండును దత్కరుణార్ద్రదృష్టిపా
తనము సుధారసం బగుచుఁ దన్ను సచేతనుఁగా నొనర్చినన్. 59

వ. తనఫణాపంచకంబునుం దచ్చరణాగ్రంబులు మోవం బ్రణామంబులు చేసి ముందట నిలుచున్న నద్దేవుం డతని కిట్లనియె. 60

శ్రీకృష్ణుఁడు కాళియుని యమునాప్రవాహంబు వెడలనడుచుట.

సీ. ఇదియాదిగా నిన్ను నీయమునానది వసియింపనీ నేను వార్ధిఁగుఱిచి
సకుటుంబకంబుగాఁ జనుము జలస్థలచారులై యున్ననీవార లెల్ల
నీతోన చనుదెంతు రితోయములు భవద్విషయోగమునఁ దొల్లి విషములగుట
నిజముగా నట్లుండె నేఁడు నిర్విషములై యమృతనామకము తథ్యముగఁ దాల్చి
తే. యఖిలజనులకు నధికసేవ్యంబుగాత, మత్పదాంకము లయిననీమస్తకములు
సూచి గరుడండు నీకు నెచ్చోటనున్న, ననఘ యెప్పుడుఁ గీడు సేయంగవెఱచు.

వ. ఇదివరంబుగా నిచ్చితిం బొమ్మనినఁ గాళియుండు గోపాలు రందఱుం జూడ గళత్రపుత్రభృత్యసమేతంబుగా వెలువడి సముద్రంబున కరిగెఁ గృష్ణుండును యమునాహ్రదంబులోన నుండి నిజేచ్ఛావిహారతృప్తంబై వెడలు నుద్దీప్తదంతావళంబుపగిది వెలువడి వచ్చిన నెదురువోయి. 62

క తల్లియుఁ దండ్రియుఁ బ్రమదము, వెల్లిగొనఁగఁ గౌఁగిలించి వేదీవన లీ
నుల్ల మలర నతఁడును బ్రణ, మిల్లి సమాశ్వాసవాక్యమితి పచరించెన్. 63

వ. అంత నఖిలగోపాలురు నద్భుతప్రమోదమేదురహృదయు లగుచు నతనిచుట్టును ముసరికొని బహువిధంబులం గీర్తించుచు నభినందింప నందగోపాదివిశిష్టజ నంబు లతని కిట్లనిరి. 64

ఉ. ఎన్నఁడు నిట్టిసాహసము లిట్టిబలోద్ధతు లిట్టిధైర్యముల్
విన్నవి కన్న వెయ్యెడల వీరకులోత్తమ కల్గెనే జగ
త్సన్నుత మఱియ్యె నీమహిమ సర్వధనంబులు గోపకోటియుఁ
నిన్ను శరణ్యుఁగాఁ బడసె నేఁడుమొద ల్పతి వీవ యంతకున్. 65

క. ఎచ్చోటనైనఁ దమతమ, యిచ్చఁ జొరంగనియె గోవు లియ్యేట మునుల్
విచ్చలవిడిఁ దఱియుదు రీ, యచ్చపుఁబుణ్యా మిటు నీకు నబ్బునె యనఘా. 66

తే. అడవిఁ బుట్టినమ్రుచ్చుల మగుటమాకు, నిక్క మయ్యె నిమ్మెయి నిప్పసీలువాఁడివి
నట్టులున్నమహాభూత మైననిన్ను, నెఱుఁగ మింతగాలము నిట్టికోఁటత గలదె.

వ అనిపలికి యతనికిం బ్రదక్షిణంబు[1]లాచరింప నతండు వారి నయ్యైవిధంబుల నుపలాలించె నిట్లు సంభావితుం డైనయావీరుండు పురస్సరుండుగా నందఱు వచ్చి వ్రేపల్లె సొచ్చి సుఖంబుండి రివ్విధంబునం గాళియభుజంగభంగంబు నివృత్తం బైనయనంతరంబ యొక్కసమయంబున. 68

క. పసులకు మే పెద్దడియై, పసచెడి పాలమెల్లఁ బ్రొక్కువడి యుండఁగ గో
పసమేతంబుగ వసుదే, వసుతుఁడు చింతింపఁ బ్రౌఢవల్లవులు నగన్. 69

వ. గోవర్ధనపర్వతంబునకు నుత్తరభాగంబునఁ గాళిందీపరిసరంబున సమతలంబును గృష్ణమృద్భూమికంబును సంపన్నబహుళతృణోపజాతంబు నగుతాలవనం బతి విశాలంబై గర్దభరూపధారి యగుధేనుకుం డనుదానవుచేత నాక్రాంతం బగుటం బ్రాణు లెవ్వారికిం జరింపరాక [2]పాడఱి యుండు నని ప్రసంగింప రామ కేశవు లక్కేశం బగుదర్పావేశంబున నుత్సహించి. 70

తే పసికి మేపు గల్గినఁజాలు నసుర లేమి, సేసెదరు పోవనిం డని చేయఁగలుగు
గొల్లలకు నెల్లఁ జెప్పఁగా గోగణముల, వెలిచి రొప్పుచు నద్దెసఁ జెలఁగివారు.

వ. అమ్మహాగహననిరంతరదురంతకాంతారంబునందు. 72

2 లు చేసి లబ్ధభుండును. 2 పాడఱయై.

ఉ. ఏదెస చూచినం బొదలి యింపెసలారెడునాతృణోత్కరం
బొదటవోవఁగాఁ గడుపు లన్నియుఁ జెన్నుగనిండి మేయ దా
మోదరముఖ్యగోపతతి యొక్కట యాతృణరాజషండ మా
మోదమెలర్పఁ జొచ్చి మనముల్ దనియన్ విహరించి రెల్లెడన్. 73

వ. అప్పుడు. 74

శా. కాలాహుల్ [1]బుజుతావిచిత్ర యగుభోగశ్రేణి శోభిల్లఁ బా
తాళం బొక్కట నిర్గమించి వికసద్దర్భవికాసంబుతోఁ
గేళిం గ్రాలెడినో యనంగఁ దనువుల్ గృష్ణంబులై యొప్పఁగ
ఖేలన్మార్గము లైనతాళతరువుల్ కృష్ణుండు వీక్షించుచున్. 75

వ. రోహిణీనందనువచనంబు గనుంగొని యిట్లనియె. 76

మ. క్రమపాకంబునఁ గెంపుతోడినలువెక్క న్మిక్కుటం బైనగం
ధము దిక్కుల్ సురభీకరింప రస మంతర్గామి యయ్యు న్వెలిం
గమియం గాఱుచునున్న చాడ్పున విలోకప్రీతిగావింప హృ
ద్యములై యున్నవి చూచితే ఫలము లీతాళద్రుమశ్రేణులన్. 77

తే. వీని నింపార గోవులు నేను గూడి, గొలమి యొలయ నాస్వాదింతు మెంతయేని
వేడ్క యయ్యెడు గాల్పుము వేగవేగఁ, బ్రాఁకి నీలావు వెరవును భాసితముగ.

వ. అనిన నవ్వీరుం డవ్విధంబున కియ్యకొని గోపకుల నందఱం గలయ నాలోకించి.

క. ఎక్కఁ దడవు తాడులమొద, లక్కజముగఁ బట్టియూఁతు నవె యేటికొనుం
డెక్కుడుగఁ బండ్లు మీరో, క్కొక్కని గడువంగఁ జనుచు నుద్ధతిలీలన్. 80

తే. ఒక్కతరవాయి దొరఁకొని యొకటినొకటిఁ
బృథుభుజాదండములఁ బట్టి పెలుచ నూఁచెఁ
బెఱుక విఱువను నొల్లక యుఱక వన్య
హస్తి నిజహస్తమునఁ జెరలాడునట్లు. 81

క. పరుసనిగాడ్పున రాలెడు, పరుసున ధరఁ దొఱఁగుతాటిపండుల మ్రోఁతల్
పొరిఁబొరి గోపకుమారుల, యురుహర్షధ్వనులుఁ గూడి యొక్కట యొదవెన్.

**బలరాముండు గర్దభవేషధారి యగుధేనుకుం డనురాక్షసుం జంపుట.**

వ. అమ్మహాఘోషంబునకుం గలుషించి ఘోరభుజశక్తిఘోషణుండును ఘోషజన
నిత్యభీషణుండును సంత్రాసితధేనుకుండు నగుధేనుకుండు గర్దభరూపంబుదాల్చి
దుర్దము లగుదైత్యులు తాదృశాకారులై సహస్రసంఖ్యలు తోడ నడువ రామ
కృష్ణులకుం గీడు సేయుతలంపునఁ దెంపు మిగుల నడతెంచినం గని సకలగోపా
లురు నేపు దక్కి యక్కడక్కడన స్రుక్కి రంత. 83

[1] ఋజిశా.

సీ. ఖురతాడనంబునఁ బెరిగినధూళి యర్యము మ్రింగి యంధంపుఁదమముఁ బెంచె
హేషితధ్వనులఁ బిట్టెసఁగుదిక్కుంప మాశాగజంబులమద[1]స్రవము మాన్పెఁ
దెఱచునోళులపెద్దతెరువులు పాతాళములఁ గేలిఁగొని మృత్యుముఖము నొడిచెఁ
గనలుకన్నుల నిప్పు లెనసి పురోమార్గములు వ్రేల్చి సకలాటవులును బొదివెఁ
తే. దోఁకలార్పఁ బృథుస్కంధధూననము లొ, నర్చఁజెదరురోమంబులు నభమునెల్లఁ
బక్ష్మలంబుగఁ జేసెఁ దద్బహుళగర్ద, భాసురానీక మబ్భంగి నడరునపుడు. 84

వ. అట్టిమాయాసైన్యంబున కగ్రేసరుండై కవియుదెంచు ధేనుకుం గని సంకర్షణుం
డు రభసోత్కర్షణంబునం దదీయబలప్రకర్షణంబు రిత్తయకాఁ గొని రిత్తచేతుల
నెదురై నిలిచిన. 85

తే. కదియఁ బాఱుతెంచి గర్దభదైత్యుండు, వీఁకతోడఁ దిరిగి వెనకకాళ్లఁ
జండరభస మెసఁగ రెండును జోడించి, యుగ్రభంగి బలునియురము దాఁచె.

ఉ. తాఁచినఁ దోన బిట్టొడిసి తత్పదయుగ్మముఁ బట్టి బిట్టుగా
వీచి యతండు వానిఁ గడువేగము లాగము నొప్ప మీఁదికిన్
వైచెఁ దదంగకంబులు జవం బఱి తాళ్లులు దాఁకి నుగ్గును
గ్గై చెడి యుర్విఁ దత్ఫలచయంబులతోడన కూడ రాలఁగాన్. 87

వ. ఇట్లు ఖరదైత్యుం బరిమార్చి పేర్చినరాముండునుం బోలె ధేనుకదైత్యుం బరి
మార్చి పేర్చి బలరాముండు రాసభాకారు లయినతక్కినరాక్షసులనుం గడకాళ్లు
పట్టి తాళ్లతో వ్రేసి చంపెం గృష్ణుండును దృప్తశౌర్యతృష్ణుం డయి యవ్విధం
బున నవ్విబుధారాతుల మోఁదిమోఁది పీనుంగుపెంటలుగా వైచెఁ దత్ప్రదేశం
బంతయు నసురులకళేబరంబులం దాళఫలోత్కరంబుల నతిదంతురం బయ్యె
నయ్యిద్దఱపౌరుషంబును గోపాలురు విస్మయప్రమోదంబులతోడం బొగడి
చెలంగియార్చి. 88

ఉ. ఎవ్వరికైనఁ జేరఁ జొర నెన్నఁడు రానినిశాచరాస్పదం
బివ్వనభూమి నేఁడు సుసమిద్ధబలాఢ్యులు వీరి[2]చెద్ది నిం
కెవ్వరికైనఁ జేరఁ జొర నిచ్చుఁ జరింపను వచ్చు మెచ్చుగా
నెవ్వరి కిట్టిలావుగల దేమని వర్ణనసేయఁగాఁ దగున్. 89

వ. ఈరామకృష్ణులు ప్రకృతిమానవులు గారేమేనియు నిమిత్తంబున నిట్లున్నవే
ల్పులు గానోపుదు రటమీఁద దైవంబెఱుంగు మన మేమి నేర్తు మనుచు నాఁ
గదుపులవెన్క నిజేచ్ఛం జని రంత గొంతగాలంబునకు. 90

ఉ. ఆమని మేసి యామునికొని యాదటఁ బేర్చి చెలంగుగోధన
స్తోమము గొంచు నగ్రజునితోడ యశోదతనూభవుండు శ్రీ

1 ప్రవహ. 2 కైది.

దాముని మేనమామసుతుఁ దత్పరతం దనకూర్చునెచ్చెలిం
బ్రేమమెలర్పఁ గూడి పెఱవ్రేలు ననేకులతోడ నాడఁగాన్. 91

వ. అనేకక్రీడాసక్తులై భాండీరవటప్రాంతంబునం దొల్లింటియట్ల కదుపుల మేయ విడిచి తమయిచ్చల వినోదించుసమయంబునం బ్రలంబుం డనుదానవుం డయ్యదుకుమారుల కపకారం బొనర్ప నెడరువేచి గోపరూపంబున గోపకుమారుల లోనం గలసి యుండ నయ్యందఱు హరిణక్రీడనం బనునాటకుం దొడంగి రెండు సంగడంబులై శ్రీకృష్ణుండును శ్రీదాముండును బెన్నుద్దులుగాఁ దక్కినవారునుం దమలోన వారయుభంగి దోయిగట్టిరి ప్రలంబుండును బలదేవుతోడి జోడయ్యె నివ్విధంబున. 92

క. భాండీరవటము గురిగా, నొండొరులం గడువఁ బేర్చి యొక్కట హరిణో
చ్చండప్లుతగతి దాఁటుచుఁ, జండరభసమునఁ గడంగి సరినరుగంగాన్. 93

వ. అయ్యుదారఖేలనంబునం గృష్ణపక్షంబువార లెల్లను జయంబునొందిరి శ్రీదాముదిక్కువారు పరాజితులై రిట్లు గెలిచినవారి నోటువడినవారు తమతమఁ యఱక లెక్కించుకొని గురిదాఁక మోవవలయుట నవ్విధం బొనర్చునప్పుడు. 94

క. బలభద్రునిఁ దనయఱకటఁ, బ్రలంబుఁ డిడికొని బలంబు భాసిల్లఁగ న
వ్వలకుఁ గొనిపోవువాఁడై, యలఘుస్ఫురణమున నరిగియరిగి మదమునన్. 95

తే. పగతుఁ డిటు లెన్నగాఁగ లోఁబడియె వీనిఁ
బ్రిదివిపోనీక యింకఁ జంపెద రయమున
ననుచుఁ దనగాత్రసాకార మమరఁ జూపె
రాహు వమృతాంశుఁ గొనుప్రకారమునఁ గొనుచు. 96

వ. అంబరపథంబునం జనం దొడంగినం గని విస్మితుండై యక్కుమారుం డెయ్యది యుం జేయ నెరవుసాలక మరలి చూచి దామోదరుం బిలిచి. 97

ఉ. కృష్ణకృష్ణ వీఁడె క్రించురక్కసుఁ డొక్కఁ, డనఁగ గోపమూర్తి యరుగుదెంచి
వంచనమున నన్ను వదలక యిటువట్టె, యుఱక చదలఁ బఱచుచున్నవాఁడు.98

క. ఏమియుపాయంబున నే, నీమాయపుఁబుర్వు వెస జయించి తొలఁగుదుఁ
నీమత మొనరించెద వే, వే మతిమంతుఁడవు సెపుమ వెరవు తెలియఁగాన్. 99

వ. అనిన నమ్మహాభాగుం డమ్మహాత్మున కిట్లనియె. 100

సీ. నిన్ను నీవెఱుఁగవు మిన్నక మానుషాకృతి నిట్లు సెందినకతన నొకఁడు
దలఁపక యిబ్భంగిఁ బలికెదు గగనంబు శిరము పాతాళంబు చరణతలము
వాయువు శ్వాసంబు వహ్ని యాననము విశ్వాధారుఁడవు నీకు నంత మెందు
లేకున్కిఁ బరగితి లోకంబునం దనంతాభిధానంబున నఖిలవంద్య

తే. వేనవేలు మస్తకములు వేనవేలు, కన్నులును వేనవేలు నాల్కలునుఁ గలుగు
మూర్తి నఖిలాండకోటియు మోచియుండు,దధికసత్త్వుండవీవు విశ్వాత్మకుఁడవు.

క. ఏననఁగా నీవనఁగా, భూనుత భేదంబు లేదు పుట్టితి మిటు లో
కానుగ్రహార్థమై మన, మానుషభావ మిది యనుపమానం బెందున్. 102

వ. కావున నీవిద్దురాత్ము సంరంభంబు సరకుసేయక నీభుజబలంబు మెఱయు మనిన
బలదేవుండు. 103

### బలరామదేవుండు ప్రలంబుం డనురాక్షసుం బరిమార్చుట.

శా. శైలోత్తుంగశరీరుఁ డైనరిపుమస్తం బుగ్రదంభోళికిన్
మేలై పేర్చుకఠోరముష్టినిహతి న్నిర్భిన్నముం జేయఁగా
నోలిం బెల్లుగ సర్వరంధ్రముల ధాతూద్యజ్జలాభంబులై
కీలాలంబులు పర్వఁ గూలె నధికక్లిష్టాత్ముఁడై వాఁ డిలన్. 104

క. చఱినుండి తొలఁగ నుఱికెడు, నెఱసరిసింహంపుకొదమ నిబ్బరమునఁ గ్రే
ళ్లుఱికె దొలంగం బగతుని, యఱకటనుండి భువిమీఁది కబ్బలియుండున్. 105

వ. ఇవ్విధంబునం బ్రలంబహననధారేయుం డగురౌహిణేయు[1]విజయం బభినందించి
బృందారకులు బృందారకమార్గంబున నుండి. 106

క. బలమున నీదేవుం డిటు, ప్రలంబు వధియించెఁగాన బలదేవుఁ డనన్
వెలయుఁ ద్రిలోకంబుల నని, పలికిరి గోపకులు వినఁగఁ బ్రవ్యక్తముగాన్. 107

చ. అరిఁ బరిమార్చి సమ్మదభరాతిశయత్వరితాంఘ్రిపాతని
ర్భరగతి నేఁగుదెంచి పృథుబాహుయుగంబునఁ గూర్మితమ్ము నా
సరసిజనేత్రు సుందరవిశాలభుజాంతరుఁ గౌఁగిలించె భా
సురయశుఁ డాప్రలంబవినిషూదనుఁ డాదరబంధురోద్ధతిన్. 108

వ. తక్కినగోపకుమారులు నతని ధీరత్వంబును వీరగుణంబును గారవించి కొనియాడి
రయ్యెందఱు నందునందను బశుపాలనఖేలనకౌతూహలంబునం బ్రీతు లగుచు
నట్లున్నంత. 109

చ. వరుసనిదాఘకాలము ప్రవర్తితమై చనఁగాఁ బయోధర
స్ఫురితవిభూతిమాసయుగశోభితమై భువనప్రమోదని
ర్భరత యొనర్పఁ బిమ్మట శరన్నవసంపద యేఁగుదెంచె ను
ర్వరకు సమగ్రసస్యవిభవంబులఁ గూర్చుచు నర్చనీయమై. 110

మ. మును వర్షోదకధారలన్ ముదముతో మూర్ధాభిషేకంబు గై
కొని శుభ్రాభ్రకిరీటశోభి యయి సంక్షుభ్యన్మరాళావళుల్
ఘనవాలవ్యజనంబులై మెఱయఁగాఁ గాంతేందుబింబాతప
త్రనిరూఢిన్ శరదంబరం బమరె నుద్యద్రాజచిహ్నంబులన్. 111

---

1 [illegible]

మ. తెలినవ్వుల్ వెలిదమ్మినెమ్మొగములం దీపార నేపారుచూ
పులు దార్లై మదలోలభృంగరచనల్ పొల్పార వీచీభుజా
వలి యాలింగనకేళి కుత్తలపడన్ వార్ధిం దగం గూడుచోఁ
గలఁక ల్దేఱె తనర్చె నేఱులు శరత్కల్యాణకల్యాకృతిన్. 112

ఆ. పిదుకఁ గొలదిగాక పెయ్యలు దనిసె వ్రేఁ, పల్లెపసులు నేఁపి పాలు గురియ
నడరి పాలవెల్లి యయ్యె నా నెందు వి, కాసకాశవనవిలాస మెసఁగె. 113

క. బంధూకతిలకములు సౌ, గంధికకర్ణావతంసకంబులు నితో
ద్గంధినవోత్పలకుచతట, బంధురభూషలును గోపభామల కమరెన్ 114

క. తారకితగగనచక్రము, తో రాసె ననంగ రేలు తోఁగపువ్వుల నొ
ప్పారె విపులనిర్మలకా, సారంబులు సారసప్రసవసేవ్యములై. 115

తే. అలరువావిలిపూఁదీగె లలమికొనిన
చలువచోటులఁ గ్రమ్మరుజడనుగాడ్పు
మొగులువిరియొండ దళుకొత్తు మొగముచెమట
లార్చి పొలముగొల్లలకు మెచ్చె తలిర్చె. 116

క. ఏడాకుపొన్నకొమ్మునఁ, గోడాడెడునడవి [1]కారుకోదమలఁ గుముద
క్రీడఁ దనరుచాడ్పునఁ బై, నోడికలయి పువ్వుఁదేనె లురులఁగ నొప్పెన్. 117

క. అసనంబులు మదనునియి, ష్వసనంబులపోలె విరహు లగువారి కతి
వ్యసనం బొనర్చె ప్రసవ, త్ప్రసభశిలీముఖనితాంతపటుపాతములన్. 118

ఉ. శారదచంద్రిక ల్వితతచారుమహోత్సవ లయ్యె గోపక
న్యారమణీయగీతుల నుదంచితవైణుకసారసధ్వని
స్ఫారతలన్ సదర్పవృషభవ్యతిగర్జితలీలల న్మహో
దారరతీశ్వరప్రియకథారుచులన్ వ్రజభూమి నెల్లెడన్. 119

వ. ఇట్టి శరత్సమయంబునం బ్రమదతరంగితంబు లగునంగంబులు నంతరంగంబులుం గలిగి గంగాతరంగంబుల తెఱంగున ననంగదమనహాసవికాసంబులచాడ్పున నమృతపయోధిఫేనపటలంబులపగిదిఁ గర్పూరక్షోదపుంజంబులపోలుపునం జందనపంకకూటంబులకైవడిం జంద్రప్రభాపూరంబులపరుసునం గుముదచ్ఛదవిసరంబులవిధంబున ముక్తామణిసముత్కరంబులకరణి నతిధవళంబులై శైలంబులుంబోలె నుచ్ఛ్రితశృంగంబులు మహాతరువులుంబోలె బంధురస్కంధంబులును [2]జంద్రకిరణంబులుంబోలె సర్వదిగ్వ్యాపకంబులుఁ గృతయుగధర్మంబులుంబోలె నఖండితసంచారంబులు శంకరవిహారంబులుంబోలె ననపేతవృషంబులు శ్రుతివిభవంబులుంబోలె లోకోద్ధారకంబులు విష్ణుకీర్తనంబునుంబోలె శ్రవణమంగళంబులు నధ్వరోత్సవంబులుంబోలె దర్శనపావనంబులుఁ బుణ్యతీర్థంబులుంబోలె నిత్యనిర్మ

1 గారు. 2 చం.

లంబులు మంత్రంబులుంబోలె రక్షణీయంబులు దైవంబులుంబోలె నర్చనార్హం
బులు [1]గురువులుంబోలె నిరంతరానువర్తనపరితోష్యంబులు శ్రీవిశేషంబులుం
బోలె నఖిలలోకచికీర్షంబులు భావంబులుంబోలె రసజనకంబులు సమయంబులుం
బోలె బహుమార్గప్రవృత్తంబులు నీతిపథంబులుంబోలె నర్థావహంబులు నిధు
లుంబోలె నక్షీణసంతానంబులునై యొప్పుగోగణంబులం గనుంగొని యానం
దంబున నందగోపాదిగోపాలురు తమలో విచారించి. 120

### నందగోపాలాదు లింద్రోత్సవంబుసేయ నుపక్రమించుట.

సీ. కురిసె వానలు సస్యకోటియుఁ దృణగుల్మతరులతాతతులు వర్ధనము నొందెఁ
బసుల కారోగ్యసంపదతోడఁ గూడంగఁ బుష్టియుఁ దుష్టియుఁ బొలుపుమిగిలెఁ
బ్రజలు సంప్రజనులై పాడులు బంటలు నొదవంగఁ గని తృప్తినొందినారు
రాజులు నియతసంరక్షణ గావింప నహితతస్కరబాధ లంద వెందుఁ
తే. గాన యిది యుజ్జ్వలోత్సవకరణమునకు, సమయ మేఁటేఁట మనచేయుశక్రపూజ
సేయ వలవదె యిం కెడసేయ నేల, యని వినిశ్చితకార్యులై యాక్షణంబ.
తే. పల్లెలో నెల్లఁ జాటంగఁ బనిచి వలయు, వస్తువులు సమకూర్చుప్రవర్తనమున
సక్తులై యుండఁగాఁ గని సరసిజాక్షుఁ, డెల్లగోపాలకులఁ జూచి యల్ల నగుచు.
క. కడుసంభ్రమమునఁ దిరుగం, బడియెద రిది యేమి యేమి పండువు మీకో
రెడుదయ్య మెద్ది యొయ్యది, పడయంగా వచ్చుఁ దత్సపర్యానియతిన్. 123
వ. ఇంతయు నున్నరూ పెఱుంగింప వలయు ననిన వారిలో నత్యంతవృద్ధుం డగు
గోపాలుం డొక్కరుం డక్కుమారున కిట్లనియె. 124
సీ. విను నందగోపనందన యింద్రుఁ డొడయండు లోకపాలురకును లోకములకు
నతఁడు గోరెడుఋతువంబుదాగమము తత్సమయంబునందుఁ బ్రచండమేఘ
కులము లాతనియాజ్ఞ దలమోచి యతనియాయుధముచిహ్నంబగు నొడళులొప్ప
భానుకరస్పర్శపాకంబునం దొందు మెఱుఁగులతోన సమీరణుండు
తే. చఱచి మ్రోయింప మ్రోయుటయు ఱుము గాఁగ, వచ్చు దివినుండి ధారాళవారి గురిసి
సస్యములఁ బ్రోచి పసికిఁ బోషణ మొనర్చి, యఖిలజంతువులకుఁ బ్రీతి యావహించు.
క. గోవులకు మేలు చేసిన, యావేలుపు గొల్లవారి యర్చనలకు నె
చ్చో వలయువాఁడు గావున, దేవేంద్రునిఁ గొలుతు మేము దృఢభక్తిరతిన్.
క. క్రేపులు వర్ధించుటయును, నోపి పసులు పాలుగురియు చునికియు నన్నం
బేపార మనకుఁ గలిమియు, నాపరమేశ్వరునియీగి యని [2]యెఱుఁగుమనా. 127
తే. అతనియిచ్చినపుణ్యంబ యతనిపూజ, గా సమర్పించి మనము సుఖంబుగాంతు
మనఘ మనలఁ జెప్పఁగ నేల యాతఁ డఖిల, మునకు మూలంబు కూడునీరును సృజింప.

---

1 సుజ్ఞనుం. 2 యెఱుఁగవా.

వ. ఇది యింద్రోత్సవంబు పరమకల్యాణంబు మాకుం బ్రతివత్సరంబును గర్తవ్యంబై యుండు ననిన విని దామోదరుండు గోపాలు రెల్ల విన నిట్లనియె. 129

క. కరిసనమును బేహారము, నరసి పసులఁ గూర్చుటయును ననఁగా వృత్తుల్
నరులకు నిం దెవ్వరికిని, వెర వుచితం బగియ వానివేల్పై యుండున్. 130

ఉ. కానలలోఁ జరించి గిరి[1]కందరలన్ వసియించి గోవులన్
మానుగఁ బెంచి పీనివలనన్ బ్రదుకొందిమనన్ సుఖంబుమై
భూనుత యున్నవార మటు బుద్ధి నెఱింగిన నెల్లభంగులం
గానలు గొండలుం బసులు గాదిలివేల్పులు గొల్లవారికిన్. 131

క. ఎలమిఁ దమజాతివేల్పులఁ, గొలిచి యుభయలోకసుఖము గోరుట దగుఁగా
కిలువేల్పులుండఁ గొలుతురె, పలువేల్పుల నెవ్విధంబుపాలసులైనన్. 132

ఆ. కర్షకులకు నెలవు గ్రామసీమావళి, యవుల నడవు లిండు లాటవికుల
కడవులందుఁ గొండపడలు మనకుఁ జోటు, లింతవట్టు దెలియ నెఱుఁగవలయు.

వ. అదియునుం గాక పర్వతంబులుఁ గామరూపంబు లగు వేల్పులు గావున సింహశార్దూలాదులం దావేశించి యాత్మీయంబు లగు నరణ్యంబులకు బాధకు లగు దుర్వినీతుల వధియించి నిజస్థానరక్షణం బొనర్చుచుఁ దమ్ముం గొనియాడు గవానోపజీవులకు ననుగ్రహంబు సేసి తదీయధనంబుల కెల్లదెసల సేమంబు గావించునని విందుము. 134

తే. మంత్రయజ్ఞులు విప్రులు మహితసీర, యజ్ఞు లరయఁ గృషీవలు లద్రియజ్ఞు
లనఘ [2]గోపాలు రటుగాన యచలపూజ, యుత్సవంబుగాఁ జేయుట యొప్పు మ [నకు.

క. వెడబుద్ధు లుడిగి నాచె, ప్పెడుమతమున మీరు గోత్రభిత్పూజ తెఱం
గెడలించి గోత్రపూజకుఁ, గడఁగుఁడు పసుపుఁ డిది పల్లెఁ గ్రమ్మఱఁ జాటన్. 136

క. మన మేమి యెఱుఁగుదుము శ, క్రుని నమరులు మునులు నతనిఁ గొలుతురుగా కి
వ్వనములు గిరులును మనచూ, చిన మేరలు వీని మానఁ జెప్పిరె పెద్దల్. 137

ఆ. చేయరైతి రేనిఁ జేయింతు మిము నిది, బలిమి నైన నన్ను వలతు రేనిఁ
బ్రియము దప్పకుండఁ బెద్దఱికంబుతోఁ, గొండపండు వియ్యకొండు సేయ. 138

క. అని పెక్కుతెఱంగులఁ జె, ప్పిన కృష్ణునివాక్యములకుఁ బ్రీతియొసఁగ నా
తని నెమ్మోము ప్రియంబునఁ, గనుఁగొని యిట్లనియె గోపగణ మఖిలంబున్. 139

గోపాలకులు కృష్ణోపదేశంబున నింద్రోత్సవంబు మాని పర్వతోత్సవంబు సేయుట.

మ. కర మిష్టంబు సమస్తగోపకులయోగక్షేమనిర్వాహకం
బరయం దథ్యము నీవ యివ్విధము నీయాజ్ఞం బ్రవర్తిల్లఁగా
దొరఁకో లల్పమె యెల్లకార్యముల సంతోషంబ మాబుద్ధులన్
శరణం బాపవలందు నీవ యని విశ్వాసంబు భాసిల్లుటన్. 140

1 కందరముల్. 2 వల్లవు ల.

తే. నీవ గతియును మతియును నీవ పతియు, నీవ ధాతవు నేతవు నిజము మాకు
నీకతంబున వ్రేపల్లె నిర్భయత్వ, మమర నున్నది త్రిదివంబు ననుకరించి. 141

మ. జననం బాదిగ నీవొనర్చుపను లాశ్చర్యంబు లుర్వీతలం
బున నెవ్వానికిఁ జూడఁ జేయను దలంపుల్ సొన్పఁగా రామి నే
మనిశంబుఁ భయవిస్మయాకులత నూహాపోహముగ్ధస్థితిఁ
గనుచు న్నిన్ను నెఱుంగలేము దురహంకారగ్రహావిద్ధతన్. 142

మ. బలవిక్రాంతి[1]యశంబులఁ బలరిపుం బ్రస్ఫారతేజు ల్విభా
కలనం బూర్ణశశాంకు శక్తిగరిమఁ గాంగేయు నేభంగి వే
ల్పులలోన న్గణుతింతు రాతరముకాఁ బోల్పం దగుం గాక ని
న్నిలలో మర్త్యునిమాత్రగాఁ దగునె యూహింపంగ మోహాంధతన్. 143

వ. కావున నీవుపదేశించినమార్గంబునం బర్వతయజ్ఞంబు ప్రవర్తించువారము శక్ర
యజనంబుమానితిమి భవదీయవాక్యంబు వారాశికి వేలయుంబోలె లోకంబులకు
ననతిక్రమణీయంబు దీని నిరాకరింప నెవ్వఁడు శక్తుండు మమ్ము నింతయన నేల
యనిపలికి నంత గోపప్రముఖులు భూదేవతల రావించి పుణ్యాహవాచనపురస్స
రంబుగా గిరియజ్ఞమహోత్సవంబునకు నుపక్రమించి రంత. 144

సీ. కైసేసి గోపాలకామిను లొండొండ యాబాలవృద్ధులై యరుగుదేరఁ
దగదళత్కుసుమావతంసులై గోపకుమారు లంతటికిని దార కడఁకఁ
బాయసంబులు నపూపంబులు మోదకంబులును లోనగునన్నములును బెక్కు
మాంసంబులును హృద్యమధువులు బహువిధవ్యంజనంబులును దధ్యాజ్యదుగ్ధ
తే. ములును గావళ్ల బండ్లను వలయుభంగి, నిడి యథోచితజనములిం పెలయ నడువ
వివిధవాదిత్రములు మ్రోయ వృద్ధగోపు, లోలి నడపింప జాతర యొప్పుమిగిలె.

వ. ఇవ్విధంబునం జని గోవర్ధనంబునకు నత్యంతసమీపంబున గోమయవిలిప్తంబును
రంగవల్లీవిచిత్రంబును నగుమనోహరస్థలంబున నందఱుం గృష్ణుం బరివేష్టించి
నిలువ నతండు తాన యధ్యక్షుండై యయ్యజనోపకరణంబు లన్నియుం గైకొని
మహనీయస్థండిలంబున నమ్మహాశైలంబు నుద్దేశించి మహితార్చనంబు చేసి
[2]బహ్వపూపసూపపశూపహారసహితం బగునైవేద్యంబు సమర్పించి యఖిలగోపా
లుర నక్కొండకుఁ బుష్పాంజలు లొసంగను నమస్కారంబులు గావింపనుం బనిచి.

ఉ. స్థావరమూర్తి యైనతనుఁదా నచలాకృతితోడ నిట్లు సం
భావితుఁ జేసి యమ్మేయిన పర్వతశృంగమునందుఁ దోఁచి గో
పావళు లెల్ల నద్భుతమయాత్మతఁ జూడఁగఁ గేలుసాఁచి యా
దేవుఁడ యారగించెఁ గడుఁదెల్లము నయ్యుపహార మంతయున్. 147

1 భుజాంబులఁ. 2 బహు.